సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 18+20 వెల: ₹5.00
సంపుటి: 10
సంచిక: 327

శనివారం 17-2-2018

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'

కోహ్లి సూపర్ సెంచరీ




దక్షిణాఫ్రికాతో జరిగిన ఆరో వన్డేలోనూ భారత్ ఘనవిజయం సాధించింది. సిరీస్‌ను 5–1తో సొంతం చేసుకుంది. కెప్టెన్ కోహ్లి (129 నాటౌట్) అజేయ శతకం సాధించాడు. భారత్‌కిది వరుసగా తొమ్మిదో ద్వైపాక్షిక సిరీస్ విజయం కావడం విశేషం.

–స్పోర్ట్స్‌లో

ముంచింది 16,000 కోట్లు

మోసాల నీరవ్.. ఓ అప్పుల కుప్ప.. పీఎన్‌బీ ఇచ్చిన ఎల్‌ఓయూల విలువ రూ.11,400 కోట్లు

- వివిధ బ్యాంకుల నుంచి మరో రూ.4,500 కోట్ల రుణాలు
- ఈ రుణాల్లోనూ అధిక భాగం పీఎన్‌బీ ఇచ్చినవే
- బ్యాంకులకు అప్పుల్ని తిరిగి చెల్లించే అవకాశం తక్కువే!
- ఈడీ స్వాధీనం చేసుకున్న మొత్తంపైనా అనుమానాలు
- విలువ రూ.5,650 కోట్లుగా ప్రకటించిన ఈడీ
- అది రూ.100 కోట్లకన్నా మించదని నిపుణుల వ్యాఖ్యలు
- ఇంత త్వరగా వజ్రాల్ని ఎలా లెక్కగట్టారంటూ ప్రశ్నలు
- లెక్కించటం పూర్తికాకుండా ఎందుకీ ప్రకటనలని విమర్శలు



రమణమూర్తి మంథా

వజ్రాల వ్యాపారి నీరవ్ దీపక్ మోదీ దెబ్బతో భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థ నష్టపోయినదెంత? హామీ లేకుండా పంజాబ్ నేషనల్ బ్యాంక్ జారీ చేసిన రూ.11,400 కోట్ల లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్‌ల వరకేనా? మరి ఇతర కంపెనీల పేరిట పలు బ్యాంకుల నుంచి ఆయన చేసిన అప్పుల మాటేంటి? ఆయన వ్యాపారాలపై దాడులు జరగడం, మోదీ పారిపోయి అమెరికాలో తలదాచుకున్న నేపథ్యంలో ఇకపై రుణాల చెల్లింపులు జరుగుతాయా? పీఎన్‌బీ ఇన్వెస్టర్ సర్వీసెస్‌తో సహా పలు బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.4,416 కోట్ల అప్పుల మాటేంటి? ఇందులో తీర్చాల్సి ఉన్న వేల కోట్లు బ్యాంకులకు గుదిబండే కదా!! అంటే ఇప్పుడు నీరవ్ కొట్టిన దెబ్బ విలువ రూ.16 వేల కోట్లనుకోవాలా? అసలు

మిగతా 2వ పేజీలో ▶

ఫలితంపై ఆందోళన వద్దు

నేర్చుకోవడంపైనే దృష్టి పెట్టండి

- ఇతరులతో కాదు.. మీతో మీరే పోటీ పడండి..
- విద్యార్థులకు ప్రధాని మోదీ పాఠాలు
- 'పరీక్షా పర్ చర్చా'లో విద్యార్థులతో ముచ్చట్లు
- ఒత్తిడి అధిగమించేందుకు సలహాలు, సూచనలు

5 లో



కర్ణాటకకు మరో 14.75 టీఎంసీలు

- ఆ మేరకు తమిళనాడుకు కోత
- కావేరీ నీటి పంపకాల వివాదంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

- వివరాలు 5లో

విషవాయువులు ఊపిరి తీశాయి

సంపులోకి దిగిన ఏడుగురు బలి

- ముగ్గురికి తీవ్ర అస్వస్థత
- చిత్తూరు జిల్లా మొరంలోని వెంకటేశ్వర హేచరీలో ఘటన
- వ్యర్థాల శుద్ధి ప్లాంట్ లేకపోవడంతోనే ప్రమాదం
- కార్మికులతోనే వ్యర్థాలను తోడిస్తున్న వైనం
- మృతులకు తక్షణ సాయంగా రూ.2 లక్షలు
- ఘటనపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

- వివరాలు 2లో

• మాటరాని మౌనమిది..

లీకు వీరుని వేషాలివి

కేంద్ర బడ్జెట్‌పై 15 రోజులుగా లీకుల డ్రామా



- మీడియాకు ముఖం చాటేసిన చంద్రబాబు
- టెలి కాన్ఫరెన్స్‌లు, సమావేశాలతోనే సరి
- వైఎస్సార్‌సీపీ ఎంపీల రాజీనామా ప్రకటనతో ఉలికిపాటు
- ఏం చేయాలో తెలియక గందరగోళం
- కలిసి పోరాడదామన్న జగన్ పిలుపుతో షాక్
- సమాధానం చెప్పలేక ఎదురుదాడికి ప్రోత్సాహం
- హోదా పోరును పక్కదారి పట్టించేందుకు కుయుక్తులు
- ముఖ్యమంత్రి మౌనంపై రాష్ట్ర ప్రజల ఆగ్రహం



సాక్షి, అమరావతి

ప్రత్యేక హోదాపై కలిసి పోరాడదామని, ఎంపీలందరితో రాజీనామా చేయిద్దామని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత ఆత్మరక్షణలో పడ్డారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజునుంచి ఇప్పటివరకూ నోరెత్తకుండా లీకులతో కాలం గడుపుతున్న టీడీపీ అధినేత.. జగన్ ప్రకటనతో షాక్ తిన్నారు. దీంతో అసలు విషయాన్ని పక్కదారి పట్టించేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పోరాడదామని ప్రతిపక్ష నేత ఇచ్చిన పిలుపును స్వాగతించకుండా ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయించడంతోపాటు మూకుమ్మడిగా ఎదురుదాడి చేయాలని టీడీపీ నాయకులను ఉసిగొల్పుతున్నారు. సొంత ప్రయోజనాలు, రాజకీయ అవసరాలే ప్రాతిపదికగా నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన చంద్రబాబు ప్రజలను ఏమార్చేందుకు 15 రోజులుగా రకరకాల డ్రామాలతో రాజకీయ రంగులు మారుస్తున్న విషయం తెలిసిందే. ప్రత్యేకహోదా పేరెత్తకుండా... పార్లమెంటులో పోరాడతాం, అవసరమైతే బీజేపీతో తాడోపేడో తేల్చుకుంటామంటూ అనుకూల మీడియాకు లీకులిస్తూ చిత్రవిచిత్రంగా ఆయన నడుపుతున్న రాజకీయ డ్రామాపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ప్రత్యేకహోదాకోసం ముందుండి

మిగతా 2వ పేజీలో ▶

డిప్యూటీ సీఎం తనయుడు

కేఈ శ్యాంబాబు నిందితుడే

హత్య, కుట్ర కేసులు నమోదు చేయండి

- పత్తికొండ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో డోన్ కోర్టు ఆదేశం
- టీడీపీ జెడ్పీటీసీ సభ్యురాలు బొజ్జమ్మ, అప్పటి ఎస్‌ఐ నాగతులసీ ప్రసాద్ కూడా నిందితులే
- ముగ్గురికి నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ
- మార్చి 1న తదుపరి విచారణ



కేఈ శ్యాంబాబు(ఫైల్)

సాక్షి ప్రతినిధి, కర్నూలు

కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వ యకర్త చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి తనయుడు కేఈ శ్యాంబాబుతోపాటు టీడీపీకి చెందిన ఆస్పరి మండల జెడ్పీటీసీ సభ్యురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, అప్పటి వెల్దుర్తి ఎస్‌ఐ నాగతులసీ ప్రసాద్‌లను డోన్ కోర్టు నిందితులుగా పేర్కొంది. ముగ్గురిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. ఈ మేరకు డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆంజనేయులు శుక్రవారం తీర్పు వెలువరించారు. ''నారాయణరెడ్డి హత్య ఘటనలో కేఈ శ్యాంబాబు, బొజ్జమ్మ, నాగతులసీ ప్రసాద్‌ల పాత్రపై ఆధారాలను బట్టి కచ్చితంగా కోర్టు విచారణ జరపాల్సిందే. అందువల్లే ఐపీసీ సెక్షన్ 147, 148, 149 (గుంపుగా మారణాయుధాలతో తిరగడం), 302(హత్య),

మిగతా 2వ పేజీలో ▶

ఫ్యామిలీలో...

ఆడ... పిల్ల

నేను శక్తి సాక్షి

ఆడపిల్ల పుట్టిన వెంటనే ఈడ పిల్ల కాదు.. అని తల్లే చెప్పింది! అంటే.. ఎప్పటికైనా ఇంకొకరి ఇంటి పిల్లే అని చెప్పడం కాబోలు! లేక.. నువ్వు నా బాధ్యత కాదు అనడం కాబోలు! ఈడ పిల్లని ఆడికి పంపితే.. ఆడా.. కాదన్నారు! ఎంత అసమానత? ఎంత వివక్ష!

జన సంద్రం.. అభిమాన ప్రకాశం



ప్రకాశం జిల్లాలోకి అడుగిడిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

1200 కిలోమీటర్ల మైలు రాయి దాటిన పాదయాత్ర

- వివరాలు 6లో

తమ కష్టాలు వినడానికి వచ్చిన జననేతకు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు ప్రజలు ఆద్యంతం బ్రహ్మరథం పట్టి వీడ్కోలు పలుకగా, ప్రకాశం జిల్లా ప్రజలు జనసంద్రంలా తరలి వచ్చి ఆత్మీయంగా స్వాగతించారు. వేలాది మంది అన్నొచ్చాడంటూ నినదిస్తూ అడుగులో అడుగు వేశారు. పెంట్రాల, వాకమళ్ల వారిపాలెం మధ్య కనుచూపు మేర ఇసుక వేస్తే రాలదనేంతగా అశేష ప్రజానీకం వెంట నడవగా.. ప్రతిపక్ష నేత అభివాదం చేస్తూ ముందుకు సాగారు.



అవురా! కన్నం వేసి లాభం లేదు!!

బెత్తంతో బాదేశారు

190 మంది విద్యార్థినులపై టీచర్ల అమానుషత్వం

- జవాబు పత్రాలు చించేశారని చితకబాదిన వైనం
- నెల్లూరు జిల్లా కావలి కస్తూర్బాలో ఘటన
- ఆలస్యంగా వెలుగులోకి..

- 2లో

8న రాష్ట్ర బడ్జెట్

- 5న గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం
- కేంద్రం నిధులివ్వలేదు – ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు
- మోసపోయామని భావిస్తే ప్రజల నిర్ణయాలు కఠినంగా ఉంటాయి
- ముందస్తు బడ్జెట్ కసరత్తు సమావేశంలో సీఎం

3 లో

లీకు వీరుని వేషాలివి

▶ మొదటి పేజీ తరువాయి

పోరాడాల్సిన ముఖ్యమంత్రి మొహం చాటేయడంపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

లీకులతో హైడ్రామా

అమెరికా నుంచి అనకాపల్లి వరకూ జరిగే ప్రతి అంశంపైనా స్పందిస్తూ మీడియా సమావేశాల్లో గంటల తరబడి మాట్లాడే చంద్రబాబు బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత మీడియాకు మొఖం చాటేశారు. ఈ నెల ఒకటో తేదీన పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకూ బడ్జెట్‌పై ఆయన నేరుగా స్పందించలేదు. ఎంపీలు, మంత్రులతో మాట్లాడించడమే తప్ప తాజా పరిణామాలపై నోరు మెదపడంలేదు. ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్‌లు, అందుబాటులో ఉన్న మంత్రులు, పార్టీ నాయకులతో సమన్వయ కమిటీ, కోర్ కమిటీ పేరుతో సమావేశాలు నిర్వహించడం, అక్కడ మాట్లాడినట్లుగా లీకులతోనే సరిపుచ్చుతున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెస్తామని లీకులిచ్చి, ఆ తర్వాత కేంద్రంపై పోరాటం చేస్తామని హడావుడి చేశారు. పార్లమెంటులో ఆరు రోజులు వరుసగా నిరసనల పేరుతో హడావుడి చేసినా కేంద్రం స్పందించకపోవడంతో... విభజన చట్టంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అంగీకరించినట్లు లీకులిచ్చి హంగామా సృష్టించారు. ఆ మరుసటిరోజే ఇందుకు విరుద్ధంగా... కేంద్రం చెప్పే మాటలను నమ్మలేమని పలువురు ఎంపీలతో ప్రకటనలు చేయించారు. మరోవైపు పార్లమెంటులో అద్భుతంగా పోరాడారంటూ ఎంపీ గల్లా జయదేవ్‌కు సన్మానాలు చేయించారు. ఆ తర్వాత మళ్లీ కేంద్రంపై పోరాటం చేస్తున్నామని, కేంద్రం చెబుతున్న లెక్కలన్నీ తప్పుడు లెక్కలని లీకులిచ్చారు. మరోవైపు ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీపై విమర్శలు చేస్తూ, తమకు అనుకూలంగా లీకులిస్తూ హైడ్రామా నడిపారు.

వైఎస్సార్‌సీపీ రాజీనామాల ప్రకటనతో ఉలికిపాటు

ఈ నేపథ్యంలో ప్రత్యేక హోదా కోసం ఏప్రిల్ 6వ తేదీ తర్వాత తన పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తారని వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంతో టీడీపీ అధినేత ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. 15 రోజులుగా నానా రకాల డ్రామాలాడుతూ హడావుడి చేసిన టీడీపీ నాయకులు ఒక్కసారిగా ఆత్మరక్షణలో పడి గందరగోళానికి గురయ్యారు. నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉంటూ రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసి, బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత నుంచి ఏదో చేసేస్తామని హడావుడి చేసిన టీడీపీ నేతలు ఏం చేయాలో పాలుపోక గందరగోళంలో పడ్డారు. కేంద్రం నుంచి ఎందుకు బయటకు రావడంలేదని, కేంద్ర మంత్రులు ఎందుకు రాజీనామాలు చేయడంలేదనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక దిక్కులుచూడటం వారి వంతయింది. ఈ పరిస్థితుల్లో తమ పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు రాజీనామా చేస్తారని లీకులివ్వడం మొదలు పెట్టారు. కేసుల భయంతోనే చంద్రబాబు బీజేపీని వదలడంలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తుండడంతో... తనకు కేసుల భయం లేదని, తాను కేంద్రానికి భయపడడంలేదని మీడియాకు లీకులిచ్చారు. అదే సమయంలో వైఎస్సార్‌సీపీ ఎంపీల కంటే ముందే తమ పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు మార్చి ఐదో తేదీన రాజీనామాలు చేస్తారని, బీజేపీతో అక్కడితో తెగతెంపులు చేసుకుంటామని మంత్రి ఆదినారాయణరెడ్డి ప్రకటించారు. అయితే ఈ ప్రకటన చేసిన వెంటన చంద్రబాబు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేయగా, అవి ఆయన వ్యక్తిగత వ్యాఖ్యలని ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు. దీంతో ఆదినారాయణరెడ్డి మాటమార్చి మంత్రుల రాజీనామాలు చేయడం తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. ఇలా వైఎస్సార్‌సీపీ ఎంపీల రాజీనామాల ప్రకటన టీడీపీలో తీవ్ర అలజడి రేపింది. ఈ ఒత్తిడిలో ఆ పార్టీ నాయకులు గందరగోళంలో రకరకాల ప్రకటనలు చేస్తున్నారు.

జగన్ ప్రతిపాదనతో ఇరకాటంలో టీడీపీ

మరోవైపు వైఎస్సార్‌సీపీ స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి ముందుకు వెళుతుండడం టీడీపీకి మరింత ఇరకాటంగా మారింది. ప్రత్యేక హోదాను కేంద్రానికి తాకట్టు పెట్టే హక్కు చంద్రబాబు ఎక్కడిదని జగన్ సంధించిన ప్రశ్నకు టీడీపీ సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రత్యేక హోదా ప్రస్తావన లేకుండా జగన్‌పై ఎదురుదాడి చేయాలని, వ్యక్తిగత విమర్శలు చేయాలని నాయకులకు చంద్రబాబు సూచించారు. దీంతో అసలు విషయాన్ని వదిలేసి టీడీపీ నాయకులు అదేపనిగా రెండురోజుల నుంచి జగన్‌ను దుమ్మెత్తిపోయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తమ ఎంపీలతో తాను రాజీనామా చేయిస్తానని, మీరు టీడీపీ ఎంపీలతో రాజీనామా చేయించాలని, ఇద్దరం కలిసి రాజీనామా చేస్తే హోదా ఎందుకు రాదో చూద్దామని ప్రకటించడంతో టీడీపీ మరింత ఉక్కిరిబిక్కిరికి గురైంది. కలిసి రావాలని జగన్ చేసిన ప్రతిపాదనపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేయిస్తున్నా ప్రజల నుంచి దీనిపై ఒత్తిడి పెరుగుతుండడంతో రకరకాల డ్రామాలాడుతోంది. మరోవైపు వ్యూహాత్మకంగా కేంద్రంపై విమర్శలు చేస్తున్న టీడీపీపై బీజేపీ ఎదురుదాడికి దిగడం చంద్రబాబును మరింత ఇరకాటంలోకి నెట్టింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు టీడీపీ తమపై అసత్య ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. తాము నిజాలు చెబితే టీడీపీ ఇంకా ఇబ్బంది పడాల్సి వస్తుందని వారు హెచ్చరించడంతో చంద్రబాబు మరింత ఆత్మరక్షణలో పడి గింగిరాలు తిరుగుతున్నారు.

బాబు లీకుల రాగం..

తేదీ	సమావేశాలు	ఇచ్చిన లీకులు
ఫిబ్రవరి 1 (కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు)	ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్	రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారు, అందుబాటులో ఉన్న మంత్రులతో సమావేశం అసంతృప్తి వ్యక్తం చేయండి, ఆగ్రహం వద్దు. రాజీనామాలు, బహిష్కరణలపై ప్రకటనలు చేయొద్దు, చివరి బడ్జెట్‌లోనూ పట్టించుకోరా? టీడీపీపీ సమావేశంలో తీవ్ర నిర్ణయం తీసుకుంటాం.
ఫిబ్రవరి 2	మంత్రివర్గ సమావేశం	మోదీ హామీలు ఆచరణలో కనిపించడంలేదు. ప్రత్యేక ప్యాకేజీకి పైసా రాలేదు. కేంద్రంపై ఎలా ఒత్తిడి తేవాలో నిర్ణయిస్తా అమరావతిని నగరంగా చూడడం లేదు మరోవైపు ఎంపీలు రాయపాటి, టీజీ వెంకటేష్‌తో కేంద్రంపై ఆరోపణాస్త్రాలు
ఫిబ్రవరి 3	టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం	కేంద్రంపై సంప్రదింపులు ఆ తర్వాత ఒత్తిడి తేవాలి. పార్లమెంటులో నిరసన చేస్తాం. సస్పెండైనా పోరాటం చేద్దాం
ఫిబ్రవరి 5	ఢిల్లీలోని ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్	రాజీలేకుండా పోరాడండి, పార్లమెంటు బయటా, లోపలా నిరసన తెలపండి, గట్టిగా ఉండండి. బీజేపీ నేత సోము వీర్రాజు దిష్టిబొమ్మలు తగులబెట్టకండి.
ఫిబ్రవరి 6	ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్	పార్లమెంటులో జైట్లీ ప్రకటనలో స్పష్టత లేదు. కేంద్రంపై ఇంకా ఒత్తిడి తెండి, కేంద్రం తక్షణ కార్యాచరణ ప్రకటించాలి
ఫిబ్రవరి 7	ఎంపీలతో రెండుసార్లు టెలీకాన్ఫరెన్స్	ప్రధాని ప్రసంగంలోనూ స్పష్టత లేదు. ఏపీ సమస్యలను జాతీయ అజెండాగా మార్చాం. పోరాటం కొనసాగించండి. బంద్‌ల ద్వారా ఉపయోగం ఉండదు.
ఫిబ్రవరి 8	దుబాయ్ నుంచి ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్	జైట్లీ పార్లమెంటులో పాత పాటే పాడుతున్నారు. ఇంత దారుణమా? పోరాటాన్ని ఆపొద్దు.
ఫిబ్రవరి 9	ఎంపీలతో ఫోన్లో సంభాషణ	కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చింది. మనం చేసిన పోరాటానికిదిగి వచ్చింది. సుజనాతో జైటీ జరిపిన భేటీలో రెవెన్యూ లోటు, రైల్వే జోన్ సహా అన్నీ చేసేస్తామని హామీ ఇచ్చారు.
ఫిబ్రవరి 10	ఎంపీలు, అందుబాటులో ఉన్న నేతలతో సమావేశం	బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు ఇచ్చినవన్నీ తప్పుడు లెక్కలు. అదే విషయం ప్రజలతో చెప్పండి. లెక్కలు కాదు నిధులు కావాలి.
ఫిబ్రవరి 11	అందుబాటులో ఉన్న నేతలతో సమావేశం	బీజేపీ లెక్కలన్నీ అవాస్తవం. పోరాటాన్ని కొనసాగిస్తాం
ఫిబ్రవరి 12	ప్రజాప్రతినిధులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్	స్వాతంత్య్ర పోరాటంలా పార్లమెంటులో పోరాటం చేశాం, స్వాతంత్య్రం కోసం పోరాడటం గత చరిత్రం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడడం ప్రస్తుత చరిత్ర.
ఫిబ్రవరి 13	అందుబాటులో ఉన్న నేతలతో సమావేశం	వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో ధర్నాలు చేస్తామని ప్రకటించిన తర్వాత.. అన్నీ ఇస్తామంటేనే ప్యాకేజీకి ఒప్పుకున్నాం.
ఫిబ్రవరి 14	అందుబాటులో ఉన్న మంత్రులు, నాయకులతో సమావేశం	ఏప్రిల్ 6న వైఎస్సార్‌సీపీ ఎంపీలు రాజీనామాలు చేస్తారని జగన్ ప్రకటించిన తర్వాత.. జగన్‌వన్నీ డ్రామాలు, ప్రతిపక్షంపై ఎదురుదాడి చేయండి.
ఫిబ్రవరి 15	మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం	నేను కేంద్రానికి భయపడడంలేదు, నాకు కేసులంటే లెక్కలేదు. వైఎస్సార్సీపీ నాపై దుష్ప్రచారం చేస్తోంది. నా పేరుతో భూములు, ఇళ్లు లేవు. జగన్‌ది జగన్నాటకం.

బెత్తంతో బాదేశారు

కావలి/కావలి రూరల్: కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల పట్ల ఇద్దరు మహిళా టీచర్లు అమానుషంగా ప్రవర్తించారు.



వివరాలు వెల్లడిస్తున్న విద్యార్థినులు

ఆకతాయితనంతో ఎవరో చేసిన పనికి 190 మంది విద్యార్థినులను బెత్తాలతో చితకబాదారు. గాయాలైన చేతులతో అన్నం తినలేక విద్యార్థినులు పస్తులు ఉన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది.

ఎండకు సొమ్మసిల్లినా ఆగలేదు..

పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదివే 190 మంది విద్యార్థినులున్నారు. 10వ తరగతి విద్యార్థినులకు వారాంతపు పరీక్షల సందర్భంగా ఈ నెల 6న హిందీ పరీక్ష జరిగింది. సబ్జెక్ట్ టీచర్ డి.శ్రీవిద్య జవాబు పత్రాలను ఆరో తరగతి గదిలోని ర్యాక్‌లో పెట్టారు. అయితే కొందరు విద్యార్థినులు వీటిని చించి గదిలో పడేశారు. ఈ పని ఎవరు చేశారో చెప్పాలంటూ హిందీ టీచర్ హెచ్చరించినా విద్యార్థినులు చెప్పకపోవటంతో కొత్తగా చేరిన పీఈటీ టీచర్ ఏ.అనితకుమారి దృష్టికి తెచ్చారు. దీంతో విషయం తేల్చాలని నిర్ణయించుకున్న వీరిద్దరూ గురువారం ఉదయం పాఠశాలలో ప్రార్థన సమావేశం పూర్తయిన అనంతరం 190 మంది విద్యార్థినులను ఎర్రటి ఎండలో నిలబెట్టారు. ఎండ ధాటికి కొందరు సొమ్మసిల్లి పడిపోయారు. అయినా ఎవరూ నోరుమెదపకపోవడంతో విద్యార్థినులను చెరి సగం పంచుకుని బెత్తాలతో చేతులపై విచక్షణారహితంగా కొట్టారు. చేతులు వాచిపోయినా కనికరించలేదు. సహచర టీచర్లు వారించినా ఆగలేదు. శుక్రవారం ఈ విషయం విద్యార్థినుల తల్లిదండ్రుల ద్వారా ఉన్నతాధికారులకు దృష్టికి వచ్చింది.

కేఈ శ్యాంబాబు నిందితుడే

▶ మొదటి పేజీ తరువాయి



కోర్టు బయట అనుచరులతో కంగాటి శ్రీదేవి

109(తప్పు చేసేందుకు సహకరించడం), మారణాయుధాల చట్టంతోపాటు ఐపీసీ సెక్షన్ 120(బీ)(కుట్ర చేయడం) కింద వీరిపై కేసులు నమోదు చేయాలి. ఇందుకు అనుగుణంగా ఈ ముగ్గురిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేస్తున్నాం. తదుపరి విచారణను మార్చి 1వ తేదీన చేపడతాం'' అని న్యాయమూర్తి ఇచ్చిన తీర్పులో స్పష్టం చేశారు.

శ్యాంబాబు జోలికెళ్లని పోలీసులు: చెరుకులపాడు నారాయణరెడ్డిని గత ఏడాది మే 21న కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం రామకృష్ణాపురం వెళ్లే దారిలో కాపుగాచి హత్య చేశారు. తన భర్తను కేఈ కృష్ణమూర్తి కుటుంబమే హత్య చేయించిందని, ఎన్నికల్లో గెలుస్తారనే అక్కసుతోనే ఈ దారుణానికి పాల్పడిందని నారాయణరెడ్డి భార్య కంగాటి శ్రీదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొత్తం 15 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో 12 మందిని మాత్రమే అరెస్టు చేశారు. ఏ14గా ఉన్న కేఈ శ్యాంబాబును వదిలేశారు. ఆయనపై చర్యలు తీసుకునేందుకు సాహసించలేదు. శ్యాంబాబు బహిరంగంగా తిరుగుతూ ప్రభుత్వ కార్యాక్రమాల్లో సైతం పాల్గొంటున్నారు. ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చి ఏ14గా ఉన్న తన పేరును తొలగించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలోకేఈ శ్యాంబాబుతోపాటు జెడ్పీటీసీ సభ్యురాలు బొజ్జమ్మ, అప్పటి వెల్దుర్తి ఎస్‌ఐ నాగతులసీ ప్రసాద్‌లను ముద్దాయిలుగా చేరుస్తూ అరెస్టు వారెంట్ జారీచేయాలని కోరుతూ శ్రీదేవి డోన్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై వాదోపవాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. కోర్టు తాజా ఆదేశాలతోనైనా పోలీసులు కేఈ శ్యాంబాబును అరెస్టు చేస్తారో లేదో చూడాలి.

ముంచింది రూ.16,000 కోట్లు

▶ మొదటి పేజీ తరువాయి

మన బ్యాంకుల్లో గడిచిన ఐదేళ్లలో నీరవ్ మోదీలాంటి ఫ్రాడ్ కేసుల విలువ రూ.64 వేల కోట్లంటే నమ్మగలమా? ఇవన్నీ తట్టుకుని అసలు మన బ్యాంకులు నిలబడతాయా? ఎందరు మోసం చేసినా.. తమకు మూలధనం రూపంలో కేంద్రం డబ్బులిస్తోంది కదా అనే ధీమాతోనే బ్యాంకులు ఇదంతా చేస్తున్నాయా? ఆ డబ్బంతా ఎవరిది? నిజాయితీగా పన్నులు కట్టేవారిదే కదా!!

విదేశాల నుంచి వజ్రాల్ని దిగుమతి చేసుకోవటానికి మోసపూరిత మార్గాల ద్వారా పీఎన్‌బీ నుంచి నీరవ్ మోదీ పొందిన లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్‌ల విలువ రూ.11,400 కోట్లు. వాటి ద్వారా దిగుమతులు చేసుకోవటమే కాదు!! దేశీయంగా కూడా రకరకాల కంపెనీల పేర్లతో వివిధ బ్యాంకుల నుంచి ఏకంగా రూ.4,416 కోట్ల మేర అప్పులు కూడా తీసుకున్నారు. వీటిలో చెల్లించింది చాలా తక్కువ. విశేషమేంటంటే ఈ రుణాలిచ్చిన బ్యాంకుల్లో కూడా పీఎన్‌బీదే అగ్రస్థానం. ఢిల్లీలోని పీఎన్‌బీ శాఖ రూ.3,326 కోట్ల రుణమివ్వగా... ముంబై బ్రాంచీ మరో రూ.514 కోట్ల అప్పు మంజూరు చేసింది. ఇదికాక ముంబైలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.392 కోట్లు... సూరత్‌లోని రత్నాకర్ బ్యాంక్ నుంచి రూ.184 కోట్లు రుణంగా తీసుకున్నారు. ఇప్పుడు మోదీ పారిపోవటం, ఆయన ఆస్తులను దర్యాప్తు సంస్థలు జప్తు చేస్తుండటంతో ఆ రుణాల చెల్లింపు కూడా ప్రశ్నార్థకమైంది.

సన్నిహితులతో కలిసి...

నీరవ్ మోదీ తన సన్నిహితులు హేమంత్ దహ్యాలాల్ భట్, రమేశ్ మాధవ్‌దాస్ అసర్, కేతన్ చంద్రకాంత్ సోలంకి, పరేశ్ ప్రవీణ్‌భాయ్ రాథోడ్, భవీక్ హష్ముక్‌లాల్ దేశాయ్‌తో కలిసి పలు కంపెనీలు ఏర్పాటు చేశారు. ఫైర్‌స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్, రాధాషిర్ జ్యుయలరీ కంపెనీ, ఫైర్‌స్టోన్ ట్రేడింగ్, ఏఎన్ఎం ఎంటర్‌ప్రైజెస్ తదితర పేర్లతో ఏర్పాటు చేసిన ఈ కంపెనీలన్నీ... పీఎన్‌బీ నుంచి తీసుకున్న భారీ రుణాల్లో భాగస్వాములే కావటం గమనార్హం. అంతేకాదు తన భార్య అమీ పేరిట కూడా అమీ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిన నీరవ్... అందులో తన కుటుంబ సభ్యుల్ని డైరెక్టర్లుగా చేర్చారు. దాదాపు ప్రతి కంపెనీ విడివిడిగా కూడా భారీగా రుణాలు తీసుకోవటం ఇక్కడ గమనించాల్సిన విషయం.

స్వాధీనం చేసుకున్న ఆస్తులెంత?

నీరవ్ మోదీ వ్యవహారాన్ని పీఎన్‌బీ అధికారికంగా బయటపెట్టి.. స్టాక్ మార్కెట్లో దాని పతనం మొదలైన కొన్ని గంటల్లోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయన ఆస్తులపై సోదాలు మొదలుపెట్టింది. తొలిరోజే రూ.5,100 కోట్ల విలువైన వజ్రాలు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ట్వీటర్ ద్వారా వెల్లడించింది. కాకపోతే.. వాటిని స్వతంత్రంగా విలువ కట్టే పని జరుగుతున్నట్లు కూడా పేర్కొంది. శుక్రవారం ఇంకో ట్వీట్‌లో మరో రూ.550 కోట్ల విలువైన ఆస్తుల్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. అంటే.. రూ.11,400 కోట్ల విలువైన కుంభకోణంలో సగానికి పైగా స్వాధీనం చేసుకున్నట్టేనా!!? దీనిపై ట్వీటర్ వేదికగా పలు సందేహాలు వెల్లువెత్తాయి. స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ రూ.100 కోట్లు మించదని, ఈడీ కావాలనే వ్యవహారాన్ని తేలిక చేయటానికలా చెబుతోందని సీనియర్ జర్నలిస్టు సుచేతా దలాల్ సహా పలువురు విమర్శలు చేశారు. ఇంత త్వరగా వజ్రాల విలువను లెక్కించటం ఎలా సాధ్యమైందని, అసలు లెక్కించటం పూర్తికాకుండా ఎలా ప్రకటించారన్న ప్రశ్నలు కూడా వెల్లువెత్తాయి.

మోసాల సామ్రాజ్యం ఇంతింత కాదు

నీరవ్ మోదీ మోసం రూ.11,400 కోట్లే! కానీ గడిచిన ఐదేళ్లలో ఘరానా మోసగాళ్లు ఏకంగా రూ.61 వేల కోట్ల మేర బ్యాంకుల్ని ముంచేశారు. ఈ విషయాన్ని స్వయంగా బ్యాంకులే ఆర్‌బీఐకి నివేదించాయని, ఇది సమాచార హక్కు చట్టం ద్వారా వెల్లడైందని 'బ్లూమ్‌బర్గ్' వార్తా సంస్థ వెల్లడించింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి 8,670 కేసుల్లో ఈ మేరకు మోసం జరిగినట్లు తెలియజేసింది. మరోవంక బ్యాంకుల మొండి బకాయిలు సైతం రూ.9 లక్షల కోట్లను దాటేసిన సంగతి తెలిసిందే. చిత్రమేంటంటే బ్యాంకుల మూలధనం ఇలా మోసాలు... మొండి బకాయిల రూపంలో హరించుకుపోతుండటంతో సాధారణ రుణాలివ్వటానికి వాటికి నిధుల కొరత ఏర్పడుతోంది. ఆ కొరతను తీర్చటానికి ప్రభుత్వం తాజాగా రూ.2.1 లక్షల కోట్లను మూలధనం రూపంలో ఇస్తామని ప్రకటించి.. ఆ మేరకు అందజేస్తోంది కూడా. పీఎన్‌బీకి తాజా త్రైమాసికంలో కేంద్రం రూ.12 వేల కోట్ల మేర మూలధనాన్ని అందజేసింది. కాకపోతే నీరవ్ మోదీ ఒక్కడే ఆ మొత్తాన్ని కాజేశాడు!! అదే తమాషా.

నీరవ్ మోదీ అప్పుల సామ్రాజ్యం..

కంపెనీ	బ్యాంకు	సంవత్సరం	అప్పు (రూ.కోట్లలో)
రాధాషిర్ జ్యుయలరీ కంపెనీ	పీఎన్‌బీ (ముంబై - బ్రాడీ హౌస్)	2007	114
ఫైర్‌స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్	పీఎన్‌బీ ఇన్వెస్టర్ సర్వీసెస్(ఢిల్లీ)	2012	846
ఫైర్‌స్టోన్ ట్రేడింగ్ ప్ర. లిమిటెడ్	యూనియన్ బ్యాంక్ (ముంబై)	2012	392
రాధాషిర్ జ్యుయలరీ కంపెనీ	రత్నాకర్ బ్యాంక్ (సూరత్)	2013	184
ఫైర్‌స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్	పీఎన్‌బీ ఇన్వెస్టర్ సర్వీసెస్(ఢిల్లీ)	2014	2,480
ఫైర్‌స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్	పీఎన్‌బీ (ముంబై - బ్రాడీ హౌస్)	2015	400

ఏదైనా ప్రభుత్వ బ్యాంకేగా!!

నీరవ్ మోదీ పలు బ్యాంకుల నుంచి రుణాలే కాక.. పీఎన్‌బీ నుంచి రూ.11,400 కోట్ల మేర లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్‌లను పొందాడు. ఇవి ఎలా పనిచేస్తాయో చూద్దాం...

1. ఇవి కూడా బ్యాంకు గ్యారంటీల్లాంటివే. మనకు బ్యాంకులో ఉండే డిపాజిట్లు చూసో, ఆస్తుల్ని హామీగా పెట్టుకునో బ్యాంకులు ఈ గ్యారంటీలు మంజూరు చేస్తాయి కదా!! ఎల్ఓయూలూ అలాంటివే. కాకపోతే నీరవ్‌కు ఎలాంటి హామీ లేకుండా ముంబైలోని ఓ పీఎన్‌బీ శాఖ వీటిని మంజూరు చేసేసింది.
2. ఈ ఎల్ఓయూలను విదేశాల నుంచి వజ్రాలు దిగుమతి చేసుకోవటానికి వాడుకున్నాడు నీరవ్ మోదీ. వాటిని విదేశాల్లోని భారతీయల బ్యాంకులకిచ్చాడు. అవి పీఎన్‌బీ జారీ చేసినవి కావటంతో వాటికి చెల్లింపులు చేయాల్సింది పీఎన్‌బీయే. దీంతో బ్యాంకులు అక్కడి ఎగుమతి దారులకు డబ్బులు చెల్లించేశాయి.
3. ఆ బ్యాంకులు తిరిగి తమ డబ్బులివ్వాలని పీఎన్‌బీని అడగటంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అప్పుడు పీఎన్‌బీ సీబీఐకి ఫిర్యాదు చేసింది.
4. పీఎన్‌బీకి మోదీ ఎలాంటి చెల్లింపులూ చేయలేదు కనక మునిగిపోయింది పీఎన్‌బీయే. అది మొత్తం రూ.11,400 కోట్లను ఎస్‌బీఐ సహా పలు బ్యాంకులకు చెల్లించాల్సి ఉంది. నిజానికి పీఎన్‌బీ ప్రస్తుత మార్కెట్ విలువ రూ.30 వేల కోట్లు. అంటే తన మొత్తం విలువలో మూడో వంతును అది మోసపోయిందన్న మాట!!

విషవాయువులు ఊపిరి తీశాయి

చిత్తూరు జిల్లా మొరంలో సంపులోకి దిగి ఏడుగురు బలి



ప్రమాదానికి కారణమైన సంపు



ఆస్పత్రి వద్ద మృతుల బంధువులు

పలమనేరు: సంపు శుభ్రం చేయడానికి దిగిన కార్మికులను విషవాయువులు మింగేశాయి. మొదటలోనికి దిగిన ఇద్దరు ఎంతకీ రాలేదని మరో ఇద్దరు.. వారు రాలేదని మిగిలినవారు.. ఇలా ఏడుగురు మృత్యుఒడిలోకి చేరారు. మరో ముగ్గురు తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘోర దుర్ఘటన చిత్తూరు జిల్లా పలమనేరు మండలం మొరంలోని వేంకటేశ్వర హేచరీలో శుక్రవారం జరిగింది. మృతులంతా నిరుపేదలు కావడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మొరం శోకసంద్రమైంది.

అసలేం జరిగిందంటే..

మొరంలోని వేంకటేశ్వర హేచరీలో దాదాపు 150 మంది షిఫ్టులవారీగా పనిచేస్తారు. అందులో పరికరాలను శుభ్రం చేయడానికి, బ్యాక్టీరియాను నిర్మూలించడానికి హైడ్రోక్లోరిక్ యాసిడ్‌ను వాడతారు. తర్వాత వ్యర్థాలను పైపుల ద్వారా 15 అడుగుల లోతైన సంపులోకి పంపుతారు. సంపులో నీటిని వారానికోసారి బకెట్లతో తోడేవారు. కానీ ఈ మధ్య సంపు శుభ్రం చేయక ఎక్కువ రోజులు కావడంతో అందులో కార్బన్‌మోనాక్సైడ్ భారీగా చేరింది. శుక్రవారం హేచరీకి వెళ్లగానే సూపర్‌వైజర్ శివకుమార్‌రెడ్డి అక్కడి సంపును శుభ్రం చేయాలని కార్మికులకు సూచించారు. దీంతో రెడ్డెప్ప, కేశవలు నిచ్చెనతో లోనికి దిగారు. వారు ఎంతకీ పైకి రాకపోవడంతో మరో ఇద్దరు దిగారు. వారు రాకపోవడంతో మిగిలినవారు ఒకరొకరిగా సంపులోకి దిగి పైకి రాలేదు. చివరకు సూపర్‌వైజర్ శివకుమార్‌రెడ్డి కూడా దిగి అస్వస్థతకు గురయ్యాడు. అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదాన్ని పసిగట్టలేకపోయారు. కాసేపటి తర్వాత గమనించిన కార్మికులు వెంటనే 108కు సమాచారమిచ్చారు. ఈలోపే స్థానికులు అక్కడికి చేరుకుని జేసీబీని తెప్పించి సంపు పైభాగాన ఉన్న సిమెంట్ మూతను తొలగించారు. కొందరు కార్మికులు లోనికి వెళ్లి తాళ్ల సాయంతో అందులో ఉన్నవారిని పైకిలాగారు. వీరందరినీ పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు ఏడుగురు మృతి చెందినట్టు ధ్రువీకరించారు. సూపర్‌వైజర్ పరిస్థితి విషమంగా ఉండడంతో వేలూరు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన ఇద్దరు స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

సరిగా లేని సంపు నిర్మాణం

సంపుకు పై భాగాన మోటార్ పెట్టాల్సి ఉండగా సంపులోపల అమర్చారు. దీంతో కార్మికులు లోపలికెళ్లి మోటార్‌కు మరమ్మతులు చేయాల్సి వస్తోంది. లోపలికి మనిషి వెళ్తే చీకట్లో ఏమీ కనిపించని పరిస్థితి. ప్రమాదం జరిగినప్పుడు సైతం కార్మికులు రెండు నిచ్చెనల సాయంతో లోపలికి వెళ్లారు. సంపుపైనే మోటారుంటే నీళ్లను పైపు ద్వారా బయటకు పంపే అవకాశముండేది. ఇదే హేచరీలో గతంలో మామడుగుకు చెందిన రెడ్డి ప్రకాశ్ అనే వ్యక్తి ప్రమాదానికి గురై మృతి చెందాడు. నిబంధనల మేరకు డెయిరీలు, హేచరీల్లో వ్యర్థాలను శుద్ధి చేసే ప్లాంట్ ఉండాలి. కానీ పదేళ్ల నుంచి హేచరీ ఉన్నా వ్యర్థాలను శుద్ధి చేసే ప్లాంట్ లేదు. సంపు పని కార్మికులు చేయకూడదు. వారు కేవలం కోడిగుడ్లను అమర్చడం, కోడి పిల్లలను సంరక్షించడం, బ్యాక్టీరియా రాకుండా రసాయనాలు చల్లడం వంటి పనులు మాత్రమే చేయాలి.

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

మృతుల కుటుంబాలకు వెంటనే రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రన్న బీమా కింద రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. యాజమాన్యం రూ.15 లక్షలు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపిందని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న చెప్పారు. బాధిత కుటుంబీకులకు పింఛన్‌తోపాటు వారి పిల్లలకు చదువు, ఇతర అవసరాలను చూస్తామని తెలిపారు. ఘటనపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు, ఏఎస్పీ రాధిక, జేసీ–2 చంద్రమౌళి, సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి, డీఎస్పీ చౌడేశ్వరి తదితర అధికారులు కార్మికులు చికిత్స పొందుతున్న ఆస్పత్రి వద్ద అవసరమైన చర్యలు చేపట్టారు.

వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి..

ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ప్రకాశం జిల్లాలో ప్రజా సంకల్పయాత్రలో ఉన్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ట్విట్టర్‌లో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ నాయకుల ద్వారా వివరాలు తెలుసుకుని చికిత్స పొందుతున్నవారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. కాగా, పూతలపట్టు ఎమ్మెల్యే డా.సునీల్‌కుమార్, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ఆస్పత్రి వద్ద మృతుల కుటుంబాలను పరామర్శించారు.



వెంకటరాజు బాబు రామచంద్రయ్య గోవిందస్వామి రెడ్డెప్ప రమేష్ కేశవ

మృతులు వీరే..

ఈ ఘటనలో మృతి చెందిన వారిలో పలమనేరు మండలం మొరం గ్రామానికి చెందిన రెడ్డెప్ప(45), రమేశ్ (32), అయ్యంరెడ్డిపల్లికి చెందిన కేశవ (23), కూర్మాయికి చెందిన గోవిందస్వామి (45), శ్రీరంగరాజపురానికి చెందిన రామచంద్రయ్య (23), కర్ణాటకలోకి తిమ్మాయపల్లికి చెందిన బాబు (35), చంద్రగిరి మండలం అరిగులవారిపల్లికి చెందిన వెంకటరాజు (23) ఉన్నారు. అనంతపురానికి చెందిన శివకుమార్‌రెడ్డి (46), కూర్మాయికి చెందిన మహేశ్ (23), బైరెడ్డిపల్లి మండలం కంచనపల్లికి చెందిన హరికృష్ణ (24)లు అస్వస్థతకు గురయ్యారు. కాగా, ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని తెలియగానే కుటుంబసభ్యులు, బంధువులు ఆస్పత్రికి చేరుకుని గుండెలవిసేలా రోదించారు.

8న రాష్ట్ర బడ్జెట్

- 5న గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం
- కేంద్రం అవసరమైన నిధులివ్వలేదు– ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు
- మోసపోయామని భావిస్తే ప్రజల నిర్ణయాలు కఠినంగా ఉంటాయి
- ముందస్తు బడ్జెట్ కసరత్తు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

సాక్షి, అమరావతి

వచ్చే నెల 5వ తేదీన గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 8వ తేదీన 2018–19 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు బడ్జెట్‌ను సభకు సమర్పించనున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ముందస్తు బడ్జెట్ కసరత్తు సమావేశాన్ని ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించారు. కేంద్రం అవసరమైన నిధులివ్వలేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని సీఎం వ్యాఖ్యానించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల మేరకు కేంద్రం నుంచి సక్రమంగా సాయం అందడం లేదన్నారు. మోసపోయామని, నష్టపోయామని ప్రజలు ఒక నిశ్చితాభిప్రాయానికి వస్తే వారు తీసుకునే నిర్ణయాలు కఠినంగా ఉంటాయన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు తగ్గట్టు పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖల పనితీరుపై వివిధ ఏజెన్సీలు ఇస్తున్న ర్యాంకింగులను కూడా పరిగణనలోకి తీసుకుని పనితీరు మెరుగుపరుచు కోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సుస్థిర వృద్ధి, ప్రజల సంతృప్తి అంతిమ లక్ష్యంగా రానున్న బడ్జెట్‌ను రూపొందాలని సూచించారు. ఎంతమేర నిధులు అవసరమో అన్ని ప్రభుత్వ శాఖలు అంచనాలు సిద్ధం చేసుకోవాలని, అభివృద్ధిలో ఎక్కడ ఉన్నామనే దానిపై ప్రతిశాఖ స్వీయ విశ్లేషణ చేసుకోవాలని చెప్పారు. కొన్ని శాఖల్లో ఇంకా ఆశించిన పురోగతి కనిపించడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, వ్యవసాయం, జలవనరులు తదితర శాఖలలో తీసుకున్న నిర్ణయాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్ శాఖలో మంచి ఫలితాలు సాధించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఎన్నో పురస్కారాలు దక్కించుకుందని చెప్పారు. జలవనరుల శాఖలో ప్రవేశపెట్టిన విధానాలు, చేపట్టిన కార్యక్రమాలతో భూగర్భజలాలు పెంచగలిగామని, దీంతో వర్షపాతం తక్కువ నమోదైనా వ్యవసాయ విద్యుత్ వినియోగం బాగా తగ్గిందని చెప్పారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో ఇంటర్నేషనల్ బెంచ్ మార్క్ చేరుకోవడానికి కృషి చేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి సీఐఐ భాగస్వామ్య సదస్సులో దీనిపై ప్రత్యేకంగా ఒక సెషన్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అన్ని వనరులు ఉన్నా వృద్ధిలో మాత్రం వెనుకబడి వున్నాయని, సమగ్ర దృష్టి, సరైన దృక్పథం లేకపోవడమే అందుకు కారణమన్నారు. వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని తెలిపారు. సాంకేతికత వినియోగించుకోవడంలో రాష్ట్రం ముందంజలో ఉందని గుర్తుచేశారు. ఓడీఎఫ్ తరహాలో రాష్ట్రంలో పీహెచ్‌ఎఫ్ (పాట్ హోల్స్ ఫ్రీ)కి వెళ్లాలని నిర్దేశించుకున్నట్టు వెల్లడించారు.



సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు, పాల్గొన్న మంత్రులు.



నిజానిజాలు నిగ్గు తేల్చేందుకే జేఎఫ్‌సీ

- జనసేన నిజనిర్ధారణ కమిటీ తొలి సమావేశంలో నిర్ణయం
- హోదా, విభజన చట్టంలో అంశాల అధ్యయానికి కమిటీ ఏర్పాటు

సాక్షి, అమరావతి: ఇచ్చిన హామీలను పాలకులు బేఖాతర్ చేశారని, చేయని నేరానికి రాష్ట్ర ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన జనసేన నిజనిర్ధారణ కమిటీ తొలి సమావేశం అభిప్రాయపడింది. అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేని పార్టీలనే ఈ సమావేశానికి ఆహ్వానించినట్టు జనసేన వర్గాలు తెలిపాయి. ఈ భేటీకి లోక్‌సత్తా నేత జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షత వహించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల్‌గౌడ, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు కె.రామకృష్ణ, పి.మధు, కాంగ్రెస్ నాయకులు గిడుగు రుద్రరాజు, గౌతమ్, ప్రముఖ న్యాయవాది ప్రమోద్‌రెడ్డి, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, మాజీ ఎంపీ కొణతాల రామకృష్ణ, తోట చంద్రశేఖర్‌తో పాటు వివిధ రంగాల ప్రముఖులు, మిలిందా బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. విభజన చట్టం అమలు, ప్రత్యేక హోదా, రాష్ట్రానికి నిధుల కేటాయింపు తదితర అంశాలపై అధ్యయనం కోసం కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు, మహారాష్ట్ర క్యాడర్ ఐఏఎస్ అధికారిగా పనిచేసిన టి.చంద్రశేఖర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తూ నిజనిర్ధారణ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

హామీలు నెరవేరకపోవటంపై జనంలో అసంతృప్తి: జేపీ

సమావేశం అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ తాను పార్టీ పెట్టడానికి కారణం రాష్ట్ర విభజనలో జరిగిన అన్యాయమేనన్నారు. ఏపీ, తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదనే బాధ ప్రజల్లో వ్యక్తమవుతోందని జేపీ చెప్పారు. నాటి ప్రధాని హోదాలో మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీకి చట్టబద్ధత ఉంటుందన్నారు. ప్రత్యేక హోదాపై ఈనెల 18న విజయవాడలో వామపక్ష పార్టీలు రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. కాంగ్రెస్ నేత గౌతమ్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన పాపం కాంగ్రెస్‌దే అంటున్నారని, తాము చేసిందే పాపమైతే టీడీపీ చేసింది కూడా పాపమేనన్నారు. విభజనకు అనుకూలంగా చంద్రబాబు రెండు సార్లు లేఖలు ఇచ్చారన్నారు.



హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన జేఎఫ్‌సీ సమావేశంలో పాల్గొన్న జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, జేపీ, రామకృష్ణ, మధు, ఉండవల్లి, నాగేశ్వర్ తదితరులు

అధ్యయనాలు ఇక చాలు: నాగేశ్వర్

ఇప్పటికే పలు అధ్యయనాలు, అంకెలు, సంఖ్యలు, రాష్ట్రానికి అన్యాయం జరిగిన తీరు.. అన్ని వివరంగా ఉన్నందున మళ్లీ అధ్యయనాలు అవసరం లేదని, డిమాండ్ల సాధన కోసం ప్రజల్లోకి వెళ్లాలని ప్రొఫెసర్ నాగేశ్వర్ పిలుపునిచ్చారు. అన్యాయాన్ని సహించే స్థితిలో ప్రజలు లేరని, తిరగబడతారన్న భాషతోనే సమాధానం చెప్పాలన్నారు. కేంద్రం దిగిరావడమో లేక ప్రజలు మారడమో చేయాలన్నారు.



అధ్యయనం వెనుక ఆంతర్యమేంటో!

- కమిటీతో కాలయాపనే అంటున్న నిపుణులు
- ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాలని సూచన

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి:

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన తీవ్ర అన్యాయంపై పోరుబాట పట్టాల్సిన సమయంలో అధ్యయనం పేరిట కాలయాపన జరుగుతుండడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ప్రజలతో కలిసి ముందడుగు వేయాల్సింది పోయి జాప్యానికి దారితీసే కార్యక్రమాలు ఎందుకనే ప్రశ్న తలెత్తుతోంది. ఓవైపు తాము నిధులు ఇచ్చామని కేంద్రం వల్లెవేస్తుండగా, మరోవైపు రాష్ట్రం ప్రభుత్వం కూడా తాము అందుకున్నవి ఇవే నంటూ లెక్కలు చెబుతోంది. అలాంటప్పుడు మళ్లీ నిధుల వివరాలు ఇవ్వాలని కోరడం, వాటిపై కమిటీ అధ్యయనం చేస్తుందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చెప్పడం విడ్డూరంగా ఉందని నిపుణులు అంటున్నారు. ప్రత్యేక హోదా అంశం ప్రజల్లో బాగా వెళ్లానుకున్న తరుణంలో ఆ దిశగా పయనించాల్సింది పోయి లెక్కలు తేల్చడానికంటూ జాప్యం చేయడంలో ఔచిత్యం ఏంటనే ప్రశ్న తలెత్తుతోంది.

కొత్తగా తెలుసుకోవాల్సింది ఏంటి?

ప్రత్యేక హోదా వద్దు ప్యాకేజీ ముద్దు అన్న తెలుగుదేశం పార్టీని, హామీలను విస్మరించిన బీజేపీ తీరును ఎండగడుతూ డిమాండ్లను సాధించుకోవాల్సి ఉందని నిపుణులు గుర్తుచేస్తున్నారు. గత నాలుగేళ్లుగా అన్ని లెక్కలు అందుబాటులో ఉన్నాయని, అవి అందరికీ తెలిసిన అంశాలేనని అంటున్నారు.

రాష్ట్రాభివృద్ధికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా రాకపోవడంతో ఇప్పటికే ఏపీకి తీవ్ర అన్యాయం జరిగింది. ఈ అన్యాయంపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉన్నందున కొత్తగా అధ్యయనం ద్వారా తెలుసుకోవాల్సింది ఏమీలేదు.

మీడియాతో పాటు సోషల్ మీడియా ద్వారా అన్ని కోణాల్లో ఎప్పటికప్పుడు సమాచారం ప్రజలకు అందుతోంది. నాలుగేళ్ల విలువైన సమయం రెండు ప్రభుత్వాల మాయమాటల మధ్య ముగిసిపోయింది. ఇంకా అధ్యయనం పేరిట కాలయాపన తగదని, పోరాటమే శరణ్యమని ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రస్తావించడాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు. కమిటీతో కాలయాపన తప్ప ఆశించిన ప్రయోజనాలు లభించవని నిపుణులు స్పష్టం చేస్తుండడం గమనార్హం.

వైభవంగా శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్థ స్నానం



చక్రతీర్థ స్నానాలకు వంశధార నదీ తీరానికి తరలివచ్చిన భక్త జనం (ఇన్‌సెట్‌లో) చక్రతీర్థ స్నానానికి ఉత్సమ మూర్తులను తీసుకెళ్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని ముఖలింగేశ్వరస్వామి చక్రతీర్థ స్నానాలు వంశధార నదీ తీరంలో శుక్రవారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు లక్షలాదిగా ప్రజలు తరలిరావడంతో నదీతీరం జన సంద్రంగా మారిపోయింది. శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను నంది వాహనంపై కొలువుదీర్చి మధ్యాహ్నం నదికి ఉత్తరదిశలో ఉన్న ఎల్.ఎన్.పేట మండలం మిరియాపల్లి వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయ అర్చకులు వంశధార నదిలో స్వామి వారికి చక్రతీర్థ స్నానాలు జరిపించారు.

ఇచ్చినవి ఖర్చు చేయకుండా అదనపు నిధులు ఇవ్వం: యనమల

సాక్షి, అమరావతి: బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వ్యయం చేయకుండానే తొలి త్రైమాసికంలోనే అదనపు బడ్జెట్ అడిగితే ఇచ్చేది లేదని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు పలు శాఖలకు స్పష్టం చేశారు. అవసరమైతే చివరి త్రైమాసికంలో అదనపు బడ్జెట్‌కు ప్రతిపాదించాలని ఆయన సూచించారు. బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి శుక్రవారం సచివాలయంలో పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, సాగునీటి తదితర శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు కేటాయించిన నిధులను అవసరాలకు అనుగుణంగా ఇతర పథకాలు ప్రాజెక్టులకు వినియోగించుకునే వెసులుబాటు కల్పించామన్నారు.

ప్రత్యేక హోదా.. ప్యాకేజీ ఒక్కటే: మంత్రి కళా

రామవరం (అనపర్తి): ప్రత్యేక హోదా అన్నా .. ప్రత్యేక ప్యాకేజీ అన్నా ఒక్కటేనని విద్యుత్ శాఖ మంత్రి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు వ్యాఖ్యానించారు. కేంద్రం ఇచ్చిన హామీల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలంలోని రామవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మార్పులు, చేర్పులు ఉంటాయని చెప్పుకొచ్చారు.

'జీవో 76 అమల్లోకి రాకపోతే పోరుబాటే'

సాక్షి, అమరావతి: అర్చకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని జీవో నంబర్ 76ను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. 13 నెలలు గడుస్తున్నా దాన్ని అమలు చేయకపోవడంపై ఏపీ అర్చక సమాఖ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నెల రోజుల్లోగా ఈ జీవోను అమలు చేయాలని, లేకపోతే పోరాటం తప్పదని హెచ్చరించింది. శుక్రవారం విజయవాడలో జరిగిన అర్చక ఆత్మావలోకన సదస్సులో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ అర్చక సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దింటి రాంబాబు తెలిపారు. రాష్ట్ర దేవదాయ మంత్రి పి.మాణిక్యాలరావు ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.



సాక్షి

శనివారం, ఫిబ్రవరి, 17


విషాద పరంపర

తుపాకి సంస్కృతి మరోసారి అమెరికాలో నెత్తురు పారించింది. ఫ్లోరిడా రాష్ట్రంలోని పార్క్‌లాండ్ నగరంలో ఉన్న పాఠశాలలో ఒక ఉన్మాద యువకుడు సెమీ ఆటోమాటిక్ రైఫిల్ చేతబూని మూడంటే మూడే నిమిషాల్లో 17మంది పసివాళ్ల ఉసురుతీశాడు. మరో 15మందిని గాయపరిచాడు. వీరిలో ముగ్గురు మినహా మిగిలినవారికి ప్రాణాపాయం తప్పి ఉండొచ్చుగానీ ఈ ఉదంతం సృష్టించిన భయోత్పాతం వీరిని జీవితాంతమూ వెన్నాడుతూనే ఉంటుంది. కొత్త సంవత్సరం ప్రారంభమై 45 రోజులవుతుండగా అక్కడి పాఠశాలల్లో తుపాకి పేలడం ఇది 18వసారి. 3,200 మంది చదువుకునే ఒక పాఠశాలలో అప్పటికే దాన్నుంచి బహిష్కృతుడైన ఒక ఉన్మాద విద్యార్థి ప్రవేశించి, పిల్లల్ని కాల్చుకుంటూ పోవడం ఊహించడానికే భయంకరమైన సన్నివేశం. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడల్లా తీవ్ర సంతాపం ప్రకటించడం, ఊరడింపు మాటలు మాట్లాడటం అమెరికాలో మామూలే. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈసారి కూడా ఆ లాంఛనాన్ని పూర్తిచేశారు. దాంతోపాటు ఎప్పటిలాగే దృష్టి మళ్లించే ప్రయత్నం కూడా చేశారు. నిందితుడి మానసిక ఆరోగ్యం బాగా లేదన్నారు. నిరుడు టెక్సాస్ చర్చిలో ఒక ఉన్మాది 26మందిని కాల్చి చంపేసినప్పుడు కూడా ఆయన అచ్చం ఇలానే మాట్లాడారు. అప్పుడు మాత్రమే కాదు... తుపాకి పేలినప్పుడల్లా ఆయనకు అందులో మానసిక అనారోగ్యమే సమస్యగా కనిపిస్తుంది. చదువుల బడులు జేమ్స్‌బాండ్ సినిమాల తరహాలో తుపాకి కాల్పులకు వేదికలు కావడం అభివృద్ధి చెందిన దేశాల్లో ఒక్క అమెరికాలోనే కనిపిస్తుంది. ఇది దాని ప్రారబ్ధం కాదు... చేజేతులా చేసుకున్నది.

అమెరికా పౌరులకు తుపాకి కలిగి ఉండే హక్కు ఎన్నడో 1791లో అక్కడి రాజ్యాంగానికి చేసిన రెండో సవరణ ద్వారా అమల్లోకొచ్చింది. దీన్ని వదుల్చుకోవడానికి సరిగ్గా యాభైయ్యేళ్లక్రితం ఆ దేశానికి అవకాశం వచ్చింది. 1963లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడీని దుండగులు కాల్చిచంపాక సాధారణ పౌరులకు సులభంగా తుపాకులు అందుబాటులోకి రానీయొద్దన్న డిమాండు వచ్చింది. అయితే అది త్వరలోనే చల్లారిపోయింది. కానీ 1968లో పౌర హక్కుల ఉద్యమ నాయకుడు మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్, సెనెటర్ రాబర్ట్ ఎఫ్ కెనడీ సైతం ఇదే రీతిలో ప్రాణాలు కోల్పోయాక ఆ చర్చ మళ్లీ తలెత్తింది. అది సవ్యంగా కొనసాగి, ఒక అర్ధవంతమైన పరిష్కారం లభించి ఉంటే అమెరికా ఇప్పుడీ పరిస్థితుల్లో ఉండేది కాదు. కానీ ఆ సంవత్సరం తుపాకుల నియంత్రణ చట్టం అమల్లోకొచ్చింది. దాని ప్రకారం తుపాకుల అమ్మకందార్లు పోస్టు ద్వారా జరిగే అమ్మకాల్ని నిలిపేయాలి. అలాగే తుపాకి కొనేవారికి నేర చరిత్ర ఉందో, లేదో చూడాలి. మానసిక రోగులకు అమ్మకూడదు. ఇలాంటివే ఇంకా చాలా నిబంధనలున్నాయి. కానీ అంగట్లో సరుకులమ్మినట్టు తుపాకులు అమ్మకూడదన్న నిషేధం మాత్రం లేదు. ఫలితంగా ఎవరైనా తుపాకి కొనుక్కోవచ్చు. వారికి దాంతో ఏం పని, ఎందుకు కొన్నారని ఆరా తీసే నాథుడు లేడు. ఆస్ట్రేలియాలో 1996లో ఉన్మాది ఒకడు 35మంది పర్యాటకుల్ని కాల్చిచంపినప్పుడు అక్కడి ప్రభుత్వం చురుగ్గా కదిలి పౌరుల వద్ద ఉన్న తుపాకుల్ని వెనక్కు ఇచ్చేయమని కోరింది. అందుకైన డబ్బు వెనక్కి ఇచ్చింది. అవి తప్పనిసరనుకుంటున్నవారు పోలీసులకు దరఖాస్తు చేసుకుంటే వారు తనిఖీ చేసి పర్మిట్ మంజూరు చేసే విధానం అమల్లోకి తెచ్చారు. బ్రిటన్‌లోనూ, ఇతర పాశ్చాత్య దేశాల్లోనూ ఇలాంటి విధానమే అమల్లో ఉంది.

తుపాకులు విచ్చలవిడిగా లభించేచోట వాటివల్ల ముప్పు ఎక్కువ ఉంటుందని, పకడ్బందీ నియంత్రణలున్నచోట తీవ్రత తక్కువుంటుందని ఇంగితజ్ఞానం ఉన్నవారికి అర్ధమవుతుంది. కానీ రిపబ్లికన్ పార్టీకి ఆ జ్ఞానం లేదు. బరాక్ ఒబామా పదవిలో ఉన్నప్పుడు ఈ తుపాకుల సంస్కృతిని ధ్వంసం చేయాలని గట్టిగా ప్రయత్నిస్తే రిపబ్లికన్లు దాన్ని సాగనివ్వలేదు. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ (ఎన్‌ఆర్‌ఏ)కు వత్తాసుగా, దానికి లబ్ధి చేకూరేలా మొదటినుంచీ అది వ్యవహరిస్తోంది. ప్రపంచంలో పౌరుల దగ్గరున్న తుపాకుల్లో సగం అమెరికా వాసుల్లోనే ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అలాగని అమెరికాలో అందరికీ ఈ పిచ్చి లేదు. జనాభాలో 3 శాతంమంది వద్ద మాత్రమే తుపాకులున్నాయి. అయితే వీరిలో ఒక్కొక్కరి వద్ద సగటున 40 తుపాకులుంటాయని అంచనా. మొత్తంగా పౌరుల దగ్గరున్న తుపాకుల సంఖ్య 13 కోట్ల 30 లక్షలు. ఇవి నిరుడు వెలువడిన గణాంకాలు. విషాదమేమంటే 1968 నుంచి ఇంతవరకూ తుపాకుల కారణంగా అమెరికాలో మరణించినవారి సంఖ్య ఆ దేశ చరిత్రలో జరిగిన మొత్తం యుద్ధాలన్నిటిలో చనిపోయినవారి అమెరికన్ల సంఖ్య కన్నా చాలా ఎక్కువ. ఏటా అమెరికాలో తుపాకి హింసతో 33,000 మంది చనిపోతున్నారు. ఇందులో మూడింట రెండొంతులు ఆత్మహత్యలు, మిగిలినవి హత్యలు. గాయపడేవారి సంఖ్య 70వేల పైమాటే. తుపాకులు లేకుండా చేయాలన్న డిమాండు అరణ్యరోదన అవుతుండగా, ఆ బూచి చూపించి ఇతరేతర వ్యాపారాలు విస్తరిస్తున్నాయి. పిల్లలకు బుల్లెట్ ప్రూఫ్ బ్యాక్‌ప్యాక్‌లు అమ్మడం మొదలుకొని పాఠశాలల పకడ్బందీ రక్షణ బాధ్యత తీసుకుంటామంటూ సొమ్ము చేసుకునే సంస్థల వరకూ అనేకం వెలుస్తున్నాయి. వాటి వ్యాపారం విలువ నిరుడు దాదాపు 300 కోట్ల డాలర్లు!

ఇలాంటి విపత్కర పరిస్థితికి దేశం చేరుకుంటే డోనాల్డ్ ట్రంప్ ఎప్పటి మాదిరే 'మానసిక అనారోగ్యం' వాదన తీసుకురావడమంటే అమెరికా ప్రజల్ని వంచించడమే. మళ్లీ ఒకటి, రెండు వారాల్లో ఇవే ఘటనలు పునరావృతం కావడానికి దోహదపడటమే. ఎటునుంచో ఉగ్రవాదులు చొరబడి దురంతాలకు పాల్పడతారని అనుక్షణం వణికే అమెరికా సమాజం తనలో అంతర్లీనంగా తిష్ట వేసుకుకూర్చున్న శత్రువు జాడను పసిగట్టలేకపోతోంది. దానికి వ్యతిరేకంగా బలమైన స్వరం వినిపించలేకపోతోంది. కత్తి అంచున సాగే తన ప్రయాణంలో ప్రతి అడుగూ ప్రాణాంతకమైనదేనని గుర్తించనంతవరకూ... దాన్ని సరిదిద్దుకోనంతవరకూ అమెరికాకు ఇలాంటి విషాద ఉదంతాలు తప్పవు.



"ప్రమాదకరమైన ఈ 'మారణాయుధాల'ను సమాజం నుంచి దూరంగా పెట్టడానికి మనం ఇంకా ఎన్ని ప్రాణాలను బలిపెట్టాలి?"

– స్టీఫెన్ కింగ్
అమెరికన్ రచయిత

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, తిథి శు.విదియ రా.3.54 వరకు, తదుపరి తదియ, నక్షత్రం శతభిషం ఉ.11.00 వరకు, తదుపరి పూర్వాభాద్ర, వర్జ్యం సా.5.40 నుంచి 7.20 వరకు, దుర్ముహూర్తం ఉ.6.28 నుంచి 8.01 వరకు, అమృతఘడియలు తె.3.44 నుంచి 5.23 వరకు (తెల్లవారితే ఆదివారం).

సూర్యోదయం : 6.30
సూర్యాస్తమయం : 5.58
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం: ప.1.30 నుంచి 3.00 వరకు



నమాజ్ వేళలు

ఫజర్	5.29	మగ్రీబ్	6.19
జొహర్	12.30	ఇషా	7.32
అసర్	4.42		

బియాస్‌లో నిమజ్జనం చేయాలి



శేఖర్ గుప్తా

బ్యాంకుల జాతీయకరణను కొనసాగించడమే కాకుండా రూ. 2.11 లక్షల కోట్ల పన్ను చెల్లింపుదారుల డబ్బును కరిగించేసిన రాజకీయ తప్పిదాన్ని మనం ఏమని పిలవాలి? పంజాబ్ నేషనల్ బ్యాంకు.. మహారాష్ట్ర సుగర్ బెల్ట్‌కి చెందిన రాజకీయ బందిపోట్ల యాజమాన్యంలోని చిన్న సహకార బ్యాంకును పోలిన మరీ పనికిరాని బ్యాంకు ఏమీ కాదు. అది దేశంలోనే రెండవ అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు. ప్రపంచంలోనే అత్యంత ధనిక బందిపోట్లు సంవత్సరాలుగా ఆ బ్యాంకులో దూరారని బయటపడ్డ కుంభకోణం తెలుపుతోంది.

ఇది మీకు ఆవలింతలు తెప్పించినా మరొకసారి కూడా చెప్పక తప్పదు. చాలామంది లాగే ఈ సూక్తి గురించి నేను కొంచెం చెబుతాను. సంక్షోభంలో ఉన్న అవతలి వారిని అణచివేసే అవకాశం వచ్చినప్పుడు ఎప్పుడూ విడిచిపెట్టకూడదు. ఇంత ప్రాచుర్యం ఉన్నప్పటికీ ఈ ప్రవచనాన్ని చాలా తక్కువ సందర్భాలలో మాత్రమే ప్రయోగిస్తూ ఉంటారు. ఎందుకంటే దీనిని ప్రయోగించాలంటే ఒకింత సాహసం అవసరం. అధికారులకీ, ఉద్యోగంలో ఉంటూ కాలక్షేపం చేసేవాళ్లకీ, రిస్క్ తీసుకోవడానికి ఏమాత్రం ఇచ్ఛగించని వారికి ఇది ఐచ్ఛికం కూడా. ఇక్కడ ఈ సూక్తిని మళ్లీ మోగించడానికి కారణం– ప్రధాని నరేంద్ర మోదీ పైన చెప్పుకున్న ఆ ముగ్గురు మనుషుల లాంటి వారు కాదని చెప్పడానికే. ఇందిరాగాంధీ తరువాత భారత రాజకీయాలలో రిస్క్‌ను ఎదుర్కొనడానికి ఏమాత్రం వెనుకాడని నాయకుడు నరేంద్ర మోదీయే. అయితే హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే, సరిగ్గా ఇందిరాగాంధీ చేసిన ఘోరమైన చర్యలను తుడిచిపెట్టడానికి ఆయనకు తగిన ధైర్యం ఉండాలని మనం కోరుకుంటున్నాం.

1969లో కాంగ్రెస్ పార్టీని చీల్చిన తరువాత సోషలిస్టు సమాజం కోసమన్న పేరుతో ఇందిరాగాంధీ పెద్ద వాణిజ్య బ్యాంకులను జాతీయం చేస్తున్నట్టు నాటకీయంగా ప్రకటించారు. 1991లో బ్యాంకు సంస్కరణలు అమలు పరిచేవరకు కూడా ఈ బ్యాంకుల జాతీయకరణ కార్యక్రమం సాగింది. బీమా, బ్యాంకుల జాతీయకరణ ద్వారా, అభివృద్ధికి సంబంధించిన అన్ని ఆర్థిక సంస్థలను ఆమె ప్రభుత్వ అధీనంలోకి తెచ్చారు. ఆ విధంగా మొత్తం భారత సంప్రదాయక ఆర్థిక వనరుల మీద ప్రభుత్వం పెత్తనం తీసుకువచ్చారు. అయితే తను చేపట్టిన నకిలీ, సంపద తరుగుదల సామ్యవాదాలకే ఎన్నికల తరువాత ఎన్నికలలో ఆమెకు విజయాలు చేకూరాయి. తాను సంపన్నుల నడ్డి విరుస్తున్నానని ఆమె పేదలను నమ్మించగలిగారు. అలాగే భవిష్యత్తులో పేదల కోసం ఏదో మేలు చేయబోతున్నట్టు నమ్మించారు.

అయితే పేదలకు ఎలాంటి మేలు జరగలేదు. కానీ వారు మాత్రం మోసానికి గురవుతూనే ఉన్నారు. ఆమె ఎన్నికలలో తన విజయ యాత్రను సాగిస్తూనే ఉన్నారు. 1973లో చమురు సెగ తగలడం (యోమ్ కిప్పుర్ యుద్ధం తరువాత)తో పాటు, ఇతర పరిణామాలతో భారత ద్రవ్యోల్బణం రేటును తారస్థాయికి, అంటే 1920ల నాటి స్థాయికి తీసుకుపోయాయి. దీనితోనే ఆమె ఆర్థిక విధానాలలోని డొల్లతనం బయటపడిపోయింది. సోషలిస్టు పూనకంతో వేగిపోయిన ఆ దశ నుంచి బయటపడి మళ్లీ పునరుత్తేజం పొందడానికి గడచిన నలభయ్ సంవత్సరాల నుంచి భారతదేశం శ్రమిస్తూనే ఉంది. భారతదేశం తన మూర్ఖత్వం ఏమిటో తను గుర్తించింది కానీ, మనం మరో జాతీయ ప్రయోజనాన్ని పరీక్షించే పనిలో ఉండడం వల్ల ఆ పని చాలా ఆలస్యమైపోయింది.

ప్రభుత్వాల ప్రజాకర్షక విధానం ఎంత ఆకర్షణీయమో, ఎంత సులభమో, ఆఖరికి ఎంత ప్రమాద రహితమో మన రాజకీయ చరిత్ర చక్కగా చెబుతుంది. ఆ విధానాన్ని తల కిందులు చేయడం ఎలాంటి సవాలో, ఎంత ప్రమాదకరమో, అందువల్ల ఎంత అపఖ్యాతి పాలు కావలసి వస్తుందో కూడా రాజకీయ చరిత్ర చెబుతుంది. సంస్కరణవాదులలో అతి సాహసికులు మాత్రమే అలాంటి 'పాంగాస్'(గనిలోకి నడవడం అని స్థూలంగా చెప్పవచ్చు)కు సిద్ధపడతారు. పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్‌సింగ్ 1991లో ఇలాంటి సాహసం చేశారు. తరువాత యశ్వంత్ సిన్హా, జస్వంత్ సింగ్‌లతో కలసి అటల్ బిహారీ వాజపేయి కూడా అలాంటి సాహసం చేసినవారే.

జాతిహితం



నీరవ్ మోదీ

అయితే మోదీ నుంచి ఇంతకు మించిన నాటకీయమైన దానిని దేనినో మనం ఆశిస్తున్నాం. ఇందిర పుణ్యమా అని దాదాపు దివాలా స్థితికి వచ్చిన బ్యాంకులు ఆయనకు దక్కాయి. గడచిన నాలుగేళ్లుగా వాటిని ఆయన తాజా మూలధనం మూటలతో నింపుతూనే ఉన్నారు. దేశంలోని సంపన్నవర్గాలకీ, అత్యంత అవినీతి పరులకీ రుణాలు పందారం చేసి, పన్ను చెల్లింపుదారులు నిజాయితీగా చెల్లించిన ధనాన్ని ఆ బ్యాంకులకు ధారపోస్తున్నారు.

దేశంలోని 21 ప్రభుత్వ రంగ బ్యాంకులే దేశ ఆర్థిక వ్యవస్థకు ఇప్పటికీ కీలకంగా ఉన్నాయి. 55 నుంచి 60 శాతం వరకు భారత్ మార్కెట్‌కు ఈ బ్యాంకులే జవాబుదారులు. ఇందులో ఎక్కువ బ్యాంకులు షేర్‌మార్కెట్‌లో లిస్ట్ అయినవే కూడా. అయితే ఈ విషయాన్ని బాగా గుర్తు పెట్టుకోండి. మీరంతా ఊపిరి బిగపట్టి వినండి. ఘనత వహించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా అన్ని బ్యాంకుల మార్కెట్ కేపిటలైజేషన్ (విలువ) (ఇవాళ్టికి రూ. 50,000 కోట్లు) పాతికేళ్ల క్రితమే ఆవిర్భవించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్ కంటే తక్కువ. ప్రైవేటు బ్యాంకులతో పోల్చి చూస్తే ప్రభుత్వ రంగ బ్యాంకులు దశాబ్దాల నాటి ఇంకా చెప్పాలంటే శతాబ్దాల క్రితం నాటి వారసత్వాన్నే కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ సంపదను కోల్పోతున్న క్రమం ఈ రీతిలో ఉంది.

ఏదైనా కంపెనీలో ఎవరైనా వాటాదారుని పిలిచి అడగండి. మీ ధనంతో మీ యాజమాన్యం కనుక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మీరు బయటకి వస్తారా అని అడగండి. వారు తప్పనిసరిగా వస్తారు. కానీ వారు ప్రభుత్వ రంగ సంస్థలో ఉంటే మాత్రం ఆ పని చేయరు. పైగా ఆ ఉత్పాతాన్ని ఇంకొంత విస్తరింపచేయడానికి ఇంకొంత ధనాన్ని కూడా ధారపోస్తారు. ఎందుకు? ఎందుకంటే, అది మీ ధనం కాదని మీకు తెలుసు. ఆ ధనం ఆలోచనలేని వాళ్లది. మూర్ఖులది. వీరి ధనాన్ని ధారపోసి భవిష్యత్తులో వారికోసం ఏదో చేస్తామన్న భ్రాంతిని కలిగిస్తాం. ఇది చాలా అన్యాయమే అయినప్పటికీ పన్ను ఎగవేతదారులు, దివాలాకోరులు తాము దివాలా తీయించినవాటినే మరిన్ని రాయితీలతో తిరిగి తీసుకోవాలని అనుకుంటున్నారు. దావోస్‌లో ప్రధాని మోదీతో కలిపి తీయించుకున్న గ్రూప్ ఫొటోలో అలాంటి వ్యక్తులు కనిపిస్తారు.

భారతీయ బ్యాంకులు ఆగి ఆగి ఇలాంటి దారుణమైన రుణ సంక్షోభంలో చిక్కుకుంటూ ఉంటాయి. ఇలాంటి పనికి పాల్పడినవారి జాబితాను పరిశీలిస్తే ఒకే రకమైన వ్యక్తులే ఇలాంటి పాల్పడుతున్న సంగతి అర్థమవుతుంది. ఇదెలా జరుగుతుందంటే వారు తిరిగి రుణం కోసం అదే సర్కారీ బ్యాంకులకు వెళ్లగలరు. మళ్లీ మోసపూరితమైన ప్రతిపాదనలు చూపి రుణాలు తీసుకోగలరు. మళ్లీ చెల్లించడం విఫలం కాగలరు కూడా. చారిత్రకంగా ఇదంతా మనకు తెలిసినప్పటికీ నమ్మశక్యమైన ఒక ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నాం. అక్కడ రుణం క్షమించదగినదే. ఈ జాబితాలో ఉన్నవారు మళ్లీ మళ్లీ మోసగిస్తున్న బ్యాంకులన్నీ ప్రభుత్వ బ్యాంకులేనని మళ్లీ గుర్తు చేస్తున్నాను. ప్రైవేటు బ్యాంకులు ఆఖరికి మాల్యా నుంచి కూడా తమకు రావలసినదంతా వసూలు చేసుకున్నాయి. బ్యాంకుల జాతీయకరణ ద్వారా ఇందిరా గాంధీ పేదలకు ఎలాంటి మేలు జరగాలని ఆశించారో కానీ, దానిని చాలా కార్పొరేట్ సంస్థలు తెలివిగా తమకి ఉపయోగించుకుంటున్నాయి.

2008 నవంబర్ 13న, ఫరీద్ జకారియా న్యూఢిల్లీలో జవహర్‌లాల్ నెహ్రూ వార్షిక స్మారకోపన్యాసం చేశారు. సంపన్న ఆర్థిక వ్యవస్థలు కుప్పగూలుతున్న క్రమం నుంచి భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థ తప్పించుకోవడంపై ఆయన అభినందనలు కురిపించారు. సదస్సు నిర్వాహకురాలి స్థాయిలో ప్రసంగించిన సోనియాగాంధీ, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ భవిష్యజ్ఞానం గురించి పదే పదే ప్రస్తావించారు. భారతీయ బ్యాంకులు సమర్థవంతమైన క్రమబద్ధీకరణ వల్ల కాకుండా ప్రభుత్వ యాజమాన్యంలో ఉండటమే సంక్షోభం నుంచి తప్పించుకోవడానికి ఏకైక కారణం అనే రీతిలో ఆమె ప్రసంగం సాగింది. గత సంవత్సరం జరిగిన హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సు సందర్భంగా కూడా సోనియా గాంధీ ఈ అంశాన్నే పదే పదే నొక్కి చెప్పారు.

ఇందిరాగాంధీ చేసిన అతి గొప్ప ఆర్థిక తప్పిదానికి గాంధీ (నెహ్రూ) కుటుంబం అంత గొప్ప విలువను ఇచ్చి పరిరక్షిస్తూ వస్తోంది. బ్యాంకులను ప్రభుత్వ యాజమాన్యం నుంచి తప్పించడం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏ ప్రభుత్వానికి కూడా సాధ్యం కాదనే భావనను కాంగ్రెస్ అధిష్టానం బలంగా ముద్రించింది. కానీ ప్రధాని నరేంద్రమోదీ సైతం అలాంటి మనోభావానికి ఎందుకు కట్టుబడి ఉన్నారనేదే మనల్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

జవహర్‌లాల్ నెహ్రూ అమలు పర్చిన ప్రతి విధానాన్ని తిరగదోడాలని నరేంద్రమోదీ కోరుకోవడం ఆశ్చర్యకరమైన విషయం. వీలు చిక్కినప్పుడల్లా నెహ్రూకు మరకలంటించాలని మోదీ చూస్తుంటారు. కాని నెహ్రూ కుమార్తె చేపట్టిన అత్యంత అవివేకపు విధానాల్లో కీలకమైనదాన్ని మోదీ ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. దేశంలో బ్యాంకుల జాతీయకరణ కంటే మించిన అవివేకపు చర్య మరొకటి లేదు. దేశంలోని బ్యాంకులు సంపన్నులకు తప్ప పేదలకు రుణాలు ఇవ్వడం లేదనే అతి అంచనాకు ఇందిరా గాంధీ 1969లో వచ్చారు. కానీ ఆమె చేసిన బ్యాంకుల జాతీయకరణకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అదే బ్యాంకులు కుప్పగూలిపోతున్నాయి. కారణం.. అవి ఎలాంటి ప్రశ్నలూ వేయకుండానే సంపన్నులకు రుణాలను అధిక మొత్తాదులో గుమ్మరించి, ప్రజాధనం దోపిడీకి మార్గం వేయడమే.

బ్యాంకుల జాతీయీకరణను కొనసాగించడమే కాకుండా 2.11 లక్షల కోట్ల పన్ను చెల్లింపుదారుల డబ్బును కరిగించేసిన రాజకీయ తప్పిదాన్ని మనం ఏమని పిలవాలి? పంజాబ్ నేషనల్ బ్యాంకు.. మహారాష్ట్ర సుగర్ బెల్ట్‌కి చెందిన రాజకీయ బందిపోట్ల యాజమాన్యంలోని చిన్న సహకార బ్యాంకును పోలిన మరీ పనికిరాని బ్యాంకు ఏమీ కాదు. అది దేశంలోనే రెండవ అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు. ప్రపంచంలోనే అత్యంత ధనిక బందిపోట్లు సంవత్సరాలుగా ఆ బ్యాంకులో దూరారని ఇప్పుడు బయటపడ్డ కుంభకోణం తెలుపుతోంది. పలుసార్లు చేసిన ఆడిటింగ్ కానీ, ప్రభుత్వం లేక ఆర్థిక శాఖ నామినేట్ చేసిన ప్రభుత్వ బోర్డు సభ్యులు కానీ ఈ భారీ కుంభకోణం గురించి కనిపెట్టలేకపోయారు. ఈ స్థాయిలో బ్యాంకులు చిల్లు వేయడం, జాగరూకత లేకపోవడం, ఆడిటింగ్ వైఫల్యం మొత్తం జాతి సిగ్గుపడాల్సిన విషయం.


అందుకే నరేంద్రమోదీ ఈ బ్యాంకును ఇక ఎత్తికుదేయాల్సి ఉంటుంది. దాన్ని అమ్మేసి ఇక ఈ ఉదంతాన్ని మర్చిపోవాల్సి ఉంది. ఇంతకుమించిన ప్రజాకర్షక అంశం ఇప్పుడు మరొకటి ఉండదు. తాను అసహ్యించుకుంటున్న కాంగ్రెస్ రాజరికంలోని రెండో కీలకమైన సభ్యుడిని తప్పుబట్టే విషయంలో మోదీకి ఈ చర్యే పూర్తి సంతృప్తిని కలిగిస్తుంది కూడా.

వ్యాసకర్త దప్రింట్ ఛైర్మన్, ఎడిటర్–ఇన్–చీఫ్
Twitter@ShekarGupta

వలసవాద విముక్తి గీతం గూగీ

నేను 'డెవిల్ ఆన్ ది క్రాస్' నవలను కెన్యాలోని కామిటి మాగ్జిమమ్ సెక్యూరిటీ జైలులో 1978లో టాయిలెట్ పేపర్ మీద రాశాను. నా మరో పుస్తకం 'యుద్ధకాలంలో స్వప్నాలు'ను జి.ఎన్. సాయిబాబా నాగపూర్ హై సెక్యూరిటీ జైలులో ఖైదీగా ఉండి అనువాదం చేయడం ఎంత చారిత్రక వైచిత్రి!

సందర్భం



వరవరరావు

సీగల్ పబ్లిషర్స్ ఆహ్వానంపై ఇండియాకు వస్తున్న సుప్రసిద్ధ కెన్యా రచయిత గూగీ వా థియాంగో 'మలుపు' ప్రచురణల ఆహ్వానానికి స్పందిస్తూ 'ఇండియాకు రావాలని ఉత్సుకతతో ఉన్నాను. ఇంక హైదరాబాదుకు రావడమంటే నాకెంతో ఇష్టం. ప్రత్యేకించి ప్రొ.జి.ఎన్. సాయిబాబా అనువదించిన నా బాల్యజ్ఞాపకాలు 'యుద్ధకాలంలో స్వప్నాలు' (Dreams in a Time of War : A Childhood Memoir) పుస్తకావిష్కరణ సభలో పాల్గొనడమంటే అంతకన్నా ఏంకావాలి. ప్రొఫెసర్ సాయిబాబాను కలిసే అవకాశం ఉంటే ఇంకెంతో బాగుండేది' అని రాశారు.

గూగీ నవలల్లో ఆఫ్రికా ప్రజలు ద్వేషించే యూరపు వలసవాదుల తర్వాత మనకు కనిపించేది గుజరాతీ వ్యాపారులే. కాని ఆయనకు భారతప్రజల పట్ల వాళ్ల పోరాటాల పట్ల ఎంతో ఆసక్తి ఉంది. గూగీ మొదటిసారి 1996 ఫిబ్రవరిలో ఏఐపీఆర్‌ఎఫ్ (ఆల్‌ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్) ఆహ్వానంపై ఢిల్లీలో జరిగిన జాతుల సమస్యపై అంతర్జాతీయ సదస్సుకు వచ్చాడు. అక్కడ ఆయన ప్రపంచీకరణ జాతుల సమస్య గురించి చేసిన ప్రసంగానికి సాయిబాబా అధ్యక్షత వహించాడు.


అక్కడినుంచి గూగీ హైదరాబాదు, కాకతీయ వర్సిటీ, 1990 వరకు కరీంనగర్ విప్లవోద్యమ అమరుల స్మృతిలో నిర్మించిన హుస్నాబాద్ స్థూపం చూశారు. తన ఇండియా పర్యటన ప్రభావంతోనే 'విజార్డ్ క్రౌ' అనే బృహత్తర నవల రాశాడు. నాటినుంచీ తెలంగాణ ప్రాంతంలోని విప్లవోద్యమం, ఇక్కడి జీవితానికి, పోరాటానికి తాను ఎంచుకున్న ఒక సంభాషణ వంటి సాయిబాబాతో తనకు గాఢానుబంధం ఏర్పడింది.

గూగీని ఢిల్లీ జాతీయ సదస్సుకు పిలిచిన నవీన్‌బాబు, ఆ తర్వాత కాలంలో విప్లవోద్యమంలో ఎన్‌కౌంటర్‌లో అమరుడయినాడని రాసినప్పుడైనా, పీపుల్స్‌వార్ కేంద్రకమిటీ సభ్యుల ఎన్‌కౌంటర్ తర్వాత 1999 డిసెంబర్ ఆఖరులో రాజ్యం హుస్నాబాదు స్థూపాన్ని కూల్చేసిందని రాసినా ఆయన ఈ చీకటిమబ్బు అంచున ఎప్పుడూ మీ వర్తమానంలో ఒక మెరుపుతీగ వంటి ఆకాంక్ష, ఆశ మిగిలే ఉంటాయి అని రాసేవాడు. మీకు పోరాటం ఉంటుంది, అమరుల జ్ఞాపక చిహ్నాలను తుడిచేసినా వాళ్ల ఆకాంక్షలను జెండాలుగా పూని నడిచే పోరాటం ఉంటుందని రాశారు.

మనసును వలసవాదం నుంచి విముక్తం చేయాలని, భాషను ఒక పదునైన అస్త్రంగా, సాహిత్యాన్ని అత్యంత ఆధునిక, సాంకేతిక నైపుణ్యంతో మెత్తటి మట్టిలాగ మార్చగలగాలంటే భాషా సాహిత్యాలు కూడ మానవశ్రమ నుంచి ఉత్పత్తి అయినవేననే ఎరుక కలగాలని ఆయన ఢిల్లీ సదస్సులోనూ, నిజాం కాలేజి సభలోను, చలసాని ప్రసాద్ అధ్యక్షతన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విరసం సభలోనూ మాట్లాడాడు.

తెలుగు భాషలో వస్తున్న ప్రజా విప్లవ సాహిత్యాన్ని నేరుగా గికియు భాషలోకి తీసుకుపోగలిగితే ఎంత బాగుండునని ఆశించాడు. ఈ అవగాహనే గూగీని ప్రజాస్వామిక పోరాటయోధుడైన సాయిబాబాతో నిరంతర అనుబంధంలో కొనసాగించింది. గూగీ తన నవలలు, నాటకాలు, ప్రజారంగస్థల నిర్మాణం వలన కెన్యాలోని నియంతలకు కన్నెర్ర అయి 1978–79 కెన్యా ఆత్యయికస్థితి కాలంలో జైలుపాలయినట్లుగానే సాయిబాబా తన గ్రీన్‌హంట్ వ్యతిరేక పోరాటం వలన జైలుపాలయ్యాడు. బెయిలుపై విడుదల కావడానికన్నా ముందే నాగపూర్ హై సెక్యూరిటీ జైల్లోని అండా సెల్‌లోనే గూగీ ఆత్మకథను తెలుగు చేశాడు.

"అది అక్షరాలా ఒక యుద్ధకాలంలో పుట్టిన శిశువు స్వప్నాలకు ఒక యుద్ధఖైదీ చేసిన అనుసృజన. ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా దీన్ని అనువదించడం నాకు చాలా సంతోషం కలిగించింది. 1996 ఫిబ్రవరిలో ఢిల్లీలో కలిసినపుడు ఆయనతో నా కలయిక జ్ఞాపకాలను నేనెన్నటికీ మరచిపోలేను. హైదరాబాదులో ఒక పుస్తకాల దుకాణంలో అనుకో కుండా దొరికిన నా పుస్తకం 'డెవిల్ ఆన్ ది క్రాస్' తన జీవితం మీద ఎంత ప్రభావం వేసిందో తాను చెప్పడం నాకింకా గుర్తుంది. నేను ఆ నవలను కెన్యాలోని కామిటి మాగ్జిమమ్ సెక్యూరిటీ జైలులో 1978లో టాయిలెట్ పేపర్ మీద రాశాను. నా పుస్తకాల్లో మరొకదాన్ని (యుద్ధకాలంలో స్వప్నాలు) అదే సాయిబాబా మహారాష్ట్రలోని నాగపూర్ హై సెక్యూరిటీ జైలులో ఖైదీగా ఉండి అనువాదం చేయడం ఎంత చారిత్రక వైచిత్రి! దుర్భరమైన పరిస్థితులో అనువాదం చేయడం! ఆయన తన జీవిత, సాంస్కృతిక కార్యాచరణ కోసం జైలుజీవితం గడుపుతున్నాడంటే నాకు ఆయనతో ఇప్పుడు, మరొకసారి, ఒక ప్రత్యేకమైన బంధం ఉందనిపిస్తుంది''.



ఆ బంధం వల్లనే, ప్రపంచవ్యాప్తంగా సాయిబాబా అతని సహచర ఖైదీలు, ఇతర రాజకీయ ఖైదీల విడుదల కోసం, నిర్బంధాలు లేని, వ్యవస్థ కోసం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సంఘీభావ పోరాటంలో తన వంతు కర్తవ్యంగా గూగీ వా థియాంగో ఈ ఫిబ్రవరి 18న జి.ఎన్. సాయిబాబా అనువదించిన తన పుస్తకావిష్కరణ సభలో పాల్గొనడానికి హైదరాబాదుకు వస్తున్నాడు. కానీ మన మధ్యన మన భాషలో గూగీ యుద్ధకాలపు బాల్య జ్ఞాపకాలు వివరించిన సాయిబాబా ఉండకపోవచ్చు. తానాశించినట్లుగా నాగపూర్‌కు వెళ్లి గూగీ సాయిబాబాను కలుసుకోలేక పోవచ్చు. ఇప్పటికీ ఇరువురి భావజాలంతో పెనవేసుకొని సుదృఢమవుతున్న మన స్వేచ్ఛాకాంక్షల్ని పంచుకోవడానికి ఒక సాహిత్య, సాంస్కృతిక పోరాట సాయంత్రం కలుసుకుందాం.

ముఖ్యంగా ఈ బాధ్యత మనపై ఎందుకుందో తాను జైలులో బందీ అయిన రోజుల్లోనే 1978లో, కార్ల్‌మార్క్స్ మాటల్లో చెప్పాడు. అవి కార్ల్ మార్క్స్‌కు ఒక కార్మిక ప్రతినిధి రాసినవి. కార్ల్‌మార్క్స్ 25 ఆగస్టు 1852 న్యూయార్క్ డెయిలీ ట్రిబ్యూన్‌కు చేసిన రచనలో ఉల్లేఖించాడు.

''నేను నీ హక్కుల్ని విస్తృతపరచడానికి ప్రయత్నించాను. కాబట్టే నా హక్కుల్ని హరించారు. మీ అందరికోసం స్వేచ్ఛామందిరాన్ని నిర్మించాలని ప్రయత్నించాను. కాబట్టే నన్ను హంతకుణ్ణి చేసి జైల్లోకి తోసేశారు, నేను సత్యానికి స్వరాన్ని ఇవ్వడానికి ప్రయత్నించాను. కాబట్టి నన్ను నిశ్శబ్దంలోకి తోసివేశారు. జైల్లో ఒంటరి నిర్బంధంలో నిశ్శబ్ద వ్యవస్థలో ఉంచారు. నువ్వు ఇది ప్రజా సంబంధమైన సమస్య కాదనవచ్చు. కానీ ఇది అయితీరుతుంది. ఎందుకంటే ఖైదీ భార్య గురించి పట్టించుకోని మనిషి కార్మికుని భార్య గురించి కూడ పట్టించుకోడు. బంధితుని పిల్లల గురించి వ్యగ్రత చూపనివాడు శ్రామిక సేవకుని పిల్లల గురించి కూడ వ్యగ్రత చూపడు. అందువల్ల ఇది ప్రజాసమస్య.


(గూగీ వా థియాంగో జైలు డైరీ 'బందీ' జైలు నోట్స్ నుంచి)

(ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా అనువదించిన గూగీ వా థియాంగో 'యుద్ధకాలంలో స్వప్నాలు' పుస్తకాన్ని హైదరాబాదు, తెలుగు విశ్వవిద్యాలయంలో రేపు సాయంత్రం 5.30 గంటలకు ఆవిష్కరిస్తారు)

వ్యాసకర్త విరసం వ్యవస్థాపక సభ్యులు

ఎవరి గోష్టి వారిదే!

రాహుల్ గాంధీ వయొలిన్ వాయిస్తూ మురిసిపోతున్నారు. మధ్యలో జారిపోయిన కమాన్‌ని సోనియమ్మ తిరిగి దారిలో పెట్టి ఆనందబాష్పాలు విడుస్తున్నారు.



శ్రీరమణ

దేశంలో ఎవరికి తోచిన విధంగా వారు సందడి చేస్తున్నారు. ఎవరేమి చేసినా అందరి దృష్టి రానున్న ఎన్నికలమీదే. ఇదంతా ఒక వాద్య గోష్టిని తలపిస్తోంది. ఈ మహా బ్యాండ్‌లో ఎక్కడా శ్రుతి కలవదు. లయ నిలవదు. మన విద్వాంసులందరినీ ఇలా ఊహిస్తూ పోతే– ప్రధాని మోదీ గోష్టి పెద్ద కాబట్టి ఘటం వాయిస్తూ స్పష్టంగా వినిపిస్తున్నారు. తరచుగా తని ఆవృతంలో ఘన వాదనలో ఆయనకున్న నైపుణ్యాన్ని తిరగేసి, మరగేసి, ఎగరేసి వాయించి మరీ ప్రదర్శిస్తున్నారు. మోదీ ముక్తాయింపులకి, తీర్మానాలకి జనం బెంబేలెత్తుతున్నారు. మూడేళ్లలో ఘటం బాగా నునుపు తేలింది. స్వరస్థానాల మీద మోదీకి పట్టు దొరికింది. అస్తమానం అరుణ్ జైట్లీ కంజరతో సహకరిస్తున్నారు. నాలిక తెగిపోతుందేమో అనేట్టు మోర్ సింగ్‌తో అనుసరిస్తున్నారు రాజ్‌నాథ్ సింగ్. శ్రుతి మీద ధ్యాస పెట్టి తాళం వేస్తున్నారు అమిత్ షా.

కాంగ్రెస్ నేత రాహుల్ వయొలిన్ వాయించుకుంటూ తన వాదనకి తనే మురిసిపోతున్నారు. మధ్య మధ్య జారిపోయిన కమాన్‌కి సోనియమ్మ తిరిగి దారిలో పెట్టి ఆనందబాష్పాలు జారవిడుస్తున్నారు. కాస్త హిందూస్థానీ, కొంచెం ఇటాలియన్, మరికొంచెం అయోమయం కలిసి కొత్త ధ్వనులు వినవస్తున్నాయి. పాపం విద్వాంసుల పరంపర లోంచి వచ్చినా ఎందుకో కళ అబ్బలేదని కొందరు జాలి పడుతున్నారు. ఇక మిగిలిన పుంజీడు వామపక్షులు మూల పడేసిన తబలా ముక్కల్ని తలొకటి తీసుకుని గొడవ పడకుండా శక్తికొద్దీ చప్పుడు చేస్తున్నారు. కామ్రేడ్స్ మాత్రం వాళ్ల దెబ్బకే ఆకాశం ఎరుపెక్కిందని నమ్ముతూ, తన్మయత్వంలో కాళ్లా చేతులా వాద్యగోష్ఠి సాగిస్తున్నారు. ఇక అరుణోదయానికి ఆట్టే వ్యవధి లేదనే ప్రగాఢ నమ్మకంతో రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారు.

అక్షర తూణీరం




ఇక తెలుగు రాష్ట్రాలకి వస్తే– కేసీఆర్ తలాడిస్తూ నాదస్వరం వినిపిస్తున్నారు. తరచూ దక్షిణాత్య సన్నాయి కచ్ఛేరికి హిందూస్థానీ రాగాలు మప్పి లౌక్యం ప్రదర్శిస్తున్నారు. డోలుతో కేటీఆర్ తండ్రికి సహకరిస్తున్నారు. సోలో వాదనకి చొరవ చేసి తరచూ బాదిపారేసి చప్పట్లు గెలుచుకుంటున్నారు. జనం భయపడి ఆ కర్ణకఠోరాన్ని భరిస్తున్నారు. కోదండరామ్ నాగస్వరం అనే పాముబూరా ఊదుకుంటూ తిరుగుతున్నారు. ఆయన దగ్గర బుట్ట లేదు. బుట్టలో పాము లేదు. అయినా ఆ నాగస్వరం ఆగదు. లేని పాము పడగ విప్పదు. చంద్రబాబు ట్రంపెట్‌తో ప్రపంచాన్ని ఆకట్టే పనిలో ఉన్నారు. ఆ సొంత బాకాకి దాష్టీకం, బుకాయింపు తప్ప సంగతులు లేవు. జగన్‌మోహన్‌రెడ్డి మ్యాజిక్ ఫ్లూట్‌తో జనాన్ని కూడగడుతున్నారు. ఉన్నట్టుండి చేతులకి గజ్జెలు చుట్టుకుని, డోలక్ మీద సినిమా ట్యూన్‌లు వాయిస్తూ పవన్ కల్యాణ్ రంగప్రవేశం చేశారు. తీరా సమయం వచ్చినప్పుడు ఏఏ వాద్యాలు జట్టుకడితే గోష్టి జనప్రియం అవుతుందో చూడాలి.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)

నీరవ్, చోక్సీల పాస్‌పోర్టులు రద్దు

వారంలోగా తమ ముందు హాజరుకావాలని ఈడీ సమన్లు

- దేశవ్యాప్తంగా కొనసాగిన ఈడీ సోదాలు
- మరో 549 కోట్ల విలువైన ఆభరణాలు సీజ్
- ఇంటర్‌పోల్ సాయం కోరిన సీబీఐ
- మరో 8మంది అధికారుల్ని సస్పెండ్ చేసిన పీఎన్‌బీ





శుక్రవారం ఢిల్లీలో నీరవ్ మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

న్యూఢిల్లీ: వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, అతని కుటుంబ సభ్యులు పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ)ను రూ. 11,400 కోట్ల మేర మోసగించిన కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు శుక్రవారం తనిఖీలు కొనసాగించాయి. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రూ. 549 కోట్ల విలువైన ఆభరణాల్ని స్వాధీనం చేసుకుంది. ఈడీ సలహా మేరకు నీరవ్, చోక్సీల పాస్‌పోర్టుల్ని విదేశాంగ శాఖ 4 వారాల పాటు రద్దు చేసింది. వారంలోగా తమ ముందు హాజరుకావాలని ఆదేశిస్తూ వారిద్దరికీ మనీ ల్యాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్‌ఏ) కింద ఈడీ సమన్లు జారీ చేసింది. నీరవ్, చోక్సీలు దేశం విడిచి పారిపోవడంతో.. ఆ ఇద్దరి కంపెనీల డైరెక్టర్లకు నోటీసులను పంపింది. నీరవ్ మోదీ తన పేరు మీదే నగల దుకాణాల్ని నిర్వహిస్తుండగా, గీతాంజలి జెమ్స్‌కు చోక్సీ ప్రమోటర్‌గా ఉన్నారు. మరోవైపు శుక్రవారం ఈడీ ముంబై, ఢిల్లీ, సూరత్, హైదరాబాద్, జైపూర్ సహా పలు ప్రాంతాల్లో తనిఖీల్ని కొనసాగించగా, సీబీఐ దేశ వ్యాప్తంగా 6 నగరాల్లోని 26 ప్రాంతాల్లో దాడులు చేసింది. నీరవ్ మోదీ కేసులో గురువారం రూ. 5,100 కోట్ల విలువైన వజ్రాలు, విలువైన రాళ్లు, బంగారం స్వాధీనం చేసుకున్న ఈడీ.. వాటి విలువను అంచనావేసే పనిలో ఉంది.

రూ. 4,886 కోట్ల నష్టం ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్

పీఎన్‌బీ ఫిర్యాదు మేరకు నీరవ్ మోదీ మామ, గీతాంజలి గ్రూపు ప్రమోటర్ మెహుల్ చోక్సీపై సీబీఐ తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఫిబ్రవరి 13 నాటి ఫిర్యాదు ఆధారంగా ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 2017–18లో చోక్సీ కంపెనీకి చెందిన గీతాంజలి జెమ్స్, నక్షత్ర, గిలి కంపెనీలు 143 ఎల్‌వోయూ(లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్)లతో రూ. 4,886 కోట్ల నష్టం కలిగించారని ఎఫ్ఐఆర్‌లో సీబీఐ పేర్కొంది. ముంబై, పుణే, సూరత్, జైపూర్, హైదరాబాద్, కోయంబత్తూర్‌లోని గీతాంజలి గ్రూపు దుకాణాలు, కార్యాలయాల్లో సీబీఐ తనిఖీలు చేపట్టింది. 'మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి గ్రూపు కార్యాలయాలు, ఎఫ్ఐఆర్‌లోని కంపెనీలకు చెందిన ఇతర డైరెక్టర్లకు చెందిన కార్యాలయాలు, ఇళ్లలో తనిఖీలు చేశాం' అని సీబీఐ ప్రతినిధి చెప్పారు. నీరవ్, చోక్సీలు ఎక్కడున్నారో తెలుసుకునేందుకు డిఫ్యూజన్ నోటీసు జారీ చేయాలని ఇంటర్‌పోల్‌ను సీబీఐ కోరింది. మరోవైపు చోక్సీతో పాటు ఇతరులపై మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేసిన ఈడీ... నీరవ్‌కు చెందిన విదేశీ దుకాణాల్లో లావాదేవీలు జరగకుండా నిషేధించింది.

న్యూయార్క్‌లో నీరవ్?

నీరవ్ మోదీ, అతని వ్యాపార భాగస్వామి మెహుల్ చోక్సీల పాస్‌పోర్టుల్ని విదేశాంగ శాఖ తాత్కాలికంగా నాలుగు వారాల పాటు రద్దు చేసింది. పాస్‌పోర్టుల్ని ఎందుకు రద్దు చేయకూడదో సమాధానం చెప్పేందుకు వారిద్దరికీ వారం గడువు నిచ్చామని ఆ శాఖ తెలిపింది. గడువులోగా వారు స్పందించకపోతే పాస్‌పోర్టుల్ని పూర్తిగా రద్దు చేస్తామని స్పష్టం చేసింది. ప్రస్తుతం నీరవ్ న్యూయార్క్‌లో ఉన్నాడంటూ వార్తలొచ్చినా, అతను ఎక్కడున్నాడో తెలియదని విదేశాంగ శాఖ పేర్కొంది.

మరో 8 మంది పీఎన్‌బీ అధికారుల సస్పెండ్

ఈ కేసుతో ప్రమేయమున్న మరో 8 మంది అధికారుల్ని పీఎన్‌బీ శుక్రవారం సస్పెండ్ చేసింది. వీరిలో జనరల్ మేనేజర్ స్థాయి అధికారి కూడా ఉన్నారని సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు. బుధవారం 10 మంది అధికారుల్ని పీఎన్‌బీ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇతర బ్యాంకులకు మార్చి 31లోపు బకాయిల్ని పీఎన్‌బీ చెల్లిస్తుందని, అంతర్గత వనరుల నుంచి ఆ బ్యాంకు నిధుల్ని సమకూర్చుకుంటుందని ఆ అధికారి తెలిపారు.

ట్విటర్ వేదికగా మోదీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

ప్రధాని మోదీపైనా, కేంద ప్రభుత్వం పైనా కాంగ్రెస్ విమర్శల పర్వం కొనసాగించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ట్విటర్‌లో స్పందిస్తూ.. 'మోసగాడి పలాయన సూత్రం.. ల(మో) + నీ(మో)--- న(మో)తో---> భా(గో)' అంటూ "# ModiRobsIndia హ్యాష్‌ట్యాగ్‌తో ట్వీట్ చేశారు. 'లలిత్ మోదీ, నీరవ్ మోదీ... నరేంద్ర మోదీతో పారిపోవడం' అని అర్థం వచ్చేలా ఈ ట్వీట్ ఉంది.

యూపీఏ కుంభకోణాన్ని బయటపెట్టాం: బీజేపీ

యూపీఏ హయాంలో జరిగిన పీఎన్‌బీ కుంభకోణాన్ని బీజేపీ ప్రభుత్వం బయటపెట్టిందని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ అన్నారు. 2013 సెప్టెంబర్ 13వ తేదీన ఢిల్లీలోని నీరవ్ మోదీ నగల దుకాణాన్ని అప్పటి ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ సందర్శించారని, ఆ మరునాడే మోదీకి అలహాబాద్ బ్యాంక్ రుణం మంజూరయిందని వెల్లడించారు. ఆ బ్యాంక్ డైరెక్టర్లలో ఒకరైన దినేశ్ దుబే వ్యతిరేకించినప్పటికీ, యూపీఏ పెద్దల ఒత్తిడితోనే నీరవ్ మోదీకి రుణం మంజూరయిందని ఆరోపించారు.

హైదరాబాద్‌లో భారీగా ఆస్తులు


సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ శివారులోని రావిర్యాల సెజ్, పహాడీషరీఫ్‌లోని గీతాంజలి జెమ్స్‌తో పాటు నీరవ్‌కు చెందిన 4 సహచర కంపెనీల్లో ఈడీ శుక్రవారం సోదాలు చేసింది. ఈ సోదాల్లో వజ్రాలతో పాటు అత్యంత విలువైన తయారీ ముడిసరుకును స్వాధీనం చేసుకుంది. రావిర్యాలలోని సెజ్‌లో గీతాంజలి గ్రూప్ చైర్మన్ మెహుల్ చోక్సీ రూ.500 కోట్లతో వజ్రాభరణాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా నీరవ్, చోక్సీలకున్న తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ కేంద్రమే అతి పెద్దదని ఈడీ అధికారులు తెలిపారు. రావిర్యాల తయారీ యూనిట్‌లో మిషనరీ, వజ్రాభరణాల ముడిసరుకు మొత్తం కలిపి రూ.3వేల కోట్ల విలువైన ఆస్తుల్ని స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ వర్గాల సమాచారం.

కుటుంబసభ్యుల ఆస్తుల అటాచ్

నీరవ్ మోదీకి ఆదాయపు పన్ను శాఖ గట్టి షాకిచ్చింది. అతని కుటుంబ సభ్యులు, వారి కంపెనీలకు చెందిన 29 ఆస్తులు, 105 బ్యాంకు ఖాతాల్ని తాత్కాలికంగా అటాచ్ చేసింది. విదేశాల్లో అక్రమాస్తులు కలిగి ఉన్నందుకు నీరవ్‌పై ఐటీ శాఖ నల్లధన నిరోధక చట్టాన్ని ప్రయోగించింది. ఈ అక్రమాస్తులు సింగపూర్‌లో ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ముంబైలోని ప్రత్యేక కోర్టులో నీరవ్‌పై పలు ఐటీ సెక్షన్ల కింద చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

'డ్రీమర్ల'కు సెనెట్ నో

- అక్రమ వలసదారులకు డిపోర్టేషన్ ముప్పు
- హెచ్1బీ ఆశావహులకు నిరాశే



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఆ దేశ ఎగువ సభ సెనెట్‌లో ఎదురుదెబ్బ తగిలింది. బాల్యంలోనే తల్లిదండ్రులతో అమెరికాకు అక్రమంగా వలసవచ్చిన 18 లక్షల మంది(డ్రీమర్ల)కి పౌరసత్వం కల్పించేందుకు ట్రంప్ మద్దతిచ్చిన బిల్లును 60–39 ఓట్లతో శుక్రవారం సెనెట్ తిరస్కరించింది. డ్రీమర్లకు పౌరసత్వం కల్పించినందుకు ప్రతిగా అమెరికా–మెక్సికో సరిహద్దులో గోడ నిర్మాణానికి, భద్రతా ఏర్పాట్లకు రూ.16.08 లక్షల కోట్లు(25 బిలియన్ డాలర్లు) కేటాయించాలని ట్రంప్ డెమొక్రాట్లతో గతంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే అమెరికాలోకి కుటుంబ ఆధారిత వలసలతో పాటు దేశాలవారీగా చేపట్టే లాటరీ వీసా పద్ధతి రద్దయ్యేది. హెచ్1బీ వీసా కోసం ఎదురుచూస్తున్న భారతీయులకు లబ్ధి చేకూరేది. డ్రీమర్ల బిల్లును సెనెట్ తిరస్కరించిన నేపథ్యంలో త్వరలో మరో ఒప్పందం కుదరకుంటే మార్చి 5 తర్వాత 18 లక్షల మందిని బలవంతంగా విదేశాలకు పంపిస్తారేమోనన్న భయాలు నెలకొన్నాయి. సెనెట్‌లో ఏదైనా బిల్లు ఆమోదం పొందేందుకు కనీసం 60 ఓట్లు రావడం తప్పనిసరి.

సీడబ్ల్యూసీని రద్దు చేసిన రాహుల్

మార్చి 16 లేదా 17న ఢిల్లీలో ప్లీనరీ?



న్యూఢిల్లీ: సోనియా హయాంలో ఏర్పాటైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ)ని ప్రస్తుత ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ రద్దు చేశారు. దాని స్థానంలో 34 మంది సభ్యులుండే తాత్కాలిక స్టీరింగ్ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కమిటీ త్వరలో నిర్వహించే పార్టీ ప్లీనరీకి ఏర్పాట్లను పర్యవేక్షిస్తుంది. సీడబ్ల్యూసీ సభ్యులందరూ స్టీరింగ్ కమిటీలోనూ ఉన్నారు. శాశ్వత ఆహ్వానితులుగా ఉన్న అమరిందర్ సింగ్, విలాస్ ముత్తెంవార్, శివాజీరావ్ దేశ్‌ముఖ్,, ఎంవీ రాజశేఖరన్‌తోపాటు ప్రత్యేక ఆహ్వానితులను కమిటీ నుంచి మినహాయించారు. రాహుల్, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌లతో కూడిన స్టీరింగ్ కమిటీ శనివారం సమావేశమై ప్లీనరీ షెడ్యూల్‌ను ఖరారు చేయనుంది. అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ నియామకాన్ని ప్లీనరీ లాంఛనంగా ఆమోదించటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ముగిసినట్లవుతుంది. ప్లీనరీ మార్చి 16 లేదా 17 తేదీల్లో ఉండొచ్చు. ప్లీనరీ ముగిశాక తిరిగి కొత్త సీడబ్ల్యూసీ ఏర్పాటవుతుంది. దీనిని ప్లీనరీలో కానీ, ఆ తర్వాత కానీ ఎన్నుకుంటారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం సీడబ్ల్యూసీలోని 25 మంది సభ్యుల్లో ఏఐసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ కాకుండా 12 మందిని ఎన్నుకుంటారు.

ఫలితంపై ఆందోళన వద్దు

- నేర్చుకోవడంపైనే దృష్టి పెట్టండి
- మీతో మీరే పోటీ పడండి..
- విద్యార్థులకు ప్రధాని మోదీ పాఠాలు
- 'పరీక్షా పర్ చర్చా'లో విద్యార్థులతో ముచ్చటించిన మోదీ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కొద్దిసేపు ఉపాధ్యాయుడిగా మారి.. పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి.. ఎలా విజయం సాధించాలన్న అంశాలపై విద్యార్థులకు సూచనలు, సలహాలు చేశారు. ఫలితం గురించి ఆందోళన చెందకుండా నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు ఆయన బోధించారు. ఇతరులతో పోటీ పడకుండా తమతో తామే పోటీపడాలని, నిరాశతో మధ్యలోనే వదిలిపెట్టే ధోరణిని అధిగమించాలని సూచించారు. 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో 'పరీక్షా పర్ చర్చా'పేరిట ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. ఈ చర్చను దేశ వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. పరీక్షల ఒత్తిడిని ఎలా అధిగమించాలో చెపుతూ ప్రధాని మోదీ రాసిన 'ఎగ్జామ్ వారియర్స్'అన్న పుస్తకాన్ని ఇటీవలే ఆవిష్కరించారు.

తల్లిదండ్రుల శ్రమంతా మీ బాగు కోసమే

పరీక్షల్లో పిల్లలు మంచి ప్రదర్శన కనపర్చాలని తల్లిదండ్రులు పెట్టుకునే అంచనాలు, ఒత్తిడిపై విద్యార్థుల ప్రశ్నకు మోదీ సమాధానమిస్తూ..'మీ తల్లిదండ్రులకు పాఠం చెప్పాలని ఈ రోజు మీరు కోరుకుంటున్నారు. అయితే మన తల్లిదండ్రుల అభిప్రాయం విషయంలో మనం సందేహ పడకూడదు. వారికి తగిన గౌరవం ఇవ్వడంతో పాటు అర్థం చేసుకోవాలి. వారి జీవితం మొత్తం మనం కోసం శ్రమిస్తారు. తమ పిల్లలు ఏదో అవ్వాలన్న తల్లిదండ్రుల స్వప్నాల్ని మీరు అంగీకరించాలి. మీ మంచి కోసమే వారు ఇదంతా చేస్తున్నారని అర్థం చేసుకోవాలి'అని మోదీ పేర్కొన్నారు. వారి కలలు నెరవేరనప్పుడు వాటిని తమ పిల్లల ద్వారా తీర్చుకోవాలని తల్లిదండ్రులు భావించినప్పుడే సమస్యలు వస్తాయని అన్నారు. 'తల్లిదండ్రులు మంచి మూడ్‌లో ఉన్నప్పుడు వారితో విద్యార్థులు మనసు విప్పి మాట్లాడాలి. ఈ విషయాన్ని భారతీయ పిల్లలకు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతీ భారతీయ విద్యార్థి పుట్టుకతోనే రాజకీయ నాయకుడు. తండ్రి ఒప్పుకోనప్పుడు ఫలానా వస్తువు ఎలా పొందాలో ఉమ్మడి కుటుంబంలోని పిల్లలకు బాగా తెలుసు. నానమ్మ, పెద్దన్న, తల్లి లేదా సోదరి సాయంతో వారు దాన్ని సాధిస్తారు'అని చెప్పారు.

2019 ఎన్నికలకు సిద్ధమయ్యారా?

2019 లోక్‌సభ ఎన్నికలకు పూర్తిగా సిద్ధమయ్యారా, లేక ఆందోళనతో ఉన్నారా? అని ఢిల్లీ విద్యార్థి అడిగిన ప్రశ్నకు మోదీ సమాధానమిస్తూ.. 'చదవడం, నేర్చుకోవడం నిరంతరం కొనసాగిస్తూ ఉండాలని నేను నమ్ముతాను. మీ మొత్తం దృష్టి నేర్చుకోవడంపై పెట్టాలి. వీలైనంత ఎక్కువగా మీలోని బలాల్ని మెరుగుపర్చుకోవాలి, దీనినే జీవిత ధర్మంగా పాటిస్తూ ముందుకు సాగాలి. ఫలితాలు, మార్కులు అనేవి అనుబంధ ఉత్పత్తులుగా ఉండాలి. నేను రాజకీయాల్లో ఈ సిద్ధాంతాన్నే అనుసరిస్తాను. నా సమయం, శక్తి, జ్ఞానం మొత్తాన్ని ప్రజల సంక్షేమం కోసమే వినియోగించాలన్నదే నా సిద్ధాంతం.. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి.. అవి అప్పుడప్పుడూ వచ్చేవి మాత్రమే. మీకు సంవత్సరానికి ఒకసారే పరీక్షలు ఉంటాయి. మాకు 24 గంటలూ పరీక్షే. దేశంలో ఎక్కడో ఒక చోట మేం మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతే.. మోదీకి ఎదురుదెబ్బ అని బ్రేకింగ్ న్యూస్ వస్తుంది'అని మోదీ పేర్కొన్నారు.

వారి ఆదాయ మార్గాలు చెప్పాలి

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల కుటుంబీకుల ఆదాయంపై సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ: ఎన్నికల విధానంలో సంస్కరణలకు బాటలు పరిచే కీలక ఆదేశాలను సుప్రీంకోర్టు జారీ చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతోపాటు వారి జీవిత భాగస్వాముల ఆస్తులతోపాటు ఆదాయ మార్గాలనూ వెల్లడించాలని కోర్టు తీర్పు చెప్పింది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు, వారి జీవిత భాగస్వాములు, వారిపై ఆధార పడిన ఇతరుల ఆస్తుల వివరాలను ఎప్పటికప్పుడు సేకరించటంతోపాటు ఆస్తులు అకస్మాత్తుగా పెరిగిందీ లేనిదీ పరిశీలించే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్రానికి సూచించింది. ఈ వ్యవస్థ అందజేసిన వివరాలపై 'సంబంధిత శాసన వ్యవస్థలు' పరిశీలించి సదరు పార్లమెంటు లేదా శాసనసభల సభ్యులు అర్హులో కాదో నిర్ణయిస్తాయని చెప్పింది. అభ్యర్థుల ఆస్తుల వివరాలను తెలుసుకోవటం పౌరుల ప్రాథమిక హక్కని తెలిపింది. ఇందుకోసం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సవరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొంది. దురదృష్టవశాత్తూ ఇటువంటి వాటిపై పార్లమెంట్ కానీ, ఎన్నికల సంఘం కానీ శ్రద్ధ పెట్టటం లేదని పేర్కొంది. పదవీ కాలంలో భారీగా ఆస్తులు పెంచుకునే ఎమ్మెల్యేలు, ఎంపీలపై నిఘా ఉంచే శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ 'లోక్ ప్రహరి' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ జె.చలమేశ్వర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లతో కూడిన బెంచ్ విచారణ చేపట్టింది. ఆస్తులను అకస్మాత్తుగా పెంచుకున్న ఒక ప్రజాప్రతినిధిపై విచారణ చేపట్టే వీలుండాలన్న పిటిషనర్ వాదనను ఈ సందర్భంగా న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తులపై చేపట్టే ఇలాంటి దర్యాప్తు రాజకీయ కక్ష సాధింపుగా మారుతుందని వ్యాఖ్యానించింది. ఆస్తులు కూడబెట్టుకునేందుకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావాలనుకునే వారి కారణంగా రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఇటువంటి వాటిని అడ్డుకోకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందనీ, మాఫియా పాలనకు ఊతమిచ్చినట్లవుతుందని తెలిపింది.

కర్ణాటకకు మరో 14.75 టీఎంసీలు

ఆ మేరకు తమిళనాడుకు కోత

- కావేరీ నీటి పంపకాల వివాదంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- నదులు ఒక రాష్ట్రం సొత్తు కాదు
- కేటాయింపుల్లో తాగునీటికే ప్రథమ ప్రాధాన్యమన్న ధర్మాసనం





సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తూ చెన్నైలో ఆందోళన చేస్తున్న నిరసనకారులు. చెన్నైలో కర్ణాటక బస్సుకు రక్షణగా వెళ్తున్న పోలీసులు

న్యూఢిల్లీ/చెన్నై/బెంగళూరు: తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా నడుస్తున్న కావేరీ నదీ జలాల వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పునిచ్చింది. 2007లో కావేరీ జల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ (సీడబ్ల్యూడీటీ) కేటాయించిన నీటి వాటాల్లో మార్పులు చేస్తూ కర్ణాటకకు మరో 14.75 టీఎంసీల నీటిని వాడుకునే అవకాశమిచ్చింది. అంతే పరిమాణంలో తమిళనాడుకు కోత విధించింది. కేటాయింపుల్లో తాగు నీటికే తొలి ప్రాధాన్యత అని సీజేఐ జస్టిస్ మిశ్రా నేతృత్వంలోని త్రిసభ్య బెంచ్ తేల్చింది. బెంగళూరుకు ఉన్న 'ప్రపంచ స్థాయి నగరం' హోదాను దృష్టిలో పెట్టుకుని తాజా కేటాయింపులు చేస్తున్నామంది. 14.75 టీఎంసీల్లో బెంగళూరు నగర అవసరాలకోసం 4.75 టీఎంసీల నీటిని కేటాయించింది. ఈ తీర్పుతో ఇరు రాష్ట్రాల సరిహద్దులోని బిలిగుండ్లు నుంచి తమిళనాడుకు కర్ణాటక 177.25 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంది. 'బెంగళూరు విస్తీర్ణంలో మూడింట ఒక వంతు మాత్రమే కావేరీ నదీ పరివాహక ప్రాంతంలో ఉండటంతోపాటు అక్కడ 50 శాతం తాగునీటి అవసరాలు భూగర్భజలాల ద్వారానే తీరుతాయనే ఊహాజనిత కారణాలతో ట్రిబ్యునల్ కర్ణాటకకు కేటాయింపులను తగ్గించింది' అని ధర్మాసనం తీర్పు చెప్పింది.

జాతీయ ఆస్తి.. రాష్ట్రాల సొత్తు కాదు

అంతర్జాతీయ నదీ జలాల సమాన పంపకాలకు సంబంధించిన హెల్సింకి, కాంపియన్, బెర్లిన్ నిబంధనలను తాజా తీర్పులో ఉటంకించిన కోర్టు.. నదులు జాతీయ ఆస్తులనీ, ఏ రాష్ట్రం కూడా ఒక నది పూర్తిగా తనకే చెందుతుందని చెప్పుకోజాలదని స్పష్టం చేసింది. ప్రకృతి వరప్రసాదాలైన నదీ జలాలను బాధ్యతాయుతంగా వాడుకునే హక్కు ఆ నది పారుతున్న ప్రతి రాష్ట్రానికీ ఉంటుందని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 363 ప్రకారం ఈ కేసును సుప్రీంకోర్టు విచారించకూడదన్న కేంద్రం వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. కావేరీ జలాల వివాదం విషయమై 2016లో కర్ణాటక, తమిళనాడుల్లో ఘర్షణలు జరిగాయి.

తమిళనాడుకు 404.25, కర్ణాటకకు 284.75

సీడబ్ల్యూడీటీ 2007లో తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరిలకు వరసగా 419, 270, 30, 7 టీఎంసీల నీటిని కేటాయించింది. తాజా తీర్పుతో తమిళనాడుకు 404.25, కర్ణాటకకు 284.75 టీఎంసీల నీళ్లు దక్కనున్నాయి. కేరళ, పుదుచ్చేరిల కేటాయింపుల్లో మాత్రం సుప్రీంకోర్టు ఎలాంటి మార్పులూ చేయలేదు. అలాగే నదీ పరివాహక ప్రాంతం నుంచి 10 టీఎంసీల భూగర్భ జలాలను తోడుకునేందుకు తమిళనాడుకు అనుమతినిచ్చింది. తీర్పును అమలు చేసేందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించేందుకు కేంద్రానికి ధర్మాసనం ఆరు వారాల గడువిచ్చింది. 15 ఏళ్ల వరకు ఈ కేటాయింపులు అమలవుతాయని ధర్మాసనం తెలిపింది.

తమిళనాడులో ఆందోళనలు

తీర్పు కర్ణాటకకు అనుకూలంగా ఉండటంతో తమిళనాడులో నిరసనలు, ఆందోళనలు మొదలయ్యాయి. అవాంఛిత ఘటనలను నివారించేందుకు ప్రభుత్వం ముందుజాగ్రత్తగా పలుచోట్ల పోలీసులు, భద్రతా దళాలను మోహరించింది. ఉప ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం మాట్లాడుతూ సుప్రీంకోర్టు కేటాయించిన 177.25 టీఎంసీల నీటిని తీసుకొచ్చేందుకు అంకితభావంతో కృషిచేస్తామన్నారు. తమిళనాడు ప్రభుత్వం అసమర్థతతో కోర్టులో సరైన ఆధారాలు సమర్పించకపోవడం వల్లే తీర్పు కర్ణాటకకు అనుకూలంగా వచ్చిందని ప్రతిపక్ష డీఎంకే పార్టీ ఆరోపించింది. తీర్పు తనకు చాలా అసంతృప్తిని కలిగించిందని నటుడు రజినీకాంత్ అన్నారు. ఇరు రాష్ట్రాల ప్రజలూ గొడవలకు దిగకుండా సామరస్యంగా మెలగాలని నటుడు కమల్ హాసన్ సూచించారు. తమ వాదనలకు అనుగుణంగా తీర్పు లేకపోయినప్పటికీ రాష్ట్రానికి కొంత ఊరట లభించిందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు.

1881వ సంవత్సరంలో కావేరీ నదిపై డ్యామ్ నిర్మించాలన్న అప్పటి మైసూర్ సంస్థానం ప్రయత్నాన్ని మద్రాస్ ప్రెసిడెన్సీ అడ్డుకోవటంతో రెండు రాష్ట్రాల మధ్య వివాదం మొదలైంది. ఆ తర్వాత నదీ జలాల పంపిణీపై రెండు ప్రభుత్వాలు 1892, 1924వ సంవత్సరాల్లో వేర్వేరు ఒప్పందాలు కుదుర్చుకోవటంతో వివాదం పరిష్కారమయింది. ఈ ఒప్పందాల కాల పరిమితి 1974లో ముగిసింది.

- **1990 -** తమిళనాడు కోరిక మేరకు కేంద్రం కావేరీ జల వివాద ట్రిబ్యునల్(సీడబ్ల్యూడీటీ)ను ఏర్పాటు చేసింది.
- **1991 -** అత్యవసర సాయంగా కొంతనీరు విడుదల చేయాలన్న తమిళనాడు వినతిని సీడబ్ల్యూడీటీ తిరస్కరించింది. దీంతో తమిళనాడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీం సూచనల మేరకు.. తమిళనాడుకు 205 టీఎంసీల నీటిని విడుదల చేయాలని సీడబ్ల్యూడీటీ కోరగా కర్ణాటక పట్టించుకోలేదు. దీనిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నా కర్ణాటక దిగిరాలేదు. ఈ పరిణామంతో కేంద్రం సీడబ్ల్యూడీటీ మధ్యంతర ఉత్తర్వులను గెజిట్‌లో ప్రచురించింది.

1881 నుంచి వివాదం



- **1998 -** సీడబ్ల్యూడీటీ మధ్యంతర ఉత్తర్వులను అమలు పరిచేందుకు ప్రత్యేకంగా కేంద్రం కావేరి నదీ ప్రాధికార సంస్థ(సీఆర్ఏ)ను ఏర్పాటు చేసింది.
- **2007 -** ఏర్పాటైన 17 ఏళ్ల తర్వాత కావేరి జలాల పంపిణీ తుది అవార్డును సీడబ్ల్యూడీటీ ప్రకటించింది. నదీ జలాల పంపిణీపై 1892, 1924 సంవత్సరాల్లో కుదిరిన ఒప్పందాల అమలే సరైన పరిష్కారమని అందులో పేర్కొంది.
- **2013 -** కావేరి యాజమాన్య బోర్డు(సీఎంబీ) ఏర్పాటు చేయాలని తమిళనాడు కోరడంతో ఆ మేరకు కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- **2013 మే 28 -** సీడబ్ల్యూడీటీ ఆదేశాలను అమలు చేయనందుకు తనకు కలిగిన రూ.2,480 కోట్ల నష్టాన్ని కర్ణాటక చెల్లించాలంటూ తమిళనాడు సుప్రీంకు వెళ్లింది.
- **2013-**కర్ణాటకకు నీటి విడుదలపై సీడబ్ల్యూడీటీ ఆదేశాలను అమలు చేయాలన్న తమిళనాడు డిమాండ్ సహేతుకం కాదని కావేరి పర్యవేక్షక కమిటీ పేర్కొంది.
- **2016 సెప్టెంబర్ 11 -** కావేరి నీటి విడుదలపై ఉత్తర్వులను సవరించాలని కర్ణాటక వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

ప్రజాసంకల్పయాత్ర





పెంట్రాలలో జగన్‌కు స్వాగతం పలుకుతున్న అశేష జనవాహిని


రాళ్లపాడు ప్రాజెక్టుపై జనసందోహం మధ్య ముందుకు సాగుతున్న ప్రతిపక్ష నేత జగన్

జన సంద్రం.. అభిమాన ప్రకాశం

- ప్రకాశం జిల్లాలోకి అడుగిడిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్
- ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, ప్రజలు
- దారిపొడవునా సమస్యలు చెప్పుకొన్న జనం
- బాబు అందరినీ మోసం చేశారని జననేత మండిపాటు
- మనందరి ప్రభుత్వం రాగానే అందరినీ ఆదుకుంటామని హామీ
- 1200 కిలోమీటర్ల మైలు రాయి దాటిన పాదయాత్ర

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం 89వ రోజు ప్రకాశం జిల్లాలో అడుగుపెట్టిన ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం తూర్పుపాలెం క్రాస్ వద్ద నుంచి ఉదయం ప్రారంభమైన పాదయాత్ర కాసేపటికి ప్రకాశం సరిహద్దుకు చేరుకుంది. ఆ సమయంలో అటు నెల్లూరు జిల్లా నేతలు, ప్రజలు భారీగా హాజరై జననేతకు వీడ్కోలు పలుకగా.. ఇటు అంతే స్థాయిలో ప్రకాశం జిల్లా పార్టీ శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం మండలం రాళ్లపాడు రిజర్వాయర్ ముఖద్వారం వద్దకు జగన్ రాగానే వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతించారు. క్రైస్తవ, ముస్లిం మత గురువులు కూడా జగన్ యాత్ర దిగ్విజయంగా సాగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న సామాన్య జనం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆ ప్రాంతం జనసంద్రంగా మారింది. రాళ్లపాడు రిజర్వాయర్ కట్టపై పాదయాత్ర సాగుతున్నప్పుడు అక్కచెల్లెమ్మలు ఇరు వైపులా నిలుచుని జననేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇదే సమయంలో ఓ స్థానిక రైతు రాళ్లపాడు ప్రాజెక్టు దుస్థితి గురించి జననేతకు విన్నవించాడు. 'వర్షాలు పడితేనే నిండే ఈ రిజర్వాయర్‌కు శాశ్వత నీటి వనరు కల్పించాలనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సోమశిల ఉత్తర కాలువ నుంచి నీటిని ఇవ్వడానికి సంకల్పించారు. 80 శాతం పనులు మహానేత హయాంలోనే పూర్తయ్యాయి. మిగిలిన 20 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 17 వేల ఎకరాలకు ప్రత్యక్షంగా, 25 వేల ఎకరాలకు పరోక్షంగా సాగునీరు అందుతుంది. వంద గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించవచ్చు. కానీ ఈ పాలకులు పట్టించుకోలేదు' అని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై జగన్ స్పందిస్తూ..


రాళ్లపాడు ప్రాజెక్టును పరిశీలిస్తున్న జగన్

మనందరి ప్రభుత్వం రాగానే ఇలాంటి ప్రాజెక్టులన్నింటినీ సత్వరమే పూర్తి చేసుకుందామని చెప్పారు. అక్కడి నుంచి కొంచెం ముందుకెళ్లాక.. పలువురు బ్రాహ్మణులు జగన్ వద్దకు వచ్చారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్‌లో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఈ అంశంపై దృష్టి పెట్టాలని ప్రతిపక్ష నేతకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వినతుల వెల్లువ..: వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ నుంచి మొదలైన పాదయాత్ర ప్రకాశం జిల్లాలో అడుగిడగానే మరో మైలు రాయిని అధిగమించింది. లింగసముద్రం నుంచి భోజనానంతరం బయలుదేరిన జగన్ రామకృష్ణాపురం హైస్కూల్ వద్దకు రాగానే 1200 కిలోమీటర్ల దూరాన్ని అధిగమించారు. ఇందుకు గుర్తుగా అక్కడ ఒక మొక్కను నాటారు. ఈ గ్రామంలో అక్కచెల్లెమ్మలు జగన్‌కు రంగవల్లులతో స్వాగతం పలికారు. మరోవైపు.. రాష్ట్రంలో దుల్హన్ పథకం సరిగ్గా అమలు జరగడం లేదని లింగసముద్రంలో ముస్లిం మహిళలు జగన్ దృష్టికి తెచ్చారు. వడ్రంగి పని చేసే వారు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అవ్వాతాతలు, రైతులు.. ఇలా వివిధ వర్గాల ప్రజలు తమ కష్టాలు చెప్పుకొన్నారు. ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు ఆదిమూలపు సురేష్, జంకె వెంకటరెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మేకపాటి గౌతమ్‌రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, కందుకూరు, ఉదయగిరి, కోవూరు నియోజకవర్గాల సమన్వయకర్తలు తూమాటి మాధవరావు, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తదితర నేతలు జగన్‌తో కలిసి నడిచారు.

నవరత్నాలతో పేదలందరినీ ఆదుకుంటాం..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో మహిళలను అన్ని రకాలుగా మోసం చేశారని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి.. రూపాయి కూడా మాఫీ చేయలేదన్నారు. బాబు మోసంతో వారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని చెప్పారు. లింగసముద్రం మండలం వెంగళాపురంలో ఆయన తనను కలిసిన మహిళలను ఉద్దేశించి కాసేపు మాట్లాడారు. 'దేవుడి ఆశీస్సులు, ప్రజలందరి దీవెనలతో మనందరి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటికి డ్వాక్రా అక్కచెల్లెమ్మల రుణాలు ఎంత ఉంటే అంత మొత్తాన్ని నాలుగు విడతలలో నేరుగా వారి చేతికే ఇస్తాం. సున్నా వడ్డీకే రుణాలు అందేలా చేస్తాం. చంద్రబాబు ప్రభుత్వం బ్యాంకులకు వడ్డీ కట్టక పోవడంతో సున్నా వడ్డీకి రుణాలు గతంలో మాదిరిగా లభించడం లేదు. పేద విద్యార్థుల ఉన్నత చదువుకు ఎంత ఖర్చు అయినా భరిస్తాం. హాస్టల్ ఖర్చు కోసం ఏటా రూ.20 వేలు ఇస్తాం. చిట్టి పిల్లలను బడికి పంపే తల్లికి ఏటా రూ.15 వేలు ఇస్తాం. అవ్వాతాతలకు రూ.2 వేలు పింఛన్ ఇస్తాం. పింఛన్ వయసును 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు తగ్గిస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 45 ఏళ్లకు తగ్గిస్తాం. ఇవన్నీ మనం ఇప్పటికే ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా అమలు చేస్తాం. అందరినీ ఆదుకుంటాం. వీటి గురించి మీరు అందరికీ విస్తృతంగా తెలియజెప్పాలి. మళ్లీ మోసం చేయడానికి చంద్రబాబు పెద్ద పెద్ద హామీలతో మీ ముందుకు వస్తాడు. ఇలాంటి నేత మనకు అవసరమా అని ఆలోచించండి' అని జగన్ అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయత కోసం మీ బిడ్డగా మీ ముందుకు వచ్చిన తనను ఆశీర్వదించాలని, మనందరి ప్రభుత్వం రావాలని దేవుడిని ప్రార్థించాలని కోరారు.


పెంట్రాల, వాకమళ్లవారిపాలెం మధ్య జగన్ వెంట నడుస్తున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త తూమాటి మాధవరావు


బలిజపాలెంలో పొగాకును పరిశీలిస్తూ.. రైతుల సమస్యలు వింటున్న జననేత

ప్రజాసంకల్ప యాత్ర 89వ రోజు

ఇప్పటి వరకూ నడిచిన దూరం
1,207 కి.మీ

89వ రోజు నడిచిన దూరం
13.3 కిలో మీటర్లు

ప్రారంభం: ఉ. 8 గంటలకు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తూర్పు పాలెం క్రాస్

ముగింపు: సా. 5.30 గంటలకు బంగారక్కపాలెం క్రాస్ రోడ్డు, వలేటివారిపాలెం మండలం, ప్రకాశం జిల్లా

ముఖ్యాంశాలు

- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తూర్పు పాలెం క్రాస్ నుంచి ప్రకాశం జిల్లా కొత్తపేటలోకి ప్రవేశం
- కొత్తపేట, రాళ్లపాడు రిజర్వాయర్, తాతా హోటల్, జంపాలవారిపాలెం, లింగసముద్రం, బలిజపాలెం ప్రజలతో మమేకం.
- వాకమళ్లవారిపాలెం, పెంట్రాల, రామకృష్ణాపురం గ్రామాల్లో జెండా ఆవిష్కరణ

నేటి పాదయాత్ర షెడ్యూల్

ప్రారంభం: ఉ. 8 గంటలకు బంగారక్కపాలెం క్రాస్

ముఖ్యాంశాలు

- బంగారక్కపాలెం క్రాస్, గాంధీనగర్, రోళ్లపాడు క్రాస్, కునిపాలెం క్రాస్, పోకూరు గ్రామాల్లో ప్రజలతో మమేకం
- వలేటివారిపాలెంలో పార్టీ జెండా ఆవిష్కరణ


రామకృష్ణాపురంలో అక్కచెల్లెమ్మలను ఉద్దేశించి మాట్లాడుతున్న జననేత


కొత్తపేట శివారులో జగన్‌తో కరచాలనం చేయడానికి పోటీపడుతున్న ప్రయాణికులు.. బస్సు పైనుంచి అభిమానుల కేరింతలు (ఇన్‌సెట్‌లో) దివ్యాంగులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న ప్రతిపక్ష నేత జగన్


పాదయాత్ర 1200 కిలో మీటర్లు దాటిన సందర్భంగా రామకృష్ణాపురంలో మొక్కనాటి నీరు పోస్తున్న జగన్

అవ్వా.. బాగున్నావా..


ప్రకాశం జిల్లా కొత్తపేట, వాకమాళ్లవారిపాలెంలో అవ్వలను ఆప్యాయంగా పలకరిస్తున్న ప్రతిపక్ష నేత జగన్


కొత్తపేట వద్ద తన బాధలు చెప్పకొని విలపిస్తున్న సోదరి కన్నీరు తుడుస్తున్న జగన్

89వ రోజు

16-02-2018, శుక్రవారం
బంగారక్కపాలెం క్రాస్ రోడ్డు,
ప్రకాశం జిల్లా



యువతను మరోసారి వంచించే ప్రయత్నం చేస్తున్నారా?

ఈ రోజు నెల్లూరు దాటి ప్రకాశం జిల్లాలోకి అడుగు పెట్టాను. ఏచోటికెళ్లినా ఎండమావులే.. ఏ ఎదను కదిపినా వేడి నిట్టూర్పులే. ఏ ప్రాంతం అయితే ఏంటి.. పేదోడి ఇంట కష్టాలూ, కన్నీళ్లే. పెదపవని గ్రామానికి చెందిన ఆదెమ్మ ఆవేదన చూశాక గుండె బరువెక్కింది. కూలి చేసే ఆమె భర్త మంచానపడ్డాడు. ఒక్కగానొక్క కొడుకు పెళ్లయిన ఏడాదికే కిడ్నీలు చెడిపోయి చావుతో పోరాడుతున్నాడు. కడుపుతీపి చంపుకోలేక తన కిడ్నీ ఇవ్వాలనుకుందా తల్లి. కానీ ఆమెకూ గర్భసంచి క్యాన్సరట. పోనీ, అవయవదానం ద్వారా కిడ్నీ మార్పిద్దామనుకుంటే.. ఆరోగ్యశ్రీ వర్తించదట. రూ.6 లక్షలు ఖర్చవుతుందట. ఏం చేయాలా తల్లి? ఎవరికి చెప్పుకోవాలి ఆమె ఘోష? సింగరపాలేనికి చెందిన 83 ఏళ్ల అవ్వ లచ్చుమ్మ తన కష్టాలు చెప్పింది. పింఛన్ కోసం కాళ్లరిగేలా తిరిగినా కనికరించలేదట. రేషన్ కూడా ఇవ్వడం లేదట. ఎందుకని అడిగితే.. ఫ్యాను గుర్తుకు ఓటేశావుగా.. అంటున్నారట. మానసిక వికలాంగుడైన మనవడితో బతుకు పోరు చేస్తున్న ఆ అవ్వను ఇలా మాటలతో చంపడం న్యాయమేనా? కొడుకు చనిపోయినా చంద్రన్న బీమా ఒక్క పైసా రాలేదయ్యా.. అంటూ ఆదిలక్ష్మి అనే అమ్మ ఆక్రోశించింది. చేపలు పట్టుకుని జీవించే చేటూరి భవానీది మరో కన్నీటి గాథ. నాన్నగారి హయాంలో పైసా ఖర్చులేకుండా గుండె ఆపరేషన్ చేయించుకుందట. ఇప్పుడు మళ్లీ జబ్బుచేసిందామెకు. ఇప్పుడేమో ఆరోగ్యశ్రీ చెల్లదన్నారట. భర్తలేని ఆ తల్లి.. ఇద్దరు కూతుళ్లను సాకుతోంది. దారి చూపాలంటూ కన్నీళ్లు పెట్టుకుంది. వీళ్లను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది కాదా? ఇంతటి దీనజనుల పట్ల కూడా పార్టీల వివక్ష చూపుతున్న ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా?

కొత్తపేట నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు మీదుగా వెళుతుంటే.. ఆ ప్రాజెక్టు కమిటీ మాజీ ప్రెసిడెంటు నరసింహరావన్న 'సార్.. నాలుగేళ్లుగా ఇక్కడ వ్యవసాయం తెల్లారిపోతోంది. వర్షాల్లేవు, ప్రాజెక్టుల్లోకి నీళ్లూ రావు. రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. పనుల్లేక, బతుకుదెరువు కనిపించక వలసలు పోతున్నారు. ఇలాంటి పరిస్థితులొస్తాయని మీ నాన్నగారు సోమశిల నుంచి ఉత్తర కాలువ ద్వారా ఈ ప్రాజెక్టుకు నీటిని తరలించాలన్న బృహత్కార్యానికి శ్రీకారం చుట్టారు. మా దురదృష్టం.. ఆయన తదనంతరం మా కష్టాలు తీర్చాలన్న తపన ఉన్న నాయకుడే రాలేదు. అందుకే ఈ పథకం అసంపూర్తిగానే ఉండిపోయింది' అని చెబుతుంటే.. ఆ ప్రాజెక్టును అలా చూస్తుండిపోయాను. ఈ పథకం పూర్తయితే వలసలు ఆగడంతో పాటు తాగునీరు అంది.. ఫ్లోరైడ్ బాధ తప్పేది కదా.


ఈ రోజు పత్రికల్లో ముఖ్యమంత్రిగారి ప్రకటన చూసి ఆశ్చర్యపోయాను. పరిశ్రమల్లో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇస్తాడట. నాలుగేళ్లుగా మన పిల్లలు ఉద్యోగాల్లేక అవస్థలు పడుతుంటే.. నిద్రపోతున్నారా? మన రాష్ట్రంలోని పరిశ్రమల్లో ఉద్యోగాలను ఇతర రాష్ట్రాలు వారు ఎగరేసుకుపోయిన విషయం కనిపించలేదా? వాచ్‌మేన్లు, స్వీపర్లు వంటి చిన్న చిన్న ఉద్యోగాలను మాత్రం మనవారికి ఇస్తూ ఉంటే.. ఇంతకాలం మీరేం చేస్తున్నారు? ఈరోజు ప్రత్యేక హోదా విషయంలో రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని దోషిగా నిలబెడుతున్న తరుణంలో ప్రజలను మళ్లీ మభ్యపెట్టాలని చూస్తున్నారా? మీ మీద ఆగ్రహంతో రగిలిపోతున్న యువతను మరోసారి వంచించే ప్రయత్నం చేస్తున్నారా?

ప్రత్యేక హోదాతోనే పరిశ్రమలు, ఉద్యోగాలొస్తాయని, పరిశ్రమలు కట్టడానికే మూడు నాలుగేళ్లు పడుతుంది కాబట్టి.. ప్రత్యేక హోదా పదేళ్లని.. పదిహేనేళ్లని వెంకయ్యనాయుడు గారు రాజ్యసభలోనూ, మీరు మోదీగారి సమక్షంలోనూ అనలేదా? ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వచ్చే పారిశ్రామిక రాయితీలు మన రాష్ట్రానికి ఒక్కటైనా వచ్చిందా? అవి రానప్పుడు హోదాను పక్కన పెట్టి.. ప్రత్యేక ప్యాకేజీ అంటూ ఎందుకు రాజీపడ్డారు? ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేయడం కాదా? పరిశ్రమల్లో ఉద్యోగాల విషయంలో స్థానిక యువతకు జరుగుతున్న అన్యాయాన్ని నేను పదే పదే ప్రస్తావించిన తర్వాత.. నాలుగేళ్లపాటు పట్టించుకోని మీరు, ఈ రోజు ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో స్థానికులకు అత్యధిక శాతం ఉద్యోగాలని ప్రకటించడం మరోసారి వంచించడం కాదా?

వైఎస్. జగన్.

ప్రజా సంకల్ప యాత్ర — మరిన్ని చిత్రాలు టాబ్లాయిడ్‌లో

సాక్షి
ఫ్యామిలీ
విజయవాడ
శనివారం, 17-2-2018



ఆడపిల్ల పుట్టిన వెంటనే
ఈడ పిల్ల కాదు.. అని తల్లే చెప్పింది!
అంటే..
ఎప్పటికైనా ఇంకొకరి ఇంటి పిల్లే అని
చెప్పడం కాబోలు!
లేక..
నువ్వు నా బాధ్యత కాదు అనడం
కాబోలు!
ఈడ పిల్లని ఆడకి పంపితే..
అక్కడా.. కాదన్నారు!
ఎంత అసమానత? ఎంత వివక్ష!

ఆడ.. పిల్ల?

ప్రతీకాత్మక చిత్రం

ఆరింటి నుంచి వంచిన నడుం ఎత్తకుండా పనిచేస్తున్నా ఎంతకీ పని తరగదే! వాకిట్లో ముగ్గు పెట్టడం నుంచి, రాత్రి పదకొండింటికి వంటగదిని తుడిచి శుభ్రంచేసే వరకు మధ్యలో బడికెళ్లినప్పుడు తప్ప మిగిలిన సమయమంతా పనే! తన ఈడు మగపిల్లలంతా ఎందుకంత హాయిగా ఆడుకుంటుంటారు. తనెందుకు ఎప్పుడూ పని చేయవలసి వస్తోంది? అర్థం కాదు!

'చదువుకుంటా నాన్నా' అన్నాను

అసలు ఇంత చాకిరీ చేయాల్సి వస్తుందని నేనస్సలు అనుకోలేదు. అమ్మపెడితే తిని ఆడుతూ పాడుతూ తిరిగేదాన్ని. అమ్మ దూరమైన దుఃఖం నుంచి తేరుకోకముందే బండెడు చాకిరీ భారం నా బాల్యాన్ని మింగేసింది. ఎప్పుడూ అమ్మ ఒక మాట అంటుండేది.. 'ఏ పనికైనా రిటైర్మెంట్ ఉంటుందేమో కానీ, వంటపనికి ఉండదెందుకనో' అని. అమ్మా, అమ్మమ్మా, అత్తయ్యా, ఇప్పుడు నేను! రేపోమాపో నా కూతురికీ ఈ వంటగది తప్పదు. ఎవరు శాసించారో వంటగదిని ఆడాళ్లకి శాశ్వత చిరునామాగా?! అందుకే అడిగాను మొదటిసారిగా.. నాన్న తీరిగ్గా ఉన్న సమయం చూసుకుని. ''నాన్నా! నాకు చదువుకోవాలనుంది'' అని! నాన్న మౌనంగా ఉన్నాడు. వినపడలేదేమోనని రెండోసారి కొంచెం గట్టిగా చెప్పాను.

'ఎలారా నువ్వు లేకుండా' అన్నాడు

''చిన్నపిల్లవి! అమ్మపోయాక నీతో వంట పనిచేయించుకోవడం నాక్కూడా బాధగానే ఉంది. కానీ ఏం చేయనూ? ఆడదిక్కు లేని ఇల్లు కదమ్మా! ఇప్పుడు నువ్వే మా అమ్మవి!'' అన్నాడు. నా ప్రశ్నకి అది సమాధానం కాదని తెలిసినా, అమ్మపోయాక మా అమ్మ పనీ, నాన్నమ్మపనీ నాకు తప్పవని అర్థం అయ్యింది. ఆ పని చేస్తూనే నా చదువు కొనసాగించాలి. అది మొదలు ఒళ్లొంచి చాకిరీ చేయడమే జీవితమైపోయింది నాకు.

మూడు గేదెల పోషణా పడింది

మాది విశాఖపట్నంలోని ఎండాడ. మాకు సొంతిల్లు, ఆస్తులున్నాయి. నన్ను ఎండాడ సర్కారు బళ్లో చేర్చారు. ఏడో తరగతి పూర్తి కాకుండానే మా అమ్మకు జబ్బు చేసి చనిపోయింది. దాంతో ఇంటి బాధ్యతలన్నీ నా భుజాల మీద పడ్డాయి. అన్నయ్య ఎంత హాయిగా కార్పొరేట్ స్కూల్లో చదువుకుంటున్నాడు! అన్నయ్యలా తనకి కూడా మంచి ప్రైవేటు స్కూల్లో చదువుకోవాలని కోరిక ఉండేది. కానీ ఈ వంట పని మూలంగానే తన కోరిక తీరలేదు.

మా నాన్నకూ అన్నయ్యకూ వండి పెట్టడంతోనే నా బాల్యమంతా గడిచిపోయింది. దానికి తోడు మూడు గేదెల పోషణ భారం నాపైనే పడింది. పొద్దుపొద్దున్నే లేచి గేదెల చావిడి శుభ్రం చేసి పాలు పితికేదాన్ని. నెయ్యి చేసి అమ్మేదాన్ని. ఇంటి పని మొత్తం చేసి బడికి పోయేదాన్ని. సాయంత్రం బడి నుంచి రాగానే మళ్లీ పని! అంట్లు తోమడం, వంట చేయడం, ఇంట్లో వాళ్ల అవసరాలు చూసుకోవడం.

> జీవితం ఎంత కష్టంగా ఉన్నా చదువంటే మాత్రం నాకు చాలా ఇష్టం. అందుకే అన్నయ్యతో పోటీపడి చదివేదాన్ని. కానీ నాన్న నన్ను చదవనివ్వలేదు.
>
> – వెంకటలక్ష్మి (పేరు మార్చాం)

మేనమామకు ఇచ్చి చేశాడు

జీవితం ఎంత కష్టంగా ఉన్నా చదువంటే మాత్రం నాకు చాలా ఇష్టం. అందుకే అన్నయ్యతో పోటీపడి చదివేదాన్ని. కానీ నాన్న నన్ను చదవనివ్వలేదు. అన్నయ్యను మాత్రం బాగా చదివించి, విదేశాలకు పంపాడు. నన్నేమో ఇంటర్ చదువుతుండగానే చదువు మాన్పించేశాడు. మా మేనమామతో పెళ్లి జరిపించాడు. ఇప్పుడు నాకు ఇద్దరు మగపిల్లలు.

చివరికి మిగిలింది...!


నన్ను పనిమంతురాలంటారు! పుట్టింట్లో ఒంటి చేత్తో ఇల్లు చక్కబెట్టానంటారు. పుట్టింటికి చేసిన సేవలు గుర్తు చేస్తూ అత్తింటివారూ బాగా చాకిరీ చేయించుకుంటున్నారు. కానీ నా చాకిరీకి గుర్తింపు లేదు. నాకు బాధ్యతలే తప్ప హక్కులు లేవు. అప్పుడు పుట్టింట్లో ఇప్పుడు మెట్టినింట్లో... అదే చాకిరీ. బాగా చదువుకోవాలన్న నా కోరిక నెరవేరలేదు. భర్త సంపాదనతో ఇల్లుగడవడం కష్టమౌతోంది. కనీసం నాన్న పేరున ఉన్న ఆస్తిలో సగం వాటా రాసిమ్మని అడిగాను నాన్నని.

అడిగినప్పుడల్లా దాటవేస్తున్న నాన్న ఓ రోజు గట్టిగా అడిగేసరికి ఇలా అన్నారు.

'అన్న ఉన్నాడుగదా.. చూసుకుంటాడులే' అని. నాన్నే చూసుకోంది అన్న చూసుకుంటాడా?

అసలు నేను వాళ్లకోసం ఎంత చాకిరీ చేశాను!
ఈ విషయాలు వాళ్లకు ఎందుకు గుర్తుకు రావు?
నన్ను ఎందుకు తక్కువగా చూస్తున్నట్టు?
నాకు మిగిలింది పనిమంతురాలనే పేరేనా?

గునపర్తి సైమన్, సాక్షి, విశాఖపట్నం, (కల్చరల్)



> నేనేం చేయాలన్నది ఎవరో నిర్ణయించడం కాదు. నేను నిర్ణయించుకోవాలి.
>
> – ఎమ్మా వాట్సన్, బ్రిటిష్ నటి

చెట్టు నీడ

మరిచిపోయిన ముద్దు

'మీటింగ్‌కు ఆలస్యమవుతోంది' అంటూ హడావుడిగా చొక్కా టక్ చేసుకుని, బ్రీఫ్‌కేస్ పట్టుకుని బయటికి వెళ్తున్నాడు తండ్రి. డైనింగ్ టేబుల్ దగ్గర భోంచేస్తున్న పాప, తండ్రి అలికిడి విని పరుగెత్తుకొచ్చింది. అప్పటికే

> ఒక పదిహేను నిమిషాల తర్వాత,
> ఇంటిముందు కారు ఆగిన చప్పుడు.
> పాప తలుపు దగ్గరికి వెళ్లింది.
> తండ్రి దిగాడు. కూతురి ముఖంలో ఆశ్చర్యం.

ఆయన కారు ఎక్కేశాడు. పాప తన ఎంగిలి చేయి వైపు చూసుకుంటూ మళ్లీ పళ్లెం వైపు నడిచింది. అంతకుముందు బాగుందనిపించిన తిండి ఇప్పుడు సహించలేదు. చేయి కడుక్కుని తండ్రికి ఫోన్ చేసింది. 'నువ్వు వెళ్లేటప్పుడు నాకు ముద్దు పెట్టడం మరిచిపోయావు' అన్నది. ఆ స్వరంలో కొంత నింద ఉంది.

తండ్రి అది గుర్తించాడు. 'అయ్యో నాన్నా... సారీరా... అప్పటికే లేటయిందిరా... ఇంపార్టెంట్ మీటింగ్' వివరణలాగా పదాలను పేర్చాడు.

'సరేలే నాన్నా' అని పెద్దరికం తెచ్చుకుని బదులిచ్చింది పాప.

ఒక పదిహేను నిమిషాల తర్వాత, ఇంటిముందు కారు ఆగిన చప్పుడు. పాప తలుపు దగ్గరికి వెళ్లింది. తండ్రి దిగాడు. కూతురి ముఖంలో ఆశ్చర్యం. దగ్గరికి వచ్చి, తను ఆ రోజుకు బాకీ పడిన ముద్దు పెట్టి, మళ్లీ కారెక్కి వెళ్లిపోయాడాయన.

ఆయనకు ఆరోజు మీటింగ్ ఎంతో ప్రాధాన్యమున్నదే కావొచ్చు; కానీ రెండ్రోజులాగితే దాని గురించే ఆయన మరిచిపోవచ్చు. కానీ అదే పాప, తన తండ్రి మరిచిపోయిన ముద్దు పెట్టడానికి వెనక్కి వచ్చాడని జీవితాంతం గుర్తుపెట్టుకునే అవకాశం ఉంది.

జ్ఞాపకం పరంగా ఏది మరింత ప్రాధాన్యత కలిగినదో గుర్తుంచుకుని, ఆ పని మనం చేసుకుంటూ వెళ్తే చాలు.

గుబాళింపు

ప్రేమ పూల పెళ్లి పరిమళం



ప్రేమ బంధం: సరోజ్‌తో ప్రమోదిని

యాసిడ్ మంటల్లో జీవితం బూడిదగా కనిపించింది. కానీ, ఆ బూడిదలోనే ఆశల చిగుళ్లను మొలకెత్తించుకునే ప్రయత్నం చేసింది ప్రమోదిని. ఈ వాలెంటైన్స్ రోజు తను ప్రేమించిన యువకుడితో లక్నోలో నిశ్చితార్థ వేడుకను జరుపుకొని జీవితంలో మరిచిపోలేని మధురానుభూతిగా మిగుల్చుకుంది. ప్రమోదిని నిశ్చితార్థం చేసుకున్న ఆ యువకుడి పేరు సరోజ్.

చూపు పోయింది: పదహారేళ్ల వయసులో ప్రమోదిని మీద పారామిలిటరీ ఫోర్స్ జవాన్ యాసిడ్ దాడి చేశాడు. ఈ ఘటన 2009 ఏప్రిల్ 18న ఒడిశాలోని ఆమె స్వస్థలం జగత్‌సింగ్‌పూర్‌లో జరిగింది. నేరస్తుడిని కిందటేడాది అరెస్ట్ చేసి జైలులో పెట్టారు. కానీ, ఆమె మాత్రం ఇన్నేళ్లూ నరకం అనుభవిస్తూనే ఉంది. ముఖం, జుట్టు, చెవులు యాసిడ్ ప్రభావానికి బుగ్గి అయ్యాయి ఈ దాడిలో 80 శాతం మేరకు చూపు కోల్పోయింది. 20 శాతం మాత్రమే ఎడమ కన్ను ద్వారా.. అదీ కిందటేడాది ఆపరేషన్ తర్వాత చూడగలుగుతోంది ప్రమోదిని.

వెలుగు వచ్చింది: దాడి జరిగిన ఆరేళ్లకు నోయిడాలోని 'షిరోస్ (యాసిడ్ దాడి బాధితులు) హోం'లో సహాయక ప్రతినిధిగా చేరింది ప్రమోదిని. ఇన్నేళ్ల నరకం గురించి, తన ప్రేమ గురించి ప్రమోదిని చెబుతున్నప్పుడు ఇంత కష్టం ఎవరికీ రాకూడదని అనిపిస్తుంది. ''నాపై యాసిడ్ దాడి జరిగాక తొమ్మిది నెలల పాటు ఐసియులో ఉన్నాను. కోమాలో నుంచి బయట పడ్డాక నా చూపు కొద్దిగానైనా రావడానికి ఐదేళ్లు పట్టింది. మా అమ్మ, నా ఇద్దరు తోబుట్టువులు అండగా నిలిచారు. చికిత్స కోసం కటక్‌లోని ఆసుపత్రికి వెళ్లినప్పుడు.. నాలుగేళ్ల క్రితం సరోజ్ కలిశాడు. చాలా డిప్రెస్డ్‌గా ఉండేదాన్ని. ఆ సమయంలో సరోజ్ పరిచయంతో నా జీవితంలోకి వెలుగు వచ్చింది. సైకోథెరపిస్ట్ చికిత్సతో నాలుగు నెలల తర్వాత నడవడం మొదలుపెట్టాను. షిరోస్ హోంలో చేరాను. ఏడాది క్రితం సరోజ్ తన ప్రేమ విషయాన్ని చెప్పాడు. మొదట కాదన్నాను. కానీ, తన మంచి మనసును అర్థం చేసుకున్నాను.. నేనూ సరేనన్నాను' అంటూ ఎరుపు–నారింజ, లేత పసుపు రంగు లెహంగాలో ఉత్సాహంగా మాట్లాడుతూ కనిపించారు ప్రమోదిని.

– ఎన్.ఆర్.

జోడీ కుదిరింది

''నేను మెడికల్ రిప్రజెంటేటివ్‌ని. కానీ, ఆ జాబ్ మానేసి యాసిడ్ దాడి బాధితులకు సాయం అందించే గ్రూప్‌లో చేరాను. ప్రమోదిని మనసు ఎంతో అందమైనది. బాధితులకు చేయూతనివ్వడంలో ఆమె సహాయగుణం, జీవితంలో నిలదొక్కుకోవాలనే లక్ష్యం నన్ను బాగా ఆకర్షించాయి.''

– సరోజ్

అధ్యయనం


ఇంటిని శుభ్రం చేయడం ఆరోగ్యానికి హానికరం

'పొగతాగడం ఆరోగ్యానికి హానికరం' అంటూ ప్రభుత్వాలు చట్టబద్ధంగా హెచ్చరికలు జారీ చేసే ప్రభుత్వాలు ఇకపై 'ఇంటిని శుభ్రం చేయడం ఆరోగ్యానికి హానికరం' అనే హెచ్చరికలను జారీ చేయాల్సి ఉంటుందేమో! ఇంటిని తుడవడం, గచ్చు మీద మురికిని తడిగుడ్డతో లేదా మాప్‌తో తుడవటం, గచ్చు మీద మొండి మరకలను తొలగించడానికి యాసిడ్, డిటర్జెంట్లు వంటివి వేసి రుద్దడం వంటి పనులు సైతం ఊపిరితిత్తులపై పొగతాగడంతో సమానమైన హాని కలిగిస్తాయని ఇటీవలి పరిశోధనలు చెబుతున్నాయి. రోజూ ఇరవై సిగరెట్లు తగలేసే పొగరాయుళ్ల ఊపిరితిత్తులు ఏ స్థాయిలో పాడైపోతాయో, రోజూ ఇంటిని శుభ్రం చేసే మహిళల ఊపిరితిత్తులు కూడా అదే స్థాయిలో దెబ్బతింటాయని



నార్వేలోని యూనివర్సిటీ ఆఫ్ బెర్జెన్‌కు చెందిన శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వారు తమ పరిశోధనలో భాగంగా 6,235 మంది మహిళలపై అధ్యయనం జరిపారు. వారిలో రోజూ ఇంటిని శుభ్రం చేసే అలవాటు ఉన్న మహిళలు ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడే మహిళలపై వైద్య పరీక్షలు నిర్వహించగా, వారి ఊపిరితిత్తులు దాదాపు పొగతాగే వారి ఊపిరితిత్తుల మాదిరిగానే తయారైనట్లు గుర్తించారు.

లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ అన్నయ్యా..! నేను ఒక అమ్మాయిని ప్రాణంగా ప్రేమిస్తున్నా. తనకి కూడా నేనంటే చాలా ఇష్టం. ఈ విషయం మా ఇద్దరి ఇంట్లోనూ తెలిసింది. పెళ్లి చేసుకుంటామని చెబితే... మా ఇంట్లో వాళ్లంతా ఓకే అన్నారు. కానీ, వాళ్ల ఇంట్లో వాళ్ల డాడీ ఒక్కరే వదలలేదు. మావిద్దరిదీ ఒకటే కులం, ఒకటే మతం. అయినా కూడా అతను అంగీకరించడంలేదు. తన మాట కాదంటున్నందుకు ఆ అమ్మాయిని ఆయన గట్టిగా కొట్టారు. దాంతో తన రైట్ లెగ్ ఫ్రాక్చర్ అయ్యింది. మేం వెళ్లి మాట్లాడదామనుకుంటే... ''మీ రోడ్స్‌మే మేం చచ్చిపోతాం'' అంటున్నారు. తను బాగా ఏడుస్తోంది అన్నయ్యా.. ఏం చెయ్యాలో అర్థం కావట్లేదు. ప్లీజ్ మంచి సలహా ఇవ్వండి.

– సన్ని

ప్రేమించిన వాళ్లకు ఎన్ని కష్టాలు..

'తమను సార్ అమ్మాయి అబ్బాయి ఓకే..

యూజువల్లీ అబ్బాయి పేరెంట్స్ తెగ పెంట చేస్తూ ఉంటారు.

కానీ, ఇక్కడ అబ్బాయి పేరెంట్స్ కమాన్ లెట్స్ గో మ్యారీ అని రెడీ అయిపోయారు.

పోనీ ప్రేమకు నేపధ్యాలు అడ్డమా అంటే. అది కూడా నో ప్రాబ్లమ్.

కానీ అమ్మాయి ఫాదర్ ఏంటీ సార్ అలా..?'

కొంచెం కోపం ఎక్కువ అనుకుంటా ఆయనకు..

'ఏంటి సార్ కోపం... ఎక్కడైనా అమ్మాయి ఫాదరో, బ్రదరో... హీరో బొక్కలు ఇరగ్గొడతారు కానీ ఈయనేంటి సార్ రివర్స్‌లో.. సొంత కూతురు కాళ్లు ఫ్రాక్చర్ చేశాడు..?'

ఇద్దరూ మేజర్స్ అయితే విషయం పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లడం కరెక్ట్ నీలూ..!!

'వాళ్లు చేస్తారా సార్ పెళ్లి?'

అది పోలీస్ స్టేషన్ నీలూ.. మ్యారేజ్ హాల్ కాదు. అమ్మాయిని కాపాడతారు, తండ్రితో మాట్లాడతారు. మంచిచెడూ చెబుతారు. లీగల్ పాయింట్స్ ఎక్స్‌ప్లెయిన్ చేస్తారు.

'సార్ మరి మీకెందుకు సార్ ఉత్తరాలు రాయడం అందరు పోలీస్ స్టేషన్‌కి పోయి లవ్ ప్రాబ్లమ్ సాల్వ్ చేసుకోవచ్చు కదా?' అని నవ్వింది నీలాంబరి.

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి.
లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు


8	5	4						2
		7			1			
1	3	9	4			8		
5	7		3	9		4		
	1		2		4		6	
		2		1	5		9	8
		5			3	2	8	4
			5			6		
4						9	1	5

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3x3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

8	2	6	5	4	1	9	3	7
4	1	3	2	7	9	6	8	5
9	5	7	3	6	8	4	2	1
3	6	2	7	9	5	8	1	4
7	8	5	4	1	6	3	9	2
1	9	4	8	2	3	5	7	6
6	3	8	1	5	2	7	4	9
2	7	9	6	8	4	1	5	3
5	4	1	9	3	7	2	6	8

మార్చితో ముగింపు



రామ్‌గోపాల్ వర్మ సినిమా షూటింగ్‌ను జెట్ స్పీడ్‌తో కంప్లీట్ చేస్తారు. 24 ఏళ్ల తర్వాత నాగార్జునతో చేస్తున్న యాక్షన్ ఫిల్మ్‌ను కూడా అదే స్పీడ్‌లో కంప్లీట్ చేస్తున్నారట వర్మ. ఈ సినిమా షూటింగ్ మొత్తం మార్చి ఆఖరికల్లా కంప్లీట్ చేయాలని భావిస్తున్నారట. ప్రస్తుతం ముంబైలో కొన్ని రియలిస్టిక్ యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఎటువంటి డూప్స్ సహాయం లేకుండా ఈ ఫైట్ సీన్స్‌లో పాల్గొంటున్నారట నాగార్జున. మార్చి చివరి వరకూ ఈ షెడ్యూల్ ముంబైలోనే కొనసాగుతుందని సమాచారం. ''1989 ఫిబ్రవరి 16న 'శివ' అనే గేమ్ చేంజింగ్ ఫిల్మ్‌ను మొదలుపెట్టాం. మళ్లీ 29 ఏళ్ల తర్వాత రాక్ చేయబోతున్నాం'' అని పేర్కొన్నారు నాగార్జున. అదేంటీ.. పైన 24 ఏళ్లు అన్నారు. నాగ్ అండ్ వర్మ 29 ఏళ్లు అంటున్నారు అనుకుంటున్నారా? నాగ్ చెప్పింది 'శివ' గురించి. ఆ తర్వాత వర్మ దర్శకత్వంలో 'అంతం', 'గోవిందా గోవిందా' వంటి సినిమాలు చేసిన విషయం గుర్తుండే ఉంటుంది. ''25 ఏళ్లుగా వెతికితే ఇప్పటికి నాకు ఓ కొత్త నటుడు దొరికాడు. అతని పేరే నాగార్జున. ఈ సినిమాలో కనీ వినీ ఎరగని రీతిలో రియలిస్టిక్ యాక్షన్ చేస్తున్నాడీ హీరో'' అని ఫోటోలను షేర్ చేశారు రామ్‌గోపాల్ వర్మ. ఈ చిత్రానికి 'శపథం- మై రివెంజ్ కంప్లీట్స్, జడ్జిమెంట్' అనే టైటిల్స్‌ను పరిశీలిస్తున్నారని ఫిల్మ్‌నగర్ టాక్. సమ్మర్‌లో ఈ సినిమాను రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.



ఫైట్ సీన్‌లో నాగ్



తమన్, వరుణ్ తేజ్, చిరంజీవి, వెంకీ, బీవీఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు

మా ఫ్యామిలీ గర్వపడేలా వరుణ్ నటించాడు

– చిరంజీవి

''తమ్ముడు పవన్‌కల్యాణ్ నటించిన హిట్ చిత్రం 'తొలిప్రేమ'. ఆ టైటిల్‌తో వరుణ్ చేసిన సినిమా ఎలా ఉంటుందనే ఆసక్తితో 'తొలిప్రేమ' చూశా. పూర్తిగా సంతృప్తి చెందా. చాలా బాగా నచ్చింది. ఈ సినిమాని హ్యాండిల్ చేయడం అంత సులభం కాదు. డైరెక్టర్ వెంకీకి ఇది ఓ ఛాలెంజ్'' అని నటుడు చిరంజీవి అన్నారు. వరుణ్‌తేజ్, రాశీఖన్నా జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన 'తొలిప్రేమ' ఇటీవల విడుదలైంది. ఈ చిత్ర బృందాన్ని చిరంజీవి తన స్వగృహంలో అభినందించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ– ''లవ్‌స్టోరీని ఓ కొత్త కోణంలో చూపించారు. చాలా ఇంట్రెస్టింగ్‌గా, ఫ్రెష్‌గా ఉంది. ఇందుకోసం డైరెక్టర్ ఎంతో హార్డ్‌వర్క్ చేశారు. వెంకీ లాంటి దర్శకులు ఇండస్ట్రీకి రావాలి. ఇలాంటి వైవిధ్యమైన సినిమాలు తెలుగులో వస్తున్నాయి కాబట్టే పొరుగు ఇండస్ట్రీలు మన గురించి మాట్లాడుకుంటున్నాయి. తెలుగు ఇండస్ట్రీ గర్వపడే సినిమా 'తొలిప్రేమ'. గత సినిమాలకంటే ఈ సినిమాలో నటన పరంగా వరుణ్‌లో చాలా పరిణతి కనిపించింది. తన హైట్‌కి డ్యాన్సులు కుదురుతాయా? అనుకున్నాం. కానీ, ఈ చిత్రంలో డ్యాన్సులు, ఫైట్స్ చాలా బాగా చేశాడు. మా ఫ్యామిలీ అంతా గర్వపడేలా తన నటన ఉంది. రాశీఖన్నా ఈ సినిమాలో చక్కగా నటించారు. నాగబాబు గర్వపడే రోజు ఇది. 'తొలిప్రేమ' వంటి హిట్‌ని వరుణ్ ఇచ్చాడు. తమన్ అందించిన పాటలు డ్యాన్స్ చేయాలనిపించేలా ఉన్నాయి. ప్రసాద్ గారు ఖర్చుకు వెనకాడకుండా ఈ సినిమా తీశారు. 65రోజుల్లో షూటింగ్ పూర్తి చేయడం గ్రేట్. పక్కా స్క్రిప్ట్‌తో సెట్స్‌పైకి వెళ్లినప్పుడే ఇది సాధ్యం. ఇండస్ట్రీ వారంతా ఇది తెలుసుకోవాలి. షూటింగ్ ఎక్కువ రోజులు కాకుండా తక్కువ టైమ్‌లో తీస్తే డబ్బు వృథా కాదు'' అన్నారు. ''సినిమాలు చేద్దామని 33ఏళ్ల కిందట చెన్నై వెళ్లాను. ఫిల్మ్ జర్నలిస్ట్ పసుపులేటి రామారావుగారు చిరంజీవిగారి ఇంటికి తీసుకెళ్లారు. ఆయనతో నా పరిచయం నిర్మాత కంటే ఓ అభిమానిగానే జరిగింది. చిరంజీవిగారితో సినిమా చేయకున్నా మెగా ఫ్యామిలీలో పవన్‌కల్యాణ్, రామ్‌చరణ్, అల్లు అర్జున్, వరుణ్ తేజ్‌లతో మంచి హిట్ సినిమాలు చేసినందుకు హ్యాపీగా ఉంది'' అన్నారు బీవీఎస్ఎన్ ప్రసాద్. ''స్టువర్టుపురం పోలీస్‌స్టేషన్' షూటింగ్‌లో చిరంజీవిగారిని చూశా. ఇన్నేళ్లకు ఆయన పక్కన కూర్చొని మాట్లాడే అవకాశం వచ్చినా.. మాటలు రావడం లేదు. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. మా 'తొలిప్రేమ' సినిమా చిరంజీవిగారికి నచ్చడం, ఆయన మమ్మల్ని పిలిచి అభినందించడం చాలా సంతోషంగా, గర్వంగా ఉంది'' అన్నారు వెంకీ అట్లూరి. ''సినిమాల్లో నటించాలనే ఆలోచన చిరంజీవిగారిని చూశాక వచ్చింది. మా సినిమా డాడీ (చిరంజీవి)కి నచ్చడం, ఆయన పిలిచి మరీ మా యూనిట్‌ని అభినందించడం సో హ్యాపీ. ఆయన పక్కన కూర్చొని మాట్లాడలేను. 'తొలిప్రేమ' సినిమాని బాబాయ్ పవన్ కల్యాణ్ ఇంకా చూడలేదు'' అన్నారు వరుణ్ తేజ్. ''ఓ మ్యూజిక్ డైరెక్టర్‌గా చిరంజీవిగారికి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఓ మంచి సినిమాని ఆయన హార్ట్‌ఫుల్‌గా అభినందించడం గ్రేట్'' అన్నారు సంగీత దర్శకుడు తమన్. బీవీఎస్ఎన్ ప్రసాద్ తనయుడు బాపినీడు పాల్గొన్నారు.

సోల్‌మేట్ కోసం తపన!

బుధవారం వేలంటైన్స్ డే. సోలోగా ఉన్నవారికి సోల్‌మేట్ దొరికితే ఫుల్ ఖుష్ అవుతారు. లేనివాళ్లు సోల్‌మేట్‌ని వెతికే పనిలో ఉంటారు. సింగిల్‌గా ఉన్న 'హార్ట్ ఎటాక్' గాళ్ అదా శర్మ కూడా తన సోల్‌మేట్‌ను వెతికే పనిలో బిజీగా ఉన్నారు. అతగాడు ఎప్పుడెప్పుడు కలుస్తాడా? అని తపన పడుతున్నారు. ఏంటీ.. అదా పెళ్లికి తొందరపడుతున్నారా? అంటే కాదు. సోల్‌మేట్‌ను వెతుకుతున్నది రియల్‌లైఫ్‌లో కాదు. రీల్ లైఫ్‌లో. రెండేళ్ల క్రితం 'క్షణం' చిత్రంతో తెలుగు తెరపై మెరిసిన అదా వేలంటైన్స్ డే రోజున 'సోల్‌మేట్' అనే చిత్రంలో నటించనున్నట్లు తెలిపారు. అబిర్‌సేన్ గుప్తా దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాలో అదా డ్యూయెల్ రోల్ చేయనున్నారు. ''ఎంతో తపనతో సోల్‌మేట్‌ను వెతుక్కునే మోడ్రన్ గాళ్ క్యారెక్టర్‌లో నటించనున్నాను. ఇంకా మరిన్ని విషయాలు షేర్ చేసుకోవాలని ఉంది. కానీ అందుకు టైమ్ ఉంది'' అన్నారు అదా శర్మ. తెలుగులో ఈ చిత్రంతో పాటు అటు తమిళంలో ప్రభుదేవా హీరోగా రూపొందుతున్న ఓ సినిమాలో అదా కథానాయికగా నటిస్తున్నారు. నిక్కీ గల్రానీ మరో కథానాయిక.



అదా శర్మ

ప్రేమలో చిక్కులు

జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా, నిక్కీ గల్రానీ, రక్షిత హీరోయిన్లుగా ఎం.రాజేష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఓ తమిళ చిత్రాన్ని 'చెన్నై చిన్నోడు' పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు. 'వీడి లవ్‌లో అన్నీ చిక్కులే' అన్నది ఉపశీర్షిక. శూలిని దుర్గా ప్రొడక్షన్స్ పతాకంపై వి.జయంత్‌కుమార్ తెలుగు ప్రేక్షకులకు అందించనున్నారు. జీవీ ప్రకాష్‌కుమార్ స్వరపరచిన ఈ చిత్రం పాటలను తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ– ''చిన్నతనంలోనే నిర్మాతగా మారిన జయంత్ కుమార్‌ని అభినందిస్తూ, తనకు నిర్మాతగా మంచి భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నా'' అన్నారు. నిర్మాత వి.జయంత్ కుమార్ మాట్లాడుతూ– ''మా తాతగారి దగ్గర నుంచి మాకు సినిమా రంగంతో మంచి అనుబంధం ఉంది. ఆద్యంతం కడుపుబ్బా నవ్వించే చక్కని కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. హీరో జీవాగారు గెస్ట్ రోల్‌లో కనిపిస్తారు. త్వరలో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం'' అన్నారు.



ఆనంది, జీవీ ప్రకాష్‌కుమార్



నాగశౌర్య, ఉష, శంకర్‌ప్రసాద్, వెంకీ, శ్రీనివాస్, గౌతమ్

ఆ కష్టం 'ఛలో'తో తెలిసింది

– నిర్మాత ఉష

''మేం గతంలో మా ఫ్యామిలీతో సినిమాలు చూసేవాళ్లం. సినిమా తీయాలంటే హీరో, హీరోయిన్, దర్శకుడు ఉంటే చాలనుకునేవాళ్లం. కానీ మా 'ఐరా క్రియేషన్స్ బ్యానర్' ప్రారంభించాక ఓ విషయం అర్థమైంది. తెరమీద కనిపించే వారి వెనక వందలాది శ్రామికుల కష్టం ఉంటుందని'' అన్నారు నిర్మాత ఉష మూల్పూరి. నాగశౌర్య, రష్మిక మండన్న జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో శంకర్ ప్రసాద్ మూల్పూరి సమర్పణలో ఆమె నిర్మించిన చిత్రం 'ఛలో'. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయపథంలో దూసుకెళుతోందని ఉష తెలిపారు. ఈ సందర్భంగా 'ఛలో' చిత్రానికి పని చేసిన 24 క్రాఫ్ట్స్ వాళ్లని సత్కరించారు. అనంతరం ఉష మాట్లాడుతూ– ''వెంకీ చెప్పిన కథ నచ్చటంతో వెంటనే మేం ప్రొడక్షన్ స్టార్ట్ చేశాం. ఐరా క్రియేషన్స్ మొదలు పెట్టడానికీ, ఇంత మంచి హిట్ సినిమా ఇచ్చిన వెంకీకి కృతజ్ఞతగా కారు గిఫ్ట్‌గా ఇచ్చాం. తను మరిన్ని విజయాలు సాధించాలి'' అన్నారు. వెంకీ కుడుముల మాట్లాడుతూ– ''సినిమాకి వెళతానంటే నా తల్లిదండ్రులు డబ్బులిచ్చారు. నాగశౌర్య తల్లిదండ్రులు డబ్బులిచ్చి సినిమా తీసారు. వారి రుణం మరచిపోను. ఈ చిత్రం చేసే అవకాశం ఒక గిఫ్ట్ అయితే.. ప్రేక్షకులు బ్లాక్‌బస్టర్ హిట్ చేయటం డబుల్ గిఫ్ట్... ఇప్పుడు నాకు కారు గిఫ్ట్ ఇవ్వటం జీవితంలో మర్చిపోలేని గిఫ్ట్‌గా ఫీలవుతున్నా. నాగశౌర్య పరిచయం కాకపోతే నాకు ఈ జీవితం లేదు'' అన్నారు. శంకర్ ప్రసాద్, నాగశౌర్యలతో పాటు ఇతర చిత్రబృందం పాల్గొన్నారు.

రాశి ఫలాలు (సౌరమానం)

జన్మనక్షత్రం తెలియదా?
నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా?
మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం (ఫిబ్రవరి 17 నుంచి 23 వరకు) మీ రాశి ఫలితాలు



డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

ప్రశాంతంగా ఉన్న చెరువులోకి ఒక గులక రాతిని విసిరితే ఆ నీటినుంచి వచ్చిన సన్నని అలలు ఒడ్డుదాకా వచ్చి కాసేపటికి మళ్లీ నీటిని కదలకుండా చేసినట్టు, గతవారంలో మనసుకొచ్చిన ఓ ఆలోచన ఈ వారం ప్రారంభంలో కొద్దిగా మనోవ్యధని కల్గించి మెల్లగా ధైర్యాన్ని కలగజేస్తుంది. ఈ వారమంతా మనశ్శాంతితో గడపగలుగుతారు.

పై ఉద్యోగాలకి వెళ్లాలనో లేక ఉన్న ఉద్యోగంలో వేతనాభివృద్ధి కలగాలనో లేక పదవీ ఉన్నతిని పొందాలనో మీరు పెట్టుకున దరఖాస్తు పరిశీలన దశలోనే ఉంటుంది తప్ప నిర్ణయం రాదు ఈ వారంలో. ఎదురు చూపులు వద్దు. కొన్ని కొన్ని సందర్భాల్లో ఎదురు చూపు తీవ్రమైన విసుగు, చిరాకులనీ దాంతోపాటు నిరాశనీ కూడ కల్గించవచ్చు. అందుకని నిర్భయంగా మానసిక ప్రశాంతితో ఉండండి– ఏది జరిగితే అది జరుగుతుందని. ఈ వారంలో మీకొచ్చే ఆదాయాలు వస్తువుల కొనుగోళ్లకీ పిల్లల విద్యానిమిత్తమైన వ్యయానికీ, ఇంకా బకాయిపడిన చెల్లింపులకీ వినియోగింపబడి– సద్ వ్యయమే (మంచి ఖర్చే) అవుతుంది. మనమెంత ప్రయత్నించినా– ఆ దైవం అనుకూలించాల్సి ఉన్నాడు కాబట్టి– మీ ప్రయత్నాలకి బలం కలిగేలా దైవధ్యానాన్ని కొంత ఎక్కువసేపు చేయడం మంచిది. ప్రయత్నలోపమనేది వ్యక్తికి లోబడి ఉండేది. అనుగ్రహాలోపమనేది భగవంతుని అధీనంలో ఉండేది. కాబట్టి దైవచింతనని పెంచుకోండి. ఇటు కార్యసిద్ధీ అటు పనీ జరుగుతుందనే విశ్వాస బుద్ధీ కలుగుతుంది.

తెలియని శారీరక అనారోగ్యం ఉన్న కారణంగా శరీరాన్ని శ్రమకి గురి చేసే దూరదూర ప్రయాణాలని మానుకోండి. ఆ ప్రయాణాలకి ప్రత్యామ్నాయ మార్గాలని ఎంచుకోండి. 'ప్రయాణాన్ని చేయనే చేయ'నని మీరు నిర్ణయించుకున్న మీదటే ప్రత్యామ్నాయ మార్గాన్ని గురించి ఆలోచిస్తారు కాబట్టి, దూర భార ప్రయాణాలు వద్దు, కూడదని నిర్ణయించుకోండి. నష్టపడనే పడరు. మార్గం దొరుకుతుంది.

లౌకిక పరిష్కారం: దైవానికంటూ మరికొంత సమయాన్ని కేటాయించాల్సిందే.

అలౌకిక పరిష్కారం: ఆదిత్య హృదయ స్తోత్రాన్ని రోజుకి మూడుమార్లు పఠించండి.

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

సంస్కృతంలో 'తిలతండుల న్యాయం' అని ఒకటుంది. నల్లనువ్వులనీ తెల్లబియ్యాన్నీ కలిపితే వేటికి అవి స్పష్టంగా కనిపిస్తూ ఉంటాయి. అలాగే ఈ వారంలో 'సుఖంలాంటి దుఃఖం– దుఃఖం లాంటి సుఖం' అనే భ్రమకి అవకాశమే లేకుండా, ఇది కష్టం, ఇది సుఖం అని తెలిసేలా తాత్కాలిక సుఖం తాత్కాలిక కష్టమూ వస్తాయి. భయపడాల్సిన– దిగులు చెందాల్సిన అవసరం ఏమాత్రమూ లేదు. అయితే తగినంత ముందు జాగ్రత్తా, అలాగే ధర్మబద్ధంగా ఉండడం అవసరం.

ఎందుకో తెలియకుండా మంచినీళ్లలా ఖర్చులు పెరుగుతూ వస్తాయి. అనుకున్నాం కదా, ముందుజాగ్రత్త అవసరమని. ఓ ప్రణాళిక ప్రకారమే– ఎవరేమనుకున్నా సరే! ఖర్చు చేసుకోవడం తప్పనిసరి. అప్పు చేయవచ్చు గదా! అనుకోకండి. ఆ ఊహా ఆలోచనా సరికావు. మరీ తప్పనిసరిగా అప్పు చేయాల్సిన పరిస్థితి ప్రస్తుతానికి లేనప్పుడు ఎందుకు రుణానికి వెళ్లాలి? మధ్య– దిగువ తరగతి సంసార నావలు మునిగిపోతున్నది ఈ ఊహా ఆలోచనా వల్లే కదా! 'మౌనేన కలహో నాస్తి' వాగ్వివాదాలకి అవకాశం వస్తుందన్న సందర్భంలో మౌనంగా ఉండడం సరైన పని. ఆవేశాన్ని ఆపుకోలేని మనస్తత్వమున్న వాళ్లైతే ఆ ప్రదేశాన్ని వీడి వెళ్లిపోవడం మరీ మంచిది. ఇంతకీ వాగ్వివాదం కుటుంబానికి సంబంధించినది కాదు. ఏదో అనవసరమైన రాజకీయ చలనచిత్ర– క్రీడారంగ వంటి విషయాల గురించిన వాదులాట. ఈ అనవసరమైన వాదులాట మీ మైత్రిమీద ప్రభావాన్ని చూపిస్తుంది. మిమ్మల్ని మీరు క్రమశిక్షణలో పెట్టుకోవాలి. సమయానికి మీ వృత్తి ఉద్యోగ వ్యాపార స్థలాలకి వెళ్లడం, సకాలంలో పనిని పూర్తి చేసుకోవడం, జీవితాన్ని చెదిరిపోయేలా చేసే అధర్మకార్యాలని (కానుకలు, లంచాలు...) నిర్ద్వంద్వంగా తిరస్కరించడం, సరైన పత్రాలు లేని వాటిని ధైర్యంతో ఎవరో అండగా ఉన్నారుగా! అనే సాహసంతో కొనడం వంటివి మానాలి.

దాంపత్య అన్యోన్య విధానం, పిల్లల చదువులూ బాగుంటాయి.

లౌకిక పరిష్కారం: అధర్మబద్ధమైన కానుకలని ఏ రూపంగానూ ఆశించవద్దు, తీసుకోవద్దు.

అలౌకిక పరిష్కారం: నిస్వార్థంగా రామకార్యాన్ని నెరవేర్చిన ఆంజనేయుని స్తోత్రాన్ని రోజూ పఠిస్తూ ఉండండి.

మిథునం
(మే 21 - జూన్ 20)

ఒకప్పటి రోజుల్లో మర్యాద రామన్న కథలని ప్రత్యేకంగా కొన్ని ఉండేవి. ఎవరికి ఏ వాదులాట వచ్చినా ఈయనే తీరుస్తుండేవాడు. అది ఆ రోజుల్లో సాగిన కథ. మీరూ ఒక తీరు మర్యాద రామన్నలే. అయితే వచ్చిన తంటా ఏమిటంటే, ఆ రోజుల్లో అలా తీర్పు ఇచ్చిన వ్యక్తికి గౌరవ మర్యాదలుండేవి. ఈ రోజుల్లో శత్రుత్వం మాత్రమే మిగులుతుంది. ఇలా న్యాయనిర్ణయం చేస్తే. మా పెద్దరికం కంటే మీకు నిష్కారణ శత్రుత్వం లాభమా? నష్టమా? అందుకని ఈ పని మానుకోండి.

మీ వ్యవహార శైలి నచ్చే కారణంగా అధికారులు మీకు బాగా దగ్గరవుతారు. మీ మాటకి విలువనిస్తారు. ఈ కారణంగా తోటివారితో అంతశ్శత్రుత్వం పెరుగుతూ ఉంటుంది. కొద్ది లౌక్యంతో– మీ మాటే చెల్లుబడి అవుతున్నా– దాన్ని వారి మాటగానే వారితో చెప్పించండి తప్ప వారి మాటగా మీరు చెప్పకండి. అలాగే మిమ్మల్ని ప్రశంసించే తీరుగా వారిని మాటలాడవద్దని కోరండి.

మీకు వేతనంలో అభివృద్ధీ వ్యాపారం విస్తరించడం– వృత్తిలో నైపుణ్యం పెరగడం కారణంగా ఆర్థిక లాభం బాగా ఉంటుంది. దాన్ని ఏదో గృహోపకరణాలూ వస్త్రాలూ విలాస వస్తువులూ బంధుమిత్రుల ఇళ్లలో శుభకార్యాల్లో ఆడంబరమైన కానుకల కోసం వ్యయం చేయడం కాకుండా కొత్త ఇంటిని కొనుక్కునే ఆలోచన దిశగామీరు ప్రయత్నాన్ని ప్రారంభిస్తే– కనీసం భూమినైనా కొనుక్కోగలిగిన అవకాశం ఉంది.

మీరు ఎవరికైనా కొంత మొత్తంలో రుణాన్ని తీర్చవలసి ఉంటే కొంతకాలం పాటు కొంత కొంత మాత్రమే చెల్లించడానికి ఓ ప్రణాళికని వేసుకుని ముందుగా ఆ రుణదాతలకి చెప్పండి ఎవరూ కాదనని కాలం. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోండి. ప్రయోజనాన్ని పొందగల కొందరు పెద్ద స్థాయివారి పరిచయం మీరు కోరకుండా లభించే అవకాశముంది. ఒకసారి అయిన పరిచయాన్ని మొగమాటంతో కొనసాగించడాన్ని మానుకోకండి.

లౌకిక పరిష్కారం: స్థిరమైన ఆస్తి కోసం మానసికంగా ధైర్యంగా ఉంటూ తగిన కృషి చేయండి.

అలౌకిక పరిష్కారం: శ్రీసూక్తాన్ని పఠిస్తూ ఉండండి. లేదా కనీసం వింటూ ఉండండి.

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

వాయిదా పడుతున్న పనుల్ని ఎలాగైనా పూర్తి చేయాలనే గట్టి పట్టుదల మీలో వస్తుంది. ఆహ్వానించదగ్గ పరిణామం. జీవితంలో మీకున్న కొన్నింటిని ప్రణాళికాబద్ధంగా చేసుకోవాలని– ఉదాహరణకి గ్రంథ రచన, పేరు తెచ్చే చిత్రలేఖనం, గుర్తుంచుకునే తీరులో సంగీతం వంటివి ప్రయత్నిస్తారు. ఈ రోజున ఈ విత్తనాన్ని వేసుకుంటున్నారు కాబట్టి తొందర్లోనే మొక్కగా ఎదిగే అవకాశముంది.

పోషించగల శక్తీ మనసూ ఉందని తెలిస్తే మిత్రుల సంఖ్య నానిటికీ పెరుగుతూనే ఉంటుందనేదానికి మీరే ప్రత్యక్ష సాక్షులు. మిత్రులని ఆదరించడమనేది ధర్మమే కాని, అతి పనికి రాదు కదా! ముఖ్యంగా వారి భోజన వసతుల్ని మీరు సమకూర్చగలరేమో కాని, వాళ్లని వింటూ సమయాన్ని పాడు చేసుకోవడమనేది, జీవితంలో ఎదుగుతున్న మీకు తగినది కాదు. కొందరు మిత్రులు తెరిచే సోది కబుర్ల మాట (మన్నించాలి) మన కర్తవ్యాన్ని మరచిపోయే స్థాయికి మనని దిగజారుస్తుంది. జాగ్రత్త!

రంపంతో కోసే మొదటి కోతకే చెట్టు పడిపోదు. బలంగా కోస్తూ కోస్తూ ఉంటే పూర్తిగా ఎరిగి పడిపోతుంది. మీ దాంపత్యంలో మీ భార్య/ భర్త కొంత మానసిక అస్వస్థతతో ఉన్న కారణంగా నిరాశ నిస్పృహ ఓటమి కష్టాలు దుఃఖాలు మాత్రమే తమ ఆస్తిగా కలిగిన వారెవరైనా వస్తే– ఆ తీరు సంభాషణలు వస్తున్నాయనిపిస్తే ఆ అంశాన్ని మార్చెయ్యండి. పరిస్థితి మారుతోందని పించి నట్లయితే అలాంటి వాటిని చెప్పద్దని కూడా కరాఖండిగా చెప్పండి. ఇది అతి ముఖ్యం మీకు ఈ దశలో.

ధనాన్ని విరాళంగా ఈయవచ్చు. వస్త్రాలనీ వసతులనీ అవకాశాన్ని బట్టి ఈయవచ్చు కాని, మన విలువైన సమయాన్ని వచ్చి పోతుండే వారికి విరాళంగా ఈయడమనేది తగని పని. అలా సమయ వ్యయాన్ని చేయడమంటే – అందరూ విమానాల్లో ఎగురుతూ వెళ్తుంటే మనం ఒంటెద్దు బండి మీద ప్రయాణించడానికి సిద్ధపడ్డట్టే.

లౌకిక పరిష్కారం: సమయానికున్న విలువని గుర్తించండి– సమయ వ్యయాన్ని చేసుకోకండి

అలౌకిక పరిష్కారం: ఇంట్లో భజనని ఏదో ఒకరోజున ఏర్పాటు చేసుకోండి.

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

ఎత్తయిన చెట్టుకున్న పళ్లని కోసుకోవడానికి పొట్టివాడు ప్రయత్నిస్తే ఎగరడం వల్ల శారీరకమైన శ్రమ మిగులుతుంది తప్ప ఫలితం ఉంటుందనేది శూన్యమే. అలాగే సొమ్ము విషయంలో లోటుతో సతమతమౌతున్న మీరు స్థిరమైన ఆస్తుల కొనుగోలు కోసం ప్రయత్నించడం – ఉన్న ఏ కొంత సొమ్మునో బయానా (అడ్వాన్స్)గా ఇయ్యడమంటే అంత సొమ్ముని నష్టపరుచుకుంటున్నట్టే. గమనించి దిగండి రంగంలోకి. ఆశ ఉండచ్చు గాని నిరాశని కలిగించబోయే తోవలో ప్రయాణిస్తూ అత్యాశని గమ్యంగా చేసుకోవడం సరికాదు.

ఇక్కడ రుణాన్ని తీసుకోవడం, మరొకరి వద్ద ఉన్న బాకీని తీర్చడం, అప్పటికి తట్టిన ఆలోచనతో ఓ చిన్న అసత్యాన్ని ఆడి అప్పటికి ఆ కష్టం నుండి గట్టెక్కడం, ఇబ్బంది మరీ సూటిగా వచ్చిందన్నప్పుడు ఒక పెద్దమనిషిని అడ్డుగా పెట్టి తెలివిగా తప్పించుకున్నాననుకోవడం... లాంటి పనులు ఏమాత్రమూ మీకు మంచివి కావు. ఇలాంటి ఈ ప్రయత్నాలన్నీ మీరు కూచున్న ప్రదేశంలో తలమీద పడేలా సిద్ధంగా ఉన్న వేలాడుతున్న కత్తి వంటివే.

అదృష్టం కొద్దీ మీమీద ఓ గౌరవభావం మీ చుట్టూ ఉన్నవారికుంది కాబట్టి మీరెలా ఉన్నా మీ వ్యక్తిత్వం స్పష్టంగా తెలిసినా మౌనంగా ఉన్నారని గమనించండి. ఇంట్లో సహకారం అంతంత మాత్రంగా ఉన్న కారణంగా మీ ఈ తీరు ప్రవర్తనకి తగిన మద్దతు సహకారం ఆమోదం ఉండనే ఉండదు. ఓ మాటలో చెప్పే ఒంటరి యోధులు మీరు – అది కూడా కత్తిని మరిచిపోయి యుద్ధానికి వచ్చినవారు కూడా.

గొప్పగా చెప్పుకోదగ్గ విషయం – మీ సంతానం చదువులో ముందంజలో ఉండటం, మీ తల్లిదండ్రుల సంపూర్ణమైన ఆశీస్సులూ అండదండలూ ఉంటూ ఇబ్బందుల్లో మీకు బలమైన చేతిని అందిస్తూ ఉండడమున్నూ. ఇదంతా మీరు – వారికి ఈ విషయాలని వివరించి చెప్పని కారణంగానే అని గుర్తుంచుకోండి. పాలు బాగా వేడెక్కాక ఒక్కసారిగా పొంగి పొయ్యిలో పడిపోతాయనేది మీకు తెలియని సత్యం కాదు. సకాలంలో సర్దుకోండి – ప్రవర్తనని మార్చుకోండి.

లౌకిక పరిష్కారం: మనసులోని మాటని స్పష్టంగా చెప్పండి – అలాగే చేయండి.

అలౌకిక పరిష్కారం: మన్యు సూక్తాన్ని 14మార్లు పారాయణం చేయించుకోండి ఆంజనేయుని ఆలయంలో.

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

వ్యక్తికి వచ్చిన సుఖాన్ని గాని, కష్టాన్ని గాని నమ్మకమైన ఇతరులతో పంచుకోవడం వల్ల ఆనందం పెరుగుతుంది – దుఃఖ శాతం అదుపులో ఉంటుంది. ఈ మీ ప్రవర్తన కారణంగానే మీరు జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలలో ఒకే తీరుగా ప్రయాణిస్తారు. ఈ లక్షణాన్ని కొనసాగించుకోండి. ఎవరితో మైత్రి చేయాలి? ఎవరితో ఎంతలో ఉండాలి? ఎవరిని ఎంతలో ఉంచాలి? అనే నిర్ణయం చేయడంలో మీకు మీరే సాటి. మంచిదే!

ఒక కార్యాన్ని ఆచరించడానికంటూ బాగా పరిశీలించి పరీక్షించి ఒకర్ని మీ మనసుతో ఎంచుకున్నాక – వారూ వీరూ చెప్పే మాటల కారణంగా – ఆ పనిని అప్పగించిన వృత్తిమీద అపోహ పెరిగే అవకాశముంది. ఆ తీరుగా ప్రవర్తించడం సరికాదు. మీ ఎంపికా చేస్తున్న ప్రయత్నం నడుస్తున్న కార్యాచరణ విధానం అంతా సరిగానే ఉంది. అనుకూలంగా ఉన్న ప్రస్తుత దశ కారణంగా. ధైర్యంగా సాగిపోండి. ఆదాయాలు సకాలంలో అందే కారణంగా అవసరాలన్నీ తీరుతాయి. గృహోపకరణాలూ వస్త్రాభరణాలనీ కూడా ఉన్నంతలో కొనుక్కోగలుగుతారు. దూర భార ప్రయాణాల కారణంగా ఇప్పటికే కొంత అనారోగ్యంతో ఉన్న మీరు మరింత అనారోగ్యానికి సహకరించినవారౌతారు కాబట్టి, అనారోగ్యానికి సరైన ఔషధంగా సకల నిద్ర, సకల భోజన నియమాన్ని పాటించండి. ముఖ్యంగా జీర్ణక్రియ సరిలేకపోయిన పక్షంలో వైద్యునికి చూపించుకోండి.

అందరూ అన్ని కులాలూ అన్ని అంశాలూ మాకు అనుకూలించాలని అనుకోవడం మానవ సహజ లక్షణం. అలా కాకపోవడం దైవ నిర్ణయం. రాముడంతటివానికి రాత్రికి నిశ్చయమైన పట్టాభిషేకం తెల్లవారాక దండకారణ్య గమనంగా మారింది గదా! ఆ కారణంగా ఏవేవో కొత్త కొత్త ప్రణాళికలని (ప్రాజెక్టులు, కాంట్రాక్టులు, కొనుగోళ్లు, అమ్మకాలు వంటివి) మీరు వేసుకుని సఫలం అవుతాయని ఆశించినా, అవి కాని పక్షంలో మానసికంగా బెంగపడకండి!

లౌకిక పరిష్కారం: బాగా నమ్మి పని అప్పగించిన పక్షంలో వారిమీద అపోహ, అనుమానాలు వద్దు.

అలౌకిక పరిష్కారం: ఆంజనేయ స్తోత్రాన్ని వారం మొత్తం మీద 108 పర్యాయాలు చదవండి.

నోరారా.. కొత్తిమీర



వంట ఓ సినిమా అయితే కొత్తిమీర ఓ క్లైమాక్స్ ఫైట్.
లాస్ట్‌ఫైట్ లేని సినిమా పెద్ద ఫ్లాప్. కొత్తిమీర లేని కూర కూడా అంతే.
వంటలో లాస్టే గానీ బట్ నాట్ ద లీస్టు. తిన్నప్పుడు నోట్లోకి రావడంలో అదే ఫస్టు.
దాంతోనే టోటల్ వంటకానికోమంచి టేస్టు.
మరి ఆ స్పెషల్ అప్పియరెన్స్ క్యారెక్టరే హీరో అయితే...? ఆ టేస్టు.
మంచి సినిమా అంత బెస్టు!
ఇక్కడి కొత్తిమీరతో చేసిన వంటలన్నీ హిట్టు సినిమాల్లాంటి డిష్‌లు.

కొత్తిమీర వడ



కావలసినవి: సెనగ పండి – 2 కప్పులు; కొత్తిమీర తరుగు – 2 కప్పులు; నీళ్లు – ఒకటిన్నర కప్పులు; బియ్యప్పిండి – టేబుల్ స్పూను; పసుపు – టీ స్పూను; జీలకర్ర – 2 టీ స్పూన్లు; వెల్లుల్లి రేకలు – 8; అల్లం తురుము – టీ స్పూను; పచ్చి మిర్చి – 8; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా; ఉప్పు – తగినంత

తయారి: ● మిక్సీలో అల్లం, వెల్లుల్లి, పచ్చి మిర్చి వేసి మెత్తగా చేసి, తీసేయాలి ● ఒక పాత్రలో సెనగపిండి, బియ్యప్పిండి, ఉప్పు, నీళ్లు వేసి పకోడీల పిండిలా కలపాలి ● స్టౌ మీద బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక, జీలకర్ర, పసుపు, మెత్తగా చేసి ఉంచుకున్న అల్లం మిశ్రమం వేసి దోరగా వేయించాలి. ● కొత్తిమీర తరుగు జత చేసి, పచ్చి వాసన పోయేవరకు వేయించాలి ● సెనగ పిండి మిశ్రమం జత చేసి పచ్చి వాసన పోయి, గట్టి పడేవరకు ఆపకుండా కలిపి, స్టౌ మీద నుంచి దింపేయాలి ● ప్లాస్టిక్ పేపర్ మీద ఈ మిశ్రమం అంతా వేసి, సమానంగా పరిచి చేతితో గట్టిగా ఒత్తి, చతురస్రాకారంలో ముక్కలుగా కోసి పక్కన ఉంచాలి. ● బాణలిలో నూనె కాగాక ఒక్కో ముక్కను వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి తీసేయాలి. ● ఏదైనా చట్నీతో అందించాలి.


గ్రీన్ ఝుగ్



కావలసినవి: నల్ల మిరియాలు – టీ స్పూను; సోంపు – టీ స్పూను; జీలకర్ర – టీ స్పూను; ఏలకులు – 5; పచ్చి మిర్చి – 4; ఎండు మిర్చి – 4; వెల్లుల్లి రేకలు – 2; కొత్తిమీర తరుగు – 2 కప్పులు (ఆకును శుభ్రంగా కడగాలి); ఆలివ్ ఆయిల్ – 100 మి.లీ.; నిమ్మ రసం – టీ స్పూను; ఉప్పు – తగినంత

తయారి: ● చిన్న బాణలిని స్టౌ మీద ఉంచి, వేడయ్యాక నల్ల మిరియాలు, సోంపు, జీలకర్ర, ఏలకులు, పచ్చి మిర్చి, ఎండు మిర్చి ఒక దాని తరవాత ఒకటి వేసి బాగా వేయించాలి ● వెల్లుల్లి రేకలు, కొత్తిమీర, సగం ఆలివ్ ఆయిల్ జత చేసి బాగా కలిపి, పచ్చి వాసన పోయేవరకు సుమారు పావు గంట సేపు ఉంచి తీసేయాలి ● చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా చేయాలి ● నిమ్మ రసం, ఉప్పు జత చేసి బాగా కలపాలి. ● దోసెలు, ఇడ్లీలతో తింటే రుచిగా ఉంటుంది.

చికెన్ లెమన్ కొత్తిమీర కర్రీ




కావలసినవి: చికెన్ – అరకేజీ; నూనె – 6 టేబుల్ స్పూన్లు; అల్లం, వెల్లుల్లి ముద్ద – 2 టేబుల్ స్పూన్లు; పచ్చిమిర్చి – 4 (సన్నగా నిలువుగా తరగాలి); ధనియాల పొడి – టీ స్పూను; జీలకర్ర పొడి – టీ స్పూన్; పసుపు – టీ స్పూను; ఉప్పు – తగినంత; కారం – టీ స్పూను; దాల్చిన చెక్క – చిన్న ముక్క; కొత్తిమీర తరుగు – 2 కప్పులు; నిమ్మరసం – 3 టేబుల్ స్పూన్లు

తయారి: ● వెడల్పాటి పాత్ర స్టౌ మీద ఉంచి వేడయ్యాక, నూనె వేసి వేడి చేయాలి. చికెన్ ముక్కలను నూనెలో వేసి వేయించాలి. బాగా వేగిన తరవాత ముక్కలను తీసి పక్కన ఉంచాలి. అదే పాత్రలో మూడు టేబుల్ స్పూన్ల నూనె ఉంచి అల్లం వెల్లుల్లి ముద్ద వేసి, వేయించాలి. దీంట్లోనే పచ్చి మిర్చి తరుగు జత చేసి మరోమారు వేయించాలి ● ధనియాల పొడి, దాల్చిన చెక్క, జీలకర్ర పొడి, పసుపు, కారం, ఉప్పు వేసి బాగా కలపాలి ● కొత్తిమీర తరుగు జత చేసి, కొద్దిగా పచ్చి వాసన పోయే వరకు కలుపుతుండాలి ● నిమ్మరసం, నాలుగు టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కలపాలి. పావు గంటసేపు ఉడికించి తీసేయాలి.

మళ్లీ చెప్పుకుందాం! రీటోల్డ్ కథలు - 07

బూజుకర్ర చివరన





● ఓల్గా

కారిడార్‌లో నడుస్తూ ఉంటే ఆ ఫ్లాట్‌లో నుంచి మృదువైన ధ్వని.

ఏమిటది?

వయొలిన్ కావచ్చు. అవును. వయొలినే. ఎవరు మీటుతున్నారబ్బా?

తలుపు ఓరగా తెరిచి ఉంది. ఉండబట్టలేక తొంగి చూశాడు.

ఆమే.

కొత్త వయొలిన్ లాగుంది... ఇవాళే కొని ఉండవచ్చు... కూచుని సాధన చేస్తూ ఉంది. అది మృదువుగా ఒకసారి మారాము చేస్తున్నట్టు మరోసారి సంగీతం పలుకుతూ ఉంది.

ఇతణ్ణి చూసింది. మొహమాటపడుతూ నవ్వింది.

'చాలా బాగుందండీ' అనేసి అక్కడి నుంచి వచ్చేశాడు.

ఆలోచిస్తే కొంచెం తబ్బిబ్బుగా ఉంది. భర్త ఇటీవలే చనిపోయాడు. పిల్లలు వచ్చి జరగవలసిన కార్యక్రమాలు చూసి మాతో వచ్చెయ్యమ్మా అని పిలిస్తే వెళ్లలేదు. సాధారణంగా ఇలాంటి టైములో పిల్లల దగ్గర ఉండటమే మంచిది. కాని ఇక్కడ ఉండిపోయింది. భర్త పోయిన దుఃఖం, దీనత్వం ఆశించాడు. కాని ఆ ఛాయలేమీ లేవు. పైగా వయొలిన్ నేర్చుకుంటూ కనిపిస్తోంది.

మరి తన పరిస్థితి?

దాదాపు దివాలా తీసినట్టయ్యింది బతుకు. కొన్ని రోజుల క్రితమే భార్య కేన్సర్‌తో మరణించింది. ఆమెను సాగనంపాక ఇల్లంతా బోసిపోయినట్టయ్యింది. అది సరే. ఇంతవరకూ ఆ ఇల్లు అసలు తనకు పరిచయమే లేదని అతనికి తెలిసొచ్చింది. రేజర్ కనిపించలేదు. టూత్‌పేస్ట్ ఎక్కడుంటుంది తెలియలేదు. తనకో ఫుల్‌హ్యాండ్స్ బ్లూషర్ట్ ఉండాలి... ఎంత వెతికినా అది కనిపించలేదు. కుక్కర్ కనిపించలేదు. పళ్లేలు కనిపించలేదు. టీవీ రిమోట్ కనిపించలేదు. హాల్లో సోఫా ఉన్నా అదీ కనిపించలేదు.

ఇన్నాళ్లూ వాటన్నింటికీ భార్య కళ్లు ఉండేవి. అవి వెతికి అమర్చి పెట్టేవి. ఇప్పుడు తన కళ్లకు అవి కనిపించాలంటే పెద్ద విషయంగా ఉంది. భార్య లేకపోతే భర్త అంధుడైపోతాడా?

మరి ఆ వయొలిన్ ఆమె అలా లేదే. ఇద్దరివీ పక్కపక్క ఫ్లాట్లు. ఎంత తేడా?

ఆ రోజు టెర్రస్ మీదకు వెళితే ఆమె కేన్ కుర్చీ వేసుకుని వాటర్ ట్యాంక్ నీడలో ఏదో పుస్తకం చదువుకుంటోంది. మొహమాట పడుతూనే అడిగాడు–

'మీవారు పోయిన దుఃఖం మిమ్మల్ని వేధించడం లేదా అండీ'

'దుఃఖం ఉండదని ఎవరన్నారు?' అడిగింది.

అక్కడే సిమెంట్ చేసిన పిల్లర్ ఉంటే కూర్చున్నాడు.

'దుఃఖం ఉంటుంది. జీవితంలో తోడు నిలిచిన భర్తని, మనతో పాటు నడిచిన భర్తని, ప్రేమించిన భర్తని కోల్పోతే దుఃఖం లేకుండా ఎలా ఉంటుంది. ఆ దుఃఖమూ నిజమే. అతడు పోయాక ఆర్థిక ఇబ్బందులంటూ లేకపోతే నేనూ నావంటి మరో స్త్రీ కాసింతైనా తెరిపిన పడటమూ నిజమే. ఇంతకాలమూ ఒక హోరులో జీవితం గడిచి ఉంటుంది కదా. ఇప్పుడు ఆగి బేరీజు వేసుకునే సమయం చిక్కుతుంది. మనల్ని మనం గమనించుకోవచ్చు. తప్పిపోయిన స్నేహితులను వెతుక్కోవచ్చు. మానేసిన ఇష్టాలను కొనసాగించవచ్చు. ఇదిగో.. ఇలా పుస్తకాలు చదువుకోవచ్చు. ఇక వంట భారం, ఇంటి భారం అంటారా... భర్త పోయాక అవి తగ్గుతాయే తప్ప పెరగవు' అంది.

తల ఆడించి కిందకు దిగేశాడు.

తనకు అన్నం వండుకోవడం రాదు. కూర చేయడం అంటే రోలర్ కోస్టర్ ఎక్కి దిగినట్టే. నాలుగు అంచులు సరిగ్గా కలిపి దుప్పటి మడతెట్టడం రాదు. బాత్‌రూమ్ దగ్గరుండాల్సిన స్లిప్పర్లు టీవీ దగ్గర, బయట ఉండాల్సిన చప్పల్స్ బెడ్‌రూమ్‌లో.. ఇలా అరాచకం అయిపోయింది ఇల్లు. సాయంత్రమైతే ఏదో గుబులుగా అనిపించి బజారున పడి అటూ ఇటూ తిరుగుతున్నాడు. అలవాటున్న మగవాళ్లు ఎలాగోలా పొద్దుపుచ్చుతారో ఏమో. తనకు అలవాట్లు కూడా లేవే.

ఆ రోజు కారిడార్‌లో కొత్త కుండీ పెట్టి ఏదో తీగ నాటి నైలాన్ దారానికి పాకించడానికి ప్రయత్నిస్తూ ఉంటే పలకరించాడు.

'కాఫీ తాగుతారా?' అడిగింది.

'ఈ మాట ఎవరైనా అడిగి ఎంత కాలమైందండీ' అన్నాడు.

కాఫీ ఇచ్చింది.

తాగాడు. కదల్లేదు.

'ఒకమాట అడిగితే ఏమీ అనుకోరుగా?' అడిగాడు.

'మనం పెళ్లి చేసుకుందామా' అన్నాడు.

'ఏంటీ?' నవ్వింది. పెద్దగా నవ్వింది. ఆగకుండా నవ్వుతూనే ఉంది.

అయోమయంగా చూశాడు.

'మిమ్మల్ని ఎందుకు పెళ్లి చేసుకోవాలి?' అడిగింది.

'తోడు కోసం'

'తోడంటే మీ దృష్టిలో ఏమిటో తెలుసా?' గంభీరమవుతూ అంది.

'మీ దృష్టిలో తోడంటే వచ్చి మీ వాషింగ్ మెషీన్ ఆన్ చేయడం. కుక్కర్ ఆన్ చేయడం. సిలిండర్ బుక్ చేయడం. బూజుకర్ర పట్టుకుని సమయానికి బూజు దులిపి పెట్టడం. డోర్‌మేట్స్ ఆర్డర్‌లో ఉండేలా చూసుకోవడం. అదీ మీ దృష్టిలో తోడంటే. ఇప్పటి వరకు పడీపడీ ఉన్నాను. మరి పడలేను'

మాట్లాడకుండా వచ్చేశాడు. రెండు మూడు రోజులు ఆలోచనలు సతమతం చేశాయి. అహం రెపరెపలాడింది. దుమ్ము అణిగి దృశ్యం స్పష్టమైనట్టుగా వాస్తవం బోధపడి 'నిజమే కదా' అనిపించింది.

తోడంటే తనకు తీరిక ఆమెకు భారమూ కాదు. తోడంటే చెరిసగం. అన్నింటా చెరిసగమే.

ఇది నిశ్చయమయ్యాక అతడు కొన్నాళ్లు ఆమె ఫ్లాట్ వైపు తొంగి చూడలేదు. ఇంటి పని శ్రద్ధగా చేయడం నేర్చుకున్నాడు. వంట నేర్చుకునే ప్రయత్నం చేశాడు. జీవితంలో తొలిసారి సోఫాక్లాత్స్ మార్చగలిగాడు. అన్నింటికంటే ముఖ్యం బూజుకర్రను తానూ పట్టుకోగలనని గ్రహించాడు. అన్నం, రెండు కూరలు, అవసరమైతే చపాతీ చేయగలడు. సరుకులు తేగలడు. ఇస్త్రీ పద్దు రాయగలడు.

ఒకరోజు వెజిటెబుల్ బిర్యానీ చేసి ఆమెను ఇంటికి ఆహ్వానించాడు.

ఆమె వచ్చింది. 'ఏమిటిదీ' అని ఆశ్చర్యపోయింది. ఇల్లంతా తిరిగి చూసింది. ఉప్పు తక్కువైనా సరే బిర్యాని ఆరగించి మెచ్చుకుంది.

'తోడంటే ఇక మీదట నా దృష్టిలో ఇలా ఉండటం అండీ' అన్నాడు.

ఆమెకు యాభై ఏళ్లు. చూసింది. అతడికి మరో అయిదు ఉంటాయేమో. చూశాడు.


మనోహరమైన ఒక ప్రేమ కథ ఆమె చేతిని అతడు పట్టుకోవడంతో మొదలైంది.

ఓల్గా రాసిన 'తోడు' కథ ఇది.

శ్రమ అంటే ఏమిటనే నిర్వచనాలు మగవాళ్ల దగ్గర చాలా ఉంటాయి. ఆఫీసుకు వెళ్లడం, స్కూటర్ డ్రైవ్ చేయడం, బ్యాంక్‌కు వెళ్లి లావాదేవీలు చూడటం, పిల్లల స్కూలుకు వెళ్లి మాట్లాడటం... ఇవి వాళ్ల దృష్టిలో శ్రమ. పచ్చడి నూరడం, గ్రైండర్ తిప్పడం, ఆరేసిన బట్టలు తీసుకురావడం, పిల్లలకు స్నానం చేయించడం, జిడ్డోడే అంట్లను రుద్ది రుద్ది తోమడం.. ఇవి శ్రమ కాదు. బూజుకర్ర చివరన ఉండాల్సింది గాజుల చేయే అని అనుకుంటారు. అలా అనుకున్నంత కాలం స్త్రీ హృదయంలో సంపూర్ణమైన చోటు సంపాదించలేరు. ఇల్లు మీరుండే చోటు కూడా అయినప్పుడు ఇంటి శ్రమ మీది కూడా కదా.

సగం సగం అనుకునే మగవాడా.. నీకు వెల్‌కమ్.

పునః కథనం: **ఖదీర్**





తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)



పిల్లల మీది వాత్సల్యంతో ప్రతి తల్లీ తన పిల్లలకి గోరుముద్దలు పెడితే బాగుంటుంది కాని, అతి మాతృ వాత్సల్యంతో తన నోటితో మెత్తగా నమిలి ఆ ముద్దల్ని గాని, రసాన్ని గాని పెట్టదలిస్తే అది హేయం – జుగుప్సాకరం కూడా. మీ సంతానానికి మీరు సలహాలూ సూచనలూ ఇయ్యడం తప్పు కాదు గాని, వాళ్లక్కూడా వివాహాలై సంతానం కలిగాక కూడా వెంటబడుతూ ఉండటం ఏ మాత్రమూ సరికాదు – కొన్ని సమస్యల్ని తెచ్చి పెడుతుంది కూడా. మీ విషయంలో ఈ అనవసర జోక్యం ఇబ్బందిని కలిగించి ఉండవచ్చు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. తప్పుని సరిదిద్దుకో ప్రయత్నించండి. గాలికి నల్లని మేఘం దూరంగా పోయేటట్లు ఇబ్బందులన్నీ చెల్లాచెదురైపోతాయి. ఫలాని కాలాన్ని, 'శుభ సమయం' అంటూ తెలియజేస్తుంది శాస్త్రం. ఆ సమయంలో మీరు వక్ర బుద్ధితో గనుక ధర్మబద్ధం కాని ఆలోచనల్ని చేస్తే జరగవలసిన మంచి కూడా ఆగిపోతుంది. ప్రత్యేకించి చెడు జరగదు కాని, రావలసిన ఘడియలు కాస్తా ఆగిపోతాయి కదా! శాస్త్రం చెప్పినట్టుగా ధర్మబద్ధంగానే ఉన్నానా? లేక పరద్రవ్యాన్ని ఆశిస్తున్నానా? వంచిస్తున్నానా?... అని ఈ తీరుగా ఆలోచించుకోండి. ఈ ఆత్మపరిశీలన మీకు బాగా అవసరం! అస్తమానం ఒకే కూరనీ ఒకే పచ్చడినీ ఎలా తినమో, తినడానికి ఇష్టపడమో, అలాగే ఒకరి నుండే సలహాలనీ సూచనలనీ తీసుకోవడం కూడా సరి కాదు. పైగా మీకంటూ ఓ సంసారం ఏర్పడ్డాక కూడా ఇంకా 'తల్లి కూచి'లాగా అమ్మ మాటని వినదలచడం సరికాదు. మీ సోదరికో సోదరునికో మంచి భవిష్యత్తు కావాలని భావించి, మీ దాంపత్య జీవితాన్ని తాకట్టు పెట్టినట్టుగా మీ జీవితాన్ని వాళ్లకోసం పాడుచేసుకోకండి. చిన్న తెర పెద్ద తెరల మీద ఇలా తన జీవితాన్ని త్యాగం చేసుకుని కుటుంబాన్ని ఉద్ధరించడం ఉండొచ్చు గాని, అలా చేయడం నిజ జీవితంలో పెద్ద తప్పు. చేతులు కాలకుండా ముందుకి ముందే ఆకుల్ని పట్టుకోండి. మంచిది.

లౌకిక పరిష్కారం: జీవితాన్ని పణంగా పెట్టి కుటుంబాన్ని పైకి తేవాలనుకోవడం, దాన్ని కుటుంబ సభ్యులు ఆమోదించడం సరికాదు.

అలౌకిక పరిష్కారం : ఆదిత్య హృదయ స్తోత్రాన్ని ప్రతిరోజూ 12మార్లు చొప్పున చదువుతూ దాంపత్య జీవితాన్ని చక్కబరుచుకోండి.

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)



మీ నుండి ఏదో ప్రయోజనాన్ని మాత్రమే ఆశిస్తూ ఉండే పరిచయాలని పూర్తిగా విడిచి వెయ్యండి. ఇలా చేసినందువల్ల మీ మీద వ్యతిరేక ప్రచారం కొంతకాలం పాటు ఉండబోతుంది. కొన్ని తీరుల జ్వరాలు తగ్గాక ఒళ్లు నొప్పులూ... వంటివి ఉన్నట్టు వాళ్లు వాళ్ల సహజ శైలిలో చాటుగా కొన్ని మీ గురించి అంటారని భావించి నవ్వుకోండి. చేసిన ఆ పరిచయమనే పొరపాటుని ఓ పాఠంగా గుర్తుంచుకోండి.

వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో మీ శైలి అందరికీ బాగా నచ్చినందున మీకు తెలియకుండానే శత్రువులు ఏర్పడిపోతారు. మీకు మీరుగా పలకరిస్తూ ఒడండి తప్ప, వాళ్లు పలకరించడం లేదు కదాని అభిమానానికి పోయి పలకరింపు మాత్రం మానకండి. ఇదో తీరు లౌక్యం – సుఖంగా జీవించడానికి. ప్రస్తుతం మీ దశ ఇది. తెలిసి తెలిసి మీ అనారోగ్య విషయంలో మీరు అశ్రద్ధని వహిస్తున్నారని తెలుసుకోండి. పడుతున్నది ఒక్కొక్క నీటి చుక్కే అనుకుంటాం గాని పాత్ర నిండిపోయాక చేయగలిగిందంటూ ఏమీ ఉండదని గుర్తించండి. అనారోగ్యం క్రమక్రమంగా పెరుగుతూ వెళ్లేలా – వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో ముందు జాగ్రత్తతో ఉండే మీరు – ఎందుకు చేసుకోవాలి? అనారోగ్యం వల్ల ధనం మాత్రమే కాదు – విలువైన సమయం, మనశ్శాంతి కూడా కోల్పోతాం. గమనించండి. మీకు ఈ దశలో శత్రు సంఖ్య పెరుగుతున్న మాట నిజం. ఆ కారణంగా వాళ్లకెలా బుద్ధి చెప్పాలా? లేక వాళ్లకెలా ప్రతీకారాన్ని చేస్తూ విజయాన్ని సాధించాలా? అని ఆలోచించుకోండి. ఆ ఊహల్నే రానీయకండి. మీరెంత అనుకూల దృష్టితో శత్రువుల విషయంలో ఉంటే మీకు శని అంత లాభాన్ని చేకూర్చి, ఆ శత్రువులకే అశాంతిని కలిగిస్తాడు.

భారతంలో ధర్మరాజుకి శని పీడ ప్రారంభమైన నాటి నుండి మరింత ధర్మబద్ధంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. అందుకే తాము ఐదుగురైనా సైన్యం 7 అక్షౌహిణులే అయినా, నూరుగురినీ 11 అక్షౌహిణుల సైన్యాన్నీ ఊచముట్టుగా వధించగలిగాడు.

లౌకిక పరిష్కారం: ధర్మబద్ధంగా ఉండండి – ద్వేషం, ప్రతీకారం వైపు వెళ్లకండి.

అలౌకిక పరిష్కారం : ఆదిత్య హృదయ స్తోత్రాన్ని రోజూ ముమ్మారు పఠిస్తూ ఉండండి.

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)



బరువుతో ఉన్న వాహనం పల్లపు ప్రదేశంలోకి దిగుతుంటే వేగం మరింత అయ్యేటట్టుగా ప్రస్తుత కాలం మీకు బాగా అనుకూలిస్తుంది. ఆకలితో ఉన్న వేళ, ఆహారం మరింత రుచికరంగా ఉంటే మరికాస్త తినడం సహజం. అలాగే ఈ అదృష్టయోగమున్న కాలంలో కొద్ది దూకుడుతో సాహసాలని చేస్తారు. అయితే ఆ దూకుడుకి కళ్లెం ఉండాల్సిందే కాబట్టి వృద్ధుల్నీ ఆ రంగంలో అనుభవజ్ఞులైన వారినీ సంప్రదించి మాత్రమే కార్యాచరణకి పాల్పడండి తప్ప, సొంత నిర్ణయానికి ప్రాధాన్యాన్నీయకండి. ఇలా అడగడమనేది మీ అసమర్థతకీ తెలివితక్కువ తనానికీ నిదర్శనం కాదు. రాబోయే ఇబ్బందిని తొలగించుకోవడానికే.

కుటుంబ సభ్యులందరి సహకారమూ బాగా ఉండే కారణంగా మనసు ఉల్లాసంగా ఉంటుంది. ఈ సందర్భంలోనే జాగ్రత్త అవసరం. వాగ్దానాలు చేయడం, హామీ పత్రాల మీద సంతకాలు చేయడం, తాను అడ్డుండి రుణాన్ని ఇప్పించడం వంటివన్నీ జరిగేది ఇలాంటి కాలంలోనే. మీ పై అధికారులు గానీ, తోటి వ్యాపారాలు గానీ, ప్రభుత్వం వారు గాని మీలో నైపుణ్యాన్ని గుర్తించే అదృష్ట కాలం ఇది కాబట్టి, ఏ పొరపాటుకీ అవకాశం ఈయకుండా, నూనె పడిన నేల మీద నడిచేటట్టుగా, పరమజాగురూకతతో మెలగండి. మీకు ఓ ఆలోచన వస్తే చాలు అది విజయవంతమైనట్లే అని భావించండి. చేస్తున్న ఉద్యోగాన్ని మానాలనే ఆలోచనా, నడుస్తున్న వ్యాపారాన్ని మార్చుదామనే ఊహ, ఉన్న ఊరుని మారుద్దామనే అభిప్రాయం మీకు సరికావు. ఇంతకంటే గొప్పగా ఉంటాయనే అభిప్రాయాన్ని బుర్రలోకి ఎక్కించేవారు సిద్ధంగా ఉన్నారు కాబట్టి పొరపాటున కూడా వారి మాటని ఆదరించకండి. అవకాశముంటే వారికి మీ చెవిని ఇవ్వకండి. గుత్తేదారులైనవాళ్లు పని పూర్తి అయిన వెంటనే జాప్యం చేసుకోకుండా ప్రభుత్వానికి అన్ని లెక్కలనీ పంపినట్లైతే సొమ్ముని శీఘ్రంగా పొదగలిగిన కాలం కూడా ఇదే.

లౌకిక పరిష్కారం: వాగ్దానాలూ హామీలూ.. వంటివి వద్దు.

అలౌకిక పరిష్కారం : నిత్యం గణపతి ధ్యానాన్ని వీలయినన్ని ఎక్కువ పర్యాయాలు చేసుకోండి.

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)



ఓ చెట్టుమీది గూటిలోని గుడ్లని చెట్టు కింది పుట్టలోని పాము తినేస్తోందిట. ఆ ఇబ్బంది తొలగడం కోసం మరో పక్షి సూచన మీద సూచన మీద ఆ పక్షి – ముంగిస ఉండే చోటు నుండి చేపపిల్లల్ని పాము పుట్ట వరకూ వేసిందట ఓ రోజున. ఆ ముంగిస చేపపిల్లల్ని తింటూ చెట్టు దగ్గరికొచ్చి చెట్టెక్కి గుడ్లని కూడా తినేసిందట. విష్ణుశర్మ పంచతంత్ర కథ ఇది. ఇలా మంచి ఉపాయమని ఎవరైనా మీ సమస్యకి పరిష్కారాన్ని చెప్పే ప్రస్తుతం నడుస్తున్న ఈ శని దశలో ఒకటికి రెండుమార్లు – ఈ ఉపాయాన్ని అమలు చేస్తే ఏదైనా అపాయం కూడా ఉందా? – అని ఆలోచించుకోండి. ఇది ఒక విధంగా జీవితంలో అతి ముఖ్యమైన పరిష్కారం రాబోతున్న సమయం. భయపడకండి. మంచి మాత్రమే జరుగుతుంది. పాముని చంపగల ఆయుధమున్నా జాగ్రత్త అవసరం కదా!

నిజాన్ని నిజంగా మాట్లాడుకుంటే ఇది మీకు అదృష్ట యోగమున్న కాలం కాబట్టి – చేయబడే నిర్ణయం లేదా పరిష్కారం మీకు లౌకికంగా నచ్చకపోవచ్చు గాని, అది మీకు ఆనందకరమైనదే అయి తీరుతుంది ముందు కాలంలో. ధైర్యంగా ఉండండి. సాయంకాలపు సూర్యుడు తన వేడిమిని తగ్గించుకుంటూ పడమటి కండకి వెళ్తున్నట్టు మీ కష్టాల పరంపర పూర్తిగా తగ్గుదల వైపుకి వెళ్లి తీరుతుంది. మనశ్శాంతితో ఉండండి. ఈ సమయంలోనే మీ వెనుక జీవితంలోకి తొంగి చూసే విధంగా (కొందరికి అలవాటు బంధుమిత్రుల్లో) పూర్వ చరిత్రని ఎత్తబోతే వారించండి – అవసరమైతే కొద్ది గట్టిగానే చెప్పండి.

ఉద్యోగం, వ్యాపారం, వృత్తి చాలా చక్కగా ఉంటాయి. అయితే ఒక రూపాయితో పోయేది మరో రెండు రూపాయలతో పరిష్కరింపబడుతుంది. ధనాన్ని సంపాదించుకోవచ్చు గాని మనశ్శాంతిని ఎక్కడ కొనుక్కోగలం? మనశ్శాంతి లభించే కాలం కాబట్టి ఆనందానికై ఎదురుచూడండి.

లౌకిక పరిష్కారం: మీ ధర్మబద్ధమైన ప్రవర్తనే – వంచనకి గురై కష్టాలననుభవించిన – మీకు ఆనందాన్నీయబోతోందని ధైర్యంగా ఉండండి.

అలౌకిక పరిష్కారం : నవగ్రహ స్తోత్రాన్ని చదువుకుంటూ శని శ్లోకాన్ని మరిన్ని పర్యాయాలు చదువుకోండి.

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)



ప్రారంభంలో నిదానంగా వెళ్తున్న ఎడ్లబండి క్రమక్రమంగా వేగాన్ని పుంజుకుంటుంది. పనులన్నీ వేగంగా కావడం లేదని నిరుత్సాహపడకండి. మెల మెల్లగానైనా పనులు జరుగుతూండడం గొప్పే కదా! విఘ్నాల బారిన పడి ఆగిపోకుండా నడుస్తూండడం చెప్పుకోదగ్గ పరిణామం కదా!

అయితే శారీరకంగా శ్రమ మాత్రం తప్పదు. సరైన వేళకి తిండీ నిద్రా ఉండకపోవచ్చు. తగినంత ప్రయత్నించండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు. మిత్రులు బాగా సహకరించే కారణంగా పది పనులైనా సరే ఒక్క చేత్తో చేసుకుపోగలుగుతారు. పనుల్లో విఘ్నాలు తప్పక వస్తాయి. అయితే అవి వాటంతట అవే తొలగిపోయే కాలం కాబట్టి నిశ్చింతంగా ఉండండి.

మీకు పనులన్నీ విజయవంతంగా అవుతున్నాయి కదాని ఇతరుల ఈ తీరు పనుల్నే నెత్తిన వేసుకోకండి. వాగ్దానాన్ని చేయకండి. నిండుగా బరువుతో ఉన్న పడవ మీద చేట వేసినా బరువే కావచ్చు. మీ పనులకి ఈ అదనపు పనులు ఇబ్బందిని కలిగించేవి కావచ్చు. ఒడ్డున ఉన్న వ్యక్తి రక్షించగలడు గాని, నీటిలో ఉన్న వ్యక్తి నీటిలో మునుగుతున్న వ్యక్తిని రక్షించడమంటే అది సాహసకార్యమే. ప్రస్తుతానికి ఆ సాహసం వద్దు. తల్లిదండ్రులకి మీ విషయంలో మరో తీరు అభిప్రాయం రాకుండా ఉన్నదున్నట్లుగా చెప్తూ, మిగిలిన సంతానానికి మీరు అన్యాయాన్ని చేయడం లేదనే భావనని గట్టిగా కలిగించండి. ఏవైనా అపోహలు ఈ తీరుగా ఉండేవే వాళ్లకి కలిగే అవకాశముంది. ఇంట్లో ఏ ఒక్కరికి వ్యతిరేక ఆలోచనమున్నా – అది విజ్ఞాన శాస్త్రం ద్వారా నిరూపణ కాదు గాని తప్పక మనం చేసే పనిమీద ఆ వ్యతిరేక ఆలోచన ప్రభావం ఉండి తీరుతుంది.

మీరు కుటుంబంలో ప్రథమ సంతానమైతే అందరినీ కూచోబెట్టి చెప్పండి. చివరి సంతానమైతే అందరి మధ్య మీ సందేహాన్ని నిదానంగా చక్కని శైలిలో వివరించి నిజాన్ని తెలుసుకోండి.

లౌకిక పరిష్కారం: సామరస్య ధోరణి అవసరం. నిజాన్ని వివరించడం ముఖ్యం.

అలౌకిక పరిష్కారం : శంకరునికి పంచ పుష్ప (5 జాతుల పువ్వులు మంచిన నీళ్లు) జలాలతో అభిషేకం చేయించుకోండి.

మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)



మీ అభివృద్ధిని గమనిస్తూ ఈర్ష్యా ద్వేషాలతో ఉన్న మీ శత్రువులంతా రెండుగా చీలిపోయి, ఒకరితో ఒకరు తలపడుతూ మీ మీదికి రానే రా(లే)ని కాలం ఇది. కాబట్టి అప్రతిహతంగా మీ కార్యాచరణని అమలు చేయండి. విజయం లభిస్తుంది. రావలసిన ధనం కోసం, వసూలు చేసుకోవాల్సిన బాకీల కోసం మెత్తగా నిరంతరం అడుగుతూండండి తప్ప, ఒత్తిడీ బెదిరింపులూ మంచివికావు. నిశ్చయంగా మీ సొమ్ము మీకు తిరిగొస్తుంది కొంత నష్టంతో.

ఆరోగ్యాన్ని సరైన పద్ధతిలో రక్షించుకుంటున్న కారణంగా ఏ తీరు శారీరక బాధా మీకుండదు. అయినా ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. మానసికంగా బాధ కలిగినప్పుడూ, అన్యాయం జరగబోతోందని అనిపించినప్పుడూ తప్పక గొంతు పెద్దది కాక మానదు. అలాగని తీవ్రంగా వాదోపవాదాలు చేయడం మంచిది కాదు. ఈ వాద ప్రభావం మీ ఇతర కార్యాల మీదపడే కారణంగా మీ పనులకి జాప్యం గాని, విఘ్నం కాని కలగవచ్చు. వాదం తగుమాత్రంగా ఉండడం వల్ల మీకు సానుభూతి కూడా లభిస్తుంది. గమనించుకోండి.

ఎంత అనుభవజ్ఞులైనా, ఎంత వయసు కలవాళ్లైనా ఒక్కోసారి తప్పుడు నిర్ణయాన్ని తీసుకోవచ్చు. అది తప్పు కాదు గాని, ఆ తప్పునే ఒప్పుగా సమర్థించుకునే ప్రయత్నం చేయడం, అంతేకాక ఆ తీరు తప్పుల్నే కొనసాగిస్తూ వెళ్లడం గాని సరికాదు గదా! పెద్ద వయసున్న మీరు గాని, లేదా ఆ వయసున్న మీ తల్లిదండ్రులుగాని ఆ తీరు దోషాన్ని చేస్తుంటే సరికాదని ధైర్యంగా నిదానమైన శైలిలో చెప్పండి. దోషాన్ని ఆ వయసువారు అంగీకరిస్తే పెద్దరికం నిలుస్తుంది, గౌరవం పెరుగుతంది.

సంతానం మీ మాటకి తగినంత విలువనీయడం లేదని అనిపిస్తే ఎక్కడ నుండి ఎదిరింపుతనం వచ్చిందో గమనించుకుని చికిత్స చేసుకోండి. పరిస్థితి చక్కబడుతుంది.

లౌకిక పరిష్కారం: అభిప్రాయభేదం వస్తే వివరించే ప్రయత్నాన్ని సామరస్య ధోరణిలో చేయండి తప్ప వాగ్వివాదం వద్దు.

అలౌకిక పరిష్కారం : నవగ్రహ స్తుతిని చదువుతూ చంద్రశ్లోకాన్ని ఎక్కువ పర్యాయాలు పఠించండి.


● రకుల్

ఆ అవసరం నాకు లేదు

ఆష్లీ జేడ్ మొదలుపెట్టిన 'మీటూ' ఉద్యమ సెగ అన్ని ఇండస్ట్రీలను తాకింది. 'అవకాశాలు కావాలంటే అడ్జస్ట్ అవ్వాల్సిందే' అని ఎవరైనా అంటే.. ఆ విషయాన్ని నిర్భయంగా బయటికి చెప్పేస్తున్నారు కొంతమంది కథానాయికలు. ప్రతీ ఇండస్ట్రీ నుంచి ఎవరో ఓ సెలబ్రిటీ ఈ 'క్యాస్టింగ్ కౌచ్' ఇష్యూ గురించి మాట్లాడుతూనే ఉన్నారు. ఇప్పుడీ లిస్ట్‌లోకి రకుల్ చేరారు. క్యాస్టింగ్ కౌచ్ గురించి ఆమె మాట్లాడుతూ– ''ఈ మధ్య అందరూ క్యాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడుకుంటున్నారు. ఏమో.. ఇది చాలా చోట్ల ఉండి ఉండొచ్చు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా ఉండొచ్చు. అక్కడ ఉంటుందని బహుశా మనకు తెలిసి ఉండదు. అంతే.. సినిమా అనేది రంగుల ప్రపంచం. ప్రతి ఒక్కరి దృష్టి దీని మీదే ఉంటుంది కాబట్టి అందరి ఫోకస్ మావైపే ఉంటుంది. నేను ఇప్పటికి చాలా సినిమాలు చేశాను. కానీ నాకు ఒక్కరు కూడా అలాంటివాళ్లు తారసపడలేదు. ఒక్కసారి కూడా అలాంటి అనుభవం ఎదురు కాలేదు. నేను నమ్మే ఫిలాసఫీ ఒక్కటే 'నువ్వేదో ఈజీగా ఉన్నావు లేదా అలాంటి ట్రాప్‌లో పడతావు' అని చెప్పి నీకు పని ఇవ్వరు. ఏ ఇండస్ట్రీలో అయినా సరే టాలెంటే నీకు సక్సెస్ ఇస్తుంది. నిన్ను ఉన్నత స్థానాల్లో కూర్చోబెడుతుంది. నేను నమ్మే ఫిలాసఫీ ఇదే కాబట్టి అవకాశాల కోసం నేనెవర్నీ అట్రాక్ట్ చేయాల్సిన అవసరం లేదు'' అని పేర్కొన్నారు.


● శ్రియ

ముచ్చటగా మూడోసారి

వెంకటేశ్, శ్రియకి ముచ్చటగా మూడోసారి జోడీ కుదిరింది. 'సుభాష్ చంద్రబోస్, గోపాల గోపాల' వంటి చిత్రాల్లో అలరించిన ఈ జంట మరోసారి ఓ చిత్రంలో కలిసి నటించనున్నారని టాక్. అఫ్‌కోర్స్ వెంకీతో 'తులసి'లో శ్రియ 'నే చుక్ చుక్ బండి' అనే ఐటమ్ సాంగ్ చేసిన విషయం కూడా గుర్తుండే ఉంటుంది. ఆ సంగతలా ఉంచి, తాజా చిత్రం విషయానికొస్తే.. 'గురు' వంటి హిట్ సినిమా తర్వాత వెంకటేశ్ నటిస్తున్న సినిమా 'ఆట నాదే వేట నాదే' (పరిశీలనలో ఉన్న టైటిల్). 'నేనే రాజు నేనే మంత్రి' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత తేజ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో వెంకీకి జోడీగా కాజల్ అగర్వాల్, నిత్యామీనన్ వంటి పేర్లు వినిపించాయి. వారిద్దరూ కాదు.. బాలీవుడ్ బ్యూటీ అదితీ రావ్ హైదరీని ఫిక్స్ చేశారంటూ ఆ మధ్య వార్తలు హల్‌చల్ చేశాయి. కట్‌చేస్తే.. తాజాగా శ్రియ పేరు లైన్‌లోకి వచ్చింది. వెంకటేశ్ ప్రొఫెసర్ పాత్రలో కనిపించనున్న ఈ చిత్రంలో ఆయనకు జోడీగా శ్రియ కరెక్ట్ అని చిత్ర బృందం ఆలోచన అట. 'గోపాల గోపాల' సినిమాలో ఓ బిడ్డకు తల్లిగా కనిపించిన శ్రియ ఈ సినిమాలో ఇద్దరు పిల్లలకు తల్లి పాత్రలో నటించనున్నారట. ప్రస్తుతం తెలుగులో 'వీర భోగ వసంతరాయలు'లో నటిస్తున్నారు శ్రియ. తమిళంలో చేసిన 'నరగసూరన్', ప్రకాశ్‌రాజ్ కాంబినేషన్‌లో నటించిన హిందీ చిత్ర 'తడ్కా' రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి.

నమ్మలేని కథలు నిజమైతే..


● సాయిరోనక్

సాయిరోనక్, శ్రావ్య, శిరీష వంక ప్రధానపాత్రల్లో రూపొందిన చిత్రం 'మసక్కలి'. నబి ఏనుగుబల(మల్యాల) దర్శకత్వంలో సుమిత్‌సింగ్ నిర్మించిన ఈ సినిమా ట్రైలర్‌ను దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ విడుదల చేసి, ''కొన్ని కథలు నమ్ముతాం.. కొన్నింటిని నమ్మలేం. కొన్నింటిని నిజంగా చూసినా నమ్మలేం. నమ్మలేని కథలు నిజమైతే అద్భుతంగా ఉంటాయి. అలాంటి ఓ కథతో రూపొందుతోన్న చిత్రమే 'మసక్కలి'. ట్రైలర్ చూస్తుంటే మంచి లవ్‌స్టోరీలా అనిపిస్తోంది'' అన్నారు. ''ఆత్మ స్వచ్ఛంగా ఉంటుంది. అలాంటి స్వచ్ఛమైన ప్రేమకథతో రూపొందిన చిత్రమే ఇది. అందుకే 'మసక్కలి' టైటిల్ పెట్టాం'' అన్నారు నబి ఏనుగుబల. ''ప్రేక్షకులు మంచి అనుభూతికి లోనవుతారు. ఈ నెలలో ఆడియో, త్వరలో సినిమా రిలీజ్ చేయనున్నాం'' అన్నారు సుమిత్ సింగ్. దర్శక-నిర్మాత మధుర శ్రీధర్ పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: మిహిరామ్స్, కెమెరా: సుభాష్ దొంతి.

సాయంత్రం నుంచి ఉదయం వరకూ..


● సౌమ్య, నందు

నందు, సౌమ్యవేణుగోపాల్, పూజ రామచంద్రన్ ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'ఇంతలో ఎన్నెన్ని వింతలో'. వరప్రసాద్ వరికూటి దర్శకత్వంలో హరహర చలనచిత్ర సమర్పణలో ఎస్. శ్రీకాంత్ రెడ్డి, రామ్మోహన్‌రావు ఇప్పిలి నిర్మించిన ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. నందు మాట్లాడుతూ– ''ఈ రోజు సాయంకాలం మొదలై రేపు ఉదయం వరకు ఏం జరుగుతుందనేదే ఈ సినిమా కథ. నా గత సినిమాల కంటే ఈ చిత్రవిజయంపై ఎక్కువ నమ్మకంగా ఉన్నా. ఈ సినిమాలో నాతో పాటు నటించిన ముగ్గురు కూడా హీరోలే. మార్చి నుంచి థియేటర్స్ బంద్ అంటున్నారు. అది లేకుంటే మార్చి 2న సినిమా విడుదల చేస్తాం'' అన్నారు. ''అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే చిత్రమిది. రషెస్ చూసినవాళ్లు ప్రశంసించారు. విడుదలకు రెండు రోజుల ముందే ప్రెస్ వారికి ప్రివ్యూ వేయాలనుకుంటున్నామంటే ఎంత కాన్ఫిడెంట్‌గా ఉన్నామో అర్థం చేసుకోవచ్చు'' అన్నారు దర్శక-నిర్మాతలు. మంచి చిత్రంలో నటించామని సౌమ్యవేణుగోపాల్, పూజరామచంద్రన్ అన్నారు.

భ్రాంతి కాదు నిజం అయారి



"దేశ్ బేచ్ దేంగే తో బచేగా క్యా?" (దేశాన్నే అమ్మేస్తే ఇంకేం మిగిలి ఉంటుంది?) అంటూ దేశమంతా అలుముకున్న అవినీతి మీద ఆలోచనను రేకెత్తించేదే 'అయారి' సినిమా!

'ఎ వెడ్‌నెస్ డే', 'స్పెషల్ చబ్బీస్', 'బేబీ' తీరులో ఈ సినిమా ఉత్కంఠను రేకెత్తించలేకపోయినా.. దర్శకుడు నీరజ్ పాండే మార్క్‌నైతే చూపిస్తుంది.

అయారి.. అంటే భ్రాంతి.. తాంత్రికత.. మాంత్రికత! అన్నీ బాగున్నట్టు అనిపించే, ఫీల్ గుడ్ ఫీల్ భ్రాంతిని కలిగించే పరిస్థితుల వెనక ఉన్న అసలు కథను చూపించే సినిమా. ఇది కేవలం కల్పితం. ఎవరినీ, దేనినీ ఉద్దేశించి కాదు అంటూ ప్రారంభంలో డిస్‌క్లేమర్ వేసినా.. రక్షణ శాఖలో జరుగుతున్న అవినీతిని సెల్యూలాయిడ్ మీద చూపించిన చిత్రం ఇది. అందుకే పైన చెప్పిన మాట అంటాడు ఆర్మీ చీఫ్ ''దేశ్ బేచ్ దేంగే తో బచేగా క్యా?'' అని! ఆహారధాన్యాల దగ్గర నుంచి ఆయుధాల దాకా అన్ని శాఖల్లో అంతటా అవినీతే. ఎక్కడికక్కడ దేశాన్ని అమ్ముకుంటూ పోతే ఇంకేం మిగులుతుంది? మనకన్నా ముందు తరం.. తర్వాత తరాలకు ఏం స్ఫూర్తిని పంచుతారు? సంపాదన ఆశలో పడి ఈ తరం ఈ దేశాన్ని ఎటు తీసుకెళ్తుంది? అంటూ తరాల ఆలోచనల అంతరాలనూ ప్రశ్నిస్తుంది? చర్చకు చోటిస్తుంది. దేశ భక్తి అనే పెద్ద మాటలు వద్దు కాని.. ఆరోగ్యకరమైన వాతావరణమైతే దేశంలో ఉండాలికదా! మన దేశంలో మనం భద్రంగా ఉన్నామనే భావనైతే కలగాలి కదా! దేశానికి కంచెలా ఉన్న రక్షణ శాఖ ఆ నమ్మకాన్నివ్వాలి కదా! అదే అమ్మకానికి తయారైపోతే? విశ్వాసాన్ని కోల్పోతాడు ఓ యంగ్ సోల్జర్, మేజర్ జయ్ బక్షి (సిద్ధార్థ్ మల్హోత్రా). రక్షణ శాఖలోని పెద్ద తలకాయలైతే ఆయుధాలు అమ్మే డీలర్స్‌తో డీల్ కుదుర్చుకొని నిజాయితీగా పనిచేస్తున్న టీమ్‌ను పణంగా పెట్టాలనుకున్నప్పుడే మొత్తం మిలటరీ వ్యవస్థ మీదే గౌరవాన్ని తుడిచేసుకుంటాడు. ఆ డీల్‌లో తానూ వాటా పంచుకోవాలనుకుంటాడు. డ్యూటీని ప్రాణం కన్నా మిన్నగా ప్రేమించిన కల్నల్ అభయ్ సింగ్ (మనోజ్ బాజ్‌పాయ్)ను స్ఫూర్తిగా తీసుకుని.. విధి నిర్వహణలో అతనంతటివాడిని కావాలని కలలు కని ఆర్మీలోకి వస్తాడు. కల్నల్ అభయ్‌సింగ్ నేతృత్వంలోని కోవర్ట్ ఆపరేషన్స్ (స్పెషల్)లో సభ్యుడిగా ఉంటుంటాడు జయ్ భక్షి. ఒకరకంగా కల్నల్‌కు ఏకలవ్య శిష్యుడు జయ్. ఆపరేషన్స్ నిర్వహణలో ఆలోచన దగ్గర్నుంచి, వ్యూహప్రతివ్యూహాలు, ఆచరణ అన్నీ తన గురువులాగే చేస్తుంటాడు.

ట్యాపింగ్.. రేటింగ్

ఈ స్పెషల్ టీమ్ అసైన్‌మెంట్‌లో ఉన్నప్పుడే తెలుస్తుంది ఓ మిలిటరీ ఆఫీసర్ ఆర్మీ చీఫ్ దగ్గరకు ఓ డీల్ తీసుకుని రావడం గురించి. ఓ ఆర్మ్స్ డీలర్ తరఫున ఓ ఆఫర్ తీసుకొని వస్తాడు ఆ ఆఫీసర్ ఆర్మీ చీఫ్ దగ్గరకు. ఆ డీల్‌ను మన్నించి వాళ్ల దగ్గర ఆయుధాలు కొంటే అమరవీరుల వితంతువులకు సంక్షేమ ఫండ్‌నూ ఇస్తారనే తాయిలాన్నీ చూపిస్తాడు. ఆ ఆఫర్‌కు తల వంచని చీఫ్ ''చివరకు దేశాన్నీ అమ్మేస్తున్నామన్న మాట'' అంటూ చురకా అంటిస్తాడు. ''అనధికారికంగా.. 20 కోట్ల ఫండ్‌తో మీరు నిర్వహిస్తున్న స్పెషల్ టీమ్ కోవర్ట్ ఆపరేషన్స్ మాటేంటి?'' అని అప్పటిదాకా రహస్యంగా ఉన్న విషయాన్ని బయటపెట్టి బ్లాక్‌మెయిలింగ్‌కు తలపడ్డాడు ఆ ఆఫీసర్. ఆ స్పెషల్ టీమ్ ఓ కాజ్ కోసం.. ఎవరికీ తెలియకుండా నియమించింది. అది బయటపడేసరికి ఖంగుతింటాడు ఆర్మీ చీఫ్. వాళ్ల సంభాషణను ట్యాప్ చేస్తున్న జయ్ కూడా విస్మయం చెందుతాడు. అయినా తలవంచడు ఆర్మీ చీఫ్. దేశానికి రక్షణగా నిలవాల్సిన ఆ శాఖలోని అవినీతి మొత్తం మిలటరీ మీదే విశ్వాసాన్ని పోగొడ్తుంది జయ్‌కు. ఆ టీమ్‌లోంచి ఈ ఆఫీసర్ టీమ్‌లోకి మారుతాడు జయ్.. డబ్బు సంపాదించుకోవడానికి. అప్పటికే ఈ కోవర్ట్ ఆపరేషన్స్ కోసం ఓ ఎథికల్ హ్యాకర్ సోనియా (రకుల్‌ప్రీత్ సింగ్)తో పరిచయం పెంచుకొని ప్రేమలో పడ్తాడు జయ్. ఇప్పుడు ఈ ఆఫీసర్ టీమ్‌లో చేరి తన కోవర్ట్ టీమ్ రహస్యాలను చెప్పేందుకు పదికోట్లకు డీల్ కుదుర్చుకుని తన ప్రియురాలితో దేశాన్ని వదిలిపోవాలనుకుంటాడు. ఆ ప్రయత్నాల్లో ఉంటాడు కూడా. ఈ విషయం కల్నల్ అభయ్‌సింగ్‌కు తెలుస్తుంది. జయ్ కోసం వేట మొదలుపెడ్తాడు. ఇందులో భాగంగానే లండన్ చేరతారు ఇద్దరూ. అప్పటికే సోనియా లండన్ చేరుకుని ఉంటుంది జయ్ ప్లాన్‌లో భాగంగా. గురువు దగ్గర నేర్చుకున్న విద్యతో అతనికి దొరక్కుండా జాగ్రత్త పడ్తుంటాడు జయ్. ఇంకా పై ఎత్తులు వేసి దగ్గరకు రప్పిస్తాడు కల్నల్. ఇందులో ఇంటర్నేషనల్ ఆర్మ్స్ డీలర్ ముఖేష్ కపూర్ (అదిల్ హుస్సేన్)ను పావులా వాడుకుంటాడు అభయ్. ఆర్మ్స్ డీలర్ ముఖేష్ కపూర్ కూడా ఒకప్పుడు ఇండియన్ ఆర్మీలో ఆఫీసరే. ఇండియన్ ఆర్మీలో ఉన్న లొసుగులు, విధివిధానాలన్నిటినీ ఔపోసన పట్టిన అతను ఆయుధాల వ్యాపారంతో కోట్లకు పడగలెత్తొచ్చని ఉద్యోగానికి రాజీనామా చేసి ఆ వ్యాపారం మొదలుపెడ్తాడు. విదేశీ కంపెనీల ఆయుధాలకు డీలర్‌గా మారి మన దేశంలోని మిలటరీ అధికారులకు లంచాలిస్తూ అసలు ధరకన్నా నాలుగు రెట్ల ధరతో ఆయుధాలను కొనిపిస్తుంటాడు. అలా రిటైరయ్యి, మళ్లీ ఉద్యోగంలో చేరిన ఓ ఆర్మీ ఆఫీసర్‌నూ పట్టి.. ఆయన ద్వారా చీఫ్‌కు తన వర్తమానం పంపిస్తాడు అలా. ఆర్మీ చీఫ్ వద్దనేసరికి జయ్ భక్షి సహాయంతో ఆ చీఫ్ నియమించిన కోవర్ట్ ఆపరేషన్స్ గుట్టు రట్టు చేసి టీఆర్‌పీలో నంబర్ మూడులో ఉన్న ఓ చానల్ రిపోర్టర్‌కు ఇస్తాడు టెలికాస్ట్ చేయమని. దాంతో చానల్ రేటింగ్‌ను పెంచుకొని నంబర్ వన్ చానల్‌గా అయిపొమ్మని.

మోసం.. దగా

అయితే కల్నల్ అభయ్ సింగ్ ఆ పాచిక పారనివ్వడు. జయ్‌ను పట్టుకునే క్రమంలో జయ్ ద్వారా తెలుసుకున్న, అందుకున్న సమాచారంతో ఆ చానల్ రిపోర్టర్‌ను కలుసుకొని ఇంకో రికార్డర్ ఇస్తాడు టెలికాస్ట్ చేసుకొమ్మని. ఆఫీసర్ ఇచ్చినది వేసుకోవాలో.. ఇప్పుడు తాను ఇచ్చింది వేసుకోవాలో విచక్షణ నీదే అంటాడు. అది అమరవీరుల వితంతువుల కోసం ముంబైలో కట్టిన నివాస సముదాయంలో జరిగిన అవినీతికి సంబంధించిన వార్తాకథనం. ఆ రిపోర్టర్ అభయ్‌సింగ్ ఇచ్చిన కథనాన్నే టెలికాస్ట్ చేయిస్తుంది. ఆ ఆఫీసర్ తుపాకితో పేల్చుకొని ఆత్మహత్య చేసుకుంటాడు. ఎందుకంటే ఆ నిర్మాణం అవినీతిలో ప్రధాన హస్తం ఆ ఆఫీసర్‌దే. ఈ మొత్తం వ్యవహారం... రక్షణ శాఖ పట్ల అభయ్‌సింగ్, జయ్‌ల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలను తొలగించి ఆ ఇద్దరినీ ఒక్కటిచేసే దిశగా సాగి సినిమాను ఎండ్ చేస్తుంది.

కశ్మీర్ ఓ ప్రదేశం కాదు..

రక్షణ శాఖ, అంతర్జాతీయ ఆయుధ వ్యాపారులు, డీలర్లు, దేశీ మీడియా.. ఇవన్నీ కలిసి ఎలాంటి గిమ్మిక్కులు చేస్తున్నాయి? ఆ లాబీ ముసుగులో ఎవరి ప్రయోజనాలను వాళ్లు ఎంతెంత నెరవేర్చుకుంటున్నారు? ఈ నేపథ్యంలో దేశ రక్షణ, దానిపట్ల ప్రజలకున్న నమ్మకాన్ని ఎలా పణంగా పెడ్తున్నారు? అనేదాన్ని కళ్లకు కట్టినట్టు చూపెడుతుందీ సినిమా. ''ఇండియా, పాకిస్తాన్ ఈ రెండు దేశాల వైపు ఎందరో మేధావులు, విద్యావేత్తలు ఉన్నారు. అయినా కశ్మీర్ సమస్యకు ఎందుకు పరిష్కారం చూపట్లేదు?'' అని ప్రశ్నిస్తాడు జయ్.. కల్నల్ అభయ్‌సింగ్‌ను. ''కశ్మీర్ ఓ ప్రదేశంకాదు.. ఓ ఇండస్ట్రీ. దాని వల్ల వ్యాపారుల దగ్గర్నుంచి రాజకీయనాయకుల దాకా అందరికీ లాభాలున్నాయి. ఓ సమస్య లాభాలను పంచుతున్నంత కాలం దాన్ని కాలం చెల్లనివ్వకుండా చూసుకుంటారు '' అంటాడు కల్నల్. ఎంత నిజం? అదే నిజం దేశంలోని అన్ని సమస్యలకు వర్తిస్తుంది. అదే చెప్తుంది.. చూపిస్తుంది 'అయారి' సినిమా. పాలకులు, కార్పొరేట్ శక్తులు కలిసి సమస్యలతో ప్రయోజనాలను పిండుకుంటే ప్రజలకు అంతా బాగుందనే భ్రాంతి కలగజేస్తూ జోకొడ్తుంటారు. చైతన్యం కాకపోతే అయారి (భ్రాంతే) మిగుల్తుంది.

మనోజ్‌భాజ్‌పాయ్ ఈ సినిమాకు ఊపిరి. ఆదిల్ హెస్సేన్, నసీరుద్దీన్ షా, అనుపమ్‌ఖేర్‌ల నటన గురించి ప్రతేక్యంగా చెప్పేదేముంటుంది? పాత్రలను పండిస్తారు. వీళ్లకు సమ ఉజ్జీగా సిద్ధార్థ్ మల్హోత్రా శక్తియుక్తులను కూడదీసుకున్నాడు. రకుల్‌ప్రీత్.. డాన్సింగ్ డాల్‌గా మిగల్లేదు. దర్శకుడు నీరజ్‌పాండే ఇంతకుముందు తీసిన సినిమాలను దృష్టిలో పెట్టుకొని వెళితే నిరాశపడ్తారు. కాబట్టి ఎలాంటి అంచనాలు లేకుండా చూస్తే 'అయారి' అలరిస్తుంది.

- శరాది


● జాక్వెలిన్

ఫైట్ కోసం డైట్

సీరియస్ యాక్షన్‌కు సిద్ధం అయ్యారు జాక్వెలిన్. సల్మాన్ ఖాన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ జంటగా రెమో డిసౌజా తెరకెక్కిస్తున్న చిత్రం 'రేస్ 3'. 'రేస్' సిరీస్‌లో ఇది థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్. లాస్ట్ రెండు సినిమాల కంటే ఈ సినిమాలో యాక్షన్ మోతాదు కొంచెం ఎక్కువగా ఉంటుందట. ఒక హై ఓల్టేజ్ యాక్షన్ షెడ్యూల్‌ని బ్యాంకాక్‌లో, ఆ తర్వాత అబుదబీలో షూట్ చేయనున్నారట. ఈ సినిమా యాక్షన్ సీన్స్ గురించి దర్శకుడు మాట్లాడుతూ – '' కేవలం స్టంట్స్ మాత్రమే కాదు, జాక్వెలిన్ ఈ సినిమాలో డైరెక్ట్‌గా విలన్స్‌తో తలపడనున్నారు. దానికి కోసం మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకుంటున్నారు'' అని అన్నారు. జాక్వెలిన్ ఎప్పుడూ ఫిట్‌గానే ఉంటారు. కానీ ఈ సినిమాలో ఉన్న యాక్షన్ సన్నివేశాలను ఇంకా కాన్ఫిడెంట్‌గా, పర్ఫెక్షన్‌తో కంప్లీట్ చేయటం కోసం కొన్ని రోజుల పాటు స్ట్రిక్ట్ డైట్‌లో ఉంటారట. కొన్ని రోజుల పాటు మార్నింగ్ సాలిడ్ ఫుడ్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టి ఓన్లీ ఫ్లూయిడ్స్ మీదే ఉంటారట. లంచ్‌కి ఎగ్స్, స్పినాచ్ (పాల కూర)ని ఎక్కువగా తీసుకుంటున్నారట. ఈవినింగ్స్ ఓన్లీ మిల్క్ షేక్స్. సో ఈ నెల మొత్తం జాక్వెలిన్ ఫైట్ కోసం డైట్‌లో ఉండబోతున్నారన్న మాట. తన పాత్ర కోసం ఇంత కష్టపడుతున్నారంటే వర్క్ మీద ఎంత డెడికేషనో ఊహించవచ్చు.

సెల్‌ఫోన్ వెలుగులో ఆపరేషన్ వాస్తవమే

- మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడి
- గుంటూరు జీజీహెచ్‌ను పరిశీలించిన మంత్రి


వెంకాయమ్మను పరామర్శిస్తున్న మంత్రి కామినేని

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో సెల్‌ఫోన్ లైట్ సాయంతో ఆపరేషన్ చేసిన మాట వాస్తవమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అంగీకరించారు. ఆపరేషన్ థియేటర్‌లో వసతులు లేకపోవడం వల్ల ఆపరేషన్లు చేసేందుకు వైద్యులు అవస్థలు పడాల్సి వస్తోందని, కనీసం ఆపరేషన్ లైట్ కూడా పనిచేయక సెల్‌ఫోన్ లైట్ సాయంతో ఆపరేషన్ చేయాల్సిన దుస్థితి నెలకొందని సాక్షి మెయిన్ ఎడిషన్‌లో గురువారం ఆ'పరేషాన్' శీర్షికతో కథనం ప్రచురించింది. దీంతో శుక్రవారం మంత్రి జీజీహెచ్‌కు వచ్చి ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సైతం తనకు దీనిపై ఫోన్ వచ్చిందని, అందుకే స్వయంగా పరిస్థితి తెలుసుకునేందుకు వచ్చానన్నారు. సర్జికల్ ఆపరేషన్ థియేటర్‌ను రూ.30 లక్షలతో ఆధునీకరించారని, శనివారం ఆపరేషన్ చేస్తున్న సమయంలో నాలుగుసార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. ఆ సమయంలో రోగికి చేస్తున్న ఆపరేషన్ ఆగిపోకుండా సెల్‌ఫోన్ లైట్ సాయంతో ఆపరేషన్ చేసినట్లు వెల్లడించారు. కాగా జీజీహెచ్‌లో 25 ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయని తెలిపారు. ఎన్ఏబీహెచ్ కోసం ప్రభుత్వం వెయ్యికోట్లకు పైగా నిధులు మంజూరు చేసి జాతీయ స్థాయిలో ఆస్పత్రుల్లో ప్రమాణాల పెంపుకోసం కృషి చేస్తోందన్నారు. ప్రాథమిక విచారణ చేసేందుకు ఆస్పత్రికి వచ్చానని, చివరి నివేదిక డీఎంఈ అందజేసిన పిదప బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అనంతరం సెల్‌ఫోన్ లైట్ వెలుతురులో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న వెంకాయమ్మను మంత్రి కామినేని పరామర్శించారు.

వైద్యులు పట్టించుకోలేదని ఫిర్యాదు...

జీజీహెచ్‌లో వైద్యం కోసం వస్తే వైద్యులు పట్టించుకోవడం లేదని విజయనగరం జిల్లా గంగనపాడు గ్రామానికి చెందిన చౌడవరపు శేఖర్ బంధువు నాగరాజు శుక్రవారం మంత్రి కామినేనికి ఫిర్యాదు చేశాడు. గురువారం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రికి వస్తే 10 గంటలకు పైగా ఎవరూ తమకు వైద్యం చేయక అల్లాడిపోయామన్నారు. మంత్రి వెంట డీఎంఈ డాక్టర్ సుబ్బారావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ రంగావజ్జుల లక్ష్మీపతి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు, ఆర్ఎంఓలు డాక్టర్ రమేష్, డాక్టర్ ఆదినారాయణ ఉన్నారు.

మంత్రి కామినేని తక్షణమే రాజీనామా చేయాలి

వైఎస్సార్‌సీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి డిమాండ్



గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో కరెంట్ లేకపోవడంతో సెల్‌ఫోన్ వెలుగులో ఆపరేషన్ జరిగిందని ఒప్పుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తక్షణమే రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు లేళ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. గుంటూరు అరండల్‌పేటలోని పార్టీ నగర కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో విద్యుత్ లేక, జనరేటర్లు అందుబాటులో లేక పేద రోగుల ప్రాణాలు అర్ధాంతరంగా గాల్లో కలిసిపోతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎలుకలు కొరికి పసికందు చనిపోయినా, బతికి ఉన్నవారిని చనిపోయినట్టుగా నిర్ధారించినా సంబంధిత వైద్యాధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆస్పత్రుల్లో మందుల కొరత వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారని, వైద్య పరికరాలు లేక ఆపరేషన్లు చేయలేక వైద్య సిబ్బంది అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. తప్పు జరిగినప్పుడు కిందిస్థాయి వైద్య సిబ్బందిని బలిచేయడం గత నాలుగేళ్లుగా ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందేలా ఆస్పత్రులను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రెండు వారాల్లో ఉద్యమం చేడతామని హెచ్చరించారు.


రూ.10 కోట్లు నష్టపరిహారం చెల్లించండి

ప్రభుత్వానికి, పోలీస్ అధికారులకు సత్యంబాబు నోటీసులు

విజయవాడ లీగల్: ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో తనను అక్రమంగా అరెస్టు చేసి శిక్ష విధించారని, దీనికిగానూ ప్రభుత్వం, పోలీసు అధికారులు నష్టపరిహారంగా రూ.10 కోట్లు చెల్లించాలని పిడతల సత్యంబాబు లీగల్ నోటీసులు పంపాడు. విజయవాడలో తన న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించాడు. గతేడాది మార్చి 31న హైకోర్టు ఆయేషా మీరా హత్య కేసులో సత్యంబాబును నిర్దోషిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా కేసులో అసలు నిందితులను పట్టుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించింది. సత్యంబాబు తనకు జరిగిన అన్యాయానికి నష్టపరిహారం కోరవచ్చని, దీనికోసం కోర్టుకు కూడా వెళ్లొచ్చని నాటి తీర్పులో పేర్కొంది. తనని అన్యాయంగా కేసులో ఇరికించడమే కాకుండా చిత్రహింసలకు గురిచేసి తొమ్మిదేళ్లు జైల్లో పెట్టి, ఆరోగ్యం దెబ్బతినేలా చేసినందుకు తనకు రూ.10 కోట్లు, తన తల్లి మరియమ్మకు రూ.కోటి, తన చెల్లి సత్తెమ్మకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, హోంశాఖ, కృష్ణా జిల్లా కలెక్టర్, విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌లతోపాటు అప్పటి విచారణ అధికారులు ఎల్.విజయ్‌కుమార్, ఎన్.శ్రీరామచంద్ర మూర్తి, పి.ప్రకాశరావు, ఎస్.మురళీమోహన్, జి.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాస్‌లకు లీగల్ నోటీసులు పంపాడు.

గుంటూరు మిర్చి యార్డులో 'ఉచిత భోజన పథకం' ప్రారంభం

మే నెలాఖరి వరకు నిర్వహణ


ఉచిత భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఆనంద్‌కుమార్

కొరిటెపాడు (గుంటూరు): మిర్చి రైతులకు నాణ్యమైన భోజనం అందించాలని మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కమిషనర్ ఎన్.శామ్యూల్ ఆనంద్‌కుమార్ అన్నారు. గుంటూరు మార్కెట్ యార్డులో 'రైతు ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని' శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంతర్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడాల్సిన బాధ్యత యార్డు పాలకవర్గం, అధికారులపై ఉందన్నారు. ఎన్నో వ్యయప్రయాసలతో యార్డుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ-నామ్ విధానాన్ని మార్చి 1వ తేదీ నుంచి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. మే నెలాఖరి వరకు ఈ ఉచిత భోజన పథకం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో యార్డు వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, కార్యదర్శి శ్రీనివాసరావు, అధికారులు ఇస్మాయిల్, సుబ్రమణ్యం, శ్రీకాంత్, ముప్పాళ్ల వాసు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేషన్‌షాపు తెరవకపోతే రోజుకు రూ.500 జరిమానా

సాక్షి, అమరావతి: రేషన్ షాపులు తెరవకపోతే డీలర్లకు రోజుకు రూ.500 జరిమానా విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లకు పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, సాయంత్రం 4.00 నుంచి రాత్రి 8.00 గంటల వరకు షాపులను తప్పని సరిగా ఓపెన్ చేయాలని రేషన్ డీలర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. సమయ పాలన పాటించకపోయినా జరిమానా విధించనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రతిరోజూ దాదాపు 2 వేల నుంచి 3500 రేషన్ షాపులను డీలర్లు ఓపెన్ చేయడం లేదని ప్రభుత్వం గుర్తించింది. దీనివల్ల సబ్సిడీ సరుకుల కోసం వచ్చే పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందు వల్లే ఈ నిర్ణయం తీసుకున్నాట్టు ప్రభుత్వం తెలిపింది.

హైటెన్షన్ లైన్ల తరలింపులో గోల్‌మాల్!

అమరావతిలో రూ.380 కోట్లతో ట్రాన్స్‌కో అంచనాలు

- పోటీ సంస్థలను తప్పించి ఏకపక్షంగా టెండర్లు
- టీడీపీ ప్రజాప్రతినిధి బినామీ సంస్థకు కాంట్రాక్టు
- గతంలో విఫలమైన సంస్థకే మరోసారి పనులు

సాక్షి, అమరావతి బ్యూరో

బయటి వ్యక్తులకు చిన్న పని అప్పగించాలన్నా గతంలో ఎలా చేశారో బేరీజు వేసుకున్నాకే నిర్ణయాలు తీసుకుంటాం. పనితీరు, అనుభవం ప్రాతిపదికగా ఓ నిర్ణయాని కొస్తాం. మరి వందల కోట్ల రూపాయల ప్రజాధనంతో ముడిపడి ఉన్న వ్యవహారాల్లో ఇంకెంత జాగ్రత్తగా ఉండాలో ప్రభుత్వానికి ప్రత్యేకంగా చెప్పాలా? అమరావతిలో రూ.380 కోట్లతో చేపట్టిన హైటెన్షన్ విద్యుత్తు లైన్ల మార్పిడి కాంట్రాక్టును ఇలాంటి పనుల్లో అనుభవం లేని సంస్థ చేతిలో పెట్టారు. కోల్‌కతాకు చెందిన ఓ బినామీ సంస్థ పేరుతో కథ నడిపించి పోటీదారులను తప్పించటం వెనుక ట్రాన్స్‌కోకు చెందిన ఓ కీలక ఉన్నతాధికారి చక్రం తిప్పారు.



15 కి.మీ... రెండు వరసల లైన్లు

రాజధాని అమరావతి ప్రాంతంలో ఉన్న ట్రాన్స్‌కో 400 కేవీ విద్యుత్తు లైన్లను ప్రతిపాదిత పరిపాలనా నగరం, ఇతర నిర్మాణాల కోసం ఇతర చోట్లకు తరలించాల్సి ఉంది. వీటిని ఇబ్రహీపట్నం సమీపంలోని లంక భూముల మీదుగా మళ్లించాలని ట్రాన్స్‌కో నిర్ణయించింది. 15 కి.మీ. మేర రెండు వరుసలుగా కొత్త లైన్ల నిర్మాణాన్ని ట్రాన్స్‌కో, సీఆర్‌డీఏ ఆమోదించాయి. ఇందుకోసం రూ.380 కోట్ల అంచనా వ్యయంతో ట్రాన్స్‌కో టెండర్లు పిలిచింది.

సాంకేతిక అంశాల పేరుతో 4 సంస్థలపై అనర్హత

ఈ కాంట్రాక్టుపై కన్నేసిన విజయవాడకు చెందిన టీడీపీ ప్రజాప్రతినిధి కోల్‌కతాకు చెందిన ఓ సంస్థ పేరుతో టెండర్ వేశారు. గతంలో ఎస్పీడీసీఎల్‌లో పనిచేసిన ఓ ఉన్నతాధికారి ప్రస్తుతం ఈ సంస్థలో కీలక స్థానంలో ఉన్నారు. టీడీపీ ప్రజాప్రతినిధి కాంట్రాక్టు వ్యవహారాలన్నీ ఆయనే పర్యవేక్షిస్తున్నా0రు. మరోవైపు ట్రాన్స్‌కో సాంకేతిక వ్యవహారాలకు సంబంధించి ఓ కీలక ఉన్నతాధికారి వీరికి అండగా నిలిచారు. టెండర్లు దాఖలు చేసిన ఇతర సంస్థలను పోటీ నుంచి ఉపసంహరించుకునేలా చేశారు. హైదరాబాద్, ముంబైకు చెందిన నాలుగు సంస్థలు మాత్రం పోటీలో నిలిచాయి. దీంతో ట్రాన్స్‌కో ఉన్నతాధికారిని రంగంలోకి దించి సాంకేతిక అంశాల సాకుతో ఈ నాలుగు సంస్థలు అర్హత సాధించటంలో విఫలమైనట్లు ప్రకటించారు. టెక్నికల్ బిడ్‌ను ఆమోదించాక ప్రైస్ బిడ్ సమయంలో అనర్హత నిర్ణయం ప్రకటించడం గమనార్హం. టెండర్‌తోపాటు సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయలేదని, గతంలో కాంట్రాక్టులకు సంబంధించిన వివాదాలను వెల్లడించలేదనే చిన్న కారణాలను చూపుతూ అనర్హత విధించారు. దీనిపై వివరణ ఇస్తామని ఆ నాలుగు సంస్థలు మొత్తుకున్నా ఆలకించలేదు. దీంతో టీడీపీ ప్రజాప్రతినిధికి బినామీగా ఉన్న కోల్‌కతా సంస్థ టెండర్లు దక్కించుకుంది.

అనుభవం లేని సంస్థకు పనులు

ట్రాన్స్‌కో లైన్లు మార్చేందుకు ఒక్కొక్కటి 100 మీటర్లకు పైగా ఎత్తు ఉండే టవర్లను కృష్ణా నదిలోని లంక భూముల్లో ఏర్పాటు చేయాలి. నదిలో దాదాపు 500 క్యూబిక్ మీటర్ల మేర పటిష్టంగా పునాదులు నిర్మించాలి. అయితే కోల్‌కతా సంస్థకు ఇలాంటి ప్రాజెక్టులు చేసిన అనుభవం లేదు.

విఫలమైన సంస్థకే టెండర్లు

ట్రాన్స్‌కో ప్రాజెక్టును నిర్ణీత కాలంలో పూర్తి చేయటంలో విఫలమైన ఇదే సంస్థకు టెండర్లు కట్టబెట్టటం గమనార్హం. విశాఖ జిల్లా కలపాక – విజయనగరం జిల్లా మరడాం మధ్య విద్యుత్తు లైన్ నిర్మాణ పనులను ఈ సంస్థకు గతంలో అప్పగించారు. 1,500 టవర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా కనీసం 40 కూడా నిర్మించలేకపోయింది. నిర్ణీత గడువు ఎప్పుడో ముగియటంతో ఈ కాంట్రాక్టును రద్దు చేయాలని ట్రాన్స్‌కో ఇంజినీర్లు ప్రతిపాదించినా రాజకీయ ఒత్తిడితో సాధ్యం కాలేదు. ఇలాంటి సంస్థకు అమరావతి విద్యుత్తు లైన్ల కాంట్రాక్టు ఇవ్వడం సరికాదని ట్రాన్స్‌కో ఇంజినీరింగ్ అధికారులు హెచ్చరించినా సాంకేతిక వ్యవహారాలు పర్యవేక్షించే కీలక అధికారి వత్తాసు పలకటంతో పనులు దక్కించుకుంది.

చంద్రబాబుది బ్లేమ్ గేమ్

- మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ధ్వజం
- ఆయన తీరువల్లే రాష్ట్రానికి అన్యాయం
- 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విభజనపై తెలంగాణతో లాలూచీ ఎందుకు?




సాక్షి, అమరావతి: రాష్ట్రానికి చంద్రబాబు తీరువల్లే అన్యాయం జరిగిందని, రాష్ట్ర ప్రయోజనాలపై సకాలంలో స్పందించకుండా బ్లేమ్ గేమ్(ఇతరులపై అపవాదు వేయడం) ఆడుతున్నారని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ధ్వజమెత్తారు. ఆయన శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు తాత్కాలిక(షార్ట్‌టెర్మ్) ప్రయోజనాలకోసం అడ్డదారులు తొక్కారని విమర్శించారు. కేంద్రాన్ని శ్వేతపత్రం అడుగుతున్న చంద్రబాబు ఇప్పటివరకు రాష్ట్ర సర్కారు వ్యయం చేసిన నిధులు, ఎంవోయూలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేలాది ఎకరాల రైతుల భూములు లాక్కొని రాజధాని, పోర్టులు, రింగ్‌రోడ్డులు, వంతెనలంటూ ఆర్భాటం చేస్తున్నారని, ప్రపంచంలో లేని హైపర్‌లూప్ ప్రాజెక్టును అమరావతి ఏర్పాటు చేస్తామనడం చంద్రబాబు పబ్లిసిటీకి పరాకాష్టని మండిపడ్డారు. ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలపై కేంద్రంపై ఒత్తిడి తేవడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. సీఎం ఇచ్చిన హామీల్లో పది శాతం కూడా నెరవేర్చలేదన్నారు. రాజధాని శాశ్వత భవనాలకోసం నిధులివ్వాలని విభజన చట్టంలో ఉన్నా టీడీపీ ఎంపీలు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవట్లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో అసెంబ్లీని పదేళ్లపాటు వాడుకునే వీలున్నా అమరావతిలో తాత్కాలిక నిర్మాణాల పేరుతో రూ.800 కోట్లు వృథా చేశారని దుయ్యబట్టారు. మొన్నటివరకు కత్తులు దూసుకున్న టీడీపీ, టీఆర్ఎస్ నేతలు ఇప్పుడెందుకు ఆలింగనం చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శి, తదితర ఉన్నతాధికారులు తిరస్కరిస్తున్న ఫైళ్లను కేబినెట్‌లో ఆమోదింపచేసుకోవడం అరాచకమన్నారు. విజయవాడలో హ్యాపీ సండే నిర్వహిస్తే రాష్ట్రమంతటా హ్యాపీగా ఉన్నట్లు కాదని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందనేది సీఎంకు తెలుసని అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలు రాజీనామాలు చేయడం వల్ల కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు వీలవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా శోభనాద్రీశ్వరరావు టీడీపీ సర్కారుకు సంధించిన మరికొన్ని ప్రశ్నలివీ...

- పోలవరం పనుల్ని కేంద్రం నుంచి ఎందుకు లాక్కున్నారు? ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు ఇవ్వకుండానే ప్రాజెక్టు ఎలా పూర్తవుతుంది? అంటే వంశధార తరహాలో నిర్వాసితుల్ని దౌర్జన్యంగా ఖాళీ చేయించి పోలవరం నీళ్లు ఇస్తారా?
- 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విభజనపై తెలంగాణతో ఎందుకు లాలూచీ పడ్డారు? రెండు రాష్ట్రాలమధ్య సయోధ్య కుదరట్లేదని కేంద్రానికి ఎందుకు రిఫరెన్స్ పంపలేదు? సెక్షన్ 108 ప్రకారం రాష్ట్రపతి జోక్యం చేసుకునే మూడేళ్ల గడువు అవకాశాన్ని ఎందుకు వృథా చేస్తున్నారు? తెలంగాణ ప్రభుత్వంతో మొహమాటానికి పోతుండటం వెనకున్న కారణాలేమిటీ?
- పొరుగు రాష్ట్రాల సీఎంలు ఎన్నిసార్లు విదేశీ యాత్రలకు వెళ్లారు? చంద్రబాబు విదేశీ యాత్రల పేరుతో ప్రజాధనం వృథా చేయడం దేనికోసం?
- భోగాపురంలో విమానాశ్రయం నిర్మాణానికి ఎయిర్‌పోర్టు అథారిటీ ముందుకొస్తే టెండర్లు ఎందుకు రద్దు చేశారు?
- నిపుణులు వద్దంటున్నా.. సాంకేతిక అవాంతరాలున్నా దుగరాజపట్నం పోర్టుకోసం చంద్రబాబు అడుగుతున్నారేతప్ప రామాయపట్నం పోర్టు కావాలని ఎందుకు అడగట్లేదు?

విశాఖలో సముద్ర తీర పునరుద్ధరణ

- రూ.18.37కోట్లతో డ్రెడ్జింగ్ పనులు
- 3 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకతో తీరరక్షణ
- తీర ప్రాంతంలో కృత్రిమ కట్టడాలవల్లే కోత
- పోర్టు చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు వెల్లడి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పోర్టు చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు

పాత పోస్టాఫీసు (విశాఖ దక్షిణ) : విశాఖ ఆర్కే బీచ్‌రోడ్డులోని కురుసుర సబ్‌మెరైన్ ప్రాంతంలోని సముద్ర తీరంలో ఈనెల 6 నుంచి రూ.18.37 కోట్ల వ్యయంతో పునరుద్ధరణ (డ్రెడ్జింగ్) పనులు చేపట్టినట్టు పోర్టు చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. బీచ్‌రోడ్డులోని రాజీవ్ స్మృతి భవన్ వద్ద శుక్రవారం ఆయన మీడియాకు పలు విషయాలు వెల్లడించారు. సముద్ర తీరంలో ఎటువంటి కృత్రిమ కట్టడాలు చేపట్టకూడదని, దీనివల్ల తీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయన్నారు. కురుసుర సబ్‌మెరైన్‌ను పర్యాటకంగా అభివృద్ధిపర్చేందుకు ఏర్పాటుచేశారని.. దీని పరిసరాల్లో కృత్రిమ కట్టడాలను నిర్మించడంవల్లే ఈ ప్రాంతంలో సముద్రం ముందుకు చొచ్చుకు వచ్చిందన్నారు. పర్యాటకంగా ఎదుగుతున్న విశాఖ ప్రాంతంలో సముద్ర తీర కోతను నివారించేందుకు చర్యలు చేపట్టామని కృష్ణబాబు తెలిపారు. బీచ్‌కోత నివారణకు 3 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను సముద్రపు లోతుల్లోంచి తీసుకువచ్చి తీరంలో వేస్తున్నామన్నారు. డిసెంబరులోనే మొదలు పెట్టాల్సిన పనులు డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో చోటుచేసుకున్న మార్పులు, డ్రెడ్జర్ అందుబాటులో లేకపోవడం వంటి కారణాలవల్ల ఆలస్యమైందన్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 6న మొదలు పెట్టామని, ఇది 28 నుంచి 30 రోజుల్లో పూర్తవుతుందని కృష్ణబాబు వివరించారు. గత ఏడాది 2 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను వేసామని, దీనివల్ల చాలావరకూ తీర ప్రాంతంలో కోత ఆగిందన్నారు. ఇక ఏటా తీర ప్రాంత కోతను నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. 1975లో ఔటర్ హార్బర్‌ను నిర్మించినపుడు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యుపీఆర్ఎస్).. పోర్టుకు సమీపంలో శాండ్ ట్రాప్‌ను ఏర్పాటుచేసి అందులో చేరిన ఇసుకను తీరప్రాంత కోత నివారణకు వినియోగించాలని సూచించిందని ఆయనన్నారు. ఈ విధానం ఎన్నో మెరుగైన ఫలితాలు అందించిందని చెప్పారు. బీచ్‌కోత నివారణకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన సలహాలను నెదర్లాండ్స్ సంస్థ డెల్టారేస్‌ను కోరామని కృష్ణబాబు అన్నారు. వచ్చే ఏడాది ఆర్కే బీచ్ పరిసరాల్లో శాండ్ ఫిల్లింగ్ వుంటుందని చెప్పారు.

96 కిలోమీటర్ల మేర ఇన్నర్ రింగు రోడ్డు

నోటిఫికేషన్ విడుదల చేసిన సీఆర్‌డీఏ

సాక్షి, అమరావతి: రాష్ట్ర రాజధాని నగరం చుట్టూ 96.16 కిలోమీటర్ల మేరకు ఇన్నర్ రింగు రోడ్డు నిర్మాణానికి సీఆర్‌డీఏ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. 75 మీటర్ల వెడల్పు, 96.16 కిలోమీటర్ల పొడవున ఈ రోడ్డును నిర్మిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. రింగు రోడ్డు నిర్మాణం వల్ల సీఆర్‌డీఏలోని 11 జోనల్ డెవలప్‌మెంట్ ప్రణాళికలు, రాజధాని మాస్టర్‌ప్లాన్‌లను సైతం మార్చాల్సి ఉంటుందని తెలిపింది. కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 41 గ్రామాలతోపాటు ఒక సంరక్షిత అటవీ భూభాగం పరిధిలో ఈ రోడ్డు ఉంటుందని పేర్కొంది. ఇందుకు సంబంధించిన అదనపు వివరాలను సీఆర్‌డీఏ వెబ్‌సైట్‌తోపాటు, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు, అమరావతి, దుగ్గిరాల, జి.కొండూరు, గన్నవరం, ఇబ్రహీంపట్నం, మంగళగిరి, పెనమలూరు, తాడికొండ, తుళ్లూరు, విజయవాడ రూరల్ మండలాల తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, విజయవాడ, నూజివీడు, గుంటూరు, తెనాలి ఆర్డీఓ కార్యాలయాల్లోనూ చూడవచ్చని తెలిపింది. ప్రతిపాదించిన ఇన్నర్ రింగు రోడ్డుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలున్నా, సలహాలివ్వాలనుకున్నా సీఆర్‌డీఏ కమిషనర్‌ను కలవవచ్చని, లేనిపక్షంలో వెబ్‌సైట్‌లోనే నేరుగా తెలపవచ్చని పేర్కొంది.

నకిలీ నెయ్యి తయారీ కేంద్రం సీజ్

- బెజవాడలో రూ.6లక్షల ప్యాకెట్లు స్వాధీనం
- ఇద్దరు నిందితుల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రావణి

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ సెంట్రల్): ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే రసాయనాలతో నకిలీ నెయ్యి తయారుచేసి, విక్రయిస్తున్న కర్మాగారాన్ని పోలీసులు సీజ్‌చేసి, ఇద్దరు నిందితులను అరెస్టుచేశారు. నున్న రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విజయవాడ నార్త్ జోన్ ఏసీపీ శ్రావణి విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు.


నున్న ప్రాంతంలో పెద్దఎత్తున్న కల్తీ నెయ్యి తయారవుతోందని అక్కడి సీఐ ఎంవీ దుర్గారావుకు సమాచారం రావడంతో ఆయన గత నాలుగు రోజుల నుంచి దీనిపై ప్రత్యేక నిఘా పెట్టారు. తయారైన నెయ్యి ప్యాకెట్లను నున్న గ్రామంలోని నవతా ట్రాన్స్‌పోర్ట్ నుంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని తెలియడంతో ఆ కార్యాలయం వద్ద సిబ్బందిని ఏర్పాటుచేశారు. ఈ నేపథ్యంలో నెయ్యి బాక్సులను బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తీసుకువచ్చినట్లు సమాచారం రావడంతో వెంటనే సీఐ తన సిబ్బందితో ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంపై దాడిచేసి 66 బాక్సుల్లో తరలిస్తున్న రూ.6 లక్షల విలువైన నకిలీ నెయ్యిను పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని కార్పొరేషన్ ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారి సమక్షంలో నిందితులను విచారించగా.. అనిల్‌కుమార్ అనే వ్యక్తి సహాయంతో సూరంపల్లి ప్రాంతంలో నకిలీ నెయ్యి కేంద్రాన్ని నడుపుతున్నట్లు తెలుసుకున్నారు. అధికారులు అక్కడికి కూడా వెళ్లి రూ.20 లక్షల విలువైన మిషన్లతో పామోలిన్, డాల్డా, ఇతర రసాయనాలను కలిపి నకిలీ నెయ్యిని తయారుచేస్తున్నట్లు గుర్తించారు. దీంతో కోటి రూపాయల విలువైన ఆ కర్మాగారాన్ని సీజ్ చేశారు. పట్టుపడిన పాలేపల్లి వెంకటేశ్వరరావు, చిత్తూరి సీతారామయ్యలను అరెస్టుచేసి విచారణ చేపట్టారు.


ప్రధాన నిందితుడి కోసం గాలింపు

కాగా, ఈ కేసులో ప్రధాన నిందితుడు అనిల్‌కుమార్ పరారీలో ఉన్నాడు. ఇతనితో పాటు కల్తీ నెయ్యి తయారీలో మరికొందరు సూత్రధారులు కూడా ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. దీనిపై పూర్తి విచారణ జరుపుతున్నామని, మిగిలిన వారిని త్వరలోనే అరెస్టుచేస్తామని సీఐ దుర్గారావు తెలిపారు. ఇదిలా ఉంటే.. ఈ కేసును ఛేదించిన సీఐ ఎంవీ దుర్గారావుతోపాటు ఎస్సైలు కేవై దాస్, శివప్రసాద్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఇతర సిబ్బందిని ఏసీపీ శ్రావణి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

వైద్య సేవల పేరుతో దగా!

- హెల్త్ కార్డు అంటూ కుటుంబానికి రూ.100 వసూలు
- రోజుకు 600 నుంచి 1,000 మందికి కార్డులు జారీ
- కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రూ.లక్షల్లో వసూలు?
- విలేకరుల, స్థానికులు నిలదీయడంతో పలాయనం


లంకమ్మ మాన్యంలో కార్డులిచ్చే వారిని నిలదీస్తున్న స్థానికులు



ఎషిత ప్రివిలేజి సర్వీస్ పేరుతో ఇచ్చిన కార్డు

అవనిగడ్డ : వైద్యసేవల్లో రాయితీ కల్పిస్తామంటూ ఓ సంస్థ కృష్ణాజిల్లా దివిసీమలో ఘరానా మోసానికి పాల్పడింది. చీరాల అడ్రస్‌తో ఆ సంస్థ గుంటూరు, కృష్ణాజిల్లాల్లో వేలల్లో కార్డులు జారీ చేసినట్టు సమాచారం. వారం రోజుల నుంచి ఈ సంస్థ ఇక్కడ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. స్థానిక పంచాయితీ పరిధిలోని లంకమ్మ మాన్యంలో విలేకరులు, స్థానికులు ప్రశ్నించడంతో సంస్థ ప్రతినిధులు పలాయనమయ్యారు. వివరాల్లోకి వెళ్తే..

చీరాలలోని ఉడ్‌నగర్ అడ్రస్‌తో ఎషిత ప్రివిలేజి సర్వీస్ అనే సంస్థ వైద్య సేవల్లో రాయితీ కల్పిస్తామని.. కుటుంబం మొత్తం ఈ కార్డును వాడుకోవచ్చని నమ్మబలికింది. ఇలా ఒక్కో కార్డుకు రూ.100 వసూలు చేస్తున్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఏ వైద్యశాలకు వెళ్లినా ఓపీలో రాయితీ ఇస్తారని చెబుతుండడంతో పేద, మధ్య తరగతి ప్రజలు దీనికి ఆకర్షితులయ్యారు. వారం రోజుల నుంచి దివిసీమ కేంద్రంగా ఈ సంస్థ ప్రతినిధులు కార్యకలాపాలు సాగిస్తున్నారు.

దోపిడీ ఇలా..

దళిత వాడలు, పేదలు ఉండే కాలనీలను టార్గెట్ చేసుకుని ముందు రోజు మైక్‌లో ప్రచారం చేస్తారు. తరువాత రోజు ఫొటో, ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ,, రేషన్‌కార్డు తీసుకురమ్మని చెప్పి రూ.100 తీసుకుని రశీదు ఇస్తారు. రెండోరోజు కార్డు ఇస్తున్నారు. వీరిచ్చే కార్డులో వ్యక్తిగత వివరాలు మినహా, వైద్యసేవల్లో రాయితీ ఇచ్చే వైద్యశాలల వివరాలు ఉండవు. ఈ విషయాన్ని కొంతమంది ప్రశ్నిస్తే పంచాయితీల వద్ద జాబితా ఉంచుతామని చెప్పి అక్కడ నుంచి తప్పించుకుంటారు. ఇలా గత వారం రోజుల నుంచి చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, అవనిగడ్డ, కోడూరు మండలాల్లో వీరి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. రోజుకు 600 నుంచి 1000 వరకూ కార్డులు ఇస్తున్నారు.

వైద్యశాలలకు వెళ్తే నిరాశే

కాగా, వీరిచ్చే కార్డులు తీసుకుని కొంతమంది స్థానిక వైద్యశాలలకు వెళ్లగా వారికి నిరాశ ఎదురైంది. తామెవరితోనూ రాయితీ సేవల ఒప్పందాలు కుదుర్చుకోలేదని డాక్టర్లు చెప్పడంతో వారంతా వెనుతిరిగి వస్తున్నారు. కాగా, తొలుత వీరి కార్యకలాపాలు తెలుసుకున్న స్థానిక విలేకరులు కార్డులో ఉన్న నెంబర్‌కు ఫోన్‌చేయగా పొంతన లేని సమాధానం చెప్పారు. ఆ తర్వాత మళ్లీ లంకమ్మ మాన్యంలో కార్డులిస్తున్న విషయం తెలుసుకున్న స్థానిక విలేకరులు అక్కడికెళ్లి ప్రశ్నించగా, తమకు అనుమతులున్నాయని ముందు బుకాయించగా.. ఆ తర్వాత అక్కడ నుంచి పలాయనమయ్యారు. ఇలాంటి వారిని నమ్మి మోసపోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

విభజన చట్టం ఓ పనికిమాలిన చట్టం

- చంద్రబాబు ప్రతిపక్షంతో కలసి పనిచేయనందునే కేంద్రంపై ఒత్తిడి పెరగలేదు
- ఆంధ్ర మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ఒక దిక్కుమాలిన, పనికిరాని చట్టమని ఆంధ్ర మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు విభజన చట్టం హామీలు, అమలు విషయంలో ప్రతిపక్ష పార్టీతో కలసి పనిచేయక పోవటం వల్లనే కేంద్రంపై ఒత్తిడి పెరుగలేదన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్(ఏపీసీఎల్ఏ) ఆధ్వర్యంలో 'ఏపీ విభజన చట్టం హామీలు–అమలు' అనే అంశంపై శుక్రవారం సమావేశం జరిగింది. ఇందులో చలసాని మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ఏడెనిమిది నెలలపాటు పూర్ణకుంభం గుర్తుతో కాకుండా దొంగ గుర్తు(కలశం)తో పాలన సాగించిందని విమర్శించారు. తెలంగాణలో నా ప్రజలు అనే రీతిలో పాలన సాగుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో నా కులం అనే రీతిలో పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. విభజన చట్టం వల్ల ఏపీకి రైల్వేజోన్, విద్యుత్, పరిశ్రమలు తదితర అన్ని రంగాల్లో పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. ఏపీ విషయంలో కేంద్రప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా అది ముగిసిపోయిన చాప్టర్ అని చెప్పటం దుర్మార్గమన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా, నిర్లిప్తంగా వ్యవహరించిందన్నారు. ఇంతవరకు ఐదు కేంద్ర బడ్జెట్‌లు జరిగినా రాష్ట్రసర్కారు మేల్కొనలేదన్నారు. చంద్రబాబు ఇప్పుడు రాజీనామాల డ్రామా ఆడుతున్నారన్నారు. విభజన చట్టం విషయంలో న్యాయవాదులు ముందుకొచ్చి పోరాటం చేయాలని కోరారు. ఏపీసీఎల్ఏ అధ్యక్షుడు పొత్తూరి సురేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీల రాజీనామాతో హోదా తథ్యం

- రాజకీయాలకు అతీతంగా పోరాడాల్సిన సమయమిదే
- 25 మంది ఎంపీల రాజీనామా కోసం ప్రజలు ఉద్యమించాలి
- అధికార కేంద్రీకరణ రాష్ట్రానికి మంచిది కాదు
- హైకోర్టు కర్నూలులో పెట్టాల్సిందే
- మీడియా సమావేశంలో ప్రముఖులు


సమావేశంలో మాట్లాడుతున్న ఐవైఆర్ కృష్ణారావు చిత్రంలో వి.లక్ష్మణరెడ్డి, పి. లక్ష్మణరెడ్డి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ప్రజలు ఉద్యమిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులంతా రాజీనామాలు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని గుక్కతిప్పుకోకుండా చేయాలని ప్రముఖులు పిలుపిచ్చారు. 'ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది పార్లమెంటు సభ్యులు రాజకీయాలకు అతీతంగా రాజీనామా చేస్తే దేశవ్యాప్తంగా సంచలనమవుతుంది. తీవ్రస్థాయిలో ఒత్తిడి పెరగడంవల్ల కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తప్పకుండా ప్రత్యేక హోదా ఇస్తుంది' అని ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన, అధికార వికేంద్రీకరణ ప్రాధాన్యాలపై జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డు జడ్జి పి.లక్ష్మణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఐవైఆర్ కృష్ణారావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అభివృద్ధి కేంద్రీకరణకు స్వస్తి చెప్పి అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. కోస్తాంధ్రలో రాజధాని ఏర్పాటు చేసినందున శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలన్నారు. తమకు ఏ రాజకీయ పక్షంతోనూ సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.

ప్రత్యేక హోదాకు చట్ట సవరణ అవసరంలేదు: జస్టిస్ లక్ష్మణరెడ్డి

ఏపీకి అయిదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని నాటి ప్రధాని రాజ్యసభలో ప్రకటన చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. గతంలో పలు రాష్ట్రాలకు కేబినెట్ తీర్మానాలతోనే ప్రత్యేక హోదా ఇచ్చారు. అందువల్ల ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడానికి చట్ట సవరణ అవసరం లేదు. రాయలసీమలోని నాలుగు, ఉత్తరాంధ్రలోని మూడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు అన్ని విధాలా వెనుకబడి ఉన్నాయి. వీటికైనా స్పెషల్ స్టేటస్ ఇచ్చి అభివృద్ధికి కేంద్రం సహకరించాలి.

అభివృద్ధి కేంద్రీకరణ సరికాదు: ఐవైఆర్ కృష్ణారావు

గత నాలుగేళ్లుగా అభివృద్ధినంతా ఒకే చోట కేంద్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదు. గుంటూరు జిల్లాలో రాజధాని పెట్టినందున కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసి తీరాల్సిందే. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు కోసం ఆ ప్రాంత న్యాయవాదులు చేస్తున్న ఉద్యమాన్ని పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నాం. దేశంలోని తొమ్మిది రాష్ట్రాల్లో హైకోర్టు ఒకచోట, రాజధాని మరో చోట ఉన్నాయి.

కొత్తవి అడగడంలేదు: వి.లక్ష్మణరెడ్డి

పార్లమెంటులో ప్రధానమంత్రి ప్రకటించిన హామీలు, చట్టంలోని అంశాలు అమలు చేయాలని మాత్రమే మనం కోరుతున్నాం. కొత్తవి ఏమీ కోరడంలేదు. ప్రత్యేక హోదాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా తన వైఖరిని ప్రకటించాలి. ప్రత్యేక హోదా కోసం జరుగుతున్న ఉద్యమాలన్నింటినీ బలపరచాలని మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రత్యేక హోదా కోసం పోరాడే రాజకీయ పార్టీలకు జన చైతన్య వేదిక మద్దతు ఉంటుంది.

పోటెత్తిన మత్స్యకారుల నిరసన

- గుంటూరు జిల్లా నిజాంపట్నంలో భారీ ర్యాలీ
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- హక్కులు సాధించే వరకు పోరాడుతాం : మోపిదేవి


నిజాంపట్నంలో మత్స్యకారుల ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ బాపట్ల పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణారావు

రేపల్లె: మత్స్యకారులను ఎస్టీల్లో చేరుస్తామని చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నంలో మత్స్యకారుల నిరసన పోటెత్తింది. ప్రభుత్వ హామీ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా శనివారం మత్స్యకారులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇందులో మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గళం వినిపించారు. ర్యాలీ దీక్షా శిబిరం నుంచి ప్రారంభమై గాంధీ బొమ్మ సెంటర్, మొగదారమ్మ అమ్మవారి దేవాలయం, మెయిన్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన నినాదాలు మిన్నంటాయి.


పోరాటానికి సిద్ధం : మోపిదేవి

ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ బాపట్ల పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ, భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం పోరాడేందుకు మత్స్యకారులు సిద్ధంగా ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీని గ్రామ గ్రామాన ప్రచారం చేసిన టీడీపీలోని మత్స్యకార నేతలు నేడు ఆ హామీ అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. పాలకుల ప్రలోభాలకు లొంగి, జాతికి అన్యాయం చేస్తే చరిత్రలో ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి హరనాథ్‌బాబు, మత్స్యకారం సంఘం నేతలు మోపిదేవి శివనాగబాబు, కేవీఆర్, కన్నా శ్రీనివాసరావు, మోపిదేవి శ్రీనివాసరావు, కొప్పనాతి నాగబాబు మార్కండేయులు, సోములు, కొక్కిలిగడ్డ సాంబశివరావు, చెన్ను లక్ష్మణరావు(ఎల్‌జి), ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు నర్రా సుబ్బయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే పదవీత్యాగం

నాటకాలు టీడీపీకి అలవాటు

- వైఎస్సార్‌సీపీ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల: రాష్ట్రంలో ప్రతి పౌరుడి ప్రయోజనాన్ని కాపాడాలంటే అది ప్రత్యేక హోదా ద్వారానే సాధ్యమని వైఎస్సార్‌సీపీ విప్, పార్టీ మాచెర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. తమ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించే విధంగా ప్రతి ఒక్కరూ ఆ దిశగా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా మాచర్లలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాలే తమ పార్టీకి ముఖ్యమని.. ఆ దిశగానే తమ అధినేత ఎంపీలతో రాజీనామా చేయించి ప్రత్యేక హోదా కోసం పోరాటానికి సిద్ధమవుతున్నారన్నారు. దీనిని సహించలేక అధికార పార్టీ నేతలు జగన్‌పై విమర్శలతో కాలం గడుపుతున్నారన్నారు. తమకు విమర్శలతో పనిలేదని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే ఏకైక లక్ష్యమని పిన్నెల్లి తెలిపారు. రోజుకో మాటతో కాలం గడుపుతూ సీఎం చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టేందుకు నానా తంటాలు పడుతున్నారని, ప్రజలు దీనిని గమనించాలన్నారు. చంద్రబాబు తీరును ఎండగట్టేందుకే జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక హోదా కోసం ఎంపీలతో రాజీనామాలు చేయించి పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. ఇందుకు అన్ని వర్గాల వారు సహాయ సహకారాలందించాలని ఎమ్మెల్యే పీఆర్కే కోరారు.

పర్యాటక ప్రాంతాలకు మరిన్ని హంగులు

- విశాఖలో హోటల్స్, రిసార్ట్స్‌కు అనుమతి
- సీఎం చంద్రబాబు వెల్లడి



సాక్షి, అమరావతి: యాత్రికులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాలను మరిన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకం, సాంస్కృతిక, వారసత్వ బోర్డు సంచాలకులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హోటల్ గదుల సంఖ్య పెరిగితే పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం ఒక్క విశాఖపట్నంలోనే వచ్చే ఐదేళ్లకు 25,000 హోటల్ గదులు అవసరమవుతాయని అంచనా వేస్తుండగా ప్రస్తుతం 2,500 గదులు కూడా లేవన్నారు. మధురవాడలో రాడిసన్ హోటల్, రిసార్ట్స్ 250 గదులను, తొట్లకొండలో వైశాలి హైడ్రో ప్రాజెక్ట్స్ 225 గదులను నిర్మించనుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖమంత్రి భూమా అఖిలప్రియతో పాటు పర్యాటక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా శుక్రవారం ఎస్టోనియా దేశ ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు పెంచే విధంగా రిలయన్స్ జియో, ఎస్టోనియాతో కలిసి త్వరలో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలిపారు.

సీఎంను కలిసిన సుభాష్‌చంద్ర

అగ్రిగోల్డ్ ఆస్తులను టేకోవర్ చేసేందుకు ముందుకొచ్చిన ఎస్సెల్ గ్రూపు అధినేత సుభాష్ చంద్ర శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చర్చలు జరిపారు. అగ్రిగోల్డ్ ఆస్తులను టేకోవర్ చేసుకునేందుకు ఆయన సంస్థ కోర్టు ద్వారా ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఆయన సీఎంను కలిశారు.

19 నుంచి అగ్రిగోల్డ్ బాధితుల రిలే దీక్షలు

కొరిటెపాడు(గుంటూరు): అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.4 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19, 20, 21 తేదీల్లో అన్ని మండల కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు వెల్లడించారు. గుంటూరు మల్లయ్య లింగం భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచేందుకు చేపట్టిన ఈ దీక్షలలో అగ్రిగోల్డ్ బాధితులంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

చంద్రబాబు హయాంలో ఉద్యోగాలు కలే

వైఎస్సార్‌సీపీ ఎంఎల్‌సీ వెన్నపూస గోపాలరెడ్డి



విజయవాడ సిటీ: చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండదని, అలాగే యువతకు కొత్త ఉద్యోగాలు వస్తాయనేది కూడా కలేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సీ వెన్నపూస గోపాలరెడ్డి అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించుకోకపోతే రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తుందన్నారు. విజయవాడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంఎల్‌సీ గోపాలరెడ్డి శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక హోదా కోసం తమ ఎంపీలు రాజీనామా చేస్తారని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన ప్రకటనతో పోరాటం మరింత ఉధృతమైందన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ పోరాటంలో కలిసి రావాలని కోరారు. ప్రత్యేక హోదా 15 సంవత్సరాలు కావాలని చెప్పిన చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీ కోసం ఎందుకు ఒప్పుకున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గుంటూరు ఆసుపత్రిలో ఎలుకలు కరవడం వల్ల శిశువు మృతి చెందినా...సెల్‌ఫోన్ టార్చ్ వెలుగులో ఆపరేషన్లు జరిగినా అది చంద్రబాబు పాలనలోనే సాధ్యమన్నారు. ఉద్యోగులకు 10 పీఆర్‌సీ బకాయిలు ఇంకా చెల్లించలేదని, 11 పీఆర్‌సీని ఏడాదిలోగా వేయాల్సి ఉన్నా... చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు.

ఎస్పీసీ ప్రాముఖ్యతను తెలియజేయండి

పోలీసులకు ఏఎస్పీ రాష్ట్ర నోడల్ అధికారి ఐజి ఎన్.సంజయ్ సూచన



మాట్లాడుతున్న ఐజి ఎన్.సంజయ్

గుంటూరు: స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ (ఎస్పీసీ)ల ద్వారా ప్రజలకు మరింతగా చేరువ కావాలనే లక్ష్యాన్ని గుర్తించి ఆ మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఎస్పీసీ రాష్ట్ర నోడల్ అధికారి ఐజి ఎన్.సంజయ్ సూచించారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మాస్టర్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి విజయవాడ కమిషనరేట్, గుంటూరు రూరల్, అర్బన్, ప్రకాశం జిల్లాల నుంచి వాలంటరీ పోలీస్ ఆఫీసర్లు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐజి సంజయ్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఐదుగురిని ఎంపిక చేసి వారికి ఢిల్లీలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారని చెప్పారు. వారి ద్వారా రాష్ట్రంలోని 18 పోలీస్ యూనిట్లలో వున్న వాలంటరీ ట్రైనర్స్‌కి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గుంటూరు రూరల్ జిల్లా క్రైమ్స్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కృష్ణకిషోర్‌రెడ్డి 'బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్'లో అవార్డును దక్కించుకోవడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ డీఎస్పీ కృష్ణకిషోర్‌రెడ్డి (గుంటూరు రూరల్), రిటైర్డ్ డీఎస్పీ మధుసూదనరావు, డీఈవో ఆర్‌ఎస్ గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు

కుళ్లిన మాంసంతో బిర్యానీ

- మంగళగిరిలోని పలు హోటళ్లలో దారుణం
- అధికారుల తనిఖీల్లో వెల్లడైన వాస్తవాలు


తనిఖీల్లో బయటపడ్డ కుళ్లిన మటన్, చికెన్‌ను చూపుతున్న ప్రకాష్‌నాయుడు తదితరులు

తాడేపల్లిరూరల్(మంగళగిరి): ఎప్పుడో ఒకసారి తనిఖీచేసే అధికారుల తీరుతో కొన్ని హోటళ్ల యాజమాన్యాలు బరితెగిస్తున్నాయి.. కుళ్లిన మాంసంతో బిర్యానీ వండి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నాయి. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణ పరిధిలోని మాంసం దుకాణాలను, బిర్యానీ హోటళ్లను శుక్రవారం రాష్ట్ర మాంసం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సి.ప్రకాష్ నాయుడు, మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ హోటల్‌లో తనిఖీ చేసినా వారం రోజుల నుంచి 10 రోజుల వరకు నిల్వ చేసిన మాంసం, ఆహార పదార్థాలు బయటపడ్డాయి. ఒక్కో హోటల్‌లో అయితే ఫ్రిజ్ అడుగుభాగంలో పురుగులు కూడా దర్శనమిచ్చాయని తనిఖీల్లో పాల్గొన్న ఓ అధికారి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న స్టార్ దమ్ బిర్యానీ హోటల్ యాజమాన్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా కుళ్లి కంపు కొడుతున్న మటన్, చికెన్‌లతో బిర్యానీ వండుతున్నట్లుగా గుర్తించి, యాజమాన్యానికి రూ.15వేలు జరిమానా విధించారు. మరోచోట ఏ మాత్రం శుభ్రత పాటించని ఓ మాంసం దుకాణ యజమానికి రూ.10 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌నాయుడు మాట్లాడుతూ ఆహార పదార్థాలను నిల్వ ఉంచి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్ యజమానులపై స్థానిక అధికారులు నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.నాగేశ్వరరావు, పశుసంవర్థక శాఖ ఏడీ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధం

- బీజేపీ నేతలకు 'గంటా' సవాల్
- కేంద్రం ఇచ్చిన నిధులపై శ్వేతపత్రమిచ్చే యోచన
- ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామన్న మాటకు మోదీ కట్టుబడాలి



సాక్షి, అమరావతి: కేంద్రమిచ్చిన నిధులపై బీజేపీ నేతలతో ఎక్కడయినా, ఎప్పుడయినా చర్చకు సిద్ధమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. ఇప్పటి వరకూ రాష్ట్రానికి కేంద్రమిచ్చిన నిధులపై శ్వేతపత్రమిచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. సచివాలయంలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ కుటుంబరావుతో కలిసి శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి ఎన్నికల బహిరంగ సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న ప్రధాని నరేంద్రమోది ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీకి ప్రధాన మంత్రి కట్టుబడి ఉండాలని కోరారు. ఏడు కేంద్ర విద్యా సంస్థలకు గాను అయిదు మాత్రమే ప్రారంభం కాగా అవికూడా సొంత భవనాల్లో జరగడంలేదన్నారు. కర్నూలుకు కేటాయించిన ఐఐఐటీ తరగతులు తమిళనాడులోని కాంచీపురంలో నిర్వహిస్తున్నారన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్శిటీకి ఇంత వరకూ కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలపలేదన్నారు. ఏడు విద్యా సంస్థలకు 2015–16లో రూ.103 కోట్లు, 2016–17లో రూ.158 కోట్లు, 2017–18లో రూ.260 కోట్లు, రాబోయే 2018–19 బడ్జెట్ లో రూ.245 కోట్లు మాత్రమే కేటాయించారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం 2,401 ఎకరాలు కేటాయించిందని, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.72 కోట్లు వెచ్చించిందన్నారు. ఏపీకి ఎయిర్ పోర్టు, దూరదర్శన్, పాస్ పోర్టు కేంద్రాలు ఇచ్చినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారని, అవి ఏమైనా ప్రత్యేకంగా ఇచ్చినట్లా అన్నారు. తామేమీ అదనంగా కోరడంలేదని, పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామన్నారు.

హరిబాబు పాత లెక్కలే వల్లెవేశారు

బీజేపీ ఎంపీ హరిబాబు ఢిల్లీలో మరోసారి పాత లెక్కలనే వల్లివేశారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ కుటుంబరావు ఎద్దేవా చేశారు. నిధులు అదిగో ఇదిగో అంటూ కాలాయాపన చేస్తూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం చివరి బడ్జెట్ లోనూ రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై స్పందించలేదన్నారు. యూసీలు ఇవ్వడంలేదని అనడం సరికాదన్నారు. దేశంలో యూసీలు అందజేయడంలో ముందున్న మూడు రాష్ట్రాల్లో ఏపీ ఒక్కటన్నారు.

19న ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సుంకర పద్మశ్రీ

నూజివీడు: రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలని కోరుతూ ఈనెల 19న నూజివీడులోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 2గంటలకు పీసీసీ ఆధ్వర్యంలో ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష నిర్వహిస్తున్నట్లు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ తెలిపారు. ఈ దీక్షలో పీసీసీ అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి పాల్గొని ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అన్యాయాన్ని తెలియజేస్తారన్నారు. కృష్ణా జిల్లా నూజివీడులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేశానని, వెయ్యి రూపాయల నోటు రద్దు చేయమని లేఖ రాశానని చెప్పుకునే సీఎం చంద్రబాబు రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఎందుకు తీసుకురాలేకపోతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామని తిరుపతి వెంకన్న స్వామి పాదాల సాక్షిగా హామీ ఇచ్చిన ప్రస్తుత సీఎం చంద్రబాబు, ప్రధాని నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఘోరంగా మోసం చేశారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ మార్చి 2న జాతీయ రహదారుల దిగ్బంధం, మార్చి 6, 7తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా, 8న పార్లమెంట్ ముట్టడి నిర్వహిస్తామన్నారు.

ఏఎన్‌యూ దూరవిద్య పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్, ఎంఏ సోషియాలజీ కోర్సుల పరీక్షా ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలను www.anucde.info వెబ్‌సైట్‌లో పొందవచ్చని ఆ పరీక్షల విభాగం డిప్యూటీ రిజిస్ట్రార్ జాన్సన్ తెలిపారు. అభ్యర్థులు రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.960 చొప్పున మార్చి 1 లోగా చెల్లించాలని, దరఖాస్తులను మార్చి 5వ తేదీలోగా ఏఎన్‌యూ దూరవిద్యా కేంద్రంలోని పరీక్షల కో–ఆర్డినేటర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

కనకదుర్గ ఫ్లై ఓవర్‌కు రూ.10 కోట్లు

సాక్షి, అమరావతి: విజయవాడ నగరంలో భవానీపురం నుంచి కనకదుర్గ వారధి వరకు నిర్మించే ఎలివేటెడ్ ఫ్లై ఓవర్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పనుల వేగవంతం చేయడానికి, కాంట్రాక్టు తీసుకున్న సంస్థకు బిల్లులు మంజూరైన తర్వాత ఈ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వానికి చెల్లించే నిబంధన మేరకు ఈ నిధులు మంజూరు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

గుంటూరు రమేష్ ఆస్పత్రికి అవార్డు

సాక్షి, అమరావతి: రమేష్ హాస్పిటల్స్ మరో ప్రతిష్టాత్మకమైన అవార్డును కైవసం చేసుకుంది. రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరించే హాస్పిటల్స్ విభాగంలో గుంటూరులోని రమేష్ ఆస్పత్రిని అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ ఇండియా ఎంపిక చేసింది. శుక్రవారం కేరళలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కె.కె.శైలజ చేతుల మీదుగా రమేష్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పొట్లూరి గోపాలకృష్ణ, డాక్టర్ రాయపాటి మమత ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు రావడంపై రమేష్ హాస్పిటల్స్ ఎంపీ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు హర్షం వ్యక్తం చేశారు.

జాప్యం చేయకుండా బిల్లులు చెల్లించండి

గృహ నిర్మాణ సమీక్షలో మంత్రి కాలవ శ్రీనివాసులు

సాక్షి, అమరావతి: పూర్తయిన ఇళ్లకు జాప్యం చేయకుండా బిల్లులు చెల్లించాలని గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. జూన్ 8 నాటికి 5 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్లతో సచివాలయంలో శుక్రవారం మంత్రి సమీక్షించారు. 2016–17లో మంజూరు చేసిన ఇళ్లను ఏప్రిల్ నాటికి, 2017–18లో మంజూరైన ఇళ్లంటినీ జూన్‌లోగా పూర్తి చేస్తే లక్ష్యం చేరుకోవచ్చన్నారు. రాష్ట్రంలో ఇంకా ఇళ్లు కావాలని దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో ఇంటింటా తనిఖీ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గృహనిర్మాణ సంస్థ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ కాంతిలాల్ దండే మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 1.50 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసినట్లు తెలిపారు. సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ సీఈ మల్లికార్జున్, ఎస్‌ఈలు శ్రీరాములు, వెంకటరెడ్డి, జీఎంలు సాయినాథ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో బౌద్ధ విహారం ఏర్పాటు!

మంత్రి భూమా అఖిలప్రియ

సాక్షి, అమరావతి: విజయవాడలో బౌద్ధ విహారం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ తెలిపారు. శుక్రవారం వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో మంత్రి అఖిలప్రియతో బౌద్ధ గురువు ధమ్మధజ భంతేజీ, విజయవాడ బుద్ధ విహార ప్రతినిధి గోళ్ల నారాయణరావు తదితరులు సమావేశమయ్యారు. బౌద్ధ ధర్మాన్ని విస్తరించడానికి బుద్ధ విహారం ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని వారు మంత్రిని కోరారు. అనంతరం బుద్ధుడి బోధనలతో కూడిన సద్ధర్మ ఉపోస్త క్యాలండర్‌ను అఖిలప్రియ ఆవిష్కరించారు. కాగా, హైదరాబాద్‌లోని హోటల్ మారియట్‌లో జూన్ 28 నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టూరిజం కాంక్లేవ్–2018 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని మంత్రి అఖిలప్రియను నిర్వాహకులు ఆహ్వానించారు.

అత్తను హతమార్చిన అల్లుడు

భార్యను తనవద్దకు రానీయడం లేదని ఘాతుకం


బసవమ్మ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు, స్థానికులు

నిజాంపట్నం (రేపల్లె): అత్తపై అల్లుడు దాడి చేసి హతమార్చిన సంఘటన గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలం సంజీవనగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం, కొత్తపాలెం పంచాయతీ కొత్తూరుకు చెందిన కొక్కిలిగడ్డ వెంకట బసవమ్మ (60) కుమార్తె వెంకట నాగేశ్వరికి, అదే గ్రామానికి చెందిన వాటుపల్లి వెంకటకృష్ణకు 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. నాగేశ్వరి, వెంకటకృష్ణల మధ్య తరచూ వివాదాలు జరగడం, పెద్దమనుషులు సర్దిచెప్పి కాపురానికి పంపించడం జరుగుతుండేది. 15 రోజుల క్రితం వెంకటనాగేశ్వరి భర్తతో వివాదం రావడంతో పుట్టింటికి వచ్చి తల్లి వెంకట బసవమ్మ దగ్గర ఉంటోంది. వెంకట బసవమ్మ కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటోంది. అయితే వెంకటకృష్ణ తన భార్యను తన వద్దకు రానీయకుండా అత్త అడ్డుపడుతోందని భావించి అత్తపై కక్ష పెంచుకున్నాడు. బసవమ్మ శుక్రవారం సంజీవనగర్‌లో నిర్మాణం జరుగుతున్న తుపాను షెల్టర్ భవనం వద్ద కూలిపనులకు వెళ్లింది. మరో ఆరుగురు కూలీలతో పాటు అక్కడ పనిచేస్తుండగా అల్లుడు వెంకటకృష్ణ అక్కడకు వెళ్లి అకస్మాత్తుగా మారణాయుధంతో దాడిచేసి బసవమ్మను హతమార్చాడు. బసవమ్మకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని రేపల్లె సీఐ పెంచలరెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెట్టుబడుల సదస్సుపై చర్చాగోష్టులు

ఈనెల 24, 25, 26 తేదీల్లో నిర్వహణ

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో నిర్వహించనున్న 'ప్రపంచ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులు ఎవరి కోసం? ఎందుకోసం?' పేరిట ఈనెల 24, 25, 26 తేదీల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించనున్నట్టు ఇప్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో ప్రపంచ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులు నిర్వహించి సాధించిందేంటో తెలపాలన్నారు. గత రెండు సమ్మిట్స్‌లో 881 సంస్థలతో రూ.11.11 లక్షల కోట్ల మేర ఒప్పందాలు జరిగాయని, అందులో 130 సంస్థలు తమ కార్యకలాపాలు ప్రారంభించాయని, తద్వారా ఇప్పటికే 1.52 లక్షల మందికి ఉపాధి కల్పించామని గొప్పలు చెప్పడం కన్నా.. ఒప్పందాల అమలు క్రమంలో ఎంతమంది ఉద్యోగాలు పొందారో గణాంకాలు చూస్తే డొల్లతనం బయటపడుతుందన్నారు.

ఉరవకొండ సీఎల్‌డీఐ బరిలో మూడు సంస్థలు

సాక్షి, అమరావతి: అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో చేపట్టనున్న సామాజిక ఎత్తిపోతల సూక్ష్మనీటిపారుదల పథకానికి (సీఎల్‌డీఐ) సంబంధించి నిర్వహించిన టెండర్లలో మూడు సంస్థలు పోటీపడుతున్నాయి. నియోజకవర్గ పరిధిలో 1.69 టీఎంసీలతో 20,201.4 హెక్టార్లకు రూ. 805.77 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) పద్ధతిలో నీటిని అందించేందుకు డిసెంబర్ 22న టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారు. దీనికి జలవనరుల శాఖ అధికారులు శుక్రవారం టెక్నికల్ బిడ్‌ను తెరిచారు. ఎన్‌సీసీ (నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ), ఎంఈఐఎల్ (మేఘ ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్), హెచ్‌ఈఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు పోటీపడుతూ షెడ్యూళ్లను దాఖలు చేశాయి. మూడు సంస్థలు దాఖలు చేసిన షెడ్యూళ్లను పరిశీలిస్తున్నామని హంద్రీ–నీవా ఎస్‌ఈ రామకృష్ణారెడ్డి 'సాక్షి'కి చెప్పారు. తక్కువ ధరలకు కోట్ చేస్తూ షెడ్యూలు దాఖలు చేసిన సంస్థను ఎల్–1గా పరిగణించి సీవోటీ(కమిషనరేట్ ఆఫ్ టెండర్స్)కు పంపుతామని, వారి అనుమతితో టెండర్లను ఖరారు చేస్తామని తెలిపారు.

ఎన్ఐపీహెచ్ఎంలో 11 ఖాళీలు

హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం).. 11 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇది కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందింది. **పోస్టు-ఖాళీలు:** సీనియర్ కన్సల్టెంట్-1 ; సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)-7 ; జూనియర్ రీసెర్చ్ ఫెలో-4. **విభాగాలు:** ప్లాంట్ హెల్త్ ఇంజనీరింగ్, ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్, ప్లాంట్ బయోసెక్యూరిటీ, పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్. **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను బట్టి, బ్యాచిలర్ డిగ్రీ/ మాస్టర్స్ డిగ్రీ. అలాగే నిబంధనల మేర ఉద్యోగానుభవం తదితర అర్హతలుండాలి. **వయసు:** సీనియర్ కన్సల్టెంట్.. 65 ఏళ్లు ; జూనియర్ రీసెర్చ్ ఫెలో.. పురుషులకు 30 ఏళ్లు, మహిళలకు 35 ఏళ్లు ; మిగిలిన పోస్టులకు పురుషులకు 35 ఏళ్లు, మహిళలకు 40 ఏళ్లు మించకూడదు. **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్‌లో చూపిన దరఖాస్తు నమూనాలో వివరాలు పంపి నేరుగా వాకిన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలి.
ఎంపిక: వాకిన్ ఇంటర్వ్యూ. **వాకిన్ ఇంటర్వ్యూ తేదీ:** పోస్టు, విభాగాలను బట్టి ఫిబ్రవరి 26, 27, 28, 2018.
వెబ్‌సైట్: niphm.gov.in



మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబర్-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

హయ్యర్ ఎడ్యుకేషన్

డిస్టెన్స్, ఆన్‌లైన్..

అర్హతల పెంపునకు ప్రత్యామ్నాయ మార్గాలు



వ్యక్తిగత, ఆర్థిక కారణాలతో రెగ్యులర్ విధానంలో ఉన్నతవిద్యా కోర్సుల్లో చేరలేకపోయిన వారికి చక్కటి మార్గం.. డిస్టెన్స్ ఎడ్యుకేషన్. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌తోపాటు స్వయం, ఎన్‌పీటీఈఎల్, మూక్స్ వంటి ఆన్‌లైన్ లెర్నింగ్ మార్గాలపైనా విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం వివిధ విశ్వవిద్యాలయాలు దూరవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు ప్రకటనలు విడుదల చేస్తున్న నేపథ్యంలో.. దూర విద్య తీరుతెన్నులతోపాటు ఆన్‌లైన్ లెర్నింగ్ గురించి తెలుసుకుందాం...


డిస్టెన్స్ ఎడ్యుకేషన్

రెగ్యులర్ విధానంలో ఉన్నత విద్య కోసం కాలేజీకి వెళ్లలేని వారి ఆదరణ పొందుతున్న అభ్యసన విధానం.. డిస్టెన్స్ ఎడ్యుకేషన్. అందుకే ప్రస్తుతం ప్రతి యూనివర్సిటీలోనూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విభాగాలున్నాయి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులు సైతం అందుబాటులోకి వస్తున్నాయి. కాంటాక్ట్ క్లాస్‌లకు హాజరవడం.. వార్షిక పరీక్షలు రాసి ఉత్తీర్ణులై సర్టిఫికెట్ అందుకోవడం.. స్థూలంగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్వరూపం.

అన్ని యూనివర్సిటీల్లో..

దాదాపు అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ రెగ్యులర్ కోర్సులతోపాటు బ్యాచిలర్ , మాస్టర్ కోర్సులే కాకుండా ఎంబీఏ, పీజీడీఎం తదితర మేనేజ్ మెంట్ కోర్సులు సైతం దూరవిద్య విధానంలో అందుబాటులో ఉన్నాయి. వీటిలో చేరిన వారికి ముందుగా సెల్ఫ్ స్టడీ మెటీరియల్ అందించడం, కోర్సు స్వరూపాన్ని బట్టి 25 శాతం మార్కుల మేరకు ఇంటర్నల్ అసైన్‌మెంట్లు, 75 శాతం మార్కులకు వార్షిక పరీక్షలు నిర్వహించడమనే విధానం అమలవుతోంది.

కాంటాక్ట్ క్లాసులు



దూరవిద్య విధానంలో చేరిన విద్యార్థులకు ఏటా కొన్ని రోజులపాటు కాంటాక్ట్ క్లాసులు జరుగుతాయి. యూనివర్సిటీల ప్రొఫెసర్లు, లెక్చరర్లు సబ్జెక్టులను బోధిస్తారు. ఈ క్లాస్‌ల వ్యవధి 12-30 రోజులుంటుంది. చాలామందికి ఈ కొద్ది రోజులు కూడా తరగతులకు హాజరుకాలేని పరిస్థితి. దీంతో విద్యార్థులు సందేహాలను నేరుగా నివృత్తి చేసుకునే అవకాశం లభించదు. నిర్దిష్ట హాజరు శాతం తప్పనిసరి అని పేర్కొంటున్నప్పటికీ.. ఆశించిన ఫలితం రావడం లేదు.

నిబంధనలు కఠినంగా...

దూరవిద్యలో కాంటాక్ట్ క్లాసులు, అసైన్‌మెంట్లు, పరీక్షలు తదితరాలపై వస్తున్న విమర్శలను పరిగణనలోకి తీసుకున్న యూజీసీ.. నిబంధనలను కఠినతరం చేస్తోంది. ప్రతి యూనివర్సిటీ వర్చువల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని.. అలాగే విద్యార్థులు 'స్వయం', మూక్స్ ద్వారా ఆన్‌లైన్ పాఠాలు వినాలనే నిబంధనలను రూపొందిస్తోంది. ఇప్పటికే వివిధ యూనివర్సిటీలు ఆన్‌లైన్‌లో మెటీరియల్‌ను అందుబాటులో ఉంచుతున్నప్పటికీ.. వాటిని ఉపయోగించుకుంటున్న వారి సంఖ్య 30 శాతంలోపే ఉంటోందని కేపీఎంజీ సంస్థ గతేడాది నిర్వహించిన సర్వేలో తేలింది.

కోర్సుల ఎంపికలో జాగ్రత్త

దూరవిద్యలోని కోర్సుల ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి. ముఖ్యంగా ప్రాక్టికల్ ఓరియెంటేషన్ ఉండే కోర్సుల్లో చేరకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని భవిష్యత్ పరంగా ఉపయుక్తమైన కోర్సును ఎంచుకోవాలంటున్నారు.

ఇగ్నో ముందంజ

డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కోర్సులు అందించడంలో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ-ఇగ్నో ముందంజలో ఉంది. ఇది అనేక డిగ్రీ, మాస్టర్స్, డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లు అందిస్తోంది. అలాగే ఆయా కోర్సుల్లో ఇంటర్నల్ అసైన్‌మెంట్స్‌లో ఉత్తీర్ణత వంటి కచ్చితమైన నిబంధనలు అమలు చేస్తోంది. ఇగ్నో చూపిన బాటలో ఇప్పుడిప్పుడే వివిధ కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ టు బి యూనివర్సిటీలు, రాష్ట్రాల స్థాయిలో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్న వర్సిటీలు పయనిస్తున్నాయి.

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్

ప్రస్తుత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో తరచు వినిపిస్తున్న మాట.. ఆన్ లెర్నింగ్ లేదా ఆన్‌లైన్ ఎడ్యుకేషన్. ఇప్పటికే మూక్స్, స్వయం, ఎన్‌పీటీఈఎల్ వంటి ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తోంది. రెగ్యులర్ లేదా డిస్టెన్స్ విధానంలో ఆయా కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఈ ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారా సబ్జెక్టు నిష్ణాతులు రూపొందించిన వీడియోలు వీక్షించడం ద్వారా నైపుణ్యాలు పెంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. దేశంలోని నాక్(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సెల్) గుర్తింపు ఉన్న యూనివర్సిటీలు ఆన్‌లైన్‌లో బ్యాచిలర్ డిగ్రీ, డిప్లొమా కోర్సులు అందించేలా కొత్త నిబంధనలకు రూపకల్పన జరుగుతోంది. కనీసం 15శాతం యూనివర్సిటీల్లో ఈ ఆన్‌లైన్ కోర్సులను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నట్లు కేంద్ర మానవ వనరుల మంత్రి ఇటీవల ప్రకటించారు. ఈ విధానంలో అభ్యసనం ఆన్‌లైన్లో జరుగుతుంది. కంప్యూటర్, ఇంటర్నెట్ ఉంటే చాలు... ఇంట్లోనే కూర్చొని కోరుకున్న కోర్సు పూర్తిచేసి డిగ్రీ సర్టిఫికెట్ పొందొచ్చు.

'స్వయం'తో అనుసంధానం

లైవ్ లెక్చర్స్, ప్రీ రికార్డెడ్ లెక్చర్స్ అందుబాటులో ఉండటం ఆన్‌లైన్ విధానం ప్రత్యేకత. నిర్దిష్ట సమయంలో సంబంధిత ప్రొఫెసర్ లేదా మెంటార్‌తో ఆన్‌లైన్లో లైవ్ చాట్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఆయా ఆన్‌లైన్ కోర్సులను స్వయం (స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్- లెర్నింగ్ ఫర్ యంగ్ ఆస్పైరింగ్ మైండ్స్), మూక్స్ వంటి వాటితో అనుసంధానం చేయనున్నారు. ఇందులో రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు... కోర్సు పూర్తయ్యాక నిర్వహించే సెల్ఫ్ అసైన్‌మెంట్ ఆన్‌లైన్ టెస్ట్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. అందులో పొందిన మార్కులు/క్రెడిట్స్‌ను తుది మార్కుల జాబితాలో కలుపుతారు. ఇలాంటి నిబంధనల కారణంగా అభ్యర్థులు కచ్చితంగా ఆయా సబ్జెక్టులపై అవగాహన పొందుతారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌లో విద్యార్థులు వర్చువల్ లెక్చర్స్ వినేందుకు కొన్ని సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి. వీటిలో ఇంటర్నెట్, ఏవీ టూల్స్, స్కైప్ ముఖ్యమైనవి. ప్రొఫెసర్లు, మెంటార్లను నేరుగా సంప్రదించేందుకు స్కైప్ ఎంతో ఉపయోగపడుతుంది.

తాజా ట్రెండ్స్

- కేపీఎంజీ సర్వే ప్రకారం- 2021 నాటికి 8 రెట్లు పెరగనున్న ఆన్‌లైన్ లెర్నింగ్ ఎడ్యుకేషన్ విధానం.
- డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. తర్వాతి స్థానాల్లో బీఈడీ, ఎంఈడీ తదితర కోర్సులున్నాయి.
- గతేడాది కోర్స్‌ఎరా ఆన్‌లైన్ లెర్నింగ్‌లో నమోదు చేసుకున్న భారత విద్యార్థుల సంఖ్య 13 లక్షలు.
- ఆలిండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్ఈ) నివేదిక ప్రకారం- ఉన్నతవిద్య నమోదులో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ వాటా 11.45 శాతం.
- యూనివర్సిటీల పరిధిలోని మొత్తం ఎన్‌రోల్‌మెంట్స్‌లో 57.6 శాతం డిస్టెన్స్ విధానంలో ఉండటం గమనార్హం.

భవిష్యత్తు కోసమే..

"దూరవిద్యకు ఆదరణ ఏటా పెరుగుతోంది. ఈ విధానంలో వివిధ కోర్సుల్లో చేరుతున్నవారు నైపుణ్యాలు పెంచుకునేందుకు స్వీయ అభ్యసనమే ఆధారమనే వాస్తవాన్ని గుర్తించి, దానికి అనుగుణంగా అడుగులేయాలి. విద్యార్థులకు మెరుగైన అభ్యసన వాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విధానంలో మార్పులు వస్తున్న మాట నిజమే. ఈ దిశగా మేము కూడా చర్యలు తీసుకుంటున్నాం.
– ప్రొఫెసర్ బి.మోహిని, డైరెక్టర్, ఎస్‌డీఈ, ఏయూ.

బులెటిన్ బోర్డ్ — ఉద్యోగాలు...

ఐఆర్‌డీఏఐలో 18 ఖాళీలు

హైదరాబాద్‌లోని నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ).. వివిధ విభాగాల్లోని 18 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** మేనేజర్-7 (ఎఫ్ అండ్ ఏ ఇన్వెస్ట్‌మెంట్స్-2+లైఫ్/నాన్ లైఫ్-3+ఐటీ-2); అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఏజీఎం)-8 (లైఫ్/నాన్ లైఫ్-4+ఐటీ-2+లీగల్-2); డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం)-2 (ఐటీ-1+ లీగల్-1); జనరల్ మేనేజర్ (జీఎం)-1 (యాక్చూరియల్).
- **వేతనం:** మేనేజర్-రూ.1,10,132; ఏజీఎం-రూ.1,43,530; డీజీఎం-1,89,152; జీఎం-రూ.2,17,794.
- **అర్హతలు:** సంబధిత పోస్టులు, విభాగాలను అనుసరించి గ్రాడ్యుయేషన్/ఏసీఏ/ఏఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/సీఎంఏ/సీఎఫ్ఏ/ఎల్ఎల్‌బీ/ఇంటెగ్రేటెడ్ ఎల్ఎల్‌బీ (ఐదేళ్ల)/ఐఏఐ ఫెలో/ఎంసీఏ/ఎంఈ/ఎంటెక్ (ఐటీ/సీఎస్). అలాగే నిబంధనల మేర ఉద్యోగానుభవం, కంప్యూటర్ అంశాలపై నైపుణ్యం తదితర అర్హతలుండాలి.
- **వయసు:** 2018, మార్చి 12 నాటికి మేనేజర్‌కు 45 ఏళ్లు; ఏజీఎం-50 ఏళ్లు; డీజీఎం, జీఎంకు 54 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** మార్చి 12, 2018.
- **వెబ్‌సైట్:** www.irdai.gov.in


ఎన్‌బీసీసీ (ఇండియా) లిమిటెడ్‌లో 145 ఖాళీలు

న్యూఢిల్లీలోని నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్‌బీసీసీ) ఇండియా లిమిటెడ్... వివిధ విభాగాల్లోని 145 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** జనరల్ మేనేజర్ (జీఎం)-2 (సివిల్); అడిషనల్ జనరల్ మేనేజర్ (ఏడీజీఎం)-7 (సివిల్-5+లా-1+ఫైనాన్స్-1); డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీవైజీఎం)-16 (సివిల్-10+ఫైనాన్స్-6); ప్రాజెక్ట్ మేనేజర్ (పీఎం)-16 (సివిల్); మేనేజర్-6 (ఫైనాన్స్-4+ఇన్వెస్టర్ రిలేషన్స్-1+ఆర్కిటెక్ట్ అండ్ ప్లానింగ్-1); డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (డీవైపీఎం)-25 (సివిల్-19+ఫైనాన్స్-5+ఆర్కిటెక్ట్ అండ్ ప్లానింగ్-1); సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ (ఎస్ఆర్‌పీఈ)-26 (సివిల్-20+ఎలక్ట్రికల్-4+ఐటీ-2); సీనియర్ ఎగ్జిక్యూటివ్-1 (ఆర్కిటెక్ట్ అండ్ ప్లానింగ్); అసిస్టెంట్ మేనేజర్ (ఏఎం)-11 (కంపెనీ సెక్రటరీ-2+ఫైనాన్స్-4+హెచ్ఆర్ఎం-4+ ఇన్వెస్టర్ రిలేషన్స్-1); మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎంటీ)-4 (ఫైనాన్స్); ఎగ్జిక్యూటివ్ (గ్రాఫిక్/క్రియేటివ్ డిజైనర్)-1; జూనియర్ ఇంజనీర్ (జేఈ)-26 (సివిల్-20+ఎలక్ట్రికల్-3+ఐటీ-2+మెకానికల్-1); సీనియర్ స్టెనోగ్రాఫర్-1; ఆఫీస్ అసిస్టెంట్ గ్రేడ్ (3)-3.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** వెబ్‌సైట్‌లో దరఖాస్తు స్వీకరణ ప్రారంభమైన రోజు నుంచి 30 రోజుల వరకు.
- **వెబ్‌సైట్:** www.nbccindia.com

Kerala tops in NITI Aayog's health index

Civils, Groups.. Current Affairs



INTERNATIONAL

Venezuela, Libya lose UN vote for third time
Venezuela and Libya have been suspended from voting in the UN General Assembly for the third time in three years because of millions of dollars in unpaid dues to the world body. According to Secretary-General Antonio Guterres 14 countries including Venezuela and Libya were in arrears. Venezuela must pay a minimum of USD 25,200,296 to restore its voting rights and Libya must pay at least USD 6,594,842. Venezuela is mired in an economic and political crisis and Libya has two rival governments, each backed by an array of militias.

NATIONAL

Bihar bans sale of loose cigarettes
The Bihar government has banned the sale of loose cigarettes in the state. Bihar is the 12th state in the country to enforce such a ban. District Magistrates and Superintendents of Police of concerned districts have been instructed to act as per the Tobacco Control Act under which anyone selling loose cigarettes would be liable for fine. According to a survey, eighty percent people use loose cigarettes. The Survey says, 54 percent adults in Bihar use tobacco products and 9 percent of them are smokers. Around 12 lakh tobacco-related deaths occur in the country every year.

Clean air for Delhi campaign launched to combat pollution
The Delhi government the Ministry of Environment & Forests (MoEF) jointly launched Clean Air Campaign on 11th February, which will continue for 2 weeks till February 23. The 70 teams have been constituted to fight against pollution. The Campaign will also include interactions with Non-Government Organisations (NGOs), civil society citizens, academic and R&D institutions.

Maharashtra records highest growth in mangrove cover in India
Maharashtra has reported the highest growth in mangrove cover, of 82 square kilometres, in the last two years in the country. 'The State of Forest Report 2017' published by the Forest Survey of India in Mumbai said the state's mangrove cover increased from 222 sq km to 304 sq km, registering an increase of 37% over the previous assessment in 2015.
According to the report, the mangrove cover in the country increased by 181 sq km during this period. Of this, 45 per cent was contributed by Maharashtra. This is the highest recorded in the country. Andhra Pradesh comes a distant second with an increase of 37 sq km.

BILATERAL

Narendra Modi visited Middle East
Prime Minister Narendra Modi visited four middle east countries and entered into various agreements. He visited these countries from 9th February to 12th February.
Palestine: India and Palestine on 10th February signed six Memoranda of Understanding in different areas including health and education. The MoUs were signed after bilateral talks between Prime Minister Narendra Modi and Palestinian President Mahmoud Abbas at Ramallah.
The MoUs include setting up of an India-Palestine Super-specialty hospital at Beit Sahour in Bethelhem Governorate, construction of India-Palestine Centre for Empowering women and setting up of a new National Printing Press at Ramallah.
In a special recognition of the Indian Prime Minister Narendra Modi's contribution to relations between India and Palestine, Palestinian President Mahmoud Abbas conferred the "Grand Collar of the State of Palestine" on him after the conclusion of the bilateral meeting.
UAE: India and the UAE signed five MoUs, including in the areas of energy and railways, following delegation-level talks headed by Indian Prime Minister Narendra Modi and Crown Prince of Abu Dhabi and Deputy Commander of the UAE Armed Forces Sheikh Mohammed Bin Zayed Al Nahyan. A MoU was signed between Indian Consortium comprising ONGC Videsh, Bharat PetroResources, Indian Oil and the Abu Dhabi National Oil Company (ADNOC) was signed for the acquisition of 10 per cent participating interest in the offshore Lower Zakum Concession. The concession will be for 40 years (2018-2057). While 60 per cent of the participating interest will be retained by ADNOC, the remaining 30 per cent will be awarded to other international oil companies.
Oman: India and Oman have signed eight Memoranda of Understanding in different areas during Prime Minister Narendra Modi's maiden visit to the Gulf nation. The fields in which the agreements were inked include defence, health and tourism, legal and judicial co-operation in civil and commercial matters was also signed.

ECONOMY

Kerala tops in NITI Aayog's health index
In the list of Healthy State progressive report released by NITI Aayog on 9th February, Kerala, Punjab and Tamil Nadu have ranked top among the larger states in terms of overall performance. The health index has been evolved through comprehensive study and inputs from World Bank and Ministry of Health. Among smaller states Mizoram ranked first followed by Manipur and Goa in terms of annual incremental performance. Among Union territories Lakshadweep showed best overall performance as well as highest annual incremental performance. The study of incremental performance of states will ensure the government for better health outcomes. The report said about one third of the states has registered a decline in their performance in 2016 as compared to 2015.

2.45 lakh people got assistance under DAY-NULM till Dec 2017
According to the Housing and Urban Affairs Minister Hardeep Singh Puri, over 2.45 lakh beneficiaries have been assisted till December 2017 under Deendayal Antyodaya Yojana-National Urban Livelihoods Mission (DAY-NULM) for setting up individual and group micro enterprises. Since 2014-15, the States have so far utilised funds worth around 2150 crore rupees. In the first phase, 790 cities were covered under the mission, while in the second phase from 2016, the coverage was expanded to include 4041 cities. More than 3.48 lakh Self Help Group (SHGs) were disbursed loans under SHG-Bank linkage programme so far under the mission.

GDP base year changed to 2017-18
The government will change the base year to 2017-18 for the calculation of gross domestic product (GDP) and index of industrial production (IIP) numbers, and to 2018 for retail inflation, Union minister D. V. Sadananda Gowda said on 15th February.

SPORTS

Rohan More becomes first Asian to swim across Ocean Seven
Pune-based Indian long-distance swimmer, Rohan More, has become the first Asian and the youngest to swim across the Cook Strait between North and South Islands of New Zealand. He covered the distance in eight hours and 37 minutes. Rohan also became the ninth person in the world to swim across Cook Strait.

India clinch series after defeating South Africa in 5th ODI
India clinched the series after defeating South Africa by 73 runs in the 5th One-Day International at Port Elizabeth. It is the series victory for India in South Africa after two decades. After over 25 years of touring South Africa, an Indian cricket team has managed to beat South Africa in an ODI series.

Tamil Nadu wins Football Championship
Tamil Nadu has won the Senior Women's National Football Championship for the first time. Tamil Nadu, which was playing its first-ever final, defeated Manipur, at the Barabati Stadium in Cuttack on 14th February. Indumathi has also adjudged the player of the final as well as the tournament for her superlative performances.

PERSONS IN NEWS

Indra Nooyi: PepsiCo Chairman and CEO Indra Nooyi has been appointed to the International Cricket Council (ICC) Board as the governing body's first independent female director. Nooyi will join the Board in June this year to align with the term of the ICC Independent Chairman. The introduction of an Independent Director, who must be female, was approved by the ICC Full Council in June last year as part of wide ranging constitutional change aimed at improving the governance of the sport.

Nicos Anastasiades: Cyprus President Nicos Anastasiades won a second five-year term as voters gave a thumbs-up to his record in containing an economic meltdown in 2013 and conducting abortive peace talks with the Turkish Cypriots.

K.P.Sharma Oli: The Communist Party of Nepal (UML) Chairman KP Sharma Oli has become new Prime Minister of Nepal. This is the second time Mr. Oli has become the prime minister. He had served as prime minister from October 2015 to August 2016.



Rajendra Sharma
Current Affairs Faculty,
Hyderabad.

సాక్షి బిజినెస్

శనివారం 17-2-2018

WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
287 ▼	93 ▼
34,011	10,452

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 10.30కి)

నాస్‌డాక్	7,287	▲ 30
డోజోన్స్	25,367	▲ 167
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,295	▲ 60
డాక్స్	12,452	▲ 106
షాంఘై (14 ముగింపు)	3,199	▲ 15
నికాయ్	21,720	▲ 255

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	64.60	64.73
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	91.57	91.75
€	యూరో	ఎస్‌బీఐ	81.23	81.40
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	61.12	61.24
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	51.68	51.78
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	49.60	49.70
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.44	18.31
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.81	18.48
¥	చైనా యువాన్	థామస్‌కుక్	7.11	11.56

పీఎన్‌బీ ట్రేడింగ్‌పై సెబీ దర్యాప్తు

కఠిన శిక్షలే తక్షణ కర్తవ్యం..!

పీఎన్‌బీ స్కామ్‌పై కార్పొరేట్లు

పీఎన్‌బీలో చోటుచేసుకున్న స్కామ్‌పై కార్పొరేట్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆర్థిక మోసాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు, క్లిష్ట పరిస్థితుల నిర్వహణా యంత్రాంగం వంటి చర్యలు తక్షణం అవసరమని అభిప్రాయపడుతున్నాయి. తద్వారానే భారీ ఆర్థిక కుంభకోణాలను వ్యవస్థ నియంత్రించగలుగుతుందని విశ్లేషించారు. కొన్ని ముఖ్య అభిప్రాయాలను చూస్తే....


బ్యాంకుల బలహీనతను సూచిస్తోంది...



ఒకే ఒక్క బ్రాంచ్‌లో ఇంత మొత్తం మోసపూరిత లావాదేవీలు జరిగాయంటే, భారతీయ బ్యాంకులు ప్రత్యేకించి ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎంత దుర్బల స్థితిలో ఉన్నాయో అర్థం అవుతోంది. భారత్ ఫైనాన్షియల్ వ్యవస్థలో నాటుకుపోయిన లోటుపాట్లకు ఇది అద్దం పడుతోంది. దీనితోపాటు బ్యాంకింగ్ వ్యవస్థలో రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఎంత లోపభూయిష్టంగా ఉందో తాజా స్కామ్ సూచిస్తోంది. అభివృద్ధి చెందుతున్న భారత్ ఆర్థిక వ్యవస్థ స్థాయికి దేశీయ ఫైనాన్షియల్ వ్యవస్థలూ ఎదగాల్సి ఉంది. ఈ విషయంలో ఇప్పటికైనా మన కళ్లు తెరుచుకోవాలి. ఆర్‌బీఐ కూడా జరిగిన అవకతవకలను సకాలంలో గుర్తించలేకపోవడం ప్రత్యేకించి చెప్పుకోతగింది. బ్యాంక్ బ్రాంచీలపై ఆర్‌బీఐ పర్యవేక్షణ ఏదో ఒక సాదాసీదా వ్యవహారంగా తయారైంది. తాజా ఉదంతం బ్యాంకింగ్ వ్యవస్థపై డిపాజిటర్ల విశ్వాసాన్ని దెబ్బతీయరాదు.

– డీఎస్ రావత్, సెక్రటరీ జనరల్, అసోచామ్

బ్యాంకింగ్‌కు ప్రతికూలమే!



ప్రభుత్వ రంగ బ్యాంకులో ఇటీవల చోటుచేసుకున్న చట్టవ్యతిరేక, అనైతిక వ్యాపార విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. చట్టప్రకారం మోసగాళ్లకు తీవ్ర శిక్ష పడాలి. బ్యాంకును మోసపుచ్చిన కంపెనీలపై సత్వర, కఠిన చర్యలు తీసుకోవాలి. వ్యాపార సంస్థలకు సంబంధించిన స్వేచ్ఛను మేము కోరుకుంటాం. సమర్థిస్తాం. అయితే అక్రమ, అనైతిక వ్యాపార విధానాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వబోము. ఆర్థిక నేరాలకు అసలు మూలం ఎక్కడో తొలుత గుర్తించాలని మేము కోరుకుంటున్నాం. కస్టమర్లకు, షేర్ హోల్డర్లకు ఏదైనా బ్యాంక్ తన విధులను నిర్వర్తించే క్రమంలో సక్రమమైన విధివిధానాలకు చట్టవ్యతిరేక విధానాల ద్వారా తూట్లు పొడవకూడదు. ఇందుకు వీలు కల్పించని వ్యవస్థ ఏర్పడాలని కోరుకుంటున్నాం. అసలే మొండిబకాయిల తీవ్ర సమస్యతో సతమతమవుతున్న బ్యాంకులపై తాజా కుంభకోణం తీవ్ర ప్రభావాన్ని చూపించేదే.

– రాషేశ్ షా, ఫిక్కీ ప్రెసిడెంట్

న్యూఢిల్లీ: దాదాపు రూ. 11,400 కోట్ల పైచిలుకు కుంభకోణంలో చిక్కుకున్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వ్యవహారంపై మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మరింత లోతుగా విచారణ చేపట్టింది. పీఎన్‌బీతో పాటు గీతాంజలి జెమ్స్ సంస్థల షేర్ల ట్రేడింగ్ లావాదేవీలు, స్టాక్ ఎక్స్ఛేంజీలకు సదరు సంస్థలు వివరాలు వెల్లడించడంలో చోటుచేసుకున్న వైఫల్యాలు తదితర అంశాలపై దృష్టి సారించింది. వాస్తవానికి గీతాంజలి జెమ్స్ చీఫ్ మెహుల్ చోక్సీ తదితరులపై గతంలో కూడా ఎన్ఎస్ఈ చర్యలు తీసుకుంది. సెక్యూరిటీస్ మార్కెట్ చట్టాల ఉల్లంఘనలకు గాను మెహుల్ చోక్సీ తదితరులు గీతాంజలి షేర్లలో ట్రేడింగ్ చేయకుండా 2013 జులైలో ఎన్ఎస్ఈ నిషేధం విధించింది. బ్రోకరేజి డిఫాల్ట్ సహా చోక్సీ పలు కేసులు విచారణ ఎదుర్కొంటున్నారు. తాజాగా స్కామ్‌లో కీలకమైన వజ్రాభరణాల డిజైనర్ నీరవ్ మోదీతో సంబంధమున్న వారితో పాటు సంబంధిత సంస్థల స్టాక్ మార్కెట్ లావాదేవీలను సెబీ, స్టాక్ ఎక్స్ఛేంజీలు పరిశీలిస్తున్నాయి. మరోవైపు, పీఎన్‌బీ, గీతాంజలి జెమ్స్ వ్యవహారంలో ఆడిటర్ల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో చార్టర్డ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ ఐసీఏఐ దృష్టి సారించింది. ఇందుకు సంబంధించిన సమాచారమేదైనా ఉంటే తమకు తెలియజేయాలంటూ దర్యాప్తు సంస్థలను, సెబీని కోరింది. సుమోటో కింద పీఎన్‌బీ, గీతాంజలి జెమ్స్ వ్యవహారంపై సమీక్ష జరపాలంటూ అంతర్గత ఫైనాన్షియల్ రిపోర్టింగ్ రివ్యూ బోర్డు (ఎఫ్ఆర్ఆర్‌బీ)కి సూచించినట్లు ఇటీవలే ఐసీఏఐ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నవీన్ ఎన్‌డీ గుప్తా తెలిపారు. ఇదిలావుండగా, కుంభకోణంలో కీలక పాత్రధారి అయిన నీరవ్ మోదీ 150 షెల్ కంపెనీలు ఏర్పాటు చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ఆడిటర్ల పాత్రపై ఐసీఏఐ దృష్టి

ఎస్‌బీఐ ఇచ్చినది రూ. 1,360 కోట్లు..

పీఎన్‌బీ జారీ చేసిన లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌వోయూ)ల ఆధారంగా నీరవ్ మోదీకి ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాదాపు రూ. 1,360 కోట్లు, యూనియన్ బ్యాంక్ సుమారు రూ. 1,915 కోట్లు ఇచ్చాయి. పీఎన్‌బీ ద్వారానే తప్ప తాము నేరుగా మోదీకి రుణాలివ్వలేదని ఎస్‌బీఐ చైర్మన్ రజనీష్ కుమార్ స్పష్టం చేశారు. అయితే, మోదీ మేనమామ అయిన మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్‌కి మాత్రం ఎస్‌బీఐ సొంతంగా స్వల్ప మొత్తంలో రుణం ఇచ్చినట్లు వివరించారు. కానీ, తమ మొత్తం రుణాల పోర్ట్‌ఫోలియోలో వజ్రాభరణాల రంగానికి ఇచ్చినది 1 శాతం కన్నా తక్కువే ఉంటుందని ఆయన చెప్పారు. దేశీయంగా ఎస్‌బీఐ సుమారు రూ. 16 లక్షల కోట్ల రుణాలివ్వగా.. ఇందులో వజ్రాభరణాల రంగ రుణాలు రూ.13,000 కోట్ల కన్నా తక్కువేనన్నారు. పీఎన్‌బీ తరహా ఉదంతాలు తలెత్తకుండా జాగ్రత్తపడేలా తమ రిస్క్ మేనేజ్‌మెంటు విధానం పటిష్టంగా ఉందని కుమార్ పేర్కొన్నారు. అటు, పీఎన్‌బీ ఎల్‌వోయూల ఆధారంగా ఇచ్చిన రుణ మొత్తం సురక్షితంగానే ఉంటుందని, తాము రాబట్టుకోగలమని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొంది. మరోవైపు, పీఎన్‌బీ ఎల్‌వోయూల ఆధారంగా తాము 367 మిలియన్ డాలర్ల మేర రుణమిచ్చినట్లుగా అలహాబాద్ బ్యాంకు వెల్లడించింది. అయితే, ఈ మొత్తాన్ని రాబట్టుకోగలమని ధీమా వ్యక్తం చేసింది.



రూ. 500 కోట్ల స్థిరాస్తుల అమ్మకంపై పీఎన్‌బీ దృష్టి

కుంభకోణం నేపథ్యంలో.. పీఎన్‌బీ కొన్ని స్థిరాస్తుల విక్రయ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని యోచిస్తోంది. ప్రస్తుతం ఉపయోగంలో లేని కొన్ని ఆఫీస్ భవంతులు మొదలైన వాటిని సుమారు రూ. 500 కోట్లకు విక్రయించాలని బ్యాంకు భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

తగు చర్యలు తీసుకుంటాం: ఆర్‌బీఐ

కుంభకోణం నేపథ్యంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లోని (పీఎన్‌బీ) అంతర్గత వ్యవస్థల పనితీరును సమీక్షించినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. కొందరు ఉద్యోగుల తప్పుడు ధోరణులు, అంతర్గతంగా రిస్కు మేనేజ్‌మెంట్ వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ మోసం చోటు చేసుకున్నట్లు ఆర్‌బీఐ పేర్కొంది. ఇప్పటికే.. పీఎన్‌బీలోని కంట్రోల్ వ్యవస్థలను సమీక్షించినట్లు, పర్యవేక్షణపరంగా తగు చర్యలు తీసుకోనున్నట్లు వివరించింది.

అప్పట్లో 'విన్‌సమ్' మెహతా .. ఇప్పుడు నీరవ్ మోదీ..

- రెండు మోసాల్లోనూ పీఎన్‌బీకే భారీ నష్టం
- విన్‌సమ్ కుంభకోణం రూ. 6,800 కోట్లు

వజ్రాభరణాల డిజైనర్ నీరవ్ మోదీ రూ. 11,400 కోట్ల కుంభకోణం.. కొన్నాళ్లక్రితం నాటి విన్‌సమ్ డైమండ్ గ్రూప్ కుంభకోణాన్ని తలపిస్తోందంటున్నారు విశ్లేషకులు. ఈ రెండు సందర్భాల్లోనూ ఎక్కువగా దెబ్బతిన్న బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంకే. విన్‌సమ్ డైమండ్ గ్రూప్ కుంభకోణం విషయానికొస్తే.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ తర్వాత రెండో అతి పెద్ద బ్యాంకింగ్ స్కామ్‌గా దీన్ని లెక్కేస్తారు. విన్‌సమ్ గ్రూప్ ప్రమోటరు జతిన్ మెహతా కూడా భారీ కార్పొరేట్ డిఫాల్టర్లలో ఒకరు. అయిదేళ్ల క్రితం ఈ కుంభకోణం బైటపడింది. అప్పట్లో .. స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ సారథ్యంలోని కన్సార్షియం నుంచి విన్‌సమ్ డైమండ్ గ్రూప్‌నకు చెందిన విన్‌సమ్ డైమండ్ అండ్ జ్యుయలర్స్, ఫరెవర్ ప్రెషియస్ డైమండ్ అండ్ జ్యుయలరీ, సూరజ్ డైమండ్స్ సంస్థలు రూ. 6,800 కోట్లు రుణం తీసుకున్నాయి. ఇందులో పీఎన్‌బీనే అత్యధికంగా రూ. 1,800 కోట్లు ఇచ్చింది.



విన్‌సమ్ మెహతా



నీరవ్ మోదీ

మోదీ కేసులోని లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ తరహాలోనే బ్యాంకులు .. విన్‌సమ్ గ్రూప్ కంపెనీలకు అంతర్జాతీయ బులియన్ బ్యాంకులు బంగారాన్ని సరఫరా చేసేందుకు వీలుగా స్టాండ్‌బై లెటర్స్ ఆఫ్ క్రెడిట్ ఇచ్చాయి. వీటి ప్రకారం.. బంగారం కొనుగోళ్లకు సంబంధించి ఒకవేళ విన్‌సమ్ గ్రూప్ సంస్థలు గానీ నిధులు చెల్లించడంలో విఫలమైతే.. ఆ మొత్తాలను బులియన్ బ్యాంకులకు ఈ బ్యాంకులు కట్టాల్సి ఉంటుంది. విన్‌సమ్ గ్రూప్.. కొన్నాళ్లకి గల్ఫ్ దేశాల్లోని కొందరు కస్టమర్లు డెరివేటివ్స్ ట్రేడింగ్‌లో 1 బిలియన్ డాలర్లు నష్టపోవడంతో తమకు రావాల్సిన బాకీలు కట్టలేదన్న కారణంతో బులియన్ బ్యాంకులకు కట్టడం మానేసింది. 2013లో డిఫాల్ట్‌లు మొదలయ్యాయి. అదే ఏడాది విన్‌సమ్ డైమండ్ గ్రూప్‌ను ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా బ్యాంకులు ప్రకటించాయి. దీనిపై పీఎన్‌బీ ఫిర్యాదుతో ప్రారంభమైన సీబీఐ విచారణ ఇంకా కొనసాగుతోంది. అప్పట్నుంచి మెహతా కుటుంబసభ్యులు ఇప్పటిదాకా భారత్ రాలేదు. కొందరు సెయింట్ కిట్స్ పౌరసత్వం తీసుకున్నారని.. సింగపూర్, దుబాయ్‌లలో సెటిల్ అయిపోయినట్లు సమాచారం.

కుంభకోణంపై నాలుగు రోజులకే సీబీఐకి ఫిర్యాదు

వజ్రాభరణాల వ్యాపారి నీరవ్ మోదీ కుంభకోణాన్ని గుర్తించిన నాలుగు రోజుల్లోనే ఇటు రిజర్వ్ బ్యాంక్‌కు అటు సీబీఐకి పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత పది రోజులకు స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది. రూ. 11,400 కోట్ల భారీ కుంభకోణంపై వివరణ ఇవ్వాలంటూ స్టాక్ ఎక్స్ఛేంజీలు సూచించిన మీదట పీఎన్‌బీ ఈ విషయాలు వెల్లడించింది. మోసం చోటుచేసుకున్న పరిణామక్రమాన్ని వివరించింది. మోదీ, ఆయన కంపెనీలు నకిలీ బ్యాంక్ గ్యారంటీలను ఏ విధంగా ఉపయోగించుకుని విదేశాల్లోని భారతీయ బ్యాంకుల శాఖల నుంచి రుణాలను తీసుకుని, మోసానికి పాల్పడినదీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు పీఎన్‌బీ సవివరంగా తెలియజేసింది.

పరిణామక్రమం ఇదీ..

- 2018 జనవరి 25న పీఎన్‌బీ ఈ స్కామ్‌ను గుర్తించింది. జనవరి 29న రిజర్వ్ బ్యాంక్‌కు ఫ్రాడ్ రిపోర్టు సమర్పించింది. అదే రోజున ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలంటూ సీబీఐకి క్రిమినల్ కంప్లైంటు కూడా ఇచ్చింది. ఫిబ్రవరి 5న స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఈ మోసం గురించి తెలియజేసింది.
- మళ్లీ ఫిబ్రవరి 7న ఆర్‌బీఐకి మరో ఫ్రాడ్ రిపోర్టును సమర్పించింది. అదే రోజున సీబీఐకి ఇంకో ఫిర్యాదు కూడా చేసింది. ఫిబ్రవరి 13న నీరవ్ మోదీ గ్రూప్, గీతాంజలి గ్రూప్, చంద్రి పేపర్ అండ్ అలైడ్ ప్రోడక్ట్స్ సంస్థలపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కి కూడా పీఎన్‌బీ ఫిర్యాదు చేసింది. వీటి గురించి ఆ మరుసటి రోజున స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది.

ఫిర్యాదుల సారాంశం ఇదీ..

- పీఎన్‌బీ ముంబై శాఖలోని ఫారిన్ ఎక్స్ఛేంజీ విభాగంలో డిప్యూటీ జీఎంగా పనిచేసిన గోకుల్‌నాథ్ శెట్టి (ప్రస్తుతం రిటైర్డ్) తదితర ఉద్యోగులతో మోదీ, ఆయనకు చెందిన కంపెనీలు కుమ్మక్కయ్యాయి. ముత్యాల దిగుమతికి నిధుల అవసరాల పేరిట పీఎన్‌బీ నుంచి మోసపూరితంగా 1.77 బిలియన్ డాలర్ల విలువ చేసే గ్యారంటీలు పొందాయి. వాటిని ఉపయోగించుకుని విదేశాల్లోని భారతీయ బ్యాంకుల శాఖల నుంచి రుణాలు తీసుకున్నాయి.
- ఆ తర్వాత 2018 జనవరి 16న ముంబైలోని బ్రాడీ హౌస్ పీఎన్‌బీ శాఖకు దిగుమతి పత్రాలతో వచ్చిన నీరవ్ మోదీ గ్రూప్‌నకు చెందిన సంస్థలు .. విదేశీ సరఫరాదారులకు చెల్లింపులు జరిపేందుకు బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాలంటూ కోరాయి. అప్పటికి శెట్టి రిటైరయ్యారు. 100 శాతం నగదు మార్జిన్ లేనందున లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌వోయూ) ఇవ్వడం కుదరదంటూ పీఎన్‌బీ సిబ్బంది.. మోదీ సంస్థలకు స్పష్టం చేశాయి. అయితే, తాము చాలా ఏళ్లుగా ఇలాంటి వెసులుబాటు పొందుతున్నామంటూ సదరు సంస్థలు వెల్లడించాయి. దీంతో .. పీఎన్‌బీ వెంటనే ఈ అంశాన్ని పరిశీలించింది. గతంలో కూడా ఎల్‌వోయూలు జారీ అయినట్లు గుర్తించింది. వాటి ఆధారంగా రుణాలు ఇవ్వాలంటూ.. బ్యాంకు అంతర్గత వ్యవస్థలో ఎక్కడా నమోదు చేయకుండా స్విఫ్ట్ విధానం ద్వారా విదేశీ బ్యాంకులకు సందేశాలు వెళ్లినట్లు గుర్తించింది.
- ఇవన్నీ బైటపడటంతో .. సదరు మొత్తాలను చెల్లించాలంటూ మోదీ గ్రూప్, గీతాంజలి గ్రూప్ వర్గాలతో ఢిల్లీ, ముంబైలలో పీఎన్‌బీ చర్చలు జరిపింది. అటుపైన నీరవ్ మోదీకి చెందిన మూడు గ్రూప్ సంస్థల ప్రమేయమున్న రూ. 280 కోట్ల మోసానికి సంబంధించి 2018 జనవరి 29న ఎఫ్ఎంఆర్–1 (మోసాలపై ఫిర్యాదు చేసేందుకు ఆర్‌బీఐ నిర్దేశిత ఫార్మాట్)ను రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పించింది. అటుపై ఫిబ్రవరి7న గీతాంజలి గ్రూప్‌నకు చెందిన రెండు కంపెనీలు మోసపూరితంగా తీసుకున్న సుమారు రూ. 65.25 కోట్ల ఎల్‌వోయూలు మెచ్యూర్ కావడంతో మరో రిపోర్టును ఆర్‌బీఐకి పంపింది. హాంకాంగ్‌లోని అలహాబాద్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు శాఖల నుంచి ఈ వ్యవహారానికి సంబంధించి మరింత సమాచారం కోరింది.

స్టాక్ ఎక్స్ఛేంజీలకు పీఎన్‌బీ వివరణ



టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు @119 కోట్లు



న్యూఢిల్లీ: భారత్‌లో టెలిఫోన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 2017 డిసెంబర్ చివరి నాటికి 119.06 కోట్లకు పెరిగింది. 2017 నవంబర్ చివరి నాటికి వీరి సంఖ్య 118.58 కోట్లుగా ఉంది. అంటే 0.40 వృద్ధి నమోదయ్యింది. టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ ఈ గణాంకాలను వెల్లడించింది. పట్టణ ప్రాంతం సబ్‌స్క్రైబర్ల సంఖ్య 68.48 కోట్ల నుంచి 68.82 కోట్లకు పెరిగింది. ఇక గ్రామీణ ప్రాంత సబ్‌స్క్రైబర్లు 50.09 కోట్ల నుంచి 50.24 కోట్లకు చేరారు. పట్టణ, గ్రామీణ ప్రాంత సబ్‌స్క్రైబర్లలో నెలవారీ వృద్ధి వరుసగా 0.49 శాతంగా, 0.28%గా ఉంది.

వేడెక్కనున్న ఏసీల ధరలు

- మార్చి నుంచి 5–10 శాతం జంప్
- విడిభాగాలు ఖరీదవడమే కారణం
- కొనసాగుతున్న ఇన్వర్టర్ ఏసీల హవా



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఈ వేసవిలో భానుడి ప్రతాపానికితోడు ఎయిర్ కండీషనర్ల ధరలు సైతం వేడెక్కనున్నాయి. మోడల్‌నుబట్టి 5 నుంచి 10 శాతం దాకా విక్రయ ధర అధికం కానుంది. మార్చి 1 నుంచే కొత్త ధరలు అమలులోకి రానున్నట్టు తెలుస్తోంది. ఏసీల తయారీలో వాడే ప్రధాన విడిభాగాల వ్యయాలు పెరగడమే ఇందుకు కారణం. ఇవన్నీ కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నవే. 2018 జనవరి 1 నుంచి అమలవుతున్న నూతన స్టార్ రేటింగ్ ప్రమాణాలతో ఏసీల ధరలు ఇప్పటికే 15 శాతం దాకా అధికమయ్యాయి.

విదేశాలపైనే ఆధారం..

ఏసీ తయారీలో కంప్రెసర్, కాపర్ పైప్, మోటారు ప్రధాన విడిభాగాలు. భారత్‌లో వీటి తయారీ జరగడం లేదు. వీటి కోసం ఇక్కడి కంపెనీలు విదేశాలపై ఆధారపడుతున్నాయి. మొత్తంగా ఒక్కో ఏసీలో 60–70 శాతం విడిభాగాలు దిగుమతి అవుతున్నవే. థాయ్‌లాండ్, తైవాన్, జపాన్, చైనా నుంచి ఇవి వస్తున్నాయి. స్పేర్‌పార్ట్స్ ధరలు పెరుగుతూ వస్తున్నాయని తయారీ కంపెనీలు చెబుతున్నాయి. దీంతో విక్రయ ధర మార్చి 1 నుంచి 5–10 శాతం అధికం కానుందని జనరల్ బ్రాండ్ ఏసీలను విక్రయిస్తున్న ఈటా జనరల్ సీఈవో ఎం.ఇజాజుద్దీన్ సాక్షి బిజినెస్ బ్యూరోకు తెలిపారు.

కొత్త రేటింగ్ విధానం..

ఈ ఏడాది జనవరి 1 నుంచి ఏసీలకు నూతన స్టార్ రేటింగ్ విధానం భారత్‌లో అమలులోకి వచ్చింది. దీని ప్రకారం 5 స్టార్ ఏసీ కాస్తా 3 స్టార్ అయింది. తక్కువ విద్యుత్‌ను ఖర్చు చేసేలా అత్యంత నాణ్యమైన ఏసీలను కంపెనీలు తయారు చేయాల్సిందే. కొత్త స్టార్ రేటింగ్ అమలు కావడంతో ఇప్పటికే మోడళ్ల ధరలు 15 శాతం దాకా అధికమయ్యాయి. ఏసీలపై గతంలో వ్యాట్‌తోసహా ఇతర పన్నులు 25–26 శాతం ఉండేవి. ఇప్పుడు జీఎస్టీ 28 శాతం వసూలు చేస్తున్నారు.

ఇదీ ఏసీల విపణి..

భారత ఏసీ మార్కెట్లో 30 బ్రాండ్ల దాకా పోటీపడుతున్నాయి. 2017లో భారత్‌లో సుమారు 60 లక్షల యూనిట్ల ఏసీలు అమ్ముడయ్యాయి. పరిశ్రమ 15–20 శాతం వార్షిక వృద్ధి నమోదు చేస్తోంది. మార్కెట్లో 60–65 శాతం వాటా 3 స్టార్ ఏసీలదే. స్ప్లిట్ ఏసీలు 90 శాతం ఆక్రమించాయి. మిగిలిన 10 శాతం విండో ఏసీలు ఉంటాయి. మొత్తం విపణిలో ఇన్వర్టర్ ఏసీలు 20 శాతం వాటా దక్కించుకున్నాయి. వచ్చే రెండేళ్లలో ఈ విభాగం 40–50 శాతానికి చేరడం ఖాయమని జనరల్ బ్రాండ్ అంటోంది. 5 స్టార్ ఏసీ సగటు ధర రూ.50–55 వేలుంది. ఇదే ధరలో ఇన్వర్టర్ మోడల్ రావడం కూడా వీటి అమ్మకాలు దూసుకెళ్లడానికి కారణం అవుతోంది.

భారత్‌లో తయారీ..

ఏటా 15–20% వృద్ధి నమోదు చేస్తున్న భారత ఏసీల మార్కెట్లో తయారీకి మరిన్ని విదేశీ కంపెనీలు ఉత్సాహం కనబరుస్తున్నాయి. హిటాచీ ఇటీవలే తయారీ ప్రారంభించింది. జీఎంసీసీ త్వరలో కార్యకలాపాలు సాగించనుంది. ఫుజిట్సు జనరల్, అకాయ్ సైతం ప్లాంటు ఏర్పాటుకు పూనుకుంటున్నాయి. డైకిన్ మూడో ప్లాంటును దక్షిణాదిన నెలకొల్పేందుకు ప్రణాళిక చేస్తోంది. చైనా కంపెనీ మిడియా పుణేలో స్థాపిస్తున్న ప్లాంటు డిసెంబర్‌కల్లా సిద్ధం అవుతోంది. ఇక విక్రయ కంపెనీలు మెట్రోలను వీడి చిన్నపట్టణాలపై ఫోకస్ చేస్తున్నాయి. ప్రస్తుతం 70% విక్రయాలు మెట్రోల్లో జరుగుతున్నా మార్కెట్ స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తోంది.

ఇంటి వద్దకే పూజా సామగ్రి!


ePoojaStore.in™ One Stop Shop for All Pooja Needs

స్టార్టప్ డైరీ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: తెలుగు సంప్రదాయంలో పూజలు, వ్రతాలు, నోములు ఓ భాగం. ప్రతి పూజకూ ఒక్కో విధానం, ఒక్కో విశిష్టత ఉంది. మరి, ఏ పూజకు ఎలాంటి పూజాసామగ్రిని వినియోగించాలనే దాని మీద కొంత అవగాహన ఉండట్లేదు. దీనికి పరిష్కారం చూపిస్తోంది ఈపూజాస్టోర్.ఇన్. ఆన్‌లైన్‌లో పూజాసామగ్రి సేవలందించడం దీని ప్రత్యేకత.

- కామేశ్వరీ ఈ సర్వీసెస్ ప్రై.లి. సీఈఓ కొడుకుల సోమేశ్వర రావు 2014లో రూ.25 లక్షల పెట్టుబడితో ఈపూజాస్టోర్.ఇన్‌ను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సేవలందిస్తుంది. దేవుళ్ల ప్రతిమలు, యంత్రాలు, రుద్రాక్షలు, ఆవు నెయ్యి, అష్టమూలికా తైలం, రాగి, పంచలోహ పూజా సామగ్రి, పంచలు, కండువలు, చీరలు, జాకెట్లు వంటివి పూజాస్టోర్‌లో లభిస్తాయి. 50 రకాల పూజలకు సంబంధించిన సామగ్రి పూజాస్టోర్‌లో ఉంది. వీటితో పాటూ పూజారులను కూడా బుకింగ్ చేసుకోవచ్చు. భవానీ, శివ, వెంకటేశ్వర, హనుమాన్, అయ్యప్ప మాలాధారులకు అవసరమైన పూజాసామగ్రి, బట్టలు ఇతరత్రా ఉత్పత్తులు లభిస్తాయి.
- శ్రావణ, కార్తీక మాస పూజలు, వినాయక చవితి, దసరా, దీపావళి వంటి పండుగల పూజా సామగ్రితో పాటూ వ్యాపార సంస్థలు, గృహ ప్రవేశాలు, టీవీ సీరియల్స్, సినిమా ప్రారంభోత్సవాలకు అవసరమైన పూజా ద్రవ్యాలను, పూజారులను అందిస్తాం. హైదరాబాద్‌తో పాటూ అమెరికా, జపాన్‌లో జరిగిన హోమ గుండ యాగానికి పూజాస్టోర్ నుంచే సామగ్రి అందించాం. శ్రీకాళహస్తి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి ములుగు రామలింగేశ్వర వర ప్రసాద్ సూచించిన అన్ని రకాల దైవిక వస్తువులను కూడా కొనుగోలు చేయవచ్చు.
- ఆయా పూజ ఉత్పత్తుల కోసం తయారీ సంస్థతో ఒప్పందం చేసుకున్నాం. ఆర్డర్ వచ్చిన 3–5 రోజుల్లో సామగ్రి డెలివరీ చేస్తాం. బ్లూడార్ట్, డీహెచ్‌ఎఫ్‌ఎల్ కొరియర్ సంస్థలతో ఒప్పందం చేసుకున్నాం. ప్రస్తుతం 8 మంది ఉద్యోగులున్నారు. గతేడాది రూ.2 కోట్ల టర్నోవర్‌ను సాధించాం. ఈ ఏడాది రూ.4 కోట్లు లక్ష్యించాం.


అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే startups@sakshi.com కు మెయిల్ చేయండి...



నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

చక్కెర (ఎస్‌-30)	బియ్యం (సోనామసూరి)	కందిపప్పు (ఇస్మాత్)	సుబాబులు (టన్ను)	ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)
రూ.3,600	3,800 (హెచ్‌ఎంటీ)	రూ.7,200	రూ.4,400 (టన్నుకు)	--







10,500 దిగువకు నిఫ్టీ

కొనసాగిన అమ్మకాలు ● 288 పాయింట్లు పతనమై 34,011కు సెన్సెక్స్ ● 93 పాయింట్లు క్షీణించి 10,452కు నిఫ్టీ



బ్యాంక్ షేర్లతో పాటు వాహన, లోహ, పీఎస్‌యూ, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ షేర్లలో కూడా అమ్మకాలు జరగడంతో శుక్రవారం స్టాక్ మార్కెట్ నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 288 పాయింట్ల నష్టంతో 34,011 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 93 పాయింట్లు క్షీణించి 10,452 పాయింట్ల వద్ద ముగిశాయి. ఇక వారం పరంగా చూస్తే ఈ రెండు సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ 5 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 3 పాయింట్లు నష్టపోయింది.

అంతర్జాతీయ సంకేతాలు సానుకూలంగా ఉన్నా మన స్టాక్ మార్కెట్ నష్టపోయిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. పీఎన్‌బీ కుంభకోణం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని, ఇతర బ్యాంక్‌లకు కూడా ఈ కుంభకోణం విస్తరించే అవకాశాలున్నాయంటూ వారు ఆందోళన చెందుతున్నారని వివరించారు. మరోవైపు ముడిచమురు ధరల పెరుగుదల కారణంగా జనవరిలో వాణిజ్య లోటు 1,630 కోట్ల డాలర్లకు ఎగియడం కూడా ప్రతికూల ప్రభావం చూపించింది.

సెన్సెక్స్ లాభాల్లో ఆరంభమైంది. కొనుగోళ్ల జోరుతో ఇంట్రాడేలో 211 పాయింట్ల లాభంతో 34,508 పాయింట్ల గరిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత లాభాల స్వీకరణ చోటు చేసుకోవడంతో 340 పాయింట్లు పతనమై 33,957 పాయింట్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. మొత్తం మీద 551 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది.

కొనసాగిన పీఎన్‌బీ నష్టాలు..

రూ.11,300 కోట్ల కుంభకోణం నేపథ్యంలో పీఎన్‌బీ నష్టాలు మూడో రోజు కూడా కొనసాగాయి. శుక్రవారం ఈ షేర్ 2 శాతం క్షీణించి రూ.126 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 6 శాతం క్షీణించి తాజా ఏడాది కనిష్ట స్థాయి రూ.121కు పడిపోయింది. శుక్రవారం బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ.655 కోట్లు హరించుకుపోయి, రూ.30,478 కోట్లకు చేరింది. గత మూడు రోజుల్లో బ్యాంక్ మొత్తం మార్కెట్ క్యాప్ రూ.8,731 కోట్లు ఆవిరైంది. ఇది గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ సాధించిన నికర లాభం, రూ.1,324 కోట్లకు దాదాపు 6 రెట్లు అధికం కావడం విశేషం. ఇక కుంభకోణం బ్యాంక్ విలువ వార్షిక లాభానికి 8 రెట్లుగా ఉంది. మరోవైపు బ్యాంక్ అనుబంధ సంస్థ, పీఎన్‌బీ హౌసింగ్ 1 శాతం లాభంతో రూ.1,210 వద్ద ముగిసింది. పీఎన్‌బీ ఎల్ఓయూలు ఆధారంగా తాము రూ.1,900 కోట్ల మేర రుణాలు ఇచ్చామని ప్రకటించడంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్ 1.2 శాతం వరకూ నష్టపోయింది. ఇంట్రాడేలో ఈ షేర్ ఏడాది కనిష్ట స్థాయికి పడిపోయింది. పీఎన్‌బీ స్కామ్ కీలక పాత్రధారి నీరవ్ మోదీ వ్యాపార భాగస్వామి మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ షేర్ శుక్రవారం కూడా మరో 20 శాతం పతనమైంది. రూ.37.55 వద్ద ముగిసింది.గత మూడు రోజుల్లో ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.300 కోట్లు హరించుకుపోయింది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసేనాటికి ఈ బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ.445 కోట్లుగా ఉంది. టీబీజడ్ 3.4 శాతం, తంగమలై జ్యువెలరీ 5 శాతం చొప్పున పతనం కాగా, రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ 0.5 శాతం, పీసీ జువెలర్ 7 శాతం చొప్పున లాభపడ్డాయి. పీఎన్‌బీ జారీ చేసిన ఎల్ఓయూలు ఆధారంగా అలహాబాద్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లు కూడా రుణాలు ఇచ్చాయని వార్తల కారణంగా ఈ రెండు షేర్లు 1 శాతం వరకూ నష్టపోయాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	4,116
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	29,800
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	6,87,266
ఎఫ్ఐఐ	-1,066
డీఐఐ	1,128

ఎలి లిలి ఇండియా ఎండీగా లూకా విసిని

న్యూఢిల్లీ: మల్టీ నేషనల్ బయో ఫార్మాస్యూటికల్ దిగ్గజం 'ఎలి లిలి అండ్ కంపెనీ' తన భారతీయ కార్యకలాపాలకు 'లూకా విసిని'ని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించుకుంది. ఈయన నియామకం ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. 2013 సెప్టెంబర్ నుంచి ఎలి లిలి ఇండియా ఆపరేషన్స్ హెడ్‌గా ఉన్న ఎడ్గార్డ్ ఒలైజోలా స్థానంలో లూకా విసిని నియామితులయ్యారు. కాగా ఇటలీకి చెందిన లూకా విసిని 2014లో ఎలి లిలిలో చేరారు. అప్పటి నుంచి సంస్థలో వివిధ రకాల హోదాలలో బాధ్యతల నిర్వహిస్తూ వస్తున్నారు.

హెచ్‌జీ ఇన్‌ఫ్రా ఐపీఓ ధరల శ్రేణి రూ.263-270

న్యూఢిల్లీ: హెచ్‌జీ ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్ కంపెనీ తన ఐపీఓ(ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్) ధరల శ్రేణిని రూ.263– 270గా నిర్ణయించింది. ఈ నెల 26న ప్రారంభమై, 28న ముగిసే ఈ ఐపీఓ ద్వారా రూ.462 కోట్లు సమీకరించాలని ఈ కంపెనీ యోచిస్తోంది. ఐపీఓలో భాగంగా రూ.300 కోట్ల విలువైన తాజా షేర్లతో పాటు 60 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) విధానంలో జారీ చేస్తారు. కనీసం 55 షేర్లకు దరఖాస్తు చేయాలి. ఈ కంపెనీ షేర్లు వచ్చే నెల 9న మార్కెట్లో లిస్టయ్యే అవకాశాలున్నాయి.

రిలయన్స్ చేతికి ఐఎఫ్‌సీలో 65 శాతం వాటా

న్యూఢిల్లీ: ఇండియన్ ఫిల్మ్ కంబైన్(ఐఎఫ్‌సీ) ప్రైవేట్ లిమిటెడ్‌లో 65 శాతం వాటాను రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనుగోలు చేయనున్నది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్(బీకేసీ)లో 12 ఎకరాల్లో డ్రైవ్–ఇన్ థియేటర్, హోటల్, రిటైల్ మాల్, క్లబ్‌ను ఐఎఫ్‌సీ నిర్మిస్తోంది. ఈ ఐఎఫ్‌సీలో 65 శాతం వాటాను రూ.1,105 కోట్లకు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన పూర్తి అనుబంధ సంస్థ రిలయన్స్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ హోల్డింగ్స్ కొనుగోలు చేయనున్నది. ఐఎఫ్‌సీలో మిగిలిన 35 శాతం మేకర్ గ్రూప్ అధీనంలో ఉంటుంది. కాగా ఈ డీల్ ఈ ఏడాది మే 31 కల్లా పూర్తవుతుందని అంచనా. రిలయన్స్ కూడా బీకేసీలో ఒక కన్వెన్షన్ సెంటర్‌ను, రిటైల్ మాల్‌ను, ఆఫీస్ స్పేస్‌ను నిర్మిస్తోంది. ఈ లావాదేవీ విలువను జోన్స్ లంగ్ లాసల్లె ప్రాపర్టీ కన్సల్టెంట్స్(ఇండియా), ఎర్నస్ట్ అండ్ యంగ్ మర్చంట్ బ్యాంకింగ్ సర్వీసెస్‌లు మదింపు చేశాయి.

ప్రభుత్వానికి ఎస్‌బీఐ షేర్ల జారీ

రూ.8,800 కోట్ల పెట్టుబడులకు ప్రతిగా

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) ప్రభుత్వానికి 29.25 కోట్ల షేర్లను జారీ చేయనున్నది. ప్రభుత్వం తమకు కేటాయించిన రూ.8,799.99 కోట్ల పెట్టుబడులకుగాను ఈ షేర్లను ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన జారీ చేస్తున్నామని ఎస్‌బీఐ తెలిపింది. రూ.1 ముఖ విలువ గల 29,25,33,741 షేర్లను రూ.299.82 ప్రీమియమ్‌తో రూ.300.82 ధరకు జారీ చేస్తామని పేర్కొంది. ప్రస్తుత ఎస్‌బీఐ షేర్ ధర(రూ.272) కంటే ఇది రూ.28 అధికం. ఈ ధరను మూలధన నిధుల సమీకరణ కమిటీ ఖరారు చేసిందని ఎస్‌బీఐ వివరించింది. ప్రభుత్వ రంగ బ్యాంక్‌లకు రూ.2.11 లక్షల కోట్ల మూలధనం అందించనున్నామని గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

కార్పొ బ్రీఫ్

ఇన్ఫోసిస్: ఆన్‌మొబైల్ సిస్టమ్స్‌లో పూర్తి వాటాను 24.9 లక్షల డాలర్లకు విక్రయించింది. ఈ వాటాను ఆన్‌మొబైల్ గ్లోబల్ కంపెనీ ప్రమోటర్ గ్రూప్ టెలిసిస్టమ్ కొనుగోలు చేసింది.

భారత్‌లో టెలికం వ్యాపారం కష్టం

సీఓఏఐ వ్యాఖ్య

న్యూఢిల్లీ: టెలికం రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపార నిర్వహణ సులభంగా ఉండటం) పరిస్థితులు లేవని సెల్యులర్ ఆపరేటర్స్ సమాఖ్య సీఓఏఐ పేర్కొంది. నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిబంధనలు కిందిస్థాయిల్లో అమలు కావడం లేదని సీఓఏఐ డైరెక్టర్ జనరల్ రాజన్ ఎస్ మాథ్యూస్ తెలిపారు. పురపాలక సంఘాలు, పంచాయతీలు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను అనుసరించడంలేదని, టెలికం నెట్‌వర్క్ ఏర్పాటుకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. 'బెంగళూరులో ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ఏర్పాటుకు ఒక ప్రాంతాన్ని తవ్వాలనుకున్నాం. మార్కెట్ ధరకు సమానమైన మొత్తాన్ని చెల్లిస్తామని తెలిపాం. కానీ వారు చాలా ఎక్కువ మొత్తాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారం చేయడం ఎలా సాధ్యమౌతుంది' అని ప్రశ్నించారు. 'కొన్ని రాష్ట్రాలు టెలికం నెట్‌వర్క్స్ ఏర్పాటుకు అనువుగా ఉండే పాలసీలు కలిగి ఉన్నాయి. వీటితో సమస్య లేదు. అయితే ఇతర రాష్ట్రాల్లో సమస్య ఉంది' అని తెలిపారు. టెలికం విభాగం నోటిఫై చేసిన నిబంధనలను ఒడిశా, హరియాణ, రాజస్థాన్ రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని, ఉత్తర ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలు కూడా త్వరలో ఈ జాబితాలో చేరొచ్చన్నారు.

ఎల్ఐసీ ప్రీమియం ఆదాయం రూ.2.23 లక్షల కోట్లు

- ఈక్విటీ పెట్టుబడులు 70,000 కోట్లు
- 11 లక్షలకు చేరిన ఏజెంట్ల సంఖ్య
- ఎల్ఐసీ చైర్మన్ శర్మ వెల్లడి



ముంబై: జీవిత బీమా దిగ్గజం ఎల్ఐసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి రూ.2,23,854 కోట్ల ప్రీమియం ఆదాయం ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి సాధించిన ప్రీమియం ఆదాయం (రూ.2,00,818 కోట్లు)తో పోల్చితే 11 శాతం వృద్ధి సాధించామని ఎల్ఐసీ తెలిపింది. కొత్త వ్యాపార ప్రీమియమ్ 19 శాతం వృద్ధితో రూ.99,783 కోట్లకు పెరిగిందని ఎల్ఐసీ చైర్మన్ వి.కె. శర్మ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.50,000–60,000 కోట్ల మేర స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, కానీ, గత ఏడాది డిసెంబర్ నాటికే రూ.70,000 కోట్ల మేర పెట్టుబడులు పెట్టామని తెలిపారు.

కొత్తగా 1.3 లక్షల మంది ఏజెంట్లు

పనితీరు అంచనాలకు అనుగుణంగానే ఉందని శర్మ సంతృప్తి వ్యక్తం చేశారు. కంపెనీ మూలాలు పటిష్టంగా ఉండటంతో ఆరోగ్యకరమైన ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 1.3 లక్షల మంది తమ ఏజెంట్లయ్యారని, దీంతో మొత్తం ఏజెంట్ల సంఖ్య 11 లక్షలకు పెరిగిందని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా నిర్దేశించుకున్న సింగిల్ ప్రీమియం ఆదాయాన్ని ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లోనే సాధించేశామని వివరించారు. పెన్షన్లు, గ్రూప్ సూపర్‌యాన్యుయేషన్ వ్యాపారాలకు సంబంధించిన కొత్త ప్రీమియమ్ ఆదాయం రూ.51,004 కోట్ల నుంచి 22 శాతం వృద్ధితో రూ.62,385 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. మొత్తం పాలసీ చెల్లింపులు 9 శాతం పెరిగి రూ.1,21,986 కోట్లకు పెరిగాయని, మొత్తం ఆస్తులు 17 శాతం వృద్ధితో రూ.28,51,190 కోట్లకు ఎగిశాయని వివరించారు.

బులియన్ (రూ.లలో)

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	30,915	▲	190
బంగారం (99.5, 10గ్రా)	30,765	▲	190
వెండి (కిలో)	38,710	▲	55
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	– –		
బంగారం (22 క్యారెట్లు)	29,400	▲	150
వెండి (కిలో)	--		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	30,870	▲	160
బంగారం (22 క్యారెట్లు)	29,400	▲	150
వెండి (కిలో)	41,900	▲	100
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	31,350	▼	100
బంగారం (22 క్యారెట్లు)	29,070	▲	70
వెండి (కిలో)	39,800	▼	200
విశాఖపట్నం			
బంగారం(24 క్యారెట్లు)	31,941	▲	32
బంగారం (22 క్యారెట్లు)	29,280	▲	30
వెండి (కిలో)	41,000		0
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	31,700	▲	100
బంగారం (22 క్యారెట్లు)	29,350	▼	50
వెండి(కిలో)	40,000	▲	200
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	31,790	▲	160
బంగారం (22 క్యారెట్లు)	29,400	▲	150
వెండి (కిలో)	39,900	▲	100

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	61.87 (రాత్రి 11.00కు)	$61.34 (గురువారం ముగింపు)
బ్రెంట్	65.17 (రాత్రి 11.00కు)	$64.33 (గురువారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 17-2-2018

విశాఖ	400–00
చిత్తూరు	408–00
వరంగల్	393–00
ముంబై	435–00
చెన్నై	415–00
విజయవాడ	395–00
గోదావరి	395–00
నమక్కల్	395–00
16-2-2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	391–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.50
బెంగళూరు	405–00
ఢిల్లీ	440–00
కోల్‌కతా	432–00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	405.45	411.7
AMBUJA CEME	257.05	253.4
ASIAN PAINT	1143.85	1135.45
AXIS BANK L	537.85	543.7
BAJAJ AUTO	3103.9	3143.5
BAJAJ FINAN	1675.25	1677.05
BHARTI AIRT	419.7	428.95
BOSCH LIMIT	19553.6	19502.45
BHARAT PETR	465.7	475.05
CIPLA LTD	611.1	605.85
COAL INDIA	303.5	308.1
EICHER MOTO	27328.15	28340.45
GAIL (INDIA	468.3	475.9
HCL TECHNOL	937.1	939.7
HDFC LTD	1815.5	1829.5
HDFC BANK L	1878.6	1881.9
HERO MOTOCO	3494.2	3527.25
HINDALCO I	247.65	251.5
HIND.Petrol	386.95	390.9
HIND.Unilever	1352.1	1358.15
INDIABULLS	1272.35	1312.3
ICICI BANK	321.05	328.65
INDUSIND BA	1658.9	1686.15
BHARTI INFR	327.55	331.05
INFOSYS LIM	1128.05	1114.45
INDIAN OIL	375.05	376.8
ITC LTD	266.45	268.1
KOTAK MAHIN	1050.2	1042.15
LARSEN & TO	1328.4	1350.35
LUPIN LIMIT	825.1	822.3
MAHINDRA &	743.75	749.35
MARUTI SUZU	8836.95	9020.25
NTPC LTD	162.8	163.2
OIL AND NAT	186.9	188.3
POWER GRID	195.55	197.9
RELIANCE IN	921.3	935.65
STATE BANK	271.65	278.7
SUN PHARMAC	575.25	575.75
TATA MOTORS	370.75	375.8
TATA STEEL	689.75	700.55
TATA CONSUL	2933.05	2925.85
TECH MAHIND	584.35	605.65
ULTRATECH C	4166.35	4187.85
UPL LIMITED	703.6	716.1
VEDANTA LIM	319.75	324.4
WIPRO LTD	291	292.5
YES BANK LI	311.8	319.8
ZEE ENTERTA	569.6	570.9

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ABB INDIA L	1514.65	1550.5
ACC LIMITED	1650.6	1621.3
ASHOK LEYLA	133.95	137.25
BAJAJ FINSE	5058.25	5130.35
BANK OF BAR	152.4	159.05
BHARAT ELEC	155.7	156.95
BHEL	94.3	94.65
BRITANNIA I	4781.95	4755.75
CADILA HEAL	414.3	417.1
COLGATE PAL	1076.55	1088.85
CONTAINER C	1317.25	1326
CUMMINS IND	849.9	842.1
DABUR INDIA	342.75	339.6
DLF LIMITED	225.65	231.15
AVENUE SUPE	1173.5	1183.95
EMAMI LIMIT	1083.4	1090.3
GLAXOSMITHK	2438.45	2448.6
GLENMARK PH	521	529.65
GODREJ CONS	1030.9	1026.25
GLAXOSMITHK	6535.7	6405.3
HAVELLS IND	504.25	516.25
HIND.Zinc	313.05	313.4
ICICI PRU L	402.2	406.7
IDEA CELLUL	82.05	83.1
INTERGLOBE	1264.65	1262
JSW STEEL L	312.4	307.8
LIC HOUSING	521.4	528.5
MARICO LIMI	306.75	309.95
UNITED SPIR	3245.3	3313.2
MOTHERSON S	326.75	341.2
MRF LTD	71162.55	72156.25
NHPC LTD	28.3	28.65
NMDC LTD.	131.2	134.9
ORACLE FIN	4043.5	4033.9
OIL INDIA L	361.3	362
PIRAMAL ENT	2621.1	2711
PETRONET LN	248.2	249.65
POWER FIN C	107.15	108.85
P&G HYGIENE	9354.85	9300.65
PIDILITE IN	891.65	888.3
PUNJAB NATI	125.55	128.25
RURAL ELEC	141.2	143.25
STEEL AUTHO	88.4	92.3
SHREE CEMEN	16976.6	17356.7
SIEMENS LTD	1267.6	1259
SHRIRAM TRA	1318.45	1360.15
SUN TV NETW	925.1	979.55
TATA POWER	86.65	86.25
TITAN COMPA	803.2	814.85
TORRENT PHA	1423.15	1420.95

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	8.82	8.4
Alphageo	832	841.75
Alu Flouride	120	117.35
AditSpin	8.38	8.82
Alphageo	818	832.7
Alu Flouride	116	120
Amar Raja Bat	811	826.65
And Bank	46.7	47
And Cemen	11.25	11.61
And Paper	320	331.55
And Petro	57.8	59
Anjani Portl	193.55	202.6
Aries Agro Ltd	209.3	220.3
Aurobindo Ph	589.1	593.45
Avantel Soft	551.4	578.8
Avanti Feeds	2345	2371.5
AvonOrg	13.95	13.3
BKV Industrs	1.5	1.57
BN Rathi Sec	41.25	42.85
Balaji Amin	653.65	654.2
Bambino Agro	248.55	261.6
Bartronics	13.33	13.34
Bhagira Chem	294	304.9
Bhagya Nag	45.6	48.3
Bhagya Wood	26.95	26
Brilliant Sec	12.25	12.85
CIL Securi	31	32
Color Chip	36.4	37.35
Combat Drugs	27.4	27.4
Cont Coffee	282.75	284.6
CoroFert	516.15	528.4
Cosboard Ind	37.75	39.95
Country Club	14.1	14.8
Cubex Tub	23	23.55
Cybermate	3.36	3.52
DR Reddy	2212.75	2194.45
Danlaw Tec	71.1	74.8
DecCement	588.4	599
Divi's Lab	1040	1048
Divya Granit	102.6	108
Dolphin Medi	1.34	1.35
Dredgin Corp	702.2	719.65
Empee Sugars	4.42	4.64
Everest Org	146	146.7
Fortune Info	80.85	85.1
Four Soft	94.1	98.2
GMR Ferro	3.74	3.92
GMR Infra	18.3	18.7
GVK Power	17.85	18.75
Gati Corpn	113.8	114.55
Gayatri Bio	10.5	10.6
Gayatri Proj	216.95	223.35
Gayatri Sugrs	12.18	11.98
Gennex Lab	4.56	4.59
GodavDru	35	34.9
Goldstn Tele	192.6	197.25
Goldstone Tech	14.45	15.2
Granules (I)	117.5	117.65
HBL Nife Pow	56.75	57.55
HYDIndus	1768.3	1776.45
Heritage Food	688.65	689.85
ICSA Ltd	3.77	3.8
IDL Industrs	568.05	572.3
IKF Soft	0.79	0.83
IQMS Soft	15.15	15.85
IVRCL Infras	4.77	4.77
Incap	97.1	101.45
IndoNationl	940	954.5
Infotech En	610.95	617.95
Innaredy Com	3.77	3.8
Inno Soft Tec	2.15	2.05
Invinex Lab	110	114.9
JSTL	45.85	48
KCP LTD	128.65	131.7
KNR Constructio	319	321.1
Kabsons Indu	8	8.4
KakatiCem	297.5	300.4
Kallam Spg	28.3	27.3
Karan Woo-sn	1.99	1.9
Kernex Micro	45.7	46
Krebs Bio	157	161.5
LGS Global	5.58	5.59
LancoIndus	369.5	374.4
Lokesh Mach	65.65	67.75
Lotus Choc	46	48
MIC Elec	7.29	7.58
Madhucon Proje	28.55	28.55
Maytas Infra	45.75	48.15
Mold-tek	60.85	63
Moldtek Plastic	332.5	348.95
Moschip Semi	34.5	34.5
NCCFinance	1.2	1.15
NCLInd	241.55	243.45
NETTLINX	88	88.4
NMDC Ltd	130.8	134.9
NagarAgrich	45	47.1
NagarAgrite	6.97	7.3
NagarConst	124.85	123.4
Natco Pharma	797.65	787.05
Nava Bh Ventur	146.75	152.45
Neha Inter	7.55	7.51
Neocure Ther	3.8	3.84
Neuland Lab	714.4	711.7
Nihar Info Glo	14.85	14.89
Nile	868.65	876.85
Oil Country	43	43.9
Ortin labs	21.55	22.65
Pankaj Poly	13.85	15.35
Panyam Cemen	49.4	51.2
Peeti Securt	6.77	6.9
PennInd	60.65	62.4
Phytochem I	62.7	64.15
Pitti Lamin	88.6	93
Pokarna	212	215.8
Prajay Engs	13.45	14.15
PremiExpl	391.1	396.2
Prism Cement	123	125.5
Ragsan Petro	64	66.75
Rain Industries	364.25	376.75
Raj Packagin	36.75	38.7
Ram Informat	39	41.15
Reg.Ceramic	5.8	5.53
Restile Cer	7.62	7.99
Sagar Cem	1005.45	993.55
Sai Wires(I)	1.3	1.36
Samkrg Pist	307.85	307.35
Sampre Nutri	55.2	57.55
SangInd	111.4	116.35
Satvah. Ispat	21.95	23.5
Saven Techno	20.1	22
South Bio Tech	3.05	3.03
South Magnes	29.05	30.55
SrRayAlk	59.6	61.6
Srinivasa Ship	60	64.45
Starchik Sp	19.2	19.2
Sujana Metal	1.36	1.43
Sujana Towers	4.11	4.3
Sujana Univers	0.98	0.95
Surana Tele	5.55	5.31
Suryachakra Pow	1.29	1.35
Suryalata Sp	165.9	170.7
Suryava Spin	6.7	7.04
SuvarCem	133	136.6
Suven Pharma	196	197.3
TCI Finance	26.75	27.35
Taj Gvk Hotel	172.5	176.45
Tanla Solutions	31.5	32.35
Trans Biotek	2.21	2.22
Transport Co	282	291.5
Trendy Knit	0.25	0.24
Usher Agro	6.65	7
V&K Soft	4.1	4.1
VBC Ferro	43.8	46.1
VST Indus	3300	3295.85
Vajra Gran	3.3	3.47
Vamshi Rubb	52.55	53.5
Viceroy Hotels	15.85	15.9
VijayTextil	52.2	53.65
Vimta Labs	209	212.85
Virat Crane	53.2	50.7
Virinchi Con	119.4	125.75
VisakaInd	690	716.05
Vista Pharma	41.5	42.9
Vivimed Labs	83.25	84.6
Vjil Consult	17.2	17
ZenoTech Lab	44.8	44.7

మిగతా 16వ పేజీలో

15వ పేజీ తరువాయి

56			2.ఉయ్యాలపల్లి	12/ఎ	ప్రభుత్వం	మెట్ట	0.30	దుభగుంట రత్నమ్మ	చెట్లు-5	డి.కే.టి వేప మామిడి చెట్లు-13 కొబ్బర చెట్లు-3, షెడ్-1
57				12/బి	ప్రభుత్వం	మెట్ట	0.29	కార్ట్ ట్రాక్		
58				12/సి	ప్రభుత్వం	మెట్ట	0.96	పామర్తి శేషయ్య		డి.కే.టి వేప చెట్లు-5
59				34/2	ప్రభుత్వం	మెట్ట	0.40	కార్ట్ ట్రాక్		
60				48/2	ప్రభుత్వం	పోరంబోకు	0.55	గ్రాజింగ్ పోరంబోకు		
61				50/1	ప్రభుత్వం	పోరంబోకు	0.37	కార్ట్ ట్రాక్		
62				29/2	ప్రభుత్వం	పోరంబోకు	0.16	కార్ట్ ట్రాక్		
63			3.మాదన్నగారిపల్లి	38/1ఎ2సి	పట్టా	మెట్ట	0.14	దిద్ది రామచంద్రయ్య తండ్రి వెంకటయ్య		
64				190/1బి	పట్టా	మెట్ట	0.19	అరె పెంచలయ్య, తండ్రి పెంచలయ్య		
65				189/2	పట్టా	మెట్ట	0.06	మన్నేపల్లి చిన్నబ్బయ్య తండ్రి పెంచలయ్య		
66							0.06	మన్నేపల్లి గంగమ్మ, భర్త వెంకటయ్య		
67			4.చింతల	113-1	పట్టా	మెట్ట	0.34	పరికిబోయిన రమణయ్య, తండ్రి వెంకటస్వామి		వేప చెట్లు-4, తాటి చెట్లు-3
68				131-1బి	పట్టా	మెట్ట	0.08	పోత్తపల్లి చెంచురత్నం, తండ్రి చెంచయ్య		
69				108-2	పట్టా	మెట్ట	0.27	అవుల బలరామయ్య, తండ్రి వెంకటస్వామి		వేప చెట్లు-2
70							0.20	అవుల చెంచయ్య, తండ్రి పెద్ద సుబ్బయ్య		
71							0.85	అవ్వ పెంచలమ్మ భర్త చెంచయ్య		
72				135-2ఎ	పట్టా	మెట్ట	0.39	అవుల సుబ్బరాయుడు, తండ్రి సుబ్బయ్య		నిమ్మ చెట్లు-50 నేరేడు చెట్లు-02 వేప చెట్లు-02 తాటి చెట్లు-07 మర్రి చెట్లు-01 పచ్చారు చెట్లు-01
73				138-2	పట్టా	మెట్ట	0.95	సన్నారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి రాజా రామిరెడ్డి		
74				139-2	పట్టా	మెట్ట	1.47	సన్నారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి రాజా రామిరెడ్డి		
75				134-2బి	పట్టా	మెట్ట	0.38	బిరుపోగు పెంచలయ్య, తండ్రి గోవిందయ్య		
76				203	ప్రభుత్వం	మెట్ట	0.63	బిరుపోగు చిన్నయ్య, తండ్రి ఒక్కయ్య		డి.కే.టి వేప చెట్లు-02
77			5.కుల్లూరు	686-1బి	ప్రభుత్వం	మెట్ట	0.14	కొప్పల వెంకటేశ్వర్లు, తండ్రి రోశయ్య		డి.కే.టి
78				577-1బి	పట్టా	మెట్ట	0.09	తుమ్మలపల్లి జయమ్మ, భర్త గంగయ్య		డి.కే.టి
79				716-2ఎ	ప్రభుత్వం	మెట్ట	0.37	చలమల జనార్దన రెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి		డి.కే.టి
80				716-2బి	ప్రభుత్వం	మెట్ట	0.24	దానరి అంకులయ్య, తండ్రి చెంచయ్య		డి.కే.టి
81				719-2బి	ప్రభుత్వం	మెట్ట	0.24	చలమల జనార్దన రెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి		డి.కే.టి
82				733-2బి	ప్రభుత్వం	మెట్ట	0.40	యెద్దల పోలయ్య, తండ్రి కొండయ్య		డి.కే.టి
83				733-2డి	ప్రభుత్వం	మెట్ట	0.40	నిప్పట్లపల్లి శకుంతలమ్మ, భర్త వీరయ్య		డి.కే.టి
84				733-2ఇ	ప్రభుత్వం	మెట్ట	0.12	బిరుపోగు పెంచలయ్య, తండ్రి పెంచలయ్య (బుస్సా)		డి.కే.టి
85				653-3	ప్రభుత్వం	మెట్ట	0.05	చుక్కల భూమి		ఎ.డబ్ల్యు
86				511-1సి	ప్రభుత్వం	మెట్ట	0.58	గ్రామస్థలం		
87				509-2	పట్టా	మెట్ట	0.05	నరాల సుబ్బయ్య, తండ్రి వెంకటసుబ్బయ్య		
88				419-2బి	పట్టా	మెట్ట	0.18	దారం వెంకటమ్మ భర్త రోశయ్య		
89				389-2	పట్టా	తడి	0.14	తోట రాజారత్నం తండ్రి రోశయ్య		
90				388-2-1బి	పట్టా	తడి	0.01	తోట రాజారత్నం తండ్రి రోశయ్య		
91				388-2-2ఎ2	పట్టా	తడి	0.32	గుంజి రత్తయ్య		
92				388-2-2బి2	పట్టా	తడి	0.30	తోట రాజా కిశోర్ తండ్రి రాజారత్నం		
93				388-2-2బి1	పట్టా	తడి	0.09	తోట రాజారత్నం, తండ్రి రోశయ్య		
94				356-1బి	పట్టా	తడి	0.49	లక్కాకుల వెంకటేశ్వర్లు, తండ్రి దసరథరామయ్య		
95				355-5బి	పట్టా	మెట్ట	0.02	సెట్టిపల్లి ఓబయ్య, తండ్రి ఓబులేసు		
96				355-5డి	పట్టా	మెట్ట	0.24	చింతం చిన్నమ్మ భర్త నరసయ్య		
97				355-6	పట్టా	మెట్ట	0.32	చుదరాల పాపయ్య, తండ్రి అంకయ్య		
98				354-4బి	పట్టా	మెట్ట	0.24	మహిమలూరు రమణమ్మ, భర్త చెంచయ్య		
99				359-2	పట్టా	మెట్ట	0.01	కమతం చలమయ్య, తండ్రి వెంకటేశ్వర్లు		
100				360-2ఎ	పట్టా	మెట్ట	0.27	కంభంపాటి సుబ్బయ్య తండ్రి సుబ్బయ్య		
101				227-2బి	పట్టా	మెట్ట	0.06	మాలే కాంతమ్మ, భర్త చిన్నయ్య		
102				227-2సి	పట్టా	మెట్ట	0.06	తోట రామలక్ష్మమ్మ భర్త చెన్నరాయుడు		
103				227-2డి	పట్టా	మెట్ట	0.27	కుంచె గురుస్వామి, తండ్రి పిచ్చయ్య		
104				227-2ఈ	పట్టా	మెట్ట	0.22	వడ్లపూడి కాంతమ్మ, భర్త వెంకటరత్నం		
105				226-2డి	పట్టా	మెట్ట	0.03	దారం చెంచమ్మ, భర్త వెంకట రమణయ్య		
106				226-2ఈ	పట్టా	మెట్ట	0.30	తోట శ్యామలమ్మ, భర్త సుధాకర్ రావు		
107				226-2ఎ	పట్టా	మెట్ట	0.58	మదనుయ్యజ్ఞ పవన్, తండ్రి గంగాధరం		
108				203-2ఎ	పట్టా	మెట్ట	0.27	కంభాల నవరత్నమ్మ, భర్త గురుమూర్తి శెట్టి		
109				201-1బి1	పట్టా	మెట్ట	0.06	గొర్ల చిన్న వరదయ్య, తండ్రి పెద్ద వరదయ్య		
110				201-1బి2	పట్టా	మెట్ట	0.01	యాగతీల ఓబయ్య		
111				201-1బి3	పట్టా	మెట్ట	0.06	మారేం కొండయ్య		
112				201-2బి	పట్టా	మెట్ట	0.02	మారేం కొండయ్య		
113				197-2ఎ	పట్టా	మెట్ట	0.05	బత్తల రమణమ్మ, భర్త సుబ్బరాయుడు		
114				197-2బి	పట్టా	మెట్ట	0.20	సెట్టిపల్లి బుజ్జయ్య, తండ్రి అగ్గునయ్య		
115				196-1ఎ2	పట్టా	మెట్ట	0.20	నరసింగు వెంకట సుబ్బమ్మ భర్త వెంకటేశ్వర్లు		
116				196-2ఎ2	పట్టా	మెట్ట	0.09	కామటం బుజ్జమ్మ భర్త శ్రీనివాసులు		
117				196-2ఎ2	పట్టా	మెట్ట	0.05	నరసింగు వెంకటేశ్వర్లు, తండ్రి గోపాలయ్య,		
118				196-1బి2	పట్టా	మెట్ట	0.33	బతల రమణమ్మ, భర్త సుబ్బరాయుడు		
119				196-2బి2	పట్టా	మెట్ట	0.10	కోయ్యగుంట రాజా, తండ్రి సుబ్బరాయుడు		
120				195-1బి	పట్టా	మెట్ట	0.16	మాలే పెద్ద చెన్నమ్మ, భర్త ఓబులేసు		
121					పట్టా	మెట్ట	0.16	మాలే చిన్న చిన్నమ్మ, భర్త చిన్న ఓబులేసు		
122				155-2బి	పట్టా	మెట్ట	0.06	శ్రీరాం వెంకటేశ్వర్లు, తండ్రి వెంకటపతి		
123				154-2	పట్టా	మెట్ట	0.03	సెట్టిపల్లి ఓబులేసు, తండ్రి అగ్గునయ్య		
124				199-1ఎ2	పట్టా	మెట్ట	0.02	సెట్టిపల్లి బుజ్జయ్య, తండ్రి అగ్గునయ్య		
125				199-1ఎ2	పట్టా	మెట్ట	0.32	దుద్దు అంజనేయులు, తండ్రి యల్లయ్య		
126				199-1సి2	పట్టా	మెట్ట	0.40	సానే సుందర రామయ్య తండ్రి వెంకట సుబ్బయ్య		
127				199-2ఎ2	పట్టా	మెట్ట	0.26	సానే సుందర రామయ్య, తండ్రి వెంకట సుబ్బయ్య		
128				199-3ఎ2	పట్టా	మెట్ట	0.21	సానే నరసయ్య, తండ్రి వెంకట సుబ్బయ్య		
129				145-2ఎ	ప్రభుత్వం	తడి	0.13	కత్తి రమణయ్య, తండ్రి నారయ్య		డి.కే.టి
130				145-2బి	ప్రభుత్వం	తడి	0.29	సెట్టిపల్లి ఓబులేసు, తండ్రి చిన్న రామయ్య		డి.కే.టి
131				365-2	ప్రభుత్వం	పోరంబోకు	0.12	వెంకయ్యస్వామి గుడి		
132				715	ప్రభుత్వం	పోరంబోకు	0.77	డొంక		
133				578	ప్రభుత్వం	పోరంబోకు	1.01	డొంక		
134				685	ప్రభుత్వం	పోరంబోకు	0.33	డొంక		
135		3. అనంతసాగరం	1.పాతాలపల్లి	277-1	పట్టా	మెట్ట	0.05	నందిమండలం సుబ్బమ్మ, భర్త భర్త యానాది రాజు		
136				315-1	ప్రభుత్వం	మెట్ట	0.01	ఎ.డబ్ల్యు		
137				367-2	ప్రభుత్వం	మెట్ట	0.20	ఎ.డబ్ల్యు		
138				370-2	ప్రభుత్వం	మెట్ట	0.23	ఎ.డబ్ల్యు		
139				369-1	ప్రభుత్వం	మెట్ట	0.22	ఎ.డబ్ల్యు		
140			1.ఉప్పలపాడు	6-2	పట్టా	మెట్ట	0.45	పొదమేకల పెద్ద నాగయ్య, తండ్రి పిచ్చయ్య		
141					పట్టా	మెట్ట	0.12	పొదమేకల పెద్ద నాగయ్య, తండ్రి పిచ్చయ్య		
142					పట్టా	మెట్ట	0.15	వల్లూరు మస్తానయ్య, తండ్రి చిన్న నరసింహులు		
143				9-2-4	ప్రభుత్వం	మెట్ట	0.07	చల్ల జయమ్మ, భర్త పిచ్చిరెడ్డి		డి.కే.టి
144				7-2	ప్రభుత్వం	మెట్ట	0.05	ఎ.డబ్ల్యు		
145				107-2	ప్రభుత్వం	మెట్ట	0.59	ఎ.డబ్ల్యు		
146				119-3	పట్టా	మెట్ట	0.81	పెయ్యల శ్రీనివాసులు		
147				124-4బి	పట్టా	మెట్ట	0.08	పిన్నంరెడ్డి రవిచంద్ర		
148				145-1బి	పట్టా	మెట్ట	0.54	పొదమేకల శైలజా, భర్త పెంచలయ్య		
149					పట్టా	మెట్ట	0.45	మెటపోతుల బాలయ్య, తండ్రి పెద్ద కనయ్య		
150				167-2ఎ	పట్టా	మెట్ట	0.07	నాగ మహేష్ రెడ్డి, తండ్రి శంకరయ్య		
151				286-2	పట్టా	మెట్ట	0.10	పోలిరెడ్డి వెంకటరత్నం		
						మొత్తం	50.57			

రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు భూసేకరణ అధికారి, ఆత్మకూరు

(F.No.RW/NH-37014/08/2014-NHDP-IVA (Part-11))
రాజేశ్ గుప్తా – డిప్యూటీ సెక్రటరి

ప్రత్యేక హోదా రక్ష.. ప్యాకేజీ భిక్ష

- ప్రత్యేక హోదా ప్రజల హక్కు
- టీడీపీ ఎంపీలు సైతం రాజీనామా చేయాలి
- నినదించిన శ్రీకాకుళం ప్రజానీకం
- 'హోదా కోసం ఎందాకైనా' చర్చా వేదికలో జనస్పందన

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా రక్ష అవుతుందని, ప్యాకేజీ భిక్ష మాత్రమేనని శ్రీకాకుళం జిల్లా ప్రజలు తేల్చిచెప్పారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని నినదించారు. 'సాక్షి' ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు శుక్రవారం శ్రీకాకుళంలో 'హోదా కోసం ఎందాకైనా' పేరుతో చర్చావేదిక నిర్వహించారు. వివిధ రాజకీయ పక్షాల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు హాజరయ్యారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రానికి ప్రత్యేకహోదా సంజీవని అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యుడు అంధవరపు సూరిబాబు చెప్పారు. ప్రత్యేక హోదా సాధించేందుకు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పోరాటాలు, దీక్షలు చేస్తున్నారని గుర్తుచేశారు. యువతలో చైతన్యం తేవడానికి నిర్వహించిన యువభేరికి విశేష స్పందన లభించిందన్నారు. హోదా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు దారుణంగా ఉందని విమర్శించారు. ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఏడు ముంపు మండలాలను ఏపీలో విలీనం చేసినట్లే హోదా విషయంలో ఎందుకు ఆర్డినెన్స్ తీసుకురాలేదని ప్రశ్నించారు.

ప్యాకేజీలు పప్పుబెల్లాలకే సరిపోవు

ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఎక్కువ నిధులు వస్తాయని సీఎం చంద్రబాబు అంగీకరించారని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పూడి తిరుపతిరావు గుర్తుచేశారు. ఈ విషయంలో బీజేపీపై బురదజల్లడం సరికాదని చెప్పారు. ప్రత్యేక హోదాతో కలిగే లబ్ధికి మించి ప్యాకేజీ ద్వారా ప్రయోజనం చేకూర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని చెప్పగా ఆహూతులంతా అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్యాకేజీలతో వచ్చే నిధులు పప్పుబెల్లాలకే సరిపోతాయని, ప్రత్యేక హోదా తమ హక్కు అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి రక్షగా ఉంటే, ప్యాకేజీ కేవలం భిక్ష మాత్రమేనని స్పష్టం చేశారు.



శ్రీకాకుళంలో హోదా కోసం ఎందాకైనా చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ప్రతినిధులు

చంద్రబాబుకు జైలు భయం

రాష్ట్రానికి ఏప్రిల్ 6వ తేదీలోగా ప్రత్యేక హోదా కల్పించకుంటే వైఎస్సార్‌సీపీ ఎంపీలు రాజీనామా చేస్తారని జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేశారని, టీడీపీ ఎంపీలు కూడా రాజీనామా చేసి పోరాటం చేయాలని పాత్రికేయుడు పేడాడ పరమేశ్వరరావు డిమాండ్ చేశారు. హోదా కోసం ప్రతిపక్షాలు బంద్‌లకు పిలుపునిస్తే చంద్రబాబు ప్రభుత్వం దమననీతితో అణచివేస్తోందని సీపీఐ జిల్లా నేత చాపర సుందరలాల్ ఆరోపించారు. రాష్ట్ర పునర్విభజన తర్వాత కేంద్రం ఏపీకి 12 జాతీయ స్థాయి సంస్థలను ప్రకటిస్తే శ్రీకాకుళం జిల్లాకు ఒక్కటీ రాకపోవడం జిల్లాకు చెందిన మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కిమిడి కళావెంకట్రావుల వైఫల్యమేనని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.గోవిందరావు విమర్శించారు. ప్రత్యేక హోదా కోసం నోరెత్తితే ఓటుకు కోట్లు కేసులో జైలుకు వెళ్లక తప్పదనే భయం చంద్రబాబులో కనిపిస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నేత జయదేవ్ ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా ఆశించేవారు ప్రజా నాయకులైతే ప్యాకేజీలు కోరుకునేవారు వ్యాపారులని వ్యాఖ్యానించారు. భోగాపురం విమానాశ్రయం నిర్మిస్తామని చంద్రబాబు చెబుతున్నది ఉత్తరాంధ్ర ప్రజలపై ప్రేమతో కాదని, తన కుమారుడు నారా లోకేశ్ బినామీలకు అక్కడున్న వందలాది ఎకరాల భూముల విలువ పెంచుకోవడానికేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రత్నాల నరసింహమూర్తి ఆరోపించారు.

1లోగా ఫీజు వాపసు ఇవ్వండి

- లేనిపక్షంలో కృష్ణానదిలో దూకి ఆత్మహత్యలు చేసుకుంటాం
- ఫాతిమా కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల హెచ్చరిక

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ఫాతిమా కళాశాలకు చెల్లించిన ఫీజును మార్చి1వ తేదీలోగా వాపసు ఇవ్వకపోతే కృష్ణానదిలో దూకి సామూహికంగా ఆత్మహత్యలు చేసుకుంటామని విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యాజమాన్యం, ప్రభుత్వ నిర్వాకంతో తమ పిల్లల జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీట్లు ఇస్తామని, కాదు డబ్బులు తిరిగి ఇప్పిస్తామని ప్రభుత్వం పూటకో మాట చెబుతూ వచ్చిందని మండిపడ్డారు. తాము డబ్బులకు అంగీకరిస్తే వైద్యశాఖ మంత్రి వాయిదాలపై వాయిదాలు వేస్తున్నారని తెలిపారు. ఫాతిమా కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ఓ విద్యార్థి తండ్రి లద్దిగం వెంకటాద్రి మాట్లాడుతూ తమను విజయవాడకు రానీయకుండా అడ్డుకుంటున్నారన్నారు. లాడ్జిల్లో వసతి లేకుండా ఆంక్షలు విధించారన్నారు. తమ బిడ్డల భవిష్యత్‌కోసం ఇళ్లు, స్థలాలు అమ్ముకుని ఫీజులు చెల్లిస్తే యాజమాన్యం, ప్రభుత్వం తమను నమ్మించి మోసగించిందన్నారు. తాను యాజమాన్యంతో మాట్లాడి డబ్బులిప్పిస్తామని మంత్రి కామినేని శ్రీనివాస్ హామీ ఇచ్చారని, అయితే ఇప్పటికి పదిసార్లు సచివాలయానికొచ్చి తిరిగి వెళ్లామని తెలిపారు. యాజమాన్యం నుంచి డబ్బులిప్పించకుండా ప్రభుత్వం తమ జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. సీఎం, వైద్యమంత్రి ఒక ఫోన్‌కాల్ చేస్తే యాజమాన్యం తాము చెల్లించిన డబ్బును తిరిగిస్తుందన్నారు. యాజమాన్యంతో మంత్రి కుమ్మక్కై తమకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి యాజమాన్యం నుంచి డబ్బు ఇప్పించాలని, లేనిపక్షంలో తమ పిల్లలతో కలసి కృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు బీకే ప్రతాప్‌రెడ్డి, అజ్మతుల్లా, రాపోలు యాదగిరి, నూర్ అహ్మద్ పాల్గొన్నారు.

మా అల్టిమేటంతో.. టీడీపీకి వణుకు

- వైఎస్సార్‌సీపీ నేత పేర్ని వెంకటేశ్వరరావు
- రాష్ట్రానికి హోదా కోసం ఎందాకైనా పోరాడతాం
- విపక్షంపై అక్కసుతో అడ్డగోలుగా మాట్లాడొద్దు

సాక్షి, హైదరాబాద్: ప్రత్యేక హోదా సాధించేందుకు తమ పార్టీ ఎంపీలు రాజీనామాలకు సిద్ధపడటాన్ని టీడీపీ జీర్ణించుకోలేకపోతోందని వైఎస్సార్ సీపీ నేత పేర్ని వెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించడంతో టీడీపీలో వణుకు మొదలైందన్నారు. అయోమయంతో తమ పార్టీపై దుష్ప్రచారానికి దిగుతున్నారని మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ రాష్ట్ర ప్రయోజనాల కోసం వీరుడిలా పోరాడుతున్నారని చెప్పారు.

హోదా గురించి ఒక్కసారైనా అడిగారా?

ప్రత్యేక హోదా కోసం ఎంపీల రాజీనామాలకు జగన్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని నాని తెలిపారు. ఏ స్థానమైనా ఖాళీ అయితే ఏడాదిలోగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోందన్నారు. తమ ఎంపీల పదవీ కాలం ఇంకా 15 నెలలు ఉండగానే రాజీనామాలు చేస్తుంటే ఎన్నికలు రావంటూ టీడీపీ నేతలు మాట్లాడటం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయటం కాదా? అని ప్రశ్నించారు. ప్రతి వ్యవస్థను మేనేజ్ చేయడం చంద్రబాబుకు అలవాటైపోయిందన్నారు. ప్రత్యేక హోదా గురించి ఆయన ఒక్కసారైనా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారా అని నిలదీశారు.

'సాక్షి'పై అక్కసెందుకు?: ఇష్టానుసారం కథనాలు రాస్తోందంటూ 'సాక్షి'పై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని నాని ఖండించారు. వాస్తవాలు వెలుగులోకి తెస్తున్న సాక్షిపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. కేసుల భయంతో కేంద్రంతో జతకడుతున్నారంటూ టీడీపీ దుష్ప్రచారం చేయటాన్ని నాని ఖండించారు. వైఎస్ జగన్ కాంగ్రెస్ నుంచి బయటకొచ్చిన తర్వాతే కేసులు పెట్టారని గుర్తు చేశారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్‌తో చంద్రబాబు చేతులు కలిపారని చెప్పారు. విభజన చట్టంలోని హామీల అమలుకు జగన్ నాలుగేళ్లుగా అనేక పోరాటాలు చేశారని, ఢిల్లీలో ధర్నాలు, పార్లమెంట్, అసెంబ్లీలో ప్రభుత్వాలను నిలదీశారని నాని గుర్తు చేశారు. జగన్ ఆశయం, లక్ష్యం ఏపీ అభివృద్ధేనని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా సంజీవనే అని ఆయన విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు.

చెన్నంపల్లి కోటలో సీతారామలక్ష్మణుల విగ్రహాలు లభ్యం

యధావిధిగా తవ్వకాలు: అధికారులు

తుగ్గలి: గుప్త నిధుల కోసం కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చెన్నంపల్లి కోటలో చేపట్టిన తవ్వకాల్లో పంచలోహ విగ్రహాలు, పూజా సామగ్రి బయటపడ్డాయి. ఆరు రోజుల విరామం అనంతరం శుక్రవారం అధికారులు కోటకు వెళ్లారు. రోజూ తవ్వకాలు పర్యవేక్షించే ఓ ప్రైవేటు వ్యక్తి తెచ్చిన మెటల్ డిటెక్టర్‌తో జీఎస్ఐ అధికారులు గుర్తించిన ప్రాంతంలో తవ్విన గుంతలో పరీక్షించారు. అక్కడ శబ్దం రావడంతో కోట దిగువన ఉన్న ఆర్డీవో ఓబులేసు, తహసీల్దార్ గోపాలరావుకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చిన తర్వాత అక్కడే ఉన్న వీఆర్ఏతో తవ్వించారు. సీత, రాముడు, లక్ష్మణుడు విగ్రహాలతోపాటు, శఠగోపం, చిన్నబిందె, పళ్లెం, గంట, తదితర పూజా సామగ్రి బయటపడ్డాయి. దాదాపు ఒకటిన్నర అడుగు ఉన్న విగ్రహాలు బరువుగా ఉన్నాయి. ఇవి బయటపడిన విషయం తెలుసుకున్న స్పెషల్ కలెక్టర్ సుబ్బారెడ్డి, జెడ్పీ డిప్యూటీ సీఈవో ప్రతాపరెడ్డి, పత్తికొండ సీఐ విక్రమసింహ, తుగ్గలి ఎస్ఐ పులిశేఖర్ కోటకు చేరుకున్నారు. విగ్రహాలను జిల్లా ట్రెజరీకి పంపనున్నట్లు ఆదోని ఆర్డీవో ఓబులేసు తెలిపారు. 20 అడుగుల లోతు తవ్వకాలు జరపాలని జీఎస్ఐ అధికారులు సూచించారని, ప్రస్తుతం 10 అడుగులు మాత్రమే తవ్వామని ఆయన తెలిపారు. తవ్వకాలను యధావిధిగా కొనసాగిస్తామని చెప్పారు.



చెన్నంపల్లి కోటలో బయటపడిన పంచలోహ విగ్రహాలు





అదే జోరు అదే దూకుడు. ఆటలో ఎక్కడా కనిపించని ఉదాసీనత. సిరీస్ గెలిచినా నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడటంలో వెనక్కి తగ్గిందే లేదు. ఫలితమే టీమిండియా ఖాతాలో మరో అలవోక విజయం. వరుసగా దెబ్బ మీద దెబ్బ తింటూ కునారిల్లిన ఆతిథ్య జట్టుపై మరో పిడుగుపాటు. స్ట్రీక్‌స్పేలో మార్పేమీ లేకుండా ఎప్పటిలాగే ముందుగా భారత బౌలర్ల కట్టుదిట్ట ప్రదర్శనతో దక్షిణాఫ్రికా స్వల్ప స్కోరుకే పరిమితం. ఆపై ఛేదనలో కోహ్లి తనకు అలవాటైన రీతిలో సింగిల్ తీసినంత సులువుగా సెంచరీ సాధించడం వెరసి మరో అద్భుత గెలుపు.

సిరీస్ ఆరంభానికి ముందు ఎవరూ ఊహించని ఫలితం. సఫారీ గడ్డపై సమష్టితత్వంతో చెలరేగిన భారత జట్టు సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించి 5–1 తేడాతో ప్రత్యర్థికి అందనంత ఎత్తులో నిలిచింది. 25 ఏళ్ల క్రితం తొలిసారి ఇక్కడే ఆడిన సిరీస్‌లో భారత్ 5 వన్డేలు ఓడగా... ఇప్పుడు 5 విజయాలు అందుకోవడం విరాట్ సేనకే సాధ్యమైంది. పనిలో పనిగా కింగ్ కోహ్లి వరుస పెట్టి పలు రికార్డులు నమోదు చేయడంతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌లో 500 పరుగులు సాధించిన తొలి ఆటగాడిగా, కొత్త చరిత్రకు తానే స్వయంగా ముఖచిత్రంగా నిలిచాడు.

558 ఈ సిరీస్‌లో కోహ్లి చేసిన పరుగులు. ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.

5 వన్డేల్లో 100 క్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఐదో భారత ఆటగాడు కోహ్లి. ఈ జాబితాలో అజహర్ (156), సచిన్ (140), ద్రవిడ్ (124), రైనా (100) ఉన్నారు.

600 అంతర్జాతీయ క్రికెట్‌లో ధోని క్యాచ్‌ల సంఖ్య. ధోని టెస్టుల్లో 256, వన్డేల్లో 297, టి20ల్లో 47 క్యాచ్‌లు పట్టాడు.

35 కోహ్లి వన్డే కెరీర్‌లో సెంచరీల సంఖ్య.

5 అంతర్జాతీయ క్రికెట్‌లో సచిన్, ద్రవిడ్, గంగూలీ, సెహ్వాగ్‌ల తర్వాత 17 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఐదో భారత ఆటగాడు కోహ్లి.

2 ఆరు వన్డేల సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1–5తో కోల్పోవడం ఇది రెండోసారి

1 ఒకే సిరీస్‌లో దక్షిణాఫ్రికాను నాలుగు సార్లు ఆలౌట్ చేసిన తొలి జట్టు భారత్.

9 భారత జట్టుకు ఇది వరుసగా తొమ్మిదో ద్వైపాక్షిక సిరీస్ విజయం.

‘ఐదు’తో అందనంత ఎత్తులో

5-1తో సిరీస్ భారత్ సొంతం

- చివరి వన్డేలోనూ టీమిండియా ఘన విజయం
- 8 వికెట్లతో దక్షిణాఫ్రికా చిత్తు
- కోహ్లి అద్భుత సెంచరీ
- రేపు తొలి టి20 మ్యాచ్

సెంచూరియన్: దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో భారత్ అసాధారణ ప్రదర్శన చివరి వరకు ఎదురు లేకుండా కొనసాగింది. శుక్రవారం ఏకపక్షంగా జరిగిన ఆరో వన్డేలో భారత్ 8 వికెట్ల తేడాతో గెలిచింది. ఆరు వన్డేల సిరీస్‌ను 5–1తో సొంతం చేసుకుంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 46.5 ఓవర్లలో 204 పరుగులకే ఆలౌటైంది. ఖాయా జోండో (54; 3 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధసెంచరీ సాధించగా, భారత బౌలర్లలో శార్దుల్ ఠాకూర్ (4/52) సత్తా చాటాడు. అనంతరం భారత్ 32.1 ఓవర్లలో 2 వికెట్లకు 206 పరుగులు చేసింది. ‘మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్’ కోహ్లి (96 బంతుల్లో 129 నాటౌట్; 19 ఫోర్లు, 2 సిక్సర్లు) మరో సూపర్ సెంచరీతో కదం తొక్కుతూ ముందుండి జట్టును గెలిపించాడు. ఈ సిరీస్‌లో 3 సెంచరీలు, 1 అర్ధసెంచరీ సహా 186 సగటుతో 558 పరుగులు చేసిన కోహ్లికే ‘మ్యాన్ ఆఫ్ ద సిరీస్’ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య మూడు టి20ల సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.

జోండో మినహా: టాస్ గెలిచిన భారత్ ఈసారి ఛేదనలో తమ సామర్థ్యం పరీక్షించుకునేందుకు ఫీల్డింగ్‌ను ఎంచుకుంది. భువనేశ్వర్‌కు విశ్రాంతినివ్వడంతో శార్దుల్ ఠాకూర్‌కు తుది జట్టులో చోటు లభించగా, దక్షిణాఫ్రికా నాలుగు మార్పులతో బరిలోకి దిగింది. ఠాకూర్ వేసిన తొలి ఓవర్లోనే వరుసగా రెండు ఫోర్లు కొట్టి మార్క్‌రమ్ (30 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్) దూకుడు ప్రదర్శించే ప్రయత్నం చేసినా అది ఎక్కువ సేపు సాగలేదు. ఆమ్లా (10)తో పాటు మార్క్‌రమ్‌ను కూడా ఠాకూర్ తక్కువ వ్యవధిలో వెనక్కి పంపించాడు. అయితే ఆ తర్వాత డివిలియర్స్ (34 బంతుల్లో 30; 4 ఫోర్లు), జోండో జోడీ జట్టును ఆదుకునే ప్రయత్నం చేసింది. కుల్దీప్ వేసిన ఓవర్లో జోండో వరుసగా రెండు ఫోర్లు కొట్టగా... అతని మరుసటి ఓవర్లో డివిలియర్స్ వరుసగా మూడు బౌండరీలు బాదాడు. చహల్ వేసిన తర్వాతి ఓవర్లో అంపైర్ ఎల్బీగా అవుట్ ఇచ్చినా... రివ్యూతో బతికిపోయిన జోండో అదే ఓవర్లో రెండు భారీ సిక్సర్లతో చెలరేగాడు. అయితే తన తర్వాతి ఓవర్లో డివిలియర్స్‌ను క్లీన్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఆ తర్వాత కేవలం 16 పరుగుల వ్యవధిలో మరో 4 వికెట్లు కోల్పోయిన సఫారీ జట్టు కష్టాలు మరింత పెరిగాయి. ఠాకూర్ వేసిన ఇన్నింగ్స్ 47వ ఓవర్లో రెండు భారీ సిక్సర్లతో స్కోరును 200 పరుగులు దాటించిన ఫెలుక్‌వాయో (42 బంతుల్లో 34; 2 ఫోర్లు, 2 సిక్సర్లు) అదే ఓవర్లో రిటర్న్ క్యాచ్ ఇవ్వడంతో దక్షిణాఫ్రికా ఆట ముగిసింది.

విరాట్ జోరు: స్వల్ప లక్ష్యాన్ని ఎంత వేగంగా ఛేదించి ఎప్పుడెప్పుడు ఆట ముగించేద్దామా అనే తొందరలో కోహ్లి కనిపించాడు. రోహిత్ (15) అవుటైన తర్వాత ధావన్ (18)తో జత కట్టిన కెప్టెన్ బౌండరీలతో విరుచుకు పడ్డాడు. తనకే సాధ్యమైన రీతిలో అద్భుతమైన డ్రైవ్‌లతో విరాట్ పరుగులు రాబట్టిన తీరు నభూతో...అనిపించింది. మోర్కెల్ ఓవర్లో వరుసగా రెండు, తర్వాతి ఇన్‌గిడి ఓవర్లో మరో రెండు, మోరిస్‌నూ వదలకుండా మరో రెండు, ఫెలుక్‌వాయో ఓవర్లో వరుసగా మరో రెండు... ఇలా కోహ్లి ఫోర్ల ప్రవాహం కొనసాగింది. చివరకు తాహిర్ వేసిన ఓవర్లో అందమైన స్ట్రెయిట్ డ్రైవ్‌తో ఫోర్ కొట్టి కోహ్లి 82 బంతుల్లోనే ఈ సిరీస్‌లో మూడో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మైలురాయిని చేరగానే రొమ్ము చరుచుకొని సింహనాదం చేశాడు! ధావన్‌తో రెండో వికెట్‌కు 61 పరుగులు జోడిస్తే అందులో కోహ్లివే 38 పరుగులు ఉండగా... ఆ తర్వాత రహానే (50 బంతుల్లో 34 నాటౌట్; 3 ఫోర్లు)తో మూడో వికెట్‌కు అభేద్యంగా జత చేసిన 126 పరుగుల్లో కోహ్లి 91 పరుగులు సాధించడం విశేషం. తాహిర్ ఓవర్లో చెలరేగి వరుసగా రెండు సిక్సర్లు బాదిన కోహ్లి, అతని తర్వాతి ఓవర్ తొలి బంతిని ఫోర్ కొట్టి సిరీస్‌ను అద్భుతంగా ముగించాడు.

స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: మార్క్‌రమ్ (సి) అయ్యర్ (బి) శార్దుల్ 24; ఆమ్లా (సి) ధోని (బి) శార్దుల్ 10; డివిలియర్స్ (బి) చహల్ 30; జోండో (సి) పాండ్యా (బి) చహల్ 54; క్లాసెన్ (సి) కోహ్లి (బి) బుమ్రా 22; బెహర్దీన్ (సి) బుమ్రా (బి) శార్దుల్ 1; మోరిస్ (సి) ధావన్ (బి) కుల్దీప్ 4; ఫెలుక్‌వాయో (సి అండ్ బి) శార్దుల్ 34; మోర్కెల్ (సి) అయ్యర్ (బి) పాండ్యా 20; తాహిర్ (సి) కోహ్లి (బి) బుమ్రా 2; ఇన్‌గిడి (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (46.5 ఓవర్లలో ఆలౌట్) 204**

వికెట్ల పతనం: 1–23; 2–43; 3–105; 4–135; 5–136; 6–142; 7–151; 8–187; 9–192; 10–204. **బౌలింగ్:** శార్దుల్ ఠాకూర్ 8.5–0–52–4; బుమ్రా 8–1–24–2; పాండ్యా 10–0–39–1; కుల్దీప్ 10–0–51–1; చహల్ 10–0–38–2.

భారత్ ఇన్నింగ్స్: ధావన్ (సి) జోండో (బి) ఇన్‌గిడి 18; రోహిత్ (సి) క్లాసెన్ (బి) ఇన్‌గిడి 15; కోహ్లి (నాటౌట్) 129; రహానే (నాటౌట్) 34; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (32.1 ఓవర్లలో 2 వికెట్లకు) 206. వికెట్ల పతనం:** 1–19; 2–80.

బౌలింగ్: మోర్కెల్ 7–0–42–0; ఇన్‌గిడి 8–1–54–2; మోరిస్ 6–0–36–0; ఫెలుక్‌వాయో 4–0–27–0; తాహిర్ 7.1–0–42–0.

మిథాలీ మెరుపులు

రాణించిన స్మృతి మంధాన ● రెండో టి20లోనూ భారత్ గెలుపు


ఈస్ట్ లండన్: దక్షిణాఫ్రికా పర్యటనలో భారత మహిళా క్రికెట్ జట్టు జోరు కొనసాగుతోంది. ఓపెనర్లు స్మృతి మంధాన (42 బంతుల్లో 57; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), మిథాలీ రాజ్ (61 బంతుల్లో 76 నాటౌట్; 8 ఫోర్లు) అద్భుత ఆటతీరుతో శుక్రవారం ఇక్కడ జరిగిన రెండో టి20లో మన జట్టు 9 వికెట్లతో జయకేతనం ఎగురవేసింది. టాస్ గెలిచిన టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకోవడంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 142 పరుగులు మాత్రమే చేయగలిగింది. స్యూన్ లుస్ (33), డిక్లెర్క్ (26) మినహా మిగతావారు విఫలమయ్యారు. స్పిన్నర్లు పూనమ్ యాదవ్ (2/18), అనూజ పాటిల్ (2/37) రాణించారు. అనంతరం ఛేదనలో భారత్ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఆడింది. ప్రొటీస్ జట్టులో ఏడుగురు బౌలింగ్ చేసినా మంధాన, మిథాలీలను నిలువరించలేకపోయారు. 14.2 ఓవర్లలో 106 పరుగులు చేశాక ఈ జోడీని డేనియల్స్ విడదీసింది. 20వ ఓవర్ మొదటి బంతిని బౌండరీకి తరలించిన మిథాలీ లాంఛనాన్ని పూర్తిచేసింది. ఆమెకే ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ పురస్కారం లభించింది. అయిదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 2–0 ఆధిక్యంలో ఉంది. **ఈ నెల 18, 21, 24 తేదీల్లో జరిగే మిగిలిన మ్యాచ్‌లు సోనీ టెన్–1, 3లలో ప్రత్యక్ష ప్రసారమవుతాయి.**



1 టి20ల్లో మిథాలీకిది వరుసగా నాలుగో అర్ధ సెంచరీ. ఈ ఘనత సాధించిన తొలి మహిళా క్రికెటర్ ఆమెనే కావడం విశేషం.

జగదీశ్ @ 103

వింటర్ ఒలింపిక్స్‌లో ముగిసిన భారత్ పోరు



ప్యాంగ్‌చాంగ్: దక్షిణ కొరియాలో జరుగుతోన్న వింటర్ ఒలింపిక్స్‌లో భారత్ పోరాటం ముగిసింది. ఈ మెగా ఈవెంట్‌లో ప్రాతినిధ్యం వహించిన రెండు విభాగాల్లోనూ భారత క్రీడాకారులకు నిరాశే ఎదురైంది. దీంతో మనవాళ్లు రిక్తహస్తాలతోనే స్వదేశానికి వెనుదిరగాల్సి వచ్చింది. ఈ క్రీడల్లో 15 కిలోమీటర్ల క్రాస్ కంట్రీ స్కీయింగ్ బరిలోకి దిగిన జగదీశ్ సింగ్ 103వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. మొత్తం 119 మంది పాల్గొన్న ఈ ఈవెంట్‌లో జగదీశ్ 43:03 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరాడు. స్విట్జర్లాండ్‌కు చెందిన డారియో కొలొగ్నా (33:43:9ని) స్వర్ణం... క్రూగెర్ (34:02:2ని), డెనిస్ స్పిట్సోవ్ (34:06:9ని) వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించారు.

మానవ్ జంటకు రజతం

హాడోనిన్ (చెక్ రిపబ్లిక్): చెక్ జూనియర్ ఓపెన్ టేబుల్ టెన్నిస్ (టీటీ) టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన మానవ్ ఠక్కర్–మానుశ్ షా జోడీ రజత పతకం సాధించింది. ఫైనల్లో రెండో సీడ్ ఠక్కర్–షా జంట 1–3తో యింగ్‌బిన్ జూ–హెయి యూ (చైనా) ద్వయం చేతిలో ఓటమిపాలై రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ జోడీ సెమీస్‌లో 3–0తో యూసుఫ్ అబ్దుల్ అజీజ్ (ఈజిప్ట్)–కార్లో రొస్సి (ఇటలీ)పై, క్వార్టర్స్‌లో 3–2తో లియో డి నొడ్రెస్ట్–జులెస్ రొలాండ్ (ఫ్రాన్స్)పై గెలుపొందింది.

అహో... ఆసీస్

ఆక్లాండ్: బౌలర్లు బెంబేలెత్తిపోయారు. సిక్స్‌ల వర్షం కురిపించి... ఫోర్ల వరద పారించి బ్యాట్స్‌మెన్ అభిమానులను అలరించారు. దాంతో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య శుక్రవారం ఇక్కడ జరిగిన టి20 మ్యాచ్ పలు రికార్డులకు వేదికైంది. తొలుత న్యూజిలాండ్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 243 పరుగులు చేయగా... ఆస్ట్రేలియా 18.5 ఓవర్లలో ఐదు వికెట్లకు 245 పరుగులు చేసి గెలుపొందింది. ఈ క్రమంలో టి20 చరిత్రలోనే అత్యధిక పరుగులు ఛేదించిన జట్టుగా ఆసీస్ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్‌కు ఓపెనర్లు మార్టిన్ గప్టిల్ (54 బంతుల్లో 105; 6 ఫోర్లు, 9 సిక్స్‌లు), కొలిన్ మున్రో (33 బంతుల్లో 76; 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) అదిరే ఆరంభాన్నిచ్చారు. తొలి వికెట్‌కు 10.4 ఓవర్లలోనే 132 పరుగులు జోడించారు. గప్టిల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సిక్స్‌లతో విరుచుకు పడి 49 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ జోరు చూస్తే జట్టు స్కోరు 250 దాటేలా కనిపించింది. కానీ మరో ఎండ్‌లో సీఫెర్ట్ (12), చాప్‌మన్ (16), గ్రాండ్‌హోమ్ (3) వేగంగా ఆడలేకపోయారు. ఏడో స్థానంలో వచ్చిన కెప్టెన్ విలియమ్సన్ (1) విఫలమయ్యాడు. చివర్లో రాస్ టేలర్ (6 బంతుల్లో 17; 2 సిక్స్‌లు) మెరుపులతో కివీస్ 243 పరుగులు చేసింది. రిచర్డ్సన్ (2/40), ఆండ్రూ టై (2/64)లకు రెండేసి వికెట్లు దక్కాయి.

- టి20 చరిత్రలోనే రికార్డు ఛేదన
- కివీస్‌పై ఐదు వికెట్లతో గెలుపు
- గప్టిల్ అద్భుత శతకం వృథా

భారీ లక్ష్యం ముందున్నా ఆస్ట్రేలియా వెరవకుండా ఆడింది. ఓపెనర్లు కెప్టెన్ డేవిడ్ వార్నర్ (24 బంతుల్లో 59; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), మాథ్యూ షార్ట్ (44 బంతుల్లో 76; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) వీర విజృంభణ చేశారు. 8.3 ఓవర్లలోనే 121 పరుగులు జోడించారు. మధ్యలో మ్యాక్స్‌వెల్ (14 బంతుల్లో 31; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఓ చేయి వేశాడు. లక్ష్యానికి కొద్ది దూరంలో షార్ట్ వెనుదిరిగినా ఆరోన్ ఫించ్ (14 బంతుల్లో 36; 3 సిక్స్‌లు, 3 ఫోర్లు) దూకుడుతో మరో 7 బంతులు మిగిలి ఉండగానే కంగారూలు మ్యాచ్‌ను ముగించారు.


ఫించ్

ఈ టోర్నీలో ఆసీస్‌కిది వరుసగా నాలుగో విజయం. షార్ట్‌కు ‘మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు దక్కింది. రెండు జట్లలో ఇద్దరు తప్ప బౌలర్లంతా ఓవర్‌కు 10కి పైగా పరుగులిచ్చిన ఈ మ్యాచ్‌లో కొన్ని అనూహ్య ఘటనలూ చోటుచేసుకున్నాయి. ఆసీస్ బౌలర్ స్టాన్‌లేక్ వేసిన బంతి చాప్‌మన్ హెల్మెట్‌ను తగిలి వికెట్లపై పడి ఔటయ్యాడు. రెండు హై నోబాల్స్ వేసిన కివీస్ బౌలర్ వీలర్‌ను అంపైర్లు బౌలింగ్ నుంచి తప్పించారు.


గప్టిల్

1 ఈ మ్యాచ్‌తో గప్టిల్ అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక పరుగులు (2,188) చేసిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. మెకల్లమ్ (2,140) పేరిట ఉన్న రికార్డును అతను బద్దలు కొట్టాడు.

1 కివీస్ తరఫున టి20ల్లో వేగవంతమైన శతకం చేసిన ప్లేయర్‌గా మెకల్లమ్ (50 బంతులు) పేరిట ఉన్న రికార్డును గప్టిల్ (49 బంతులు) తిరగరాశాడు.

1 టి20ల్లో ఆస్ట్రేలియా (245)దే రికార్డు ఛేదన. ఇంతకుముందు ఈ రికార్డు విండీస్ (236/6 ; దక్షిణాఫ్రికాపై 2015లో) పేరిట ఉండేది.

32 ఈ మ్యాచ్‌లో వచ్చిన సిక్సర్ల సంఖ్య. 2016లో భారత్, విండీస్ జట్ల మధ్య జరిగిన టి20లోనూ అత్యధికంగా 32 సిక్స్‌లే నమోదయ్యాయి.

1 ఒకే టి20 మ్యాచ్‌లో రెండు జట్ల తరఫున తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాలు నమోదు కావడం ఇదే తొలిసారి.



క్యాచ్ పట్టాడు... రూ. 24 లక్షలు గెల్చుకున్నాడు...

ఈ మ్యాచ్‌లో ఒకే ఒక్క క్యాచ్‌తో ఓ 20 ఏళ్ల కుర్రాడు లక్షాధికారి అయిపోయాడు. కివీస్ ఇన్నింగ్స్‌లోని ఆఖరి ఓవర్‌లో రాస్ టేలర్ కొట్టిన షాట్‌ను ప్రేక్షకుల గ్యాలరీలోని మిచెల్ గ్రిమ్‌స్టోన్ ఒంటి చేత్తో ఒడిసిపట్టాడు. దీనికిగాను అతడు 50 వేల న్యూజిలాండ్ డాలర్లు (రూ. 24 లక్షలు) బహుమతిగా అందుకున్నాడు. ‘టుయ్’ అనే బీరు తయారీ సంస్థ తమ ఉత్పత్తులను ప్రచారం చేసుకునే కార్యక్రమంలో భాగంగా దీనిని స్పాన్సర్ చేస్తోంది. దీని కోసం పోటీపడాలనుకునే వారు తమ పేరును నమోదు చేసుకొని ‘టుయ్’ సంస్థ అందించే టీషర్ట్‌లను ధరించి గ్యాలరీల్లో కూర్చుంటారు.

విష్ణు జోడీకి టైటిల్


బాలాజీ విష్ణు

చెన్నై: స్వదేశంలో ఈ ఏడాది జరిగిన తొలి ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ టోర్నమెంట్ చెన్నై ఓపెన్‌లో విష్ణువర్ధన్–శ్రీరామ్ బాలాజీ (భారత్) జంట డబుల్స్ టైటిల్ దక్కించుకుంది. శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో రెండో సీడ్ విష్ణు–బాలాజీ ద్వయం 7–6 (7/5), 5–7, 10–5తో ‘సూపర్ టైబ్రేక్’లో సెమ్ ఇల్కెల్ (టర్కీ)–డానిలో పెట్రోవిక్ (సెర్బియా) జోడీని ఓడించింది. హైదరాబాద్‌కు చెందిన విష్ణువర్ధన్ కెరీర్‌లో ఇది ఏడో ఏటీపీ చాలెంజర్ డబుల్స్ టైటిల్ కావడం విశేషం. విజేతగా నిలిచిన భారత జోడీకి 3,100 డాలర్ల (రూ. 2 లక్షలు) ప్రైజ్‌మనీతోపాటు 80 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగంలో యూకీ బాంబ్రీ (భారత్) టైటిల్ పోరుకు అర్హత సాధించాడు. సెమీఫైనల్లో యూకీ 7–5, 6–2తో డక్‌హీ లీ (కొరియా)పై గెలిచాడు.

అఫ్గానిస్తాన్‌దే వన్డే సిరీస్

నాలుగో వన్డేలో జింబాబ్వేపై 10 వికెట్లతో విజయం

షార్జా: సంచలనాల అఫ్గానిస్తాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మరోసారి జింబాబ్వేపై ఆధిపత్యం చాటుకుంది. ఇటీవలే ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిసారిగా పదో స్థానం దక్కించుకున్న ఈ జట్టు ఇప్పుడు జింబాబ్వేపై నాలుగోసారి వన్డే సిరీస్ గెల్చుకుంది. శుక్రవారం ఇక్కడ జరిగిన నాలుగో వన్డేలో అఫ్గాన్ 10 వికెట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే... ఆఫ్ స్పిన్నర్ ముజీబ్ జద్రాన్ (5/50) ధాటికి 38 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. ఇర్విన్ (54 నాటౌట్), టేలర్ (30) తప్ప మిగతావారు విఫలమయ్యారు. నబీ (2/28), రషీద్ ఖాన్ (2/18) చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం అఫ్గాన్ 21.1 ఓవర్లలోనే వికెట్ కోల్పోకుండా 135 పరుగులు చేసింది. ఓపెనర్లు షెహజాద్ (75 నాటౌట్; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఇహ్సానుల్లా (51 నాటౌట్, 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయంగా నిలిచారు. రెండు జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా 1, 3 వన్డేల్లో గెలిచిన అఫ్గాన్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంది.



అతి పిన్న వయసులో (16 ఏళ్ల 325 రోజులు) వన్డేల్లో ఐదు వికెట్లు తీసిన బౌలర్‌గా జద్రాన్ రికార్డు నెలకొల్పాడు. గత నెలలో జరిగిన ఐపీఎల్ వేలంలో రూ.4 కోట్లు వెచ్చించి పంజాబ్ ఇతడిని దక్కించుకోవడం గమనార్హం.

నిజాలు చెప్పేకొద్దీ మీకు కష్టమే!

సాక్షి, న్యూఢిల్లీ

బీజేపీ నేతలు జీవీఎల్, కంభంపాటి వ్యాఖ్యలు

- మాపై అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు
- రాజధాని అంటే కార్యాలయాలా? మయసభలా?
- చట్టంలో సాధ్యాసాధ్యాలు పరిశీలించాలనే ఉంది
- ఉమ్మడి రాష్ట్రంలో అసమానత్వానికి కాంగ్రెస్, టీడీపీలే కారణం
- 18 పేజీలతో 'వాస్తవిక చిత్రం' నివేదిక విడుదల



మీడియాతో మాట్లాడుతున్న కంభంపాటి, నరసింహారావు

ప్రజలను అభివృద్ధి వైపు మళ్లించాలే తప్ప రెచ్చగొట్టే ధోరణి సరికాదని బీజేపీ పేర్కొంది. తాము నిజాలను బయటపెట్టే కొద్దీ మీకు కష్టతరమవుతుందని టీడీపీని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. మభ్యపెట్టే రాజకీయాలతో ఎవరూ ముందుకెళ్లలేరని, బురదజల్లి తప్పించుకోవటం సరికాదని సూచించింది. ఈమేరకు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు, పార్టీ ఏపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు శుక్రవారం ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'వాస్తవిక చిత్రం' పేరుతో 18 పేజీల నివేదికను విడుదల చేశారు.

కార్యాలయాలా?... మయసభలా?

'రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కేంద్రం రూ. 2,500 కోట్లు ఇచ్చింది. మరో రూ. 1,000 కోట్లు ఇవ్వనుంది. అయితే రూ. 48 వేల కోట్లు అడిగారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఇంత అవసరమేముంది? ఇవేమైనా మయసభలా? ఊహాత్మక అంకెలతో ప్రజలను ఆందోళనకు గురి చేయవద్దు' అని నరసింహారావు సూచించారు. విభజన సమయంలో ఏపీకి హామీ ఇచ్చిన 11 సంస్థలకు

> ' మేం ముందుగా పెద్దగా మాట్లాడలేదు. అంటే మేం పెద్దగా సాయం చేయలేదని కాదు. ఒక విశ్వసనీయత ఉన్న పార్టీగా వ్యవహరించాం. అన్ని రకాలుగా సాయం చేస్తున్నాం. చేస్తాం. కాంగ్రెస్ పార్టీ ఎలా గొంతు కోసిందో తెలుగువాళ్లుగా మాకు తెలుసు.''

గానూ 9 సంస్థలను కేంద్రం ఇప్పటికే ప్రారంభించిందని చెప్పారు. రాష్ట్రాలకు అందుతున్న కేంద్ర సాయంలో సింహభాగం ఆంధ్రప్రదేశ్‌కే దక్కిందన్నారు. తమపై అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. 'దుగరాజపట్నంలో పోర్టు ఏర్పాటుకు యోగ్యత లేదని తేలినప్పటికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కేంద్రం లోతుగా పరిశీలిస్తోంది. కడప స్టీలు ప్లాంటుకు కూడా యోగ్యత లేదని తేలింది. దీనిపై టాస్క్‌ఫోర్స్ నివేదిక వచ్చింది. కేంద్రం తదుపరి చర్యలు చేపడుతుంది. ఇక రైల్వే జోన్ పరిశీలనలో ఉంది' అని పేర్కొన్నారు.

చట్టంలో లేనివి కూడా చేశాం..

'చట్టంలో లేనివి కూడా ఏపీకి చేశాం. ఇదంతా ఒక పెద్ద జాబితా.. సాధ్యమైన ప్రతిచోటా మేం చేశాం..' అని నరసింహారావు చెప్పారు. 'రూ. లక్ష కోట్ల విలువైన జాతీయ రహదారులు నిర్మిస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారు కదా అని కొన్ని పార్టీలు విమర్శించాయి. రాష్ట్ర జనాభా వాటాను, కేంద్రం అభివృద్ధి నిధుల్లో ఇస్తున్న వాటాను చూడండి. రూ.7 లక్షల కోట్ల విలువైన రోడ్లు నిర్మిస్తే అందులో రూ. లక్ష కోట్ల విలువైన నిర్మాణాలు ఏపీలోనే ఉన్నాయి. దయచేసి మీరు అబద్ధాలు ఆడకండి. అసత్యాలు ప్రచారం చేయకండి..' అని నరసింహారావు సూచించారు. హోదా వల్ల ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. హోదా వల్ల ఎలాంటి సాయం రావాలో ప్యాకేజీ ద్వారా వస్తోందని చెప్పారు.

ఇవ్వబోమని చెప్పలేదు: కంభంపాటి హరిబాబు

కేంద్ర విద్యాసంస్థల నిర్మాణానికి అనుగుణంగా నిధులు ఖర్చుపెడతారు తప్ప అన్నీ ఒకేసారి విడుదల కావని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు చెప్పారు. ఇస్తేనేమో హక్కుగా.. ఇవ్వకపోతే బీజేపీ చేసిన పాపంగా చిత్రీకరించటం సరికాదన్నారు. కేంద్ర సహకారం వల్లే ఏపీ ఆర్థిక వృద్ధి రేటు రెండంకెల స్థాయికి వెళ్లిందన్నారు. ఏపీ సమస్యల పరిష్కారానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించటంపై విలేకరుల ప్రశ్నలకు హరిబాబు స్పందిస్తూ.. బీజేపీ అన్ని పరిస్థితులు ఎదుర్కోవడానికి రాజకీయంగా సిద్ధంగా ఉందని చెప్పారు.

> ''ఈ కాంగ్రెస్, టీడీపీలు గుర్తుంచుకోవాల్సిన మరో అంశం కూడా ఉంది. దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ దశాబ్దాలుగా ఏపీలో పరిపాలన చేసి మా సొమ్మంతా తీసుకెళ్లి హైదరాబాద్‌లో పెట్టించారు. అభివృద్ధిలో సమతూకం పాటించలేదు. మాపై బురద జల్లే ముందు తాము అనుసరించిన తప్పుడు విధానాలపై ప్రజలకు క్షమాపణ చెప్పాలి.. సరైన సమతూకం పాటించి ఉంటే ఏపీకి ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు''
>
> ''కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వస్తే కోసిన గొంతుకు మరి కొంత కోత పెట్టేవారు. రాష్ట్రం (ఏపీ) రెండు కాళ్లపై నిలబడేలా మేం చేశాం. తప్పనిసరి కాకపోయినా నెత్తిన వేసుకొని పదేళ్లలో చేయాల్సిన పనిని మూడేళ్లలో పూర్తిచేశాం..''
>
> ''ఆ కమిటీ (పవన్ కల్యాణ్ నిజనిర్ధారణ కమిటీ)లో కాంగ్రెస్ నేతలు ఉన్నారంటే వాళ్లు మళ్లీ గొంతు కోసే ప్రయత్నం చేస్తారు తప్పితే మరేం లేదు. ఆ వ్యక్తులకు విశ్వసనీయత ఉందనుకోం. ఇదే మా శ్వేతపత్రం అనుకోండి. కేవలం రాజకీయ వ్యాఖ్యానాలు సరికాదు. కాంగ్రెస్ నేతలు వారే గొంతు కోసి వారే మందులు ఇస్తారంటే ప్రజలు నమ్మరు.. ''
>
> \- బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు

అలిపిరి వద్ద పిస్టల్ స్వాధీనం



స్వాధీనం చేసుకున్న లైసెన్స్ లేని పిస్టల్, బుల్లెట్లు

తిరుపతి అర్బన్: తిరుమలకు వెళ్లే అలిపిరి చెక్‌పాయింట్ వద్ద శుక్రవారం లైసెన్స్‌లేని పిస్టల్‌ను టీటీడీ భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను టీటీడీ సీవీఎస్‌వో రవికృష్ణ విలేకరులకు వివరించారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌కు చెందిన రమణ్ పణిగ్రాహి కారులో తిరుమలకు వెళ్తున్నారు. శుక్రవారం ఉదయం అలిపిరి వద్ద భద్రతా సిబ్బంది వాహనాలను తనిఖీలు చేస్తుండగా రమణ్ వాహనంలో 7.65 మిల్లీమీటర్ల పొడవున్న పిస్టల్‌ను, రెండు బుల్లెట్లను గుర్తించారు. దీనిపై అలిపిరి ఏసీఎస్‌వో గంగరాజు ఆరా తీయగా అతను సరైన సమాధానం చెప్పలేదు. పిస్టల్‌కు సంబంధించిన పత్రాలు కూడా చూపలేదు. తర్వాత సీవీఎస్‌వో రవికృష్ణ అలిపిరికి చేరుకుని లైసెన్స్ లేని పిస్టల్‌తో పాటు రమణ్ పాణిగ్రాహిని అదుపులోకి తీసుకున్నారు.

25న తణుకులో కాపు ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

సాక్షి, అమరావతి: పశ్చిమగోదావరి జిల్లా తణుకులో ఈనెల 25వ తేదీన రాష్ట్ర స్థాయి కాపు ఉద్యోగుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్టు ఆ ఉద్యోగుల సంక్షేమ సంఘం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10.00 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలగ, బలిజ, కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసరి రాము హాజరవుతారని పేర్కొంది. అయితే సమావేశంలో ఉద్యోగులు మాత్రమే పాల్గొనాలని తెలిపింది.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.